ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

#

బుధ వారము, 23 ఆగస్టు, 2000

వాల్యూం –V, నంబరు –4

శకసంవత్సరము – 1922, భాద్ర – 1

WEDNESDAY, THE 23rd AUGUST, 2000

-- VOL --V, NO. -4

1 - BHADRA, 1922 - S.E.

***


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ పి. రాములు<br>శ్రీ సి. ముత్యంరెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. వి. శర్మ<br>శ్రీ టి.వి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఆర్. భాస్కరన్<br>శ్రీ ఎస్. వి. రామిరెడ్డి<br>శ్రీమతి వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి ఇందిరాగాంధి<br>శ్రీ పి.కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ మహమ్మద్ దావూద్ అలీ<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( మూడవ సమావేశము ః పదవ రోజు )

బుధవారము, 23 ఆగస్టు, 2000

సభ ఉ. 8.30 గం.లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
4. సంతాప ప్రతిపాదన

కేంద్రమంత్రి శ్రీ రంగరాజన్ పి. కుమార మంగళం మృతి పట్ల

5. జీరో అవర్

6. ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్
పదకొండవ ఫైనాన్స్ కమీషన్ సిఫారసుల గురించి

7. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

1. వరంగల్ జిల్లా సంగం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో 5గురు వ్యక్తుల సజీవ దహనం గురించి
2. హైదరాబాద్‌లోని ఎం .ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి నుండి రేడియోధార్మిక పరికరం గల్లంతగుట గురించి

8. 2000 – 2001 సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు)
సాధారణ చర్చ మరియు ఆర్థిక మంత్రి ప్రత్యుత్తరము

9. ముఖ్యమంత్రి స్టేట్‌మెంటు
భారీ వర్షాలు, వరదల వల్ల రాష్ట్రంలో సంభవించిన నష్టాల గురించి

---------

## సభాకార్యక్రమము

MADAM SPEAKER: Now Q.No.359.

SRI ASADUDDIN OWAISI (Charminar): Through you, I would like to know from the Government what steps are being taken, Madam? The Leader of the Opposition holds the Cabinet rank. He is on hunger strike. His health is deteriorating day by day. What steps the Government is going to take? Five days have passed since hunger strike has started. What is the response of the Government? Are they interested to solve the problem or not?

SRI P. ASHOK GAJAPATHI RAJU: They are welcome here.

శ్రీ పై .రామకృష్ణుడు: అధ్యక్షా, నేను ఇంతకు ముందు కూడా చెప్పాను. In fact, the Government has no objection for Owaisi to negotiate with them.

SRI ASADUDDIN OWAISI: It is not whether I should negotiate or BJP Members should negotiate. You are in power. You are the Government. I want to know from you whether you are willing to negotiate or not. You know very well. You know very well what the Opposition Party wants. What kind of answer is this Such an arrogant answer that Owaisi can negotiate? What are they doing? You are in power. You are at the helm of affairs. I have a right to know and the House has got a right to know what steps you are going to take. What are the steps that you are going to take? Yesterday, Mr.Lakshman has gone there on his own. What steps the Government is taking?Can the Government tell us the facts?

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, ఈ హౌస్‌లో ముఖ్యమంత్రిగారు అనేక సందర్భాలలో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ప్రభుత్వానికి ఉండేటటువంటి ఇబ్బందులు ,పరిస్థితిని చాలా సుస్పష్టంగా చెప్పాము. అందుచేత ప్రభుత్వం యొక్క పరిస్థితిని ఏ పరిస్థితులలో ప్రభుత్వం ఈనిర్ణయం తీసుకొన్నారో అనేది అర్థం చేసుకోమని కూడా చెప్పడం జరిగింది. ప్రభుత్వం యొక్క స్టాండ్ నిన్న కూడా ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. నేను కూడా రెండు, మూడు దఫాలు చెప్పాను. రెగ్యులేటరీ కమీషన్ నిర్ణయించిన దాని మీద చర్య తీసుకొనే అధికారం మనకు లేదు. ఇప్పుడు బిజెపి వారు నెగోషియేట్ చేస్తున్నారు. అదే విధంగా ఓవైసీగారు ఇంటర్‌ఫియర్ అయిచేస్తే మాకు ఏమి అభ్యంతరం లేదు. Government stand is very clear. We have expressed our view before the House and at various forums. అందు చేత ఫర్దర్‌గా మేము చెప్పేది ఏమి లేదు.

డా.కె.లక్ష్మణ్ (ముషీరాబాద్) :అధ్యక్షా, అంసెబ్లీ సమావేశాలు ప్రారంభమైన సమయంలో విద్యుత్‌చ్ఛక్తి సమస్య ప్రాధాన్యం గుర్తించే అందరం కూడా ఆ సమస్య మీద చర్చ కావాలనే కోరుకొన్నాము. విధ్యుత్‌చ్ఛక్తి చార్జీల పెంపుదల మీద చర్చ జరుగుతున్నప్పుడు ప్రతిపక్ష పార్టీల వాళ్లు చార్జీలు తగ్గించాలని అదే సందర్భంలో హౌస్ కమిటీ ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వం చెప్పిన తరువాత అన్నీ పార్టీల వారు ఒప్పుకొన్నారు. పెంచిన చార్జీలు సస్పెండు చేయాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండు చేయడం ఆ తరువాత కాంగ్రేస్ శాసన సభ్యులు శాసనసభలో కొన్ని అవాంతరాలు కల్పించడం సస్పెన్షన్‌కు గురికావడం జరిగింది. ఆ తరువాత అపోజిషన్ పార్టీస్ రిక్వెస్టు మీద సస్పెషన్ ఉపసంహరించడం జరిగింది. వాళ్లు నిరవధిక నిరాహారదీక్ష చేపట్టడం జరిగింది. శాసన సభ సమావేశాలు కొనసాగుతూవుంటే ప్రధాన ప్రతిపక్షం అయినటువంటి కాంగ్రేస్ సభ్యులు లేకపోవడం బాగాలేదని భారతీయ జనతా పార్టీ భావించి మధ్యవర్తిత్వాన్ని వహించేందుకు ముందుకు రావడం జరిగింది. మధ్యేమార్గంగా మేమే వెళ్లి అక్కడ కాంగ్రేస్ లెజిస్లేచర్ పార్టీ నాయకులను, కమ్యునిష్టు సోదరులను కలవడం జరిగింది.మా యొక్క మీడియేషన్‌కు వారు వెల్‌కమ్ చేశారు, హర్షం వ్యక్తం చేశారు. మేము తీసుకొన్ని చొరవకు వారు అభినందించడం జరిగింది. ఈ మధ్య మార్గాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రభుత్వ వైపు నుంచి ముఖ్యమంత్రిగారు సానుకూలంగా స్పందించారు. ఆ విధంగా మావైపు నుంచి ప్రయత్నం చేస్తున్నాము, సానుకూలంగా మారుతుందని ఆ సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాము. కాంగ్రేస్ శాసన సభ్యులు సభలోకి రావాలని ప్రజాసమస్యలు పైన చర్చలు జరుగుతున్నాయి రాష్ట్ర ప్రజల ప్రయేజనాల దృష్ట్యా ఆ చర్చలలో పాల్గొనాలని ఆ విషయాన్ని గుర్తించే మేము ముందుకు రావడం జరిగింది. మా మీడియేషన్ జరుగుతుంది, నిన్న ప్రయత్నం చేశాము. ఇరువైపుల నుంచి కూడా మధ్యేమార్గాన్నికి సానుకూలత వ్యక్తం చేశారు కాబట్టి మా ప్రయత్నం కొనసాగుతుంది.

SRI ASADUDDIN OWAISI: Madam, for the last five days the Congress Party Members, two CPM Members and one independent Member have gone on hunger strike. Contrary statements have been given by the Hon'ble Chief Minister and by the Government. Yesterday, the Chief Minister has

gone on record to say in the Press: 'I will roll back if the people give me in writing that they do not need power connection and if the Opposition parties give me in writing that people do not need power connection.' What type of statements these are? 90 Members of Congress Party have gone on hunger strike.

SRI Y. RAMAKRISHNUDU: He is particularly refering to the hunger strike. He has opened up a subject which has, already, been concluded.

SRI ASADUDDIN OWAISI: Madam, I have not finished. I am sorry if the Chair gives opportunity to a selected people to speak. What can I say?

MADAM SPEAKER:You have been given chance to speak.

SRI ASADUDDIN OWAISI: Let me complete. Let me speak.What is the point in my coming to the House if I do not get an opportunity to speak?

SRI Y. RAMAKRISHNUDU : I have got a right to interfere as the Legislative Affairs Minister. Can you use such strong words that 'Can I interfere'?

SRI ASADUDDIN OWAISI: You can only interfere? Madam, is he the Leader of the House?

SRI Y. RAMAKRISHNUDU: When a Member is deviating from a subject I have got a right to ask. The House is not supposed to hear your own subject which is already concluded. If he happens to speak on a subject which is already concluded I have got a right to interfere. That is my submission.

ఉ.8.40

SRI ASADUDDIN OWAISI: The health of the Leader of the Opposition is falling. The CPM's leader health has fallen. Nine Members have, already, been admitted to the hospital with various diseases. The people are worried. What steps the Government is taking? Are they really interested in the health of the Members or not? This is important thing. Let the Chief Minister come here and say something which he said yesterday. When the House is in Session can the Chief Minister say: 'You give in writing?What type of steps they are going to take?

శ్రీ వై .రామకృష్ణుడుః ముఖ్యమంత్రిగారు హౌస్‌లో కాని, ఎక్కడ కాని కాన్ఫ్లిక్టింగ్ వ్యూస్‌తో రిప్లై ఇవ్వలేదు . He was very clear in his reply given to the House.

SRI ASADUDDIN OWAISI:Madam, what steps the Government is going to take? There has been no answer to my question.

శ్రీ వై .రామకృష్ణుడుః అయామ్ ఆన్ మై లెగ్స్ .Just now, Owaisi objected to my stand. Why does he now stand and interfere with my presentation? అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు హౌస్‌లో కాని, ఎక్కడ కాని రెండు కాన్‌ఫ్లిక్టింగ్ వ్యూస్ ఇవ్వలేదు . క్యాటగారికల్‌గా ఒక్కటే సమాధానం చెప్పారు . ప్రజలకు, ప్రతిపక్షాలకు, హౌస్‌కు చాలా క్యాటగారికల్‌గా, క్లియర్‌గా చెప్పడం జరిగింది . దానిని వక్రీకరించి కాన్‌ఫ్లిక్టింగ్ వ్యూస్ ఇస్తున్నారనడం కరక్ట్ కాదు . ఇప్పుడే డా.లక్ష్మణ్‌గారు కూడా చెప్పారు . నిన్న డా .లక్ష్మణ్‌గారు వారి దగ్గరకు, మా దగ్గరకు కూడా వచ్చారు . మీరు నెగోషియేషన్సు ఓపెన్ చేస్తే మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు . అదే స్టాండుగా తీసుకోవడం జరిగింది. వారు నెగోషియేషన్సు చేస్తున్నారు . If Owaisi wants to join he can join with them.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, what type of statement is this? You can see today's newspapers. The Chief Minister is giving conflicting statements. Why is the Chief Minister saying something outside the House? I want to know.

MADAM SPEAKER: If you want to ask anything from the Chief Minister you give notice. You please resume your seat.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో అవకతవకలు

ప్రశ్న నెం . 71 (359)

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్), శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం) : గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

ఎ. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో అక్రమాలను నివారించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

బి. సంక్షేమ హాస్టళ్లను, విద్యను మెరుగు పరచడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖామంత్రి (శ్రీమతి ఎమ్. మణికుమారి):-**

ఎ. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో అక్రమాలను నివారించడానికి ప్రభుత్వం ఈ క్రింది చర్యలను తీసుకున్నది.

(1) బిల్లులను ఆమోదించడంలో జాప్యాని, ప్రధాన కార్యస్థానంలో వార్డిన్లు/మ్యాట్రన్లు ఉండిపోవడాన్ని నివారించే దృష్టా

వారిని డ్రాయింగు అధికార్లుగా చేయడం వంటి ఆర్థిక పరమైన అధికారాలను వికేంద్రీ కరించడం పై ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది.

(2) నియత కాలిక తనిఖీల కోసం తనిఖీ అధికార్లిందరికీ తనిఖీల వార్షిక క్యాలెండర్లను ఇవ్వడమయింది. తనిఖీ నమూనాలను సంబంధిత అధికార్లిందరికీ పంపడవయింది.

(3) జాయింటు కలెక్టరు చెయిర్మనుగా జిల్లా కొనుగోలు కమిటీలను ఏర్పాటు చేయడమయింది.

(4) హాస్టళ్లకు సరఫరా చేసే వస్తువుల కోసం ఒకే మాదరి రేట్లు వుండేలా వీలు కల్పించడానికై ఆర్.డి.ఓ.లు చెయిర్మన్లుగా డివిజనలు స్థాయిలలో కొనుగోలు కమిటీలను ఏర్పాటు చేయడమయింది.

(5) హాస్టళ్ల పనితీరును సమర్థవంతంగా పర్యవేక్షించి, సమిక్షించేందుకు స్థానిక హెడ్ మాస్టరు చెయిర్మనుగా హాస్టలు సలహ కమీటీలు.

(6) హాస్టళ్లలో ఒకరికి బదులుగా మరొకరు వుండడాని నివారించి, తనిఖీ అధికార్లు సులువుగా గుర్తించేందుకు బోర్డరు ఫోటో గురింపు కార్డును ప్రవేశ పెట్టడమయింది.

(7) హాస్టళ్లలో ప్రాక్సీ వర్కర్లను నివారించడానికి హాస్టలు సిబ్బంది కోసం కూడా ఫోటో గుర్తింపు కార్డలను ప్రవేశ పెట్టడమయింది.

(8) నకిలీ, అయిన, అనర్హమైన క్లెయిములను రద్దు చేయడానికి జిల్లా స్థాయిలో హాస్టలు ఆహర బిల్లులను కంప్యూటరీ–కరించడమయింది.

(9) డ్రా చేసిన వాటిని తిరిగి తనిఖీ చేయడానికి పోస్టు ఆడిటును ప్రవేశ పెట్టడమయింది.

(10) ప్లేట్లు, ట్రంకు బాక్సులు, పడక సామాగ్రి మొదలైనటువంటి ప్రతీ అంశం కోసం ఆర్థిక పరమైన గరిష్ఠ పరిమితులతో శాశ్వత సామాగ్రి సరఫరా క్యాలెండరును ప్రవేశ పెట్టడమయింది.

(11) అక్రమాలను కనుగొన్న వెంటనే సకాలంలో క్రమశిక్షణా చర్యలను తీసుకోవడం ప్రారంభించడమయింది.

(12) హాస్టలు అడ్మిషన్లను పటిష్ట పరచి, దీర్ఘకాలం పాటు గైరుహాజరయ్యే వారిని తొలగించడానికి సమగ్ర మార్గదర్శక సూత్రాలను జారీ చేయడమయింది.

(13) బోర్డర్ల సంతకం రిజిస్టర్లను హాస్టళ్లన్నిటిలో ప్రవేశ పెట్టడమయింది.

(14) హాస్టళ్లలో నూటికి నూరు శాతం హాజరీ వుండేలా చూడడానికి, స్థానిక బోర్డర్లను అనుమంతించ లేదు. అయినప్పటికీ, ఈ నిబంధనను బాలికలకు వర్తింప చేయలేదు.

(15) సాంఘీక సంక్షేమ శాఖ కమిషనరు, జాయింటు డైరెక్టర్లు (సాంఘింక సంక్షేమం) ఎ.సి.బి. అధికార్లు ఆకస్మిక తన్ఖీలను నిర్వహించారు.

(బి) సంక్షేమ హాస్టళ్లను, విద్యను మెరుగు పరచడానికి ఈ క్రింది చర్యలు తీసుకోవడమయింది.

1. బోర్డర్లకు సమతుల్యమైన ఆహారం సమకూర్చడానికి మెస్ చార్జీలను పెంచడమైంది. మూడవ తరగతి నుండి ఏడవ తరగతి వంపకు గల వారికి నెలకు రు.230ల నుంపడి రు.270లకు, ఎనిమిదన తరగతి నుండి పదవ తరగతి వరకు గల వాంపికి నెలకు రూ.232 నుండి రు.330లకు పెంచడమైంది.

2. ఆరోగ్యాన్ని పరిశుభ్రతను పాటించేందుకు, బాలికల కోసం టాయిలెటరీ చార్జీలను, నెలకు రు.12 , రు.17ల నుండి రూ.25లకు పెంచడమైంది.

3. 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులు, తమ విద్యావిషయక ప్రమాణాలను మెరుగుపరచుకోవడం పై శ్రద్ధ వహించడానికి ఆ విద్యార్థులకోసం ప్రత్యేక హాస్టళ్లను ఏర్పాటు చేయడమయింది.

4. ఒక్కొక్క టీచర్‌కు నెలకు రు.500 ల పారితోషికం చెల్లింపు పై ట్యూటర్లను నియమించడమైంది.

5. మ్యాథ్స్, సైన్సు, హిందీలో కోచింగును ఏర్పాటు చేయడమైంది.
6. సిలబస్ ఆధారంగా గల మాబడి, పాఠశాలలను వరుసగా 7వ, 10వ తరగతి బోర్డర్లకు సరఫరా చేయడమైంది.
7. ఏడాదికి ఒక్కొక్క బోర్డర్‌కు రు.50 చొప్పున 10 వతరగతి బోర్డర్ల కోసం అధ్యయన సామాగ్రిని, ఉచితంగా నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలకు అదనంగా, సరఫరా చేయడమయింది.
8. నియత కాలిక వైద్య పరీక్షలను నిర్వహించడమయింది.
9. స్థానిక శాసనసభ్యులతో సంప్రదించి, హాస్టళ్ల ప్రదేశాన్ని మార్చడానికి లేదా బాలుర హాస్టళ్లను బాలికల హాస్టళ్లుగా మార్చడానికి కలెక్టర్లకు అధికారమివ్వడమయింది.
10. 10వ తరగతి ఫలితాలను 1993-1994లో 37.28 శాతం నుండి 1999-2000లో 51.89 శాతానికి మెరుగు పరచడమయింది.
11. మోడల్ మెనూను నిర్ణయించడమయింది.

MADAM SPEAKER: Now Question No. 72 [179]

SRI ASADUDDIN OWAISI: When a Member is on hunger strike how can you take it up, Madam? Please postpone it.

MADAM SPEAKER: Q.No.72 (179) and Q.No.79 (350) are postponed at the request of the Member.

## గనులు, భూగర్భ విజ్ఞానం ద్వారా ఆదాయాన్ని పెంచుట

ప్రశ్న నెం . 73 (252)

సర్వశ్రీ డి .ఉమా మహేశ్వర రావు(నందిగామ), ఎ.వి.సూర్యనారాయణ రాజు(రాజోలు), పి .రఘునాథరెడ్డి (నల్లమడ), శ్రీమతి పి.వరలక్ష్మి (విశాఖపట్నం-2), సర్వశ్రీ గద్దె బాబురావు(చీపురుపల్లి), శీతంశెట్టి వెంకటేశ్వరరావు(ఎల్లవరం), సి.ముత్యం రెడ్డి(దొమ్మాట), చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట): గౌరవనీయులైన గనులు, భూగర్భ జల శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

ఎ. రాష్ట్రంలో గనులు, భూగర్భ జలాల ఆదాయాన్ని రూ .450 లక్షల మేరకు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్న విషయం నిజమేనా?

బి. అయితే ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

సి. కొన్ని గనులలో కొన్ని వివాదాలు పెండింగులో వున్న విషయం కూడా నిజమేనా?

డి. అయితే, వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటుందా?

ఇ. లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి?

గనుల శాఖా మంత్రి (పి .శ్రీనివాస రెడ్డి):-

ఎ. అవునండీ. 2000-2001సంవత్సరంలో రు .572 కోట్ల మేరకు ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.

బి. ఆదాయాన్ని పెంచడానికి తీసుకున్న కొన్ని చర్యలలో గనులను క్రమం తప్పకుండా తనిఖీ చేయడం, అక్రమంగా గనుల త్రవ్వకాన్ని, రవాణాను తనిఖీ చేయడం, నిర్దిష్ట సమయం లోపల ఖనిజ రాయితీ దరఖాస్తు మంజూరు వంటివి చేరి ఉన్నాయి.

సి,డి,ఇ. పెద్ద తరహా ఖనిజాల విషయంలో ఏర్పడే వివాదాలను కేంద్ర ప్రభుత్వం విచారిస్తుంది. కాగా చిన్నతరహా ఖనిజాల విషయంలో వివాదాలను రాష్ట్ర ప్రభుత్వం విచారించి సత్వరం పరిష్కరిస్తుంది.

శ్రీ డి.ఉమా మహేశ్వరరావు: గత ఐదు సంవత్సరాలలో ఆదాయం ఎంత పర్సెంటేజ్ పెరిగిందో తెలియచేయమని కోరుతున్నాను. అదే విధంగా రాష్ట్రం మొత్తం మీద ఎన్ని లీజులు ఉన్నాయి? మార్చి నుంచి ఇప్పటి వరకు ఎన్ని లీజులు ఇచ్చారు? మేజర్, మైనర్ మినరల్స్ మీద ఎంత రెవిన్యూ వస్తుంది? ఓపెనింగ్ లీజ్ అప్లికేషన్సు ఆథరైజ్డ్ ఏరియాలో, పట్టా ఏరియాలో, గవర్నమెంట్ ఏరియాలో ఎన్ని ఉన్నాయి? జి.ఎస్.ఐ. సర్వే ద్వారా నందిగామ ప్రాంతంలో సోడా యాష్ నిక్షేపాలు ఉన్నాయని తెలిసింది. దానిని వెలికి తీయడానికి ఏమైనా ప్రయత్నాలు చేస్తున్నారా? మినరల్ బేస్డ్ ఇండస్ట్రీస్ ఏమైనా పెడుతున్నారా? ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కోహినూర్ వజ్రం మా నందిగామ ప్రాంతానికే చెందినది. ఇక్కడ కూడా ఎన్ఎమ్‌డిసి వారు యంత్రాలు పెట్టి గనులు వెలికి తీసే ప్రయత్నం చేసి మానివేశారా? అటువంటి ప్రతిపాదన ఏమైనా చేస్తున్నారా? ఎపిఎమ్‌డిసి వారు జాయింట్ వెంచర్స్‌లో గ్యాస్ బేస్డ్ ఇండస్ట్రీస్ కాని, హైటెక్ సిరామిక్ క్లే వంటి ఇండస్ట్రీస్ కాని పెట్టే ప్రతిపాదన ఏమైనా ఉందా? అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ వారు కన్‌జర్వేషన్ పేరు మీద కొత్త మైన్సుకు గ్రాంట్సు పెట్టకుండా అబ్జక్షన్సు పెడుతున్నారు? మున్సిపల్ డిపార్ట్‌మెంట్ వారితో మాట్లాడి అటువంటి వాటిలో రీఫిలింగ్ కండిషన్సు క్లాజు పెట్టి లీజులు ఇచ్చే ఏర్పాటు చేస్తారా?
ఉ 8.50

అదేవిధంగా ఫారెస్ట్ ఏరియాలో లక్షలాది ఎకరాల్లో సెమి ప్రెషియస్ స్టోన్స్, బాక్సైట్ గాని వున్నాయి. వాటిని వెలికి తీసే చర్యలు ఏమైనా చేపట్టారా? మా కృష్ణా జిల్లాలోని జగ్గయ్యపేటలో 2198 హెక్టార్ల ఫారెస్ట్ ల్యాండులో గత 20 సంవత్సరాల నుంచి కేవలం 12 హెక్టార్లను మాత్రమే స్టీల్‌ప్లాంటు వాళ్లు తీసుకుని లైమ్‌స్టోన్ ను తీస్తున్నారు, ఆ ల్యాండు మొత్తానికి సంబంధించి డీఫారెస్టేషన్ చేసి అక్కడ కొత్తగా సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసే ప్రతిపాదనలు ఏమైనా వున్నాయా? అక్కడ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తే నిరుద్యోగులకు ఉపాధి లభించే అవకాశాలు వున్నాయి.

అదేవిధంగా బందర్ ప్రాంతంలో బీచ్ స్యాండ్‌లో రేడియం మినరల్స్ వున్నాయి, వాటిని కూడా వెలికితీసే ప్రయత్నం చేస్తున్నారా? ప్రకాశం జిల్లా ఒంగోలు ప్రాంతంలో కూడా ఐరన్ ఓర్ వుంది, మహబూబ్‌నగర్ జిల్లాలో క్వార్ట్జ్, ఈస్ట్, వెస్ట్ గోదావరి జిల్లాల్లో, కర్నూలు జిల్లాలో బార్‌క్లే, ఫైర్‌క్లే వుంది, వాటిని ఎక్స్‌పోర్టు చేసే ప్రతిపాదనలు ఏమైనా వున్నాయా? దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి .శ్రీనివాసరెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడుతూ, గత అయిదు సంవత్సరాల నుంచి ఖనిజాల ద్వారా ఎంత ఆదాయం వచ్చిందని అడిగారు. 1995-96లో రూ.360 కోట్లు, 96-97లో రూ.366.65కోట్లు, 97-98లో

రూ.408.97కోట్లు , 98-99లో రూ.313కోట్లు, 1999-2000 లో రూ.448.22కోట్లు, 2000-2001 అంటే ఈ సంవత్సరానికి టార్గెట్ రూ.572.40 కోట్లు (This is 27.7 per cent).

అదేవిధంగా మేజర్ మినరల్స్, మైనర్ మినరల్స్ నుంచి ఎంతెంత ఆదాయం వస్తోందని అడిగారు. మేజర్ మినరల్స్‌కు సంబంధించి ఈ సంవత్సరానికి గాను రూ.572.40 కోట్లు టార్గెట్ వుండగా రూ. 418.50కోట్లు మేజర్ మినరల్స్ నుండి, మైనర్ మినరల్స్ ద్వారా 153.90 కోట్లు వ చ్చింది. అదేవిధంగా దరఖాస్తులకు సంబంధించి అడుగుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఫారెస్ట్ ల్యాండ్, రెవెన్యూ లాండ్, పట్టా ల్యాండ్ ఈ మూడు క్లాసిఫికేషన్స్‌లో ఎంతెంత విస్తీర్ణానికి సంబంధించి దరఖాస్తులు పెండింగులో వున్నాయని అడిగారు. ప్రత్యేకంగా మేజర్ మినరల్స్‌ను చూస్తే, రెవెన్యూ ల్యాండ్‌లో 19279 హెక్టార్లకు సంబంధించి దరఖాస్తులు పెండింగులో వున్నాయి. పట్టాల్యాండ్‌లో 3376 హెక్టార్లు, ఫారెస్ట్ ల్యాండులో1530 హెక్టార్ల విస్తీర్ణానికి సంబంధించి దరఖాస్తులు పెండింగులో వున్నాయి. మేజర్ మినరల్స్ విషయంలో టోటల్‌గా 429 దరఖాస్తులకు గాను, పై మూడు క్లాసిఫికేషన్స్‌ను కలుపుకుని 24185 హెక్టార్ల విస్తీర్ణానికి సంబంధించి పెండింగులో వుంది. మైనర్ మినరల్స్ విషయంలో రెవెన్యూ ల్యాండ్ 3060 హెక్టార్లు, పట్టాల్యాండ్ 110 హెక్టార్లు, ఫారెస్ట్ ల్యాండ్ 46 హెక్టార్లు, టోటల్ 3216 హెక్టార్ల విస్తీర్ణానికి సంబంధించి 1324 దరఖాస్తులు పెండింగులో వున్నాయి. అంతేగాకుండా ఒ.ఎన్.జి.సి. వారిది కూడా ఒక దరఖాస్తు వుంది, వారు ఇంకా ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు, 3690 స్క్వేర్ కిలోమీటర్స్‌కు సంబంధించి వారి దరఖాస్తు పెండింగులో వుంది.

గౌరవ సభ్యులు మాట్లాడుతూ, మార్చి వరకు మొత్తం దరఖాస్తులున్నాయి, కొత్తగా ఎన్ని గ్రాంటు చేశారని అడిగారు. మార్చి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి దరఖాస్తుల్లో మేజర్ మినరల్స్‌కు సంబంధించి 1177, అదర్‌దేన్ గ్రానైట్ 3727, గ్రానైట్ 947, మార్చి 31,1999 నాటికి మొత్తం కలుపుకుంటే 5851 దరఖాస్తులకు సంబంధించి లీజెస్‌ను మేము గ్రాంటు చేశాము. ఆగస్ట్ 15వరకు సుమారుగా 7184 దరఖాస్తులకు సంబంధించి లీజులను గ్రాంటు చేశాము, In between March and August, కొత్త లీజుల క్రింద గ్రాంటు చేసిన సంఖ్య1333 . ఇంత పెద్ద మొత్తంలో రాష్ట్రవ్యాప్తంగా 5850 దరఖాస్తులుంటే, మేము మైనింగు సదస్సులు పెట్టి, దరఖాస్తులను త్వరితగతిన పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకోవడం మూలంగా స్వల్పకాలంలో 1333 దరఖాస్తులను పరిశీలించి లీజులను గ్రాంటు చేయడం జరిగింది.

అదేవిధంగా గౌరవసభ్యులు మాట్లాడుతూ, ఐరన్ ఓర్ గురించి అడిగారు. ఇది రాష్ట్రంలో ప్రత్యేకంగా ఒంగోలు పట్టణానికి 12 కిలోమీటర్ల దూరంలో కొణిజేడు, మర్లపాడు గ్రామాల దగ్గర దాదాపు రెండు వందల మిలియన్ టన్నుల ఐరన్ ఓర్ వున్నట్లు కనుగొన్నారు. ఈ విషయంపై అక్కడ ఒక ప్లాంటును పెట్టడానికి కొన్ని సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. ఇలాంటి ఫ్యాక్టరీ కర్నాటక రాష్ట్రంలోని మంగళూరు పట్టణంలో ఒకటి వుంది. మన దగ్గర నాలుగైదు వందల కోట్ల రూపాయల ఇన్వెస్ట్‌మెంటుతో ఐరన్ ఓర్ పెల్లెట్స్‌ను తయారుచేసే అవకాశం వుంది. అక్కడ ప్లాంటును పెడితే నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు లభించే అవకాశం కూడా వుంది.

బీచ్ స్యాండ్ గురించి అడిగారు. రాష్ట్రంలో 960 కిలోమీటర్ల సముద్ర తీరం వుంది, ఇందులో బీచ్ స్యాండ్ ద్వారా గార్నైట్ మరియు ఇల్యూమనైట్ అనే రెండు ప్రత్యేకమైన, ప్రధానమైన ఖనిజాలు లభ్యమవుతున్నాయి, వాటికి సంబంధించి వాల్యూ ఎడిషన్ చేసి ఎక్స్‌పోర్టు చేసే అవకాశాలున్నాయి. వాటికి సంబంధించి ఒక ఇండస్ట్రీ రూపాన్ని తీసుకరావాలని ఎన్నో సంవత్సరాలనుంచి ఆలోచిస్తున్నాము . సంస్థలు ముందుకువస్తే, వారితో సమావేశాలు జరిపి, వారి దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, లీజులను గ్రాంటు చేసి, ఆ ఖనిజాలను వెలికితీయడానికి ప్రభుత్వం త్వరలోనే చర్యలు తీసుకుంటుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా సెమిప్రీషియస్ స్టోన్స్ గురించి గౌరవసభ్యులు చెప్పారు. ఇవి తూర్పుగోదావరి, విశాఖపట్నం ఈ రెండు జిల్లాల్లో అపారంగా వున్నాయి. ఇదంతా ఫారెస్ట్ ఏరియా క్రింద, ఏజన్సీ ఏరియా క్రింద వుంది, అదర్‌దేన్ ట్రైబల్స్, ట్రైబల్ కోఆపరేటివ్ సొసైటీలు, పబ్లిక్ సెక్టార్ సంస్థలు తప్ప వేరే సంస్థలు ఇక్కడికి రావడానికి అవకాశం లేదు కాబట్టి ట్రైకార్ కు 7 లీజులను గ్రాంటు చేశాం, విశాఖ జిల్లాలో మొత్తం 30 లీజులను గ్రాంటు చేసి ఎపిఎండిసి తో జాయింట్ వెంచర్‌లో ముందుకు వెళ్లడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. సోడాయాష్ గురించి అడిగారు, అది వయబుల్ కాదని డ్రాప్ కావడం జరిగింది.

శ్రీ గద్దె బాబూరావు:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ, 95-96, 96-97 నుంచి సంవత్సరానికి వచ్చే ఆదాయం గురించి చెప్పడం జరిగింది. అయితే 98-99లో, సంవత్సర క్రమంలో ఆదాయం తగ్గిపోవడానికి కారణమేమిటి? ఎందువల్ల తగ్గింది, దాన్నిఏమైనా రెక్టిఫై చేశారా? రాష్ట్రంలో మొత్తం ఎన్ని హెక్టార్లలో ఖనిజ సంపద వుంది, ఎన్ని హెక్లార్లలో ఖనిజాలు వెలికితీయడానికి అనుకూలంగా వుంది? ఎన్ని హెక్టార్లు, రిజర్వుడు ఫారెస్ట్‌లో అనుకూలంగా లేదు? దానికి సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో లోగ్రేడ్ మాంగనీస్ చాలా విస్తారంగా వున్న మాట వాస్తవం . వీటిని వెలికి తీయడానికి ఎ.పి. మైనింగు కార్పోరేషన్ మరియు ఎం.ఎం.టి.సి. లకు మాత్రమే 8 సంవత్సరాల క్రితం లీజుకు యివ్వడం జరిగింది. వారు పనిచేయడం లేదు, ఆదాయాన్ని తెచ్చే ప్రయత్నం చేయడంలేదు. కావున వారి లీజులను రద్దు చేసి వేరే వారికి ఇచ్చే అవకాశం వుందా? లేక పోతే వారి లీజులను, లైసెన్సులను పరిశీలించి వారి చేతనే ఆదాయాన్ని పెంచడానికి చర్యలు తీసుకుంటారా? 2000-2001 ఆర్థిక సంవత్సరానికి రూ.270 కోట్లు సమకూర్చుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రిగారు చెప్పడం జరిగింది. డెఫనెట్‌గా అంత మొత్తం వస్తుందా? లేదా? మంత్రిగారు క్లారిఫై చేయాలని కోరుతున్నాను. కొన్ని వివాదాస్పద లీజులున్నాయి, వాటికి సంబంధించిన దరఖాస్తులు పెండింగులో వున్నాయని అన్నారు, వాటికి సంబంధించి సంబంధిత జిల్లా కలెక్టర్లతోగాని, అధికారులతోగాని, లేదా మైనింగు దరఖాస్తు దారులతో అవగాహనా సదుస్సులు ఏమైనా పెట్టారా? ఎన్ని జిల్లాల్లో పెట్టారు? ఎన్ని దరఖాస్తులకు క్లారిఫికేషన్స్ యిచ్చారు? ఇంకా ఎన్ని దరఖాస్తులు క్లియర్ చేయవలసివుంది?
ఉ. 900

చివరగా, గనులశాఖలో లీజు దరఖాస్తులు ఆలస్యంకాకుండా మీరు తీసుకున్న చర్యలు ఏమిట? వెంటనే దరఖాస్తులు పరిశీలించి లీజుకు ఇచ్చి ఆదాయం వచ్చేందుకు అవకాశం కల్పిస్తారా? 11 జిల్లాల్లో బంగారు, వజ్రాలు ఉన్నాయని పదేపదే చెబుతున్నారు. వాటిని మీరు వెలికితీస్తే మన రాష్ట్రానికి చాలా ఎక్కువ ఆదాయం వస్తుంది. అటువంటి ప్రయత్నాలు ఏమైనా చేస్తున్నారా?

శ్రీ శీతంసెట్టి వెంకటేశ్వరరావు: అధ్యక్షా, పెద్ద తరహా ఖనిజాల విషయంలో వివాదాలు వస్తే కేంద్రప్రభుత్వం పరిష్కరిస్తుందని అంటున్నారు. ఆవిధంగా కేంద్రం వద్ద ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి? చిన్న తరహా ఖనిజాల విషయం రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుందిని చెబుతున్నారు. మీవద్ద ఆవిధంగా ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి? వాటిని పరిష్కరిస్తే మనకు ఎంత ఆదాయం వస్తుంది? అక్రమ త్రవ్వకాలవలన ఆదాయానికి గండిపడుతుందని అంటున్నారు. ఎన్ని కేసులు వారిపై బుక్‌చేశారు? గత 5 సంవత్సరాలుగా ఎంత ఆదాయం మీరు వారి నుండి రాబట్టారు?

డా. డి. శివరామ్(కందుకూరు): మేడమ్, ఈ సెమి ప్రెషస్ మినరల్స్ ఫారెస్ట్ ఏరియాల్లో ఉన్నాయి. ఇప్పుడు ఫారెస్ట్ ఏరియాస్‌లో కూడా దట్టమైన ఫారెస్ట్‌లేదు. చిట్టడవులు లేని ప్రాంతాల్లో అనాదిగా ఈ మినరల్స్‌ను వెలికితీసి జీవనోపాథి

కొనసాగిస్తున్న ట్రైబల్స్ ఉన్నారు. ఈమధ్య వాటన్నింటినీ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ క్రిందికి తీసుకువచ్చినందున వారు జీవనోపాధి కోల్పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. నిజానికి అక్కడ ఫారెస్ట్ లేని పరిస్థితి ఉంది. రాళ్లు, కొండలు మాత్రమే అక్కడ ఉన్నాయి. రోడ్లకు వేసే మెటల్ ఆ ప్రాంతాల్లో ఎక్కువగా ఉంది. ఈ సమస్యలు ప్రభుత్వం గుర్తించి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌వారికి ఆల్టర్‌నేటివ్‌గా వేరే ల్యాండ్ ఇచ్చి వాటిని మైనింగ్ డిపార్ట్‌మెంట్ క్రిందికి తీసుకువచ్చేవిధంగా చేసినట్లయితే ప్రభుత్వానికి ఆదాయం రావటమే కాకుండా అక్కడి గిరిజనులకు జీవనోపాధి కూడా కల్పించినట్లవుతుంది. ఈ చర్యలు ఇప్పటికే తీసుకున్నారా లేకపోతే ఇప్పుడు ప్రభుత్వం తరపున తీసుకోబోతున్నారా?

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, మనం లీజుకు ఇచ్చినదానికంటే ఎక్కువ ప్రాంతం లీజుదారులు ఆపరేట్ చేస్తున్న సంగతి వాస్తవమేనా? అటువంటివి ఏమైనా గుర్తించారా? గుర్తించినట్లయితే వారిపై ఏమైనా యాక్షన్ తీసుకున్నారా? చాలామంది సభ్యులు మైనింగ్‌ద్వారా ప్రభుత్వానికి ఆదాయం తెప్పించే విషయంలో చాలా సూచనలు, సలహాలు చేశారు. మైనింగ్ క్రొత్తగా జరుగుతున్న జిల్లాల్లో శ్రీకాకుళం జిల్లా ఒకటి. మైనింగ్ సెస్ గత 5 సంవత్సరాలుగా జిల్లాకు ఒక్క పైసా కూడా రాలేదని తెలిసింది. ఇచ్చారో, లేదో తమరిద్వారా తెలియచేయాలని కోరుతున్నాను. మైనింగ్ జరుగుతున్న ప్రాంతాల్లో రహదార్లు, వంతెనలు అధ్వాన్నంగా తయారవుతున్న విషయం వాస్తవమేనా? అయితే మీ శాఖ, పంచాయతీరాజ్‌శాఖ కలసి వాటికి ప్రత్యేకంగా మరమ్మత్తులు చేయటానికి లేక క్రొత్త రోడ్లు వేయటానికి, వంతెనలు క్రొత్తగా నిర్మించటానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? ఆయా ప్రాంతాలు మనకు మైనింగ్ ద్వారా ఎంతో ఆదాయాన్ని ఇస్తున్నప్పటికీ ఆ ప్రాంతాలకు ఎటువంటి న్యాయం జరగటంలేదు. రహదార్లు, వంతెనలు శిథిలమౌతున్నాయి కాబట్టి వాటిపైన ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ఆ ప్రాంతాలను అభివృద్ధిచేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. మీరు అందుకొరకు చర్యలు తీసుకుంటున్నారా, లేదా? ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో మంత్రిగారు చెప్పవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ పి. రాములు(అచ్చంపేట): అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలోని నా నియోజకవర్గమైన అచ్చంపేటలోని ఉప్పునూతల మండలం పెరుమెళ్ల గ్రామంలో గత 10 సంవత్సరాల క్రితం యురేనియం నిక్షేపాలు ఉన్నాయని ప్రముఖంగా పత్రికల్లో వచ్చింది. సంబంధిత సాంకేతిక నిపుణులు కూడా సందర్శించారు. ఇప్పటివరకు అక్కడ సర్వే పూర్తికాలేదు. అక్కడ యురేనియం నిక్షేపాలు ఉన్నాయా, లేదా? ఉన్నట్లయితే దయచేసి మంత్రిగారు ఇప్పటికైనా ఆ ప్రాంతాన్ని సర్వే చేయించి వాటిని వెలికితీసే ప్రయత్నాలు చేస్తారా?

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి: గౌరవసభ్యులు బాబూరావుగారు రూ.572 కోట్లు టార్గెట్ 2000-2001 నాటికి సాధిస్తామని ప్రకటించారు, తప్పనిసరిగా సాధిస్తాము. టార్గెట్‌ను సాధిస్తామనడంలో ఎటువంటి అనుమానం అవసరం లేదు. 1997-98లో రూ.480 కోట్లు సాధించగా 1998-99లో రూ.311 కోట్లుగా తగ్గటానికిగల కారణమేమిటని అడిగారు. కోల్ ద్వారా ఆ సంవత్సరం రూ.240 కోట్లు రావలసి ఉండగా ఆ సంవత్సరం కేవలం రూ.129 కోట్లు మాత్రమే వచ్చింది. తగ్గటానికి ప్రధాన కారణం అదే. దాని తర్వాత కోల్‌ను సింగరేణి కాలరీస్ ద్వారా ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేసింది. మైనింగ్ సదస్సులు ఎన్ని జిల్లాల్లో జరిగాయని అడిగారు. శ్రీకాకుళం, ప్రకాశం జిల్లాల్లో మైనింగ్ సదస్సులు జరిపాము. అక్కడ మంచి రిజల్ట్స్ వచ్చాయి. మైనింగ్ సదస్సులవల్ల ఎన్నో ఏళ్లనుండి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు అన్నింటికీ రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌వారు ' నో అబ్జక్షన్ ' సర్టిఫికేట్స్ ఇవ్వటంవల్ల సత్వర పరిష్కారం దొరికింది. సీతంశెట్టి వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ రాష్ట్రంలో డిస్‌ప్యూట్స్‌లో ఉన్నవాటి సంఖ్య ఎంత, ఎప్పటిలోగా పరిష్కారం చేస్తారని అడిగారు. 1999 సెప్టెంబర్‌వరకు 223 డిస్‌ప్యూటెడ్ కేసులు ఉన్నాయి, అక్టోబర్ తరువాత 55 కేసులు క్రొత్తగా వచ్చాయి, మొత్తం సుమారు 279 కేసులు. ఇందులో ఇప్పటికి 128 కేసులు డిస్పోజ్‌చేశాము, ఇంకా 151 డిస్పోజ్ చేయవలసిన కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అవి కూడా త్వరలోపూర్తిచేస్తామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. పెనాల్టీ ద్వారా ఎంత వసూలుచేశారని గౌరవసభ్యులు అడిగారు. రాష్ట్రంలో సెప్టెంబర్ 1998

నుండి మార్చ్ 1999 వరకు 2,279 కేసులు బుక్‌చేసి రూ.96,89,818 వసూలు చేయటం జరిగింది. 1999-2000 సంవత్సరంలో 3,137 కేసులు బుక్‌చేసి రూ.1,11,26,000 వసూలుచేశాము. అదేవిధంగా 2000-2001 జులైవరకు 998 కేసులు బుక్‌చేసి రూ.36,04,840 వసూలుచేశాము. మొత్తం కలిపి 6,414 కేసులలో రూ. 2,44,16,006 పెనాల్టీ వసూలుచేశాము. శివరామ్‌గారు చెప్పినట్లు సెమి ప్రెషస్ స్టోన్స్ అన్నీ ఫారెస్ట్‌లోనే ఉన్నాయి. వాటి విషయంలో ప్రాస్పెక్టివ్ లైసెన్స్ మాత్రమే ఇచ్చాము. అది ట్రైబల్ ఏరియా కాబట్టి ట్రైకార్‌కు వాటిని లీజుకు ఇచ్చాము. కేవలం అది ఫారెస్ట్ ల్యాండ్ మాత్రమే అయినట్లయితే ఎంత ఫారెస్ట్ ల్యాండ్ అయితే మనం తీసుకుంటున్నామో అంత ల్యాండ్‌ను సబ్‌స్టిట్యూట్‌గా ఇచ్చి, ఎఫోర్‌స్టేషన్ ఖర్చు కూడా ఇచ్చినట్లయితే గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారి ఎన్విరాన్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌వారు అనుమతి ఇస్తారు. ఇందులో ట్రైబల్ ఏరియా కూడా ఉంది కాబట్టి కేవలం ట్రైబల్ సంస్థకు లేక మరేదైనా ప్రభుత్వరంగ సంస్థకు మాత్రమే లీజుకు ఇవ్వాలి కాబట్టి ట్రైకార్‌కు లీజుకు ఇచ్చాము. ఈ మధ్యనే ఎ.పి.ఎమ్.డి.సి.కి 30 లీజెస్ గ్రాంటుచేశామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తు న్నాను.

ఉ.9.10 -

శ్రీ అచ్చన్నాయుడుగారు అడిగారు . లీజుకు ఇచ్చిన ఏరియా కంటె ఎక్కువ మైనింగు చేస్తే చర్యలు తీసుకుంటారా అని అడిగారు . ప్రతి నెల వీటి గురించి కాన్ఫరెన్సు ఏర్పాటు చేసుకుని,కంప్లయింట్సు వస్తే, చర్యలు తీసుకుంటాము . అప్పుడు లీజ్ రద్దు చేయడం జరుగుతుంది . పెనాల్టి కూడా విధించడం జరుగుతుంది . మైనింగు ద్వారా వచ్చే ఆదాయాన్ని లోకల్‌గా వుండే బాడీస్‌కు ఇవ్వాలని వుంది . గ్రామ పంచాయతిలకు 37 . 5 శాతం,. మండలాలకు 37 .5 శాతం జిల్లా పరిషత్తులకు 209 శాతం - ప్రపోర్షనేట్‌గా పంచడం జరుగుతున్నది . ఆ విధంగా ఇంతవరకు కొంత మొత్తాన్ని అడ్జస్టు చేశాము . మిగతా మొత్తాన్ని కూడా అడ్జస్టు చేయడం జరుగుతుంది . వారు అన్నట్లుగా ఏ ప్రాంతంలో అయితే మైనింగు చేయడం జరుగుతుందో ఆ ప్రాంతంలో బ్రిడ్జిలు, కల్వర్టులుకు డబ్బు ఖర్చు చేయడం జరుగుతుంది . దీనికి సంబంధిత సెక్రటరిస్‌ను పిలిచి మీటింగు పెట్టి, తగు సూచనలు ఇవ్వడం జరిగిందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను . శ్రీ రాములు గారు అడిగారు -- యురేనియం నిక్షేపాలు గురించి టాస్కు ఫోర్సు ఏర్పాటు చేశాము . ఒక టీమ్‌ను ఎన్ని జిల్లాలలో నిక్షేపాలు వున్నాయో ఇన్‌వెస్టిగేషన్ చేయడానికి, సిబ్బంధిని ఏర్పాటు చేశాము . అన్ని జిల్లాలలో కూడా ఇన్‌వెస్టిగేషన్ జరుగుతా వుంది . గౌరవసభ్యులు చెప్పినట్లు త్వరలోనే, ఈ నిక్షేపాలు వున్న చోటును విజిట్ చేసి, నిక్షేపాలు వుంటె, వాటిని వెలికి తీయడానికి తగిన ప్రయత్నాలు చేస్తామని వారికి తెలియుచేస్తున్నాను .

## జంట నగరాలలో మహిళా పోలీసుల బలగం

ప్ర నెం . 74 (1061)

శ్రీమతి పి వరలక్ష్మి, సర్వశ్రీ ఎస్ .చంద్రమోహన్ రెడ్డి(సర్వేపల్లి), ఎ వి సూర్యనారాయణ రాజు, జి .బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి), గద్దె బాబురావు, కె . కోటేశ్వరరావు, పల్లె రఘునాధరెడ్డి, సి . ముత్యంరెడ్డి, రమేష్ రాథోడ్(ఖానాపూర్), శీతంసెట్టి వెంకటేశ్వరరావు --

గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచాంం తెలియచేస్తారా?

(ఎ) 2001 సంవత్సరం ముగిసే నాటికి ప్రస్తుతమున్న మహిళా పోలీసుల సంఖ్యను ప్రస్తుతమున్న 186 నుండి 500 కు పెంచే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా?

(బి) జంటనగరాలలో మహిళల కోసం మరో 10 పోలీసుస్టేషన్ల అవసరం వున్న మాట వాస్తవమేనా?

(సి) అయితే, మహిళా పోలీసుల నియామకాలను ఎప్పుడు చేపట్టి పూర్తిచేస్తారు?

**హోం శాఖ మంత్రి ( శ్రీ టి.దేవేందర్‌గౌడ్):-**

(ఎ) లేదండి

(బి) లేదండి, స్తుతం సిసిఎస్, నార్త్ జోను, సౌత్‌జోను అనే 3 మహిళా పోలీసు స్టేషన్లు పని చేస్తున్నాయి . ( సి) ఈ శ్నకు తావు లేదు .

శ్రీమతి పి . వరలక్ష్మి:- అధ్యక్షా, రాష్ట్రంలో రోజురోజుకు మహిళలపై జరుగుచున్న అత్యాచారాలను దృష్టిలో పెట్టుకుని మహిళా పోలీసు స్టే షన్లను ఎక్కువ పెట్టవలసిన అవసరం వుంది . రాష్ట్రంలో వున్న ముఖ్యపటణాలలో ఈ మహిళా పోలీసు స్టేషన్లు ఎంతైనా అవసరం వుంది . అలాగే, వుమెన్ పోలీసును కూడా వారి స్ట్రెంత్‌ను పెంచే ఆలోచన ఏమైనా వుందా? ఎందుకంటె , ఈ మధ్య మనం చూస్తున్నాము -- ఏజిటేషన్స్‌లో, ధర్నాలు ఎక్కువ మంది మహిళలు పార్టిసిపేట్ చేస్తున్నారు . వారిని ఒక్కొక్క సారి అదుపులోకి తీసుకోవాలంటె , మహిళా పోలీసులు తక్కువగా వున్నాజరు . అందువల్ల మగపోలీసులు పని చేయాల్సి వుంటుంది . దీనిని కొందరు మహిళలు రాజకీయం చేసే అవకాశం వుంది . కనుక వుమెన్ పోలీసుల స్ట్రెంత్ ఇన్‌క్రీజ్ చేయాల్సిన ఆవశ్యకత చాలా వుంది . అలాగే విశాఖపట్నంలో ఒక పోలీసు స్టేషన్ వుంది . ఇది మొత్తం జిల్లాలోనే ఒకటి వుంది . మీద్వారా మంత్రివర్యులను అడుగుచున్నాను . ఇంకా మహిళా పోలీసు స్టేషన్లను స్థాపించే ప్రతిపాదన ఏమైనా వుందా? ప్రత్యేకంగా గాజువాక ఏరియాలో పెట్టడానికి అవకాశం వుందా? ప్రస్తుతం విశాఖపట్నంలో 2000 పోలీసు సిబ్బంధి వుంటె, కేవలం 9ం మంది మాత్రమే వున్నారు . వీరి సంఖ్యను పెంచే అవకాశం వుందా? ఇంకా 100 మందిని రిక్రూట్ చేసుకునే అవకాశం వుందా? ప్రస్తుతం విశాఖపట్నంలో, మహిళా పోలీసు స్టేషన్ల వారికి పూర్తి అధికారాలు లేవు -- ఎఫ్ ఐఆర్ . ఫైలు చేసే అవకాశం లేదు . కనుక వారికి సంపూర్ణ అధికారాలు ఇచ్చే అవకాశం వుందాని మీద్వారా అడుగుచున్నాను .

శ్రీ టి . దేవేందర్ గౌడ్:- గౌరవసభ్యురాలు చెప్పినట్లుగా, ఈనాడు వున్న మహిళా పోలీసు కానిస్టెబుల్స్ సంఖ్య సరిపోదు . ఆ విషయం ప్రభుత్వ దృష్టిలో కూడా వుంది విశాఖపట్నంలో, ఇంకో పోలీసు స్టేషన్ గురించి వారు ప్రతిపాధించారు .వారి ప్రతిపాదనను పరిశీలిస్తాము . వుమెన్ కానిస్టేబుల్స్‌ను ఎక్కువ తీసుకోవాలనేది వాస్తవం . ఎందుకంటె, ఈ మధ్యకాలంలో, డ్వాక్రా లాంటి కార్యక్రమాల ద్వారా మహిళలు చాలా ఛైతన్యవంతురాలు అవుతున్న మాట వాస్తవం . మహిళా కానిస్టేబుల్స్ కూడా అవసరం వుందని ప్రభుత్వ దృష్టిలో వుంది . కనుక ఆ సంఖ్యను పెంచడానికి ప్రయత్నం చేస్తాము .

శ్రీ ఎస్ . చంద్రమోహన్ రెడ్డి :- మొత్తం రాష్ట్రంలో మహిళా పోలీసుల సంఖ్య ఎంత వుంది? ఇంకెంత పెంచాల్సిన అవసరం వుంది? అలాగే, మహిళా పోలీసు స్టేషన్లు ఈరోజు ఎన్ని వున్నాయి? ఇపుడు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఉన్నాయి . వాటిని ఇ డివిజనల్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసే ఆలోచన ఏమైనా వుందా? ఒక్క మహిళా పోలీసు స్టేషన్లలో తప్ప మిగతా పోలీసు స్టేషన్లలో లెడి ఎస్ఐ ని రిక్రూట్ చేసే అవకాశాలున్నాయా? భద్రత విషయంలో ఈ మహిళా పోలీసు స్టేషన్లలో కొన్ని ఇబ్బంధులు ఎదుర్కొంటున్నారు .వారి భద్రత కోసం ఏమైనా ఎక్స్‌ట్రా చర్యలు తీసుకుంటున్నారా?

శ్రీ టి . దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, గౌరవ చంద్రమోహన్ రెడ్డిగారు అన్నట్లు 1250 మంది స్ట్రెంత్ వుంది . ఇపుడు రాష్ట్రంలో ఒ క డిఎస్‌పి . ఒక ఇన్‌స్పెక్టరు, 50 మంది హెడ్ కానిస్టెబుల్స్, 1157 మంది కానిస్టెబుల్స్ వున్నారు . 28 పోలీసు స్టేషన్స్ ఉన్నాయి . డివిజౌన్ స్థాయిలో, వుంటె, బాగుంటుందని అన్నారు . డివిజౌన్స్ అంటె చాలా పెద్ద సంఖ్య కావాలి . కనుక ఇప్పుడు ఉన్న స్ట్రెంత్ ప్రభుత్వ దృష్టిలో వున్నది సరిపోదు . స్ట్రెంత్‌ను పెంచడానికి ప్రయత్నం చేస్తాము . కొన్ని మహిళా కానిస్టెబుల్స్, ఆఫీసర్స్ కొన్ని ఇబ్బంధులను ఎదుర్కొంటున్నారని అన్నారు -- వీటకి సంబంధించిన కంప్లయింట్సు కూడా వున్నాయి . వాటిని కూడా సరిచేయడానికి ప్రయత్నం చేస్తాము .

శ్రీ జి . బుచ్చయ్య చౌదరి:- అధ్యక్షా, స్పెసిఫిక్‌గా హైదరాబాదుకు సంబంధించిన క్వశ్చన్ వేయడం జరిగింది. మొత్తం 9వేల మంది సిబ్బంధి వుంటె, కేవలం200 మంది మహిళలు, సిబ్బంధితో పోలీసు స్టేషన్లను నడపడం జరుగుతంది . రేషియో చాలా తక్కువగా వుంది అని ప్రభుత్వం గ్రహించిందా? నేరాల సంఖ్య కూడా పెరుగుతున్నది . మహిళా సదస్సులు జరుగుతున్నాయి . హైదరాబాదు-సికిందరాబాద్ జంటనగరాలలో మహిళా స్టేషన్సు సంఖ్యను పెంచడానికి వెంటనే పరిశీలన చేస్తారా? రెండవది -- ఇతర డిపార్టు మెంట్సులో, ఆర్‌టిసిలో గాని, ఇక్కడ గాని మహిళా సిబ్బంధిని పెంచడం జరుగుతుందా? రాష్ట్రస్థాయిలో మొత్తం సిబ్బంధి ఎంత రేషియో వుంది? మహిళల్లో చైతన్యం వచ్చిన తరువాత, మహిళలు ఎన్నో సమస్యలతో పోలీసు స్టేషన్లకు వస్తున్నారు . మహిళల్లో కూడా నేరస్తుల సంఖ్య పెరుగుతూ వుంది . వాటిని అరికట్టడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? మహిళా పోలీసు స్టేషన్లు ఇక ముందు పెట్టడానికి పరిశీలిస్తారా? ఇది తెలియ చేయాల్సిందిగా కోరుచున్నాను .

శ్రీ టి . దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, శ్రీ బుచ్చయ్య చౌదరిగారు చెప్పినట్లు, హైదరాబాదు సిటిలో చాలా తక్కువ సంఖ్యలో అనగా 22208 మంది మాత్రమే వుమెన్ పోలీసులు ఇవున్నారు . 8 మంది ఎస్‌ఐలు, 17 మంది హెడ్ కానిస్టెబుల్స్, 182 మంది కానిస్టెబుల్స్ ఉన్నారు . పోలీసు కమిషనరుగారు ఒక ప్రపోజల్ కూడా పంపించారు . వెస్టు, ఈస్టు జోన్‌లలో ఒక మహిళా పోలీసు స్టేషన్ ఎక్స్‌ట్రా ఇవ్వాలని ప్రపోజల్ పంపించారు . ఫైనాన్షియల్ పొజిషన్ వల్ల ఇవ్వలేకపోయాము . మళ్లీ ప్రపోజల్ తెప్పించుకుని, ఇంకా ఎక్కువ మంది కానిస్టెబుల్స్‌ను నియమించడం జరుగుతుంది . వాటిని పరిశీలించి వారికి తగిన విధంగా స్ట్రెంత్ పెంచడానికి చర్యలు తీసుకుంటామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను .

శ్రీ కె . కోటశ్వరరావు :- అధ్యక్షా, పోలీసు స్టెషన్ల రికార్డు చూస్తె, ఈ నాడు సంఖ్య చాలా తక్కువగా వుంది . జంటనగరాలలో ఇపుడు చెప్పినట్లుగా వ్యత్యాసం చాలా ఎక్కువగా వుంది . ప్రధానంగా జిల్లా కేంద్రాలలో మాత్రమే పోలీసులు ఉన్నారు . అన్ని డివిజన్లలో పోలీసు స్టేషన్లను పెట్టడం సాధ్యం కాకపోయినా, కొన్ని సెలెక్టెడ్ డివిజన్స్‌లలో అయినా మహిళా పోలీసు స్టేషన్లను స్థాపించే అవకాశం ఈ ప్రభుత్వానికి వుందా? అని మంత్రిగారిని అడుగుచున్నాను . ఇండస్ట్రియల్ మాస్ వున్న కొత్తగూడెం, లాంటి పట్టణాలలో , కేంద్రాలలో మహిళా పోలీసు స్టేషన్లు వచ్చే అవకాశం వుందాని అడుగుచున్నాను .

ఉ.9.20

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః ఇంతకు ముందే చెప్పాను. సంఖ్య చాలా తక్కువగా ఉంది. అవసరాలు చాలా ఉన్నాయి. ఏ ప్రాంతాలలో స్పెసిఫిక్‌గా అవసరం ఉందో ఎనలైజ్ చేస్తాము. ఎక్కడ అవసరమో, అక్కడ సంఖ్య పెంచి, అదనంగా పోలీస్‌స్టేషన్స్‌ను ఓపెన్ చేసే ఆలోచన ప్రభుత్వ దృష్టిలో ఉంది.

మేడమ్ స్పీకర్: 75( 557) ప్రశ్నను వాయిదా వేస్తున్నాను.

## విశాఖపట్నంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి

ప్రశ్న నెం .76 (1066)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి, శ్రీమతి పి. వరలక్ష్మి, సర్వశ్రీ గద్దె బాబూరావు, ఎ.వి. సూర్యనారాయణ రాజు, పల్లె రఘునాథరెడ్డి, ఎస్. చంద్రమోహన్ రెడ్డి, రమేష్ రాథోడ్, సి. ముత్యంరెడ్డి, కె. కోటేశ్వర రావు: గౌరవనీయులైన పర్యాటక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

ఎ. విశాఖపట్నంలోను, దాని చుట్టుప్రక్కల గల పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి పరచడానికి రాష్ట్రప్రభుత్వం ఔత్సాహికులను ఆహ్వానించిన మాట వాస్తవమేనా?

బి: రాష్ట్రప్రభుత్వం, ఓషన్ వరల్డ్, డాల్ఫిన్ పార్కులనే కాకుండా, జోడుగుల్లపాలెం, సాగర్‌నగర్, ఎండాడ, తోట్లకొండ్ల, మంగమ్రిపేట్ల భీమిలి మొదలైన వాటి వద్ద ఆరు బీచ్ రిసార్ట్‌లను అభివృద్ధి పరచడానికి ప్రణాళికను రూపొందిస్తున్న మాట కూడా వాస్తవమేనా ?

సి: అయితే ఆ ప్రాంతాలను పర్యాటక స్థలాలుగా ఎప్పటికల్లా అభివృద్ధి పరుస్తారు?

**పర్యాటక, చక్కెర శాఖ మంత్రి ( శ్రీ ఇ. పెద్దిరెడ్డి)**

ఎ: అవునండీ.
బి: అవునండీ.
సి: వేలంపాటలు, డాక్యుమెంట్ల ప్రీ క్వాలిఫికేషన్ ఖరారు అయిన తరువాత, ఆ ప్రాజెక్టులను వెంటనే చేపట్టడమవుతుంది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, సహజ ప్రకృతి వనరులు కలిగిన విశాఖపట్నం, చుట్టుప్రక్కల ప్రాంతాలను టూరిజం ప్రాజెక్టు క్రింద అభివృద్ధిపరచడానికి చర్యలు తీసుకుంటున్నారా? ఆ కార్యక్రమాలేమిటి? దగ్గరలో కల బొర్రా, అరకులోయలకు ప్యాకేజ్ టూర్స్ నిర్వహణకు ఏం చర్యలు తీసుకుంటున్నారు? మొత్తం కోస్తా ప్రాంతంలో కాకినాడ రోప్ ఆఫ్ ల్యాండ్, విజయవాడలో భవానీ ఐల్యాండ్, రాజమండ్రి వద్ద పిచుకలంకలపై దృష్టి పెట్టి యాత్రా స్థలాలుగా తీర్చిదిద్దడానికి తీసుకునే చర్యలేమిటి? బొర్రా గుహల వద్ద రెస్ట్ హౌస్, టాయిలెట్స్ లేని విషయం మీ దృష్టికి వచ్చిందా? తగిన సౌకర్యాలకు వెంటనే తీసుకునే చర్యలేవిటి? అయితే ప్రాంతాలను పర్యాటక స్థలాలుగా ఎప్పటిలోగా అభివృద్ధి పరుస్తారు? విశాఖపట్నం కేంద్రంలో భీమిలీ రోడ్డు, ఓషన్ పార్క్ డెవలప్‌మెంట్‌కు ఏం చర్యలు తీసుకున్నారు?

శ్రీ ఇ.పెద్దిరెడ్డిః మన రాష్ట్రంలోని పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చెయ్యడానికి మనకెన్నో సహజ వనరులున్నాయి. దురదృష్టవశాత్తు దశాబ్దాల నుంచీ ప్రపంచమంతా కూడా పోటీ పడుతూ పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేస్తుంటే, మన దేశంలో, ముఖ్యంగా మన రాష్ట్రంలో ఉన్న సహజ వనరుల ఆధారంగా పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసుకోలేకపోతున్నాము. ఈ ప్రభుత్వం రెండు, మూడు సంవత్సరాల నుంచి రాష్ట్రంలో గల ప్రధాన కేంద్రాలను అభివృద్ధి చెయ్యాలనే ఉద్దేశంతో వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ ఇచ్చిన కాన్సెప్ట్ ప్రకారం ఆ ప్రాంతాలను టూరిజం కేంద్రాలుగా అభివృద్ధి చెయ్యవచ్చనేది దృష్టిలో పెట్టుకుని, ప్రధానంగా విశాఖపట్నం ప్రధాన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెయ్యాలనే నిర్ణయానికి వచ్చింది. ప్రధానంగా కె.పి.ఎం .జి కన్సల్టెన్సీ ఇచ్చిన రిపోర్టు ప్రకారం మనకు ప్రధానమైన సీ కోస్టల్ బెల్ట్ ఉంది. ఏ దేశంలోను, ఏ రాష్ట్రానికి లేని 1000 కి. మి. బెల్ట్ మనకు ఉంది. ఫారెస్ట్ బ్యాక్‌గ్రౌండ్ ఉంది. సహజ ప్రకృతిని దృష్టిలో పెట్టుకుని, బీచ్ రిసార్ట్స్ కానీ హెరిటేజ్ సైట్స్ కానీ, అమ్యూజ్‌మెంట్ సెంటర్స్ కానీ డెవలప్ చెయ్యాలని, కె.పి.ఎం .జి రిపోర్టు ప్రకారం, ఇప్పటి వరకూ 25 ప్రాజెక్టులను విశాఖపట్నంలో అభివృద్ధి చెయ్యాలని ఒక నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది. అందులో బీచ్ రిసోర్సెస్ ఆరు ప్రదేశాలలో డెవలప్ చెయ్యాలని ఉంది. రుషికొండ, తోట్లకొండ, సాగర్‌నగర్, ఎం డాడ, భీమిలీ, మంగమ్రిపేటలలో డెవలప్ చెయ్యాలి. చారిత్రాత్మకంగా బుద్ధిక్ సర్క్యూట్స్ ఉన్నాయి. తోట్లకొండ, బావికొండ, శంకరం అనే మూడు కేంద్రాలను అభివృద్ధి చెయ్యాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. అందులో ముఖ్యంగా విశాఖపట్నంలో భీమిలీ హోటల్స్ అండ్ రిసార్ట్స్ డెవలప్ చెయ్యాలని, కొండగరివలో కాటేజ్‌లు, బర్డ్స్ శాంక్చ్యురీ డెవలప్ చెయ్యాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. మంగమ్రిపేట, తొట్లకొండ, సింహాచలం, కైలాసగిరి, బావికొండలకు రోప్‌వేలు అభివృద్ధి చెయ్యాలనే ప్రతిపాదనలు పెట్టాము. సిటీలో సిటీసెంటర్ ప్లాజా డెవలప్‌చెయ్యాలని, భీమిలీలో గోల్ఫ్ సెంటర్‌ను డెవలప్ చెయ్యాలని, ఈ విధంగా 25 ప్రాజెక్టులకు గాను అడ్వర్టయిజ్ చేశాము. అందుకుగాను 13 అప్లికేషన్స్ వచ్చి, ఇంట్రెస్ట్ చూపడం జరిగింది. అందులో 7గురు బీచ్ రిసార్ట్స్, ఇతర ఐటెమ్స్ డెవలప్‌మెంట్‌కు ప్రీ క్వాలిఫై చేయబడ్డారు. ఆగస్టు 10వ తేదీన రుషికొండకు రెండు బిడ్స్‌లో ఫైనల్ బిడ్స్ ఎక్స్‌టెండింగ్‌కు ఉన్నాయి. వీలయినంత వరకు అంతర్జాతీయ ప్రమాణాలు గల పర్యాటక కేంద్రాలుగా విశాఖపట్నంలో గల ఈ కేంద్రాలను అభివృద్ధి చెయ్యాలనే కృతనిశ్చయంతో కార్యక్రమాలను చేపట్టి ముందుకు పోతున్నాము. ఈ రోజు వస్తున్న రెస్పాన్స్‌ని బట్టి చూస్తే పెద్ద మొత్తంలో తప్పకుండా ఇన్వెస్ట్‌మెంట్స్ తీసుకురావడం ద్వారా ఈ ప్రాంతాలను అభివృద్ధి చేసే అవకాశం పూర్తిగా ఉంది. బుచ్చయ్య చౌదరిగారు చెప్పారు. అరకులోయ, బొర్రా గుహల గురించి అడిగారు. అవి భగవంతుడు ప్రసాదించిన వరాలు. ఆ ప్రాంతాలను అభివృద్ధి చేసే అవసరం ఉంది. ట్రయిబల్ జోన్‌గా గల ఏరియాలను ప్రయివటైజేషన్ ద్వారా డెవలప్ చేసే దానికి ఇబ్బంది ఉంది. ప్రభుత్వపరంగా వీలయినంతవరకు ప్రాముఖ్యత కలిగిన కార్యక్రమాలను చేపట్టి, గెస్ట్‌హవుస్‌లను డెవలప్ చేసే అవకాశం, అబ్జర్వేటరీ ఫార్మ్స్ ప్రవేశపెట్టడం, ఓల్డ్ పోర్ట్స్‌ను డెవలప్ చేయడం, గేస్ట్‌హవుస్‌లను నిర్మించడం చెయ్యాలని నిర్ణయించడం జరిగింది. ఎప్పటికప్పుడు ఎమినిటీస్‌ను ఇంప్రూవ్ చేస్తున్నాము. గతంలో సరైన ఫెసిలిటీస్ లేని మాట నిజమే. ఇప్పుడు డెవలప్ చేస్తున్నాము. భవిష్యత్తులో తప్పకుండా డెవలప్ చేస్తాము. అరకును బ్యూటిఫుల్ ప్లేస్‌గా డెవలప్ చేస్తాము. సీ కోస్టల్ బెల్ట్ ప్రాంతంలో ఇతర కార్యక్రమాలను గురించి అడిగారు. రోప్ ఐల్యాండ్, పిచికల ఐల్యాండ్, భవానీ ఐల్యాండ్ వంటి ప్రాంతాలను అభివృద్ధి చెయ్యాలనే ఆలోచనతో ముందుకు పోతున్నాము. విజన్ 2020 ప్రకారం టూరిజంను ప్రధానంగా పరిశ్రమగా గుర్తించి, 20 సంవత్సరాల ప్రగతిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి,50 లక్షల మందికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఉపాధి కల్పించాలని ప్రభుత్వ లక్ష్యం . వ్యవసాయం, ఇండస్ట్రీస్ తరువాత టూరిజంను పరిశ్రమగా తీసుకుని ముందుకు పోతున్నాము.

SMT. P. VARALAKSHMI: Madam Speaker, Visakahapatnam has the scenic beauty and it has a lot of potentiality to become one of the tourist centres in the state. In the recent past, the State Government has identified a number of locations to develop as tourist centres in Visakhapatnam. For example, Totlakonda and other places in this district have already been identified. But, to my surprise, Yarada village which is a beautifful valley with the sea-shore and scenic beauty, does not have proper approach road thereby the visitors are unable to visit this valley. Madam Speaker, my request to the

government, through you, is that let the Hon'ble Minister for Tourism take that village into consideration while developing the selected locations as tourist centres. Further, in the recent past, there have been umpteen number of encroachments on the beach side in Visakhapatnam and some private companies are constructing apartments and hotels. In this connection, I would like to know from the government as to whether there is any uniform policy in connection with the constructions on the beach side. As far as my knowledge goes, there are strict rules against constructions on the beach side. So as to avoid these constructions on the beach side, is the government initiating any action on the parties concerned.?

ఉ. 9.30

శ్రీ రమేష్ రాథోడ్ :- అధ్యక్షా, విశాఖపట్నంతోబాటు వేరే జిల్లాల్లో కుడా పర్యాటక కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ఏమైనా ఆలోచన ఉన్నదా? ఒకవేళ ఉంటే ఆదిలాబాదు జిల్లా మహారాష్ట్ర బోర్డరుగా ఉండడం వల్ల, ఆదిలాబాదు జిల్లాను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉన్నదా? గత సంవత్సరం కడెం ప్రాజక్టు పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలని అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వడం జరిగింది. అది ఎప్పటిలోగా ప్రారంభిస్తున్నారు. మంత్రిగారు సమధానం చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి ఎస్ . హైమవతీ దేవి(శృంగవరపుకోట). :- అధ్యక్షా, విశాఖపట్నం జిల్లాలోని ఎస్ కోట కాన్‌స్టిట్యుయన్సీలో ఉన్న అరకువేలీ ప్రాంతం అభివృద్ధిపరచడానికి ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తున్నట్లు గౌరవ మంత్రివర్యులలు తెలియజేశారు. ఈ మధ్య స్పెషల్ ట్రైన్స్ వేస్తున్నట్లు చెప్పారు. ఎప్పటిలోగా వేస్తారు? అదే విధంగా ఆ ప్రాంతం చూసినట్లయితే అది మన రాష్ట్రంలోనే మహత్తరమైన ప్రదేశము. అందమైన ప్రదేశము. అటువంటి ప్రదేశాన్నిభవిష్యత్తులో ఊటీ కొడైకెనాల్ లాగా తయారు చేయడానికి ఏదైనా భారీ ప్రాజెక్టు తయారు చేస్తున్నారా? మన ప్రభుత్వం టూరిజం మీద ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి టూరిజం ప్రాంతాన్ని బాగా డెవలప్ చేయడానికి ముందుకు వెళుతున్నది. అదే విధంగా అరకు కూడా ఊటీ, కొడైకెనాల్ లాగా భారి ప్రాజెక్టుగా చేయడానికి ఆలోచన ఉన్నదా?

అదే విధంగా విజయనగరం జిల్లాలో మా ఎస్ కోట కాన్‌స్టిట్యుయన్సీలో తాటిపూడి ప్రాంతాన్ని ఈ మధ్య కాలంలో జిల్లా మినిస్టర్ గారైన అశోక్‌గజపతి రాజు గారు కూడా ప్రత్యేకమైన శ్రద్ధ వహించి, ఆ ప్రాంతాన్ని టూరిస్ట్ ప్లేస్‌గా తయారు చేయాలని ఆలోచన ఉన్నట్లగ చెప్పడం జరిగింది. దానిని కూడా టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేయడానికి ఏమైనా సహకరిస్తారా? గౌరవ మంత్రిగారిని సమాధానం చెప్పవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

డా. కె. రేవతీపతి(టెక్కలి):- అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో ముఖ్యంగా నా నియోజక వర్గంలో ఆఫ్రికా ఖండం నుంచి ఆంధ్ర రాష్ట్రానికి టెక్కలిలో తేలి నీలాపురం కొల్లేటి ప్రాంతానికి పెలికాన్ బర్డ్స్ సంవత్సరంలో 6 నెలలు వలస రావడం జరుగుతుంది. ఇంత ప్రాముఖ్యం కలిగిన తేలినీలాపురం గ్రామాన్ని టూరిస్ట్ ప్రాంతంగా చేయడానికి ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదు. ఆ ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉన్నదా? లేదా?

అదే విధంగా టెక్కలి ప్రాంతంలో విశాఖపట్నం దాటిన తరువాత ఆంధ్రరాష్ట్ర చివరి బోర్డరు వరకూ నేషనల్ హైవేస్‌కి ఇరువైపులా ఒకవైపు 500 ఎకరాలు విస్తీర్ణం కలిగిన రిజర్వాయర్ ఉంది. అదే విధంగా కుడివైపు చూసుకుంటే కొండలు ఉన్న చక్కనైన అందమైన ప్రదేశం ఉంది. కాబట్టి మదనగోపాల్ సాగర్ ప్రాంతాన్ని టూరిజం స్పాట్‌గా చేయాలని, అదే విధంగా

భావనపాడు ఫిషింగ్ హార్బర్‌ను ఇంతవరకు అభివృద్ధి చేయకపోయినా, ఆ ప్రాంతాన్ని టూరిస్ట్ ప్రాంతంగా మార్చే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా?

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డి:- అధ్యక్షా, మార్చి 10 న గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు నెల్లూరు జిల్లాలో మహిపాడు బీచ్‌ని ఎన్.టి.ఆర్ మెమోరియల్ బీచ్‌గా డెవలప్ చేస్తామని వాగ్ధానం చేశారు. పిమ్మట కోటి రూపాయలు పెట్టి బీచ్‌కు వెళ్లేంతవరకు బకింగ్‌హామ్ కెనాల్ మీద బ్రిడ్జి నిర్మాణం కూడా పూర్తి కావస్తున్నది కాని బీచ్ డెవలప్‌మెంట్ కొరకు ఇంతవరకు ఎలాంటి ఉత్తరువులు రాలేదు. దానిని ఎప్పుడు శాంక్షన్ చేస్తారు? ఎప్పుడు పూర్తి చేస్తారు? ముఖ్యమంత్రి గారి వాగ్ధానం మీకు గుర్తు ఉన్నదా?

శ్రీ గద్దె బాబూరావు: అధ్యక్షా, విశాఖపట్నం అభివృద్ధి చేయడానికి విదేశాల నుంచి కూడా పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానిస్తున్నాము అన్నారు. అది జరిగిందా? ఎప్పటిలోగా జరుగుతుంది? అలాగే విశాఖపట్నం చుట్టుప్రక్కల ఈ టూరిజంను డెవలప్ చేయడానికి ప్రైవేట్ పార్టీస్‌ని ఆహ్వానించి టెండర్స్ పిలుస్తున్నారు. అది కూడా కాకుండా తమకు తెలుసు. విశాఖపట్నంలో కైలాసగిరి, భీముని పట్నం అలాగే కైలాసగిరి టు సింహాచలం రోప్‌వేస్ వేస్తామని టూరిజం డిపార్టుమెంట్ వారు ప్రతిపాదన పెట్టారు. అది ఎంతవరకు వచ్చింది? ఎప్పటిలోగా ఈ ప్రతిపాదనను పూర్తి చేస్తారు? అలాగే ఇందాక చెప్పినట్లు తాటిపూడి రిజర్వాయర్ – విజయనగరానికి టూరిజం మినిస్టరు గారు ఇన్‌ఛార్జి మంత్రిగా ఉన్నారు కబట్టి తాటిపూడి రిజర్వాయర్ అభివృద్ధి చేయడానికి వారు స్వయంగా రెండు సార్లు చూసి స్కూటర్ బోట్స్, వాటర్ బోట్స్ ఏర్పాటు చేయడం జరిగింది. దానిని పూర్తిగా మూడు కోట్ల రూపాయలు పెట్టి అభివృద్ధి చేస్తున్నారు. ఎప్పటిలోగా చేస్తారు? శ్రీకాకుళం జిల్లాలో గార మండలంలో శాలిహోండం అని ఒక మంచి చరిత్రాత్మకమైన టూరిజం స్పాట్ ఉంది. దానిని మీరు అభివృద్ధి చేస్తున్నారా? ఎప్పటిలోగా చేస్తారు?

శ్రీ ఇ. పెద్దిరెడ్డి:- గౌరవ సభ్యులు వారి వారి జిల్లాల్లో వారి వారి నియోజక వర్గాలలో ఉన్నటువంటి పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి పరచుకోవడానికి వారు చూపిస్తున్న ఆశక్తికి నా కృతజ్ఞతలు. గౌరవ శాసన సభ్యురాలు వరలక్ష్మిగారు యారాడ విషయం గురించి బీచ్ రిసార్ట్స్ డెవలప్ చేయడానికి ఎలాంటి చర్యలు చేపడతారని అన్నారు. యారాడ కూడా మేము అడ్వర్టయిజ్ చేయడం జరిగింది. రమేష్ రాథోడ్ గారు కడెం ప్రాజెక్టు గురించి ఆ ప్రాంతంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టాలనుకుంటున్నారు అనిఅడిగారు. అక్కడ కూడా ఎంతో పచ్చటి పర్యాటక కేంద్రం ఉంది. దానిని కూడా టూరిజమ్ స్పాట్‌గా చేయాలని బోటింగ్ ప్రవేశపెడితే భవిష్యత్తులో బాగుంటుందనే ఆలోచన చేయడం జరిగింది. బాసర కూడా డెవలప్ చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. హైమవతి గారు అరకు వేలీ గురించి చెప్పారు. ఆ యొక్క పరిసర ప్రాంతాల గురించి చెప్పారు. ఊటీ లాగా కొడైకెనాల్ లాగా తయారు చేయాలని అన్నారు. నిజానికి దానిని మరో ఊటీ, కొడైకెనాల్ లాగా తయారు చేయాలనే మా యొక్క ఆలోచన. అదే ఆలోచనతో మేము ముందుకు పోతున్నామని గౌరవ సభ్యురాలికి తెలియజేస్తున్నాను. బాబూరావు గారు, చంద్రమోహన్ రెడ్డి గారు, రేవతిపతి గారు కూడా వారి వారి ప్రాంతాలలోని మహిపాడు బీచ్‌ను కూడా డెవలప్ చేయాలని అన్నారు. నేను మొదలే చెప్పాను. విశాఖపట్నానికి సంబంధించిన ప్రశ్న కనుక అంతవరకే చెప్పడం జరిగింది. టోటల్ సీ కోస్ట్ బెల్ట్‌లో ప్రకాశం, నెల్లూరు, గుంటూరు జిల్లాలలో ఎక్కడైతే బీచ్ రిసార్ట్స్ డెవలప్ చేయడానికి అవకాశం ఉన్నదో వాటిని ఐడెంటిఫై చేస్తున్నాము. అన్ని ప్రాంతాలలో వరుసక్రమంలో అభివృద్ధి చేయాలనుకుంటున్నాము. అన్నీ ఒకేసారి అభివృద్ధి చేయాలన్నా ఒకేసారి జరగవు కాబట్టి ఫేజ్డ్ మ్యానర్‌లో ప్రయత్నం చేస్తున్నాము. తప్పకుండా వారు చెప్పినట్లు నెల్లూరు మహిపాడు బీచ్ కూడా డెవలప్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

బాబూరావు గారు చెప్పినట్లు తోట్లకొండ, బావికొండ రోప్‌వేస్ గురించి చెప్పారు. అడ్వర్టయిజ్‌మెంట్ చేయడం జరిగింది. అప్లికేషన్స్ వచ్చాయి. రీ నోటిఫికేషన్‌అయింది. టెక్నికల్ బిడ్స్, కమర్షియల్ బిడ్స్ కూడా ఫైనలైజ్ చేసి వర్కవుట్ చేయడం

జరుగుతుంది. తాటిపూడి రిజర్వాయర్ విషయంలో టేకప్ చేస్తున్నాము. దానిని కూడా డెవలప్ చేస్తున్నాము. డిస్ట్రిక్ట్ ప్రమోషన్ కౌన్సిలింగ్ ద్వారా ఈ పనులు అన్నీ కూడా అన్ని జిల్లాల్లో చేపట్టాలని అనుకుంటున్నాము. ఇది మెగా ప్రాజెక్టు. ప్రైవేటు ఇన్వెస్టర్స్‌ని కూడా ఇన్‌వైట్ చేయడం గురించి ఆలోచన ఉంది. రెండవది – మనకు ఉన్న వనరులను బట్టి ఆ యా జిల్లాల్లో జిల్లా కలక్టర్సు, జిల్లా ప్రమోషన్ బోర్డుల ద్వారా ఈ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే కాన్సెప్ట్‌తో ముందుకు పోతున్నాము. శ్రీకాకుళం జిల్లాలో ఉన్న బుద్ధిస్ట్ సెంటర్స్‌ను డెవలప్ చేయాలనే కాన్సెప్ట్ ఉంది. ఆ విధంగా 121 బుద్ధిస్ట్ సెంటర్స్‌ని రాష్ట్రంలో ఐడెంటిఫై చేయడం జరిగింది. అమరావతి, నాగార్జున కొండ ఇటువంటి ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాలనే పరిస్థితిలో అందరూ కూడా సహకరించాలని కోరుతున్నాను.

జిల్లాల్లో ఉన్న యంత్రాంగం సహకరించి ముందుకు పోవాలి. ఇది మంచి క్రియేటివిటీ. ఈ క్రియేటివిటీ ద్వారా ఎంప్లాయ్‌మెంట్ జనరేట్ చేసుకోవడానికి స్కోప్ ఉంది.. మనకు ఎంతో రెవిన్యూ దొరికే స్కోప్ ఉంది. కల చర్ ప్రమోట్ చేయడానికి అవకాశం ఉంది. గౌరవ సభ్యులు ఆయా జిల్లాల్లో ఉన్న వనరులను కూడా సద్వినియోగ పరచుకుని పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి పరచుకోవాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. పర్యాటక కేంద్రాలను అభివృద్ధి పరచి ఆ విధంగా ఈ రాష్ట్రం యొక్క ఔన్నత్యాన్ని, ఆర్థికవనరులను సమకూర్చుకోవడం కోసం, ఉపాధి కల్పన చేయడం కోసం ప్రత్యేక ప్రాజెక్టుగా దానిని చేయడం జరిగిందని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను.
ఉ.940.

MADAM SPEAKER: Question No.77(499) is postponed at the request of the Member.

Dr. K. LAKSHMAN: Madam, why was it postponed?

SRI P. ASHOK GAJAPATHI RAJU: This pertains to Municipal Administration Department. Moreover, there is heavy rain in Kurnool. So, there is some problem.

MADAM SPEAKER: Question No. 78(732) is postponed at he request of the Member. Question No. 79 ( 350) is also postponed at the request of the Members.

కేంద్ర ఆదాయ నిధి నుండి రాష్ట్రాలకు కేటాయింపు

Question No.80 (652)

Sri P. Raghunatha Reddy, Sri Venkateswara Rao and Sri K.Hari Babu (Visakhapatnam1) : Will the Minister for Finance be pleased to state:

(a)Whether it is a fact that the State Government have requested the Centre for allocation of 50% of Central pool revenues to the States whereas the Centre had agreed to allocate 29% only; and

(b)If so,the steps taken by the Government to get 50% of Central Pool Revenues?

MINISTER FOR FINANCE (SRI Y. RAMA KRISHNUDU):

(a) Yes, Sir.

(b) The issue of enhancing the share of Central pool of taxes falls under the purview o the Ffffinane Commission.

The State Government have urged the Centre to allocate 50% share in Central taxes while submitting the Memorandum to the Eleventh Finance Commission in the month of June, 1999.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి:- మేడమ్ స్పీకర్, 11వ ఆర్థిక సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులపైన 37.5శాతం సీలింగ్ విధించింది. దానిని ఎత్తి వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏదయినా ప్రతిపాదన చేసిందా? 11వ ఆర్థిక సంఘం సిఫార్సు వలన ఈ రాష్ట్ర ప్రభుత్వం రు. 736 కోట్లు నష్టపోయింది. దీన్ని భర్తీ చేయడానికి ఏదయినా ప్రత్యేకమైన బడ్జెటును కానీ, లేదా ప్రత్యేకమైన నిధులు కానీ ఈ ప్రభుత్వం అడిగిందా? రాష్ట్రం యొక్క అప్పులు తగ్గించడానికి ప్రత్యేకమైన రు ణ షెడ్యూల్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని మన ప్రభుత్వం అభ్యర్థించిందా?

శ్రీ వై . రామకృష్ణుడు: మేడమ్ స్పీకర్, ఈ 37. 5 శాతం సీలింగ్‌ను ఏదయితే 11 వ ఆర్థిక సంఘం ఫిక్స్ చేసిందో, దాన్ని గురించి ముఖ్యమంత్రి గారు ఇప్పటికే ఎఫెక్టెడ్ స్టేట్స్‌తోటి ఢిల్లీలో మీటింగ్ పెట్టడం జరిగింది. అదే విధంగా దాని మీద గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు, మెమొరాండం కూడా సబ్‌మిట్ చేశారు. ఏదయితే 37.5 శాతం, అదే విధంగా డెట్ రిలీఫ్, ఇలాంటి ప్రధానమైన అంశాలు , మన రాష్ట్రానికి జరుగుతున్న ఇబ్బందులను గురించి యిప్పటికే చెప్పడం జరిగింది . ఢిల్లీలో జరిగినటువంటి విషయాలు బహుశా మెంబర్స్ చూసే వుంటారు. క్వశ్చన్ అవర్ అయిన తరువాత ముఖ్యమంత్రి గారు వాటి వివరాలు చెప్పడం జరుగుతుంది. రెండవది, మొట్టమొదటిగా పదవ ఆర్థిక సంఘం ముందు ఈరాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏదయితే సెంట్ర ల్ పూల్ వున్నదో, దాని నుంచి ఆరోజున 27 శాతం యిస్తున్నారు. 27 శాతం కాదు 50 శాతం యివ్వమని ఆ రోజున మెమొరాండం సబ్‌మిట్ చేయడం జరిగింది. అదే మెమొరాండం 11 వ ఆర్థిక సంఘానికి కూడా సబ్‌మిట్ చేశాము . అయితే ఆ పదవ ఆర్థిక సంఘం 50 శాతాన్ని కన్సిడరేషన్‌లోకి తీసుకోకుండా 29 శాతం మాత్రమే 1996 సంవత్సరంలో కన్సిడర్ చేసే విధంగా వారు రికమెండ్ చేయడం జరిగింది. అప్పటినుండి కూడా అది అమలులోకి రాలేదు. మొన్ననే 2000 సంవత్సరంలో రాజ్యాంగాన్ని 29 శాతం అమల్లోకి వచ్చే విధంగా ఎమెండ్ చేశారు. కానీ ఆ 29 శాతం అమల్లోకి వచ్చేసరికి 11వ ఆర్థిక సంఘం రిపోర్టు రావడం ,దానిలో 29. 5 శాతం యివ్వడం అనేది మనం చూశాము . అందుచేత రాష్ట్ర ప్రభుత్వం ఆనాడు, ఈనాడు కూడా ఏదయితే సెంట్రల్ పూల్ వున్నదో దాని నుండి 50 శాతం టోటల్‌గా మనకు ట్రాన్స్‌ఫర్ కావాలని డిమాండ్ చేస్తున్నాము. ఎందుచేతనంటే ఈరోజున సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ అని, మరొకటని కేంద్రప్రభుత్వం చేపట్టే స్కీములను మన రాష్ట్రాలకు పంపుతున్నారు. అదే కాకుండా సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీములను కూడా తీసివేసి, వాటిబదులు ఎమవుంట్ మొత్తం అదేవిధంగా 50 శాతం సెంట్రల్ పూల్ నుండి రాష్ట్రాలకు యిస్తే , రాష్ట్రాల వారు ఓన్ స్కీమ్స్ చేపట్టి వాటి ద్వారా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి అవకాశం వుంటుందనే డిమాండ్‌ను పదవ ఆర్థిక సంఘం ముందు, 11వ ఆర్థిక సంఘం ముందు పెట్టాము . అయితే దానిమీద ఏవిధమైన నిర్ణయం తీసుకోలేదు. 29. 5 శాతం ఈరోజువరకు యిస్తామని నిర్ణయం చేయడం జరిగింది. దాని గురించికూడా ముఖ్యమంత్రిగారు మొన్ననే ఢిల్లీలో మీటింగ్ పెట్టారు. దాని గురించి ఇంకాచర్చ జరుగుతున్నదనిఅధ్యక్షులవారికి తెలియజేస్తున్నాను. The claim of 50% is still alive. Still we pursue the matter with the Government of India.

శ్రీ కె. హరిబాబు:- అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ఆశించిన మేరకు నిధుల లభ్యత లేదనేది ఇక్కడ స్పష్టంగా కనపడుతున్నది. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల కోసం నిధుల లోటు కనిపిస్తున్నది. దానిని భర్తీ చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వ ఏమయినా ప్రత్యామ్నాయ వనరుల కోసం ఆలోచించిందా? దాని వివరాలు తెలుపవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, ఆల్‌రడీ కన్సిడరేషన్‌లోకి తీసుకున్న ఇంత ఎమౌంట్ వస్తుందనేదిమనం అంచనాచేశాము. 11వ ఆర్థిక సంఘం రిపోర్టు వచ్చిన త రువాత మనం అనుకున్న దానికంటే నష్టం ఎక్కువగా జరిగే ప్రమాదం వున్నది. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఈ విషయం నేషనల్ లెవల్‌లో నేషనల్ డిబేట్ జరగాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇప్పటికే ఒక మీటింగ్ ఢిల్లీలో జరగడం కూడాజరిగింది. అల్‌రడీ 11వ ఆర్థిక సంఘం ఛైర్మన్‌ను, ఫైనాన్స్ మినిష్టర్‌ను కలిశారు. అందుచేతఆ వివరాలు కూడా దీని తరువాత ముఖ్యమంత్రిగారు చెబుతారు.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
## (అనుబంధము --i )

### సంతాప ప్రతిపాదన
### కేంద్రమంత్రి శ్రీ రంగరాజన్ పి. కుమారమంగళం మృతి పట్ల

MADAM SPEAKER: I request the Chief Minister to move the condolence motion on the demise of Shri Rangarajan P. Kumaramangalam, the Union Minister for Power.

SRI N. CHANDRABABU NAIDU: Madam, I beg to move:

"That this House places on record its deep sense of sorrow at the demise of Shri Rangarajan P. Kumaramangalam, the Union Minister for Power and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

అధ్యక్షా, ఈరోజు ఉదయం కుమార మంగళం గారు ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్‌లో చనిపోవడం జరిగింది. వారి మృతి పట్ల నా తీవ్ర విచారాన్ని, సంతాపాన్ని తెలియజేస్తున్నాను. నేను మొన్న ఢిల్లీ వెళ్లినప్పుడు హాస్పటల్‌కు వెడితే అక్కడ ఆయన ఇంటెన్సీవ్ కేర్‌లో వుండడం వలన, లోపలికి వెళ్లే పరిస్థితి కూడా లేనందున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రావడం జరిగింది. ఇది చాలా బాధాకరంగా వున్నది. చాల డైనమిక్‌గా, ఉత్సాహంగా ఎప్పుడు ఎవరు వచ్చినాచాల కలుపుగోలుతనంగా మాట్లాడుతూ అన్ని విధాల అందరితో సహకరిస్తూ ముందుకు వెళ్లె వ్యక్తి కుమార మంగళం గారు అని తెలియజేసుకుంటున్నాను.ఆయన పవర్ మినిష్టర్‌గా ఎప్పటి నుంచో నాకు బాగా పరిచయం. ఆ విధంగా చాలా ఉత్సాహంగా పని చేసేవారు. చిన్న *వయస్సులోనే చనిపోవడం జరిగింది.*

1952వ సంవత్సరం మే నెల 12వ తేదీని వారు జన్మించారు. విద్యాభ్యాసం నుంచే రాజకీయాల పట్ల ఎంతో ఆసక్తిని ప్రదర్శించే వారు. అదే మాదిరిగా 1984వ సంవత్సరంలో మొట్టమొదటిసారిగా లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1989-91 రెండు సార్లు కూడా పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన ఘన విజయం సాధించారు. 1991-92, 1992-93 పార్లమెంటరీ వ్యవహారాల శాఖా మంత్రిగా కేంద్రంలో పని చేశారు. అదే మాదిరిగా 1998వ సంవత్సరంలో తిరిగి లోక్ సభ

సభ్యుడిగా ఎన్నికై మరల ఈరోజు విద్యుత్ మంత్రిగా, అదే మాదిరి పార్లమెంటరీ వ్యవహారాల శాఖా మంత్రిగా వారు వున్నారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తరువాత కేంద్ర మంత్రి మండలిలోవిద్యుత్ శాఖా మంత్రిగా విద్యుత్ రంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఆ విధంగా ఇప్పటికి కూడా ఎన్నో సార్లు ఈ రిఫార్మ్స్ మీద అన్ని రాష్ట్రాలలో ప్రతిపక్షాలు కానీ లేకపోతే ఎన్.డి.ఎ. పార్ట్నర్స్ కానీ ఎవరు వున్నా కూడా వాళ్లందరికి ఈ విద్యుత్ రంగంలో రిఫార్మ్స్ రావాలి, అలా రాని పక్షంలో దేశ భవిష్యత్తు అంధకారం అవుతుందని చెప్పారు. ఆ విధంగా ఒకరికొకరు ఈ కాంపిటేటివ్ స్పిరిట్తో ఈ రిఫార్మ్స్ చేపట్టాలని వ్యక్తిగతంగా ఈ రిఫార్మ్స్ పట్ల ఎనలేని కృషి చేశారని తెలియజేసుకుంటున్నాను. వృత్తి విద్య విషయానికి వస్తె ఆయన లాయర్గా వుండడం, అదే మాదిరిగా నిరంతరం ప్రజాసేవకే వారి జీవితం అంకితం చేశారు. ఎన్నో పుస్తకాలు కూడా వ్రాశారు. ఆ విధంగా 5 సార్లు పార్లమెంటుకు చాలా సునాయాసంగా తిరుచునాపల్లి నుంచి ఎన్నికకావడం జరిగింది. వారిని అక్కడ వుండే ప్రజలు ఎప్పటికి మరచిపోలేరు అని తెలియజేసుకుంటున్నాను.

ఉ. 9 .50

ఒక్కసారి కాదు, నేను అనేకసార్లు మన రాష్ట్రంలో విద్యుత్ సరఫరా కోసం కాని , విద్యుత్ రిఫామ్స్ విషయంలో కాని ఇబ్బందులుంటే, సెంట్రల్ పవర్ సెక్టార్ నుండి రావలసిన విద్యుత్ గురించి కాని, ఇంకా ఇతర రాష్ట్రాల నుండి పవర్ను అడ్జస్ట్ చేసుకువాలన్నా, లేదా ఇటీవల గాజువాక వద్ద ట్రాన్స్మిషన్ లైన్స్ ఇన్స్టాలేష న్ విషయంలో గాని ఆయన స్వయంగా దగ్గ ర ఉండి, రెవ్యూ చేసి, మన రాష్ట్రానికి విద్యుత్ సరఫరా కొరకు కృషి చేశారు అని మీకు తెలియచేసుకొంటున్నాను.

ఆ విధంగా అన్ని విషయాల్లో మనతో సహకరించారు. ఒక్కొ క్కసారి విధి వక్రించినపుడు మనం ఊహించిన దానికి భిన్నంగా జరుగుతుంది. ఆయన స్వతహాగా క్యాన్సర్తో బాధపడుతుంటే, టి.బి. గా, దానిని డయాగ్నోస్ చేసి, క్యాన్సర్ వ్యాధిగా డయాగ్నోస్ చేయకపోవడం వల్ల వారు చనిపోవడం జరిగింది. మంచి వయస్సులో, మంచి అనుభవంతో, మంచి కార్యక్రమాలు చేసే సమయంలో వారు దూరం కావడం, వారి యొక్క మరణం దేశానికి ఎంతో తీరని లోటు. పవర్ రిఫామ్స్ విషయంలో కూడ వారు చాల ఎగ్రెసివ్గా ముందుకు పోతూ, ప్రపంచంలో ఎక్కడ పవర్ సెక్టార్ రిఫామ్స్ మీటింగ్స్ పెట్టినా అక్కడ ముందు ఉండే వ్యక్తి అని మీకు తెలియచేసుకుంటున్నాను. అటువంటి వ్యక్తి లేకపోవడం దేశానికి ఎంతో లోటు. వారి మరణం పట్ల నా ప్రగాఢ వ్యక్తం చేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె హరిబాబు: అధ్యక్షా, కేంద్ర మంత్రి శ్రీ కుమార మంగళంగారు మరణించడం చాల దురదృష్టకరం . వారు మంచి రాజకీయ కుటుంబం నుండి వచ్చారు. వారి తాత, తండ్రులు కూడ మంత్రులుగా పనిచేశారు. వీరు కూడ మంత్రిగా పనిచేశారు. కుమారమంగళంగారితో నాకు మొట్టమొదటి పరిచయం, వారు విద్యుత్ శాఖా మంత్రిగా విశాఖపట్టణం వద్ద ఉన్న గాజువాక వద్ద ముఖ్య మంత్రిగారితోబాటు ఈస్టర్న్ గ్రిడ్ నుండి మన రాష్ట్రానికి విద్యుత్ సరఫరా చేయడానికి హై వోల్టేజ్ లైన్స్ ఇన్స్టాలేషన్ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా కలుసుకోవడం జరిగింది. మన రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యుత్ సమస్యలపై అవగాహన కల్గిన వ్యక్తి. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో రెండు నెలల ముందుగానే ఆ ప్రాజెక్టును పూర్తి చేయాలని ఎప్పటికప్పుడు అధికారులను ఆదేశించిన ఒక మంచి ఉత్సాహవంతమైన వ్యక్తి కుమారమంగళంగారు. అయిదుసార్లు లోక్సభకు ఎన్నికైన ఆయన కుటుంబం లెఫ్ట్ భావాలతో పనిచేసినప్పటికీ, 1998లో ఆ సిద్ధాంతాలకు స్వస్తి చెప్పి, కాంగ్రెస్ నుండి రాజీనామ చేసి, బి.జె.పి.లో చేరి, ఆ పార్టీ అభ్యర్థిగా పార్లమెంటుకు ఎన్నికైన విషయం మీకు తెలుసు. వారు మంత్రిగా ఉత్సాహంగా ఏ విధంగా పనిచేశారో అందరం కూ డ చూశాం .మంచిగా ఆర్టిక్యులేట్ చేయగలరు. టి.వి.లో వివిధ చర్చల్లో చాల స్పష్టమైన అభిప్రాయాలతో ఎదుటివారికి నచ్చచెప్పే నైపుణ్యం గల వ్యక్తి. కుమారమంగళం గారు మన దక్షిణ భారతదేశంలోనే ఒక మంచి రాజకీయ వాది. అటువంటి వ్యక్తి మరణం ద్వారా మనం ఒక మంచి రాజకీయవేత్తను కోల్పోయాం .

వారి మరణం పట్ల మా భారతీయ జనతా పార్టీ సంతాపం ప్రకటిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, on behalf of my Party, I offer my condolences to the bereaved family members of the Hon'ble Union Minister for Power at his sudden demise. For the last ten days he was kept on life saving machine. He had a bright political career. It is unfortunate that at a very young age of 49 years he passed away. I offer my condolences to the bereaved family.

శ్రీ కె.సుబ్బారాయుడు: అధ్యక్షా, కేంద్ర మంత్రివర్యులు శ్రీ కుమార మంగళంగారు మరణించడం చాల దురదుష్టకరమైన విషయం . విద్యుత్‌శాఖ మంత్రిగా తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్న వ్యక్తి. భారతదేశ వ్యాప్తంగా పవర్ సెక్టార్‌లో రిఫామ్స్ తీసుకునివచ్చి దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు పవర్ సప్లయ్ సరైన వంటి విధానాలతో చేయాలని మంచి ఆలోచనతో ఉన్నటువంటి వ్యక్తి. మంచి అనుభవంతో ఎంతో ఉత్సాహవంతంగా ఉంటూ అనేక పర్యాయాలు, ముఖ్యంగా మన రాష్ట్ర విషయమై మంత్రులతో అనేకమైన సమావేశాలు ఏర్పాటు చేసి, ఈ పవర్ సెక్టార్ ఏ విధంగా అయినా సర్వయిల్ కావాలని, ఆ విధంగా మౌలికమైన మార్పులు చేసినట్లయితే, ఈ సెక్టార్ తప్పనిసరిగా నూటికి నూరు శాతం ఉపయోగపడడానికి అవకాశం కల్గుతుందనే ఆలోచనతో ఎప్పటికప్పుడు కార్యక్రమాలు నిర్వహిస్తూ పవర్ సెక్టార్‌ను ముందుకు తీసుకునిపోవడానికి తన వంతు చక్కటి కృషి చేసినటువంటి పి. ఆర్.కుమార మంగళం గారు ఈ రోజు మరణించడం చాల దురదృష్టకరం . చివరసారిగా ఆ యన్ను బెంగళూరులో సెంట్రల్ పవర్ గ్రిడ్ మీటింగ్ సందర్భంగా కలవడం జరిగింది. ఆ రోజు ఆయన చెప్పడం జరిగింది, ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబునాయుడుగారు చక్కటి రిఫామ్స్‌ను తీసుకుని వస్తున్నారు. మీరు వాటిని ఖచ్చితంగా కంటిన్యూ చేయండి, ఆంధ్రప్రదేశ్ భారతదేశానికి ఒక ఆదర్శం కావాలి, నా తరఫున పూర్తి సహకారం ఉంటుందని ఆ యన చెప్పిన మాటలు నేను ఇపపటికీ మరచిపోలేకపోతున్నాను. అంతటి చక్కటి సమర్థవంతమైన వ్యక్తిని భారతదేశం కోల్పోవడం దేశానికి తీరని లోటు అని తెలియపరుస్తూ, వారి యొక్క పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి నా యొక్క తీవ్రమైనటువంటి ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు: మేడమ్ స్పీకర్, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. పి .ఆర్.కుమారమంగళంగారితో, నేను పార్లమెంటులో లోక్‌సభ సభ్యులుగా వ్యవహరించే అవకాశం నాకు గతంలో కల్గింది. చాల ఉత్సాహంతో, చాల చురుకుగా డిబేట్స్‌ల్లో పాల్గొంటూ ఉండేవారు. చాల చక్కని అవగాహన ఉన్నటువంటి వ్యక్తి. గతంలో పి.వి.నరసింహారావుగారి క్యాబినెట్‌లో సైన్స్ అండ్ టెక్నాలజీని నిర్వహిస్తూ, బయో టెక్నాలజీ ద్వారా మన రాష్ట్రంలో పామ్ ఆయిల్ కల్టివేషన్‌కు చాల చక్కని సలహాలిచ్చిన వ్యక్తి. ఏదైన సమస్య వచ్చినపుడు దానిని సక్రమంగా అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేసేవారు. అట్లాగే గౌరవ ముఖ్యమంత్రిగారు మన రాష్ట్రానికి సంబంధించినటువంటి అభివృద్ధి కార్యక్రమాల అమలు విషయంలో పర్యవేక్షించేందుకు గతంలో నేను కొంత కాలం ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా ఉన్నప్పుడు కూడ మన రాష్ట్రానికి సంబంధించినటువంటి సమస్యలు గురించి వారితో చెప్పినపుడు, వాటిని ఆయన కేంద్ర మంత్రివర్గంలో ,మన ముఖ్యమంత్రి గారితో ఉన్నటువంటి సన్నిహిత సంబందాలను దృష్టిలో పెట్టుకుని, ఆమోదించే టట్లు చేసేవారు. మన ముఖ్య మంత్రిగారు పవర్ రిఫామ్స్‌లో ఏ విధంగా భావాలను కలిగి ఉన్నారో, అదే భావాల్ని కలిగి ఉండే, బాగా మమేకం అయి ఉండటం వల్ల పెండింగ్‌లో ఉన్న విషయాల్ని పరిష్కరించడంలో ఆయన ఇంటరెస్టు తీసుకుని, పర్ష్యూ చేసి, వాటిని పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తూ, మన రాష్ట్రాభివృద్ధికి తన వంతు సహాకారం ఇచ్చిన ఒక మంచి వ్యక్తి. ఇంకా ఎంతో ఉజ్వల భవిష్యత్ కల్గిన వారు అతి పిన్న వయస్సులోనే తీవ్ర అస్వస్థతతో మరణించడం చాల దురదృష్టకరం . వారి మరణం పట్ల నా

ప్రగాఢ సానుభూతి వ్యక్తిం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేస్తూ, ఈ రెండు మాటలు చెప్పేందుకు అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

డా.ఆర్.రవీంద్రనాథ్ రెడ్డి(అలంపూర్): అధ్యక్షా, కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ కుమార మంగళం గారు చనిపోవడం ఎంతో దురదృష్టకరమైన విషయం . చిన్న వయస్సులోనే మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించి ఒక గొప్ప నాయకుడిగా , గొప్ప ఆరేటర్‌గా, గొప్ప అనలిస్ట్‌గా పేరు సంపాదించిన రంగరాజన్ కుమార మంగళంగారు ఈనాడు మరణించడం వల్ల ఈ దేశానికే కాకుండా, ప్రత్యేకంగా భారతీయ జనతాపార్టీ ఒ క గొప్ప నాయకుడిని కోల్పోయిందని మేము భావిస్తున్నాం . చిన్న వయస్సులోనే భగవంతుడు కూడ గొప్ప గొప్ప వ్యక్తుల్ని తొందరగా పిలుపించుకుంటాడేమో అనిపిస్తున్నది. భగవంతుడు కూడ పక్షపాతంతో గొప్ప వ్యక్తుల్ని తన దగ్గరకు చేర్చుకోవడం చాల దురదృష్టకరమైన విషయం . పది రోజుల నుండి ఆయన ఆరోగ్య విషయంలో యానిమేషన్ గా ఉంటూ హాస్పిటల్‌లో ఉండి, డాక్టర్స్ వీరి యొక్క రోగ నిర్ధారణ విషయంలో ఫేయిల్ కావడం వల్ల, వారికి వాస్తవంగా ఉన్న క్యాన్సర్ జబ్బును గుర్తించకపోవడం వల్ల వారికి సరైనటువంటి ట్రీట్‌మెంట్ జరగకపోవడం వల్ల, ఒక గొప్ప నాయకుడిని ఈనాడు దేశం కోల్పోవలసి వచ్చింది. ఇది క్షమించరాని విషయం . ఒక గొప్ప విఐపికే ఈ విధంగా జరిగితే, ఒక గొప్ప కార్పోరేట్ హాస్పిటల్‌లోనే ఇట్లా జరిగితే, ఇక మామూలు రోగుల విషయంలో ఏమి జరుగుతుందో ఊహించుకోవచ్చు. ఈనాడు అనేక మంది కార్పోరేట్ హాస్పిటల్స్‌లో అయితే బ్రహ్మాండంగా ట్రీట్‌మెంట్ జరుగుతుందనే భ్రమలో ఉన్నారు. అయితే ఈనాడు ఆ భ్రమలన్నింటిని విడనాడవలసిన సమయం ఆసన్నమయింది. ఈనాడు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్‌లో అనుభవం గడించిన డాక్టర్స్ ఉన్నారు, అక్కడ కూడ మంచి ట్రీట్‌మెంట్ దొరుకుతుంది అని ఈ విషయం ద్వారా మనకు నిరూపణ అయింది .

కుమారమంగళం గారు మరణించడం బి.జె.పి.కి తీరని లోటు. వారి లేని లోటును భర్తీ చేసే విషయంలో భగవంతుడు మాకు ధైర్యం కల్గించడంతోపాటు, వారి కుటుంబ సభ్యులకు కూడ కల్గించాలని కోరుతూ, వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్: కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి, పార్లమెంటు సభ్యులైన శ్రీ రంగరాజన్ కుమారమంగళం గారి మరణం పట్ల ఈ సభ తీవ్ర సానుభూతి వ్యక్తం చేస్తూ శోకారులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నది.

1952, మే 12వ తేదీన జన్మించిన శ్రీ కుమార మంగళంగారు ఈ రోజు తెల్లవారుజామున మృతి చెందారు. 1984లో మొట్టమొదటిసారిగా లోక్‌సభకు వారు ఎన్నికయ్యారు. తరువాత, శ్రీ కుమారమంగళంగారు 1989, 1991 లో వరుసగా ఎన్నికయి, 1991-92, 1992-93 సంవత్సరంలో ఆయన కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రిగా పనిచేశారు. 1998లో ఆయన తిరిగి లోక్‌సభకు ఎన్నికయ్యారు. కేంద్ర విద్యుత్ శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రిగా తిరిగి నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన 13వ లోక్‌సభ సభ్యుడిగా, విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్నారు. వృత్తి రీత్యా న్యాయవాది అయిన శ్రీ కుమార మంగళం గొప్ప వ్యక్తి. ఆయన కొన్ని గ్రంథాలను కూడ రచించారు. కార్మిక సంఘానికి నాయకుడిగా పనిచేశారు. ఎన్.ఎస్.యు.ఐ.కి వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేశారు. వీరు తీవ్ర అస్వస్థతతో అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ లో చికిత్స పొందుతూ, ఈ రోజు కన్ను మూశారు.

Now the question is:

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Rangaran P. Kumaramangalm, the Union Minister for Power and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The motion was adopted *nem con* all Members standing.

ఉ. 10.00

# జీరో అవర్

డా.ఆర్ రవీంద్రనాథ్ రెడ్డి: అధ్యక్షా, నేను చెప్పబోయే విషయమై, ముఖ్యమంత్రిగారు స్పందిస్తే బాగుంటుందని నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డి.ఎస్.సి. పరీక్ష, ఎపిపిఎస్సి పరీక్షలను ఒకేతూరి నిర్వహించబోతున్నారు. ఇది 3లక్షల నిరుద్యోగుల కు సంబంధించి న సమస్య. 23,24,29 తేదీల్లో డిఎస్సి పరీక్షలు, 26,27 తేదీల్లో ఎపిపిఎస్సి గ్రూప్ 2 పరీక్షలను పెట్టబోతున్నారు. అయితే శ్రీకాకుళం, విశాఖపట్టణం వంటి సుదూర ప్రాంతాల నుండి హైదరాబాద్‌కు వచ్చి పరీక్షలు వ్రాయాలంటే కనీసం ఒక రోజు పడుతుంది. అక్కడ ఒక ఎగ్జామ్ వ్రాసి, ఇక్కడకు వచ్చి మరొక ఎగ్జామ్ వ్రాయాలంటే కష్టం . ఎపిపిఎస్సి ఎగ్జామ్స్‌ను సుమరు 245 పోస్టులకు దాదాపు 10 సంవత్సరాల తరువాత కండక్టు చేస్తున్నారు. అదే విధంగా కొన్ని వేల టీచర్ పోస్టులకు ఎగ్జామ్స్ కండక్టు చేస్తున్నారు. అయితే రెండు ఎగ్జామ్స్‌కు డిఫరెంట్ సబ్జెక్ట్సు ఉన్నాయి. అవి చదవడానికి కూడ కొంత టైమ్ అవసరం . లేకపోతే ఇబ్బందిగా ఉంటుంది. డిఎస్సి ఎగ్జామ్స్ ఈరోజు నుండి ఆల్‌రెడీ స్టార్ట్ అయ్యాయి కాబట్టి వాటిని కంటిన్యూ చేసి, 26,27వ తేదీల్లో జరిగే ఎపిపిఎస్సి గ్రూప్ 2 ఎగ్జామ్స్‌ను కనీసం 10రోజులపాటు పోస్ట్‌పోన్ చేస్తే, దాదాపు 3 లక్షల మంది అభ్యర్థులకు సౌకర్యంగా ఉంటుంది . వారు ఎగ్జామ్ వ్రాయడానికి అవకాశం ఉంటుంది. ఎక్కువ మంది ఎగ్జామ్ వ్రాయడానికి అవకాశం ఉంటుందని మీతో మనవి చేస్తూ, ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నేను నోట్ చేసుకున్నాను . దేనికైనా ప్రొసీజర్ ఉంటుంది . త ప్పకుండా చర్యలు తీసుకుంటాం .

SRI ASADUDDIN OWAISI: I support him. Madam Speaker, with regard to the Urdu Teachers' Posts I would like to say that Notification issued is not exhaustive. Notification with regard to the exact Urdu Teachers' Posts has not been issued. Kindly issue the same.

ఉ.10.10

جناب سید سجاد - اسپیکر صاحبہ وزیر اعلیٰ آندھرا پردیش نے کل کے اخبارات میں اپنا ایک بیان دیا تھا کہ برقی کی شرح میں جو اضافہ کیا گیا ہے اس سے حکومت مشروط طور پر اس سے دستبردار ہو جائیگی - ایسا معلوم ہوتا ہے کہ حکومت اپوزیشن کے مطالبہ سے اتفاق کی ہے - ریاستی حکومت ایک طریقہ سے برقی کی شرح میں جو اضافہ ہوا ہے اس کی دستبرداری کیلئے تیار ہے - چیف منسٹر صاحب جو آندھرا پردیش کے 7 کروڑ عوام کی نمائندگی کرتے ہیں انہیں چاہئے کہ اس ایوان میں اپنا بیان دیں جو بیان ایوان کے باہر دیئے ہیں - اس ایوان کے 95 ارکین بھوک ہڑتال پر ہیں اس میں سے 20 ایم ایل اے ہاسپٹل میں شریک ہیں - میں حکومت سے مطالبہ کرتا ہوں کہ برقی کے شرح میں جو اضافہ کیا گیا ہے اس کے حل کیلئے ایک House Committee بنانے کا اعلان تو کردیئے لیکن ہم حکومت سے پھر مطالبہ کرتے ہیں کہ یہ کمیٹی رپورٹ ایوان کو پیش کرنے تک برقی شرح کے اضافہ کو معطل کیا جائے - ہاؤز کمیٹی کو رپورٹ دینے کیے لیئے وقت کا تعین کریں - محترمہ اسپیکر صاحبہ برقی کی شرح میں اضافہ کی وجہہ سے غریب عوام پر کافی بوجھ پڑ رہا ہے - غریب عوام کافی پریشان ہیں - اس تعلق سے عوام بھی احتجاج کر رہی ہے - میں حکومت سے پھر مطالبہ کرتا ہوں کہ ہاؤز کمیٹی اپنی report پیش کرنے تک برقی کی شرح میں جو اضافہ کیا گیا ہے فوری اس کو معطل کیا جائے -

( Mr. K. Subba Raido . Minister for power english )

جناب سید سجاد - منسٹر صاحب کو چاہئے کہ ہمیں ہمارے مطالبہ کا جواب اردو میں دیں کیونکہ اردو ریاستی دوسری سرکاری زبان ہے آپ کی کیا پالیسی ہے ہمیں بھی سمجھ میں آئیں - آپ ہماری زبان کی توہین کر رہے ہیں - آپ ریاستی حکومت کے ایک ذمہ دار ہوم منسٹر ہے پھر کس طریقہ سے ہماری اردو زبان کی توہین کر رہے ہیں -

جناب کے سبا رائیڈو - میں آپ کی بات نوٹ کر لیا ہوں -

جناب سید سجاد - ہوم منسٹر صاحب ہماری اردو زبان کی توہین کئے ہیں -

Smt. Hon'ble.speaker. I have given opportunity to you.

جناب سید سجاد - محترمہ اسپیکر صاحبہ ہوم منسٹر صاحب ہماری اردو زبان کی توہین کر رہے ہیں -

جناب ٹی دیویندر گوڑ - سید سجاد صاحب نے جو کچھ کہا ہے وہ میں سمجھ چکا ہوں اویسی صاحب انگلش میں Speeches دیتے ہیں میں آپ سے یہ کہنا چاہتا ہوں کہ جواب اردو میں دو یا تلگو میں دو - آپ میری بات کو سمجھ نہیں رہے ہیں -

శ్రీ కె . సుబ్బారాయుడు ః- నోట్ చేసుకున్నాను అధ్యక్షా.

(అంతరాయం)

SRI ASADUDDIN OWAISI : Madam, the Minister is unable to understand the Urdu language. How can he say that had noted down the contents.

శ్రీ కె . సుబ్బారాయుడు :–అధ్యక్షా, జీరో అవర్ ప్రొసీజరు ప్రకారం నోట్ చేసుకున్నాను .

శ్రీమతి జి. ఉమ(తెనాలి) :– అధ్యక్షా, ప్రభుత్వం రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటోంది. నూతన పర్యాటక విధానం బడ్జెటులో ప్రతిపాదించింది. ప్రపంచ ప్రసిద్ధ పర్యాటక చిహ్నం చార్మినార్‌ను పరిరక్షించడానికి, దాని పునరుద్ధరణకు పనులు సాగుతున్న తరుణంలో చార్మినార్‌కు సమీపంలోఉన్న ఒక పురాతన కట్టడం 'మాల్వాలా ప్యాలెస్ ' అనే దానిని పాక్షికంగా గత సోమవారం నాడు పడగొట్టడం జరిగింది. ఇటువంటి ప్రసిద్ధ కట్టడాన్ని హెరిటేజ్ రెగ్యులేషను క్రిందకు తెచ్చి సుందరమైన ఒక మ్యూజియం గానో లేక హెరిటేజ్ హోటల్ గానో ఉపయోగించుకుంటే బాగుంటుంది. ఇది ప్రభుత్వ దృష్టికి వస్తే బాగుంటుంది. ఇప్పటికైనా హెరిటేజ్ రెగ్యులేషన్ కమిటీ వారు ఈ విషయం పరిశీలిస్తే బాగుంటుందని మంత్రి గారిని కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI : Madam, this is very pertinent point. The land grabbers are slowly destroying the whole building and its premises.

శ్రీ ఇ . పెద్దిరెడ్డి :– అధ్యక్షా, గౌరవ శాసనసభ్యురాలు చెప్పిన అంశం నోట్ చేసుకోవడం జరిగింది. అంశం యొక్క సీరియస్‌నెస్‌ని దృష్టిలో ఉంచుకుని తక్షణమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ జె. వెంకట అప్పారావు (జగ్గంపేట):– అధ్యక్షా, నా నియోజకవర్గం పూర్తిగా మెట్ట ప్రాంతం. ఆ మెట్ట ప్రాంతంలో ఏలేరు నది నుంచి రెండు లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్ము నిర్వహణలో ఉన్నాయి. ఆ రెండు స్కీమ్ము ఏలేరు రిజర్వాయరు నిర్మాణం అయినాక దానికయ్యే ఆయకట్టు క్రిందే గ్రావిటీ మీద కాలువ త్రవ్వితే నీరు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఈనాడు ఎలక్ట్రిసిటీ యొక్క ఇబ్బంది మనకు తెలుసు. గ్రావిటీ కెనాల్‌గా త్రవ్వడం వల్ల సుమారు 500 హెచ్‌పి యూనిట్సు విద్యుత్తు మనకు ఆదా అవుతుంది. దీని మీద సంపూర్ణమైన రిపోర్టు ప్రభుత్వానికి వచ్చింది. ఈ రెండు లిఫ్టు ఇరిగేషను స్కీమ్ముకు సంబంధించిన 28 వేల ఎకరాల ఆయకట్టు ప్రాంతంలోకి వచ్చే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకుని కెనాల్ త్రవ్వడానికి అవకాశం కల్పించవలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు :– అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది.

## ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్
## పదకొండవ ఫైనాన్స్ కమిషన్ సిఫారసుల గురించి

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఇదే హౌసులో మొన్ననే మనం 11వ ఫైనాన్సు కమిషను గురించి డిస్కస్ చేసి ... ...

SRI ASADUDDIN OWAISI : Madam, the copies are not available.

SRI N. CHANDRABABU NAIDU : That is not our fault.

SRI ASADUDDIN OWAISI : No, no, nothing is your fault.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- ఓవైసీ గారూ, మీరు చాలా ఉత్సాహంగా ఉన్నారు. ఒక్కొక్క సారి ఓవర్ ఉత్సాహం కూడా పనికి రాదేమో. దేనికైనా పరిమితులుంటాయి. ఎక్కువ వాసలు పడుతున్నాయనో ఏమో ఆ ఉత్సాహం .

అధ్యక్షా, 11వ ఫైనాన్సు కమిషను గురించి ఈ హౌసులో థరోగా చర్చించాము. చర్చించేక, ఇవి ఏ విధంగా ఎఫెక్టు అయినాయనే విషయంలో ఢిల్లీలో ప్రధానమంత్రి గారిని, ఫైనాన్సు మినిస్టరు గారిని, 11వ ఫైనాన్సు కమిషనును కలుస్తామని చెప్పడం జరిగింది. ఆ విధంగా 20వ తేదీన 12 రాష్ట్రాలకు సంబంధించిన ఫైనాన్సు సెక్రటరీస్ కలసి మీటింగు పెట్టడం, తర్వాత డ్రాఫ్టు మెమోరాండం తయారు చేయడం జరిగింది. అందులో ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, హర్యానా, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, మణిపూర్, మేఘాలయ, నాగాలాండ్, పంజాబ్, తమిళనాడు మొదలైన 13 రాష్ట్రాలకు సంబంధించిన సెక్రటరీస్ కలిశారు. కలసి ఒక రోజు చర్చించేక, ఒక కన్‌సెన్సెస్‌తో రిపోర్టు తయారు చేశారు. 21వ తేదీన ఆంధ్రప్రదేశ్, అస్సాం, హర్యానా, పంజాబ్, కేరళ, మణిపూర్, తర్వాత వచ్చి కలిసిన గోవా -- ఈ విధంగా 7 గురు ముఖ్యమంత్రులు, మహారాష్ట్ర డెప్యూటీ చీఫ్ మినిస్టర్, తమిళనాడు లా మినిస్టర్ అంతా 9 రాష్ట్రాల వారు కలసి థరోగా 3 - 4 గంటలు చర్చించేక యునానిమస్‌గా కన్‌సెన్సెస్‌కు రావడం జరిగింది. వచ్చేక ఆ రోజు మేమందరం అనుకోవడం -- ఏదైతే 11వ ఫైనాన్సు కమిషన్ 37.5 శాతం రికమెండు చేశారో, ఏదైతే సెంట్రల్ ఫిస్కల్ ట్రాన్స్‌ఫర్స్ రికమెండు చేశారో అది మినిమమ్ ఉండాలని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు రికమెండు చేశాము. అదే మాదిరిగా 1990 - 95 లో 38.72 శాతం నుంచి 44.06 శాతం వరకూ ఇవ్వడం జరిగింది. ఆ విధంగా ఆలోచించినపుడు ఇది ఎట్టి పరిస్థితులలోనూ, ఎన్నోసార్లు డిమాండు చేస్తున్నట్లుగా, 50 శాతానికి తీసుకోవాలని కోరాం . ఇప్పుడే ఒక క్వశ్చను వచ్చింది. ఆ విధంగా మొత్తం రిసోర్సెస్ తీసుకుని, అన్ని పూల్ చేసుకున్నాక, రాష్ట్రాలకు 50 శాతం బదలాయించాలని ఎప్పటినుంచో కోరుతున్నాం . అందుకనే ఈరోజు 37.5 శాతం మినిమం ఉండాలని కోరామని తెలియజేసుకుంటున్నాను. అదే మాదిరిగా ఏవైతే సెంట్రల్ టాక్సెస్ ఉన్నాయో, అందులో స్టేట్స్ షేర్స్ అన్నీ 29.5 శాతం ఇచ్చారు. ఇంతకు ముందే ఫైనాన్సు మినిస్టరు గారు 33 శాతానికి ఒప్పుకున్నారు. ఆ విధంగా 33.5 శాతం ఉండాలని రికమెండు చేయడం జరిగింది. ఆ విధంగా రిక్వెస్టు చేయడం జరిగింది. కాని ఈ రోజు చూస్తే టాక్సు డివల్యూషన్ ఇ.ఎఫ్.సి. రికమెండేషన్ ప్రకారం 91 శాతం ముందు ఉంటే, అది 86.5 శాతానికి తగ్గిందని తెలియజేసుకుంటున్నాను. ఇవన్నీ చూస్తే, ఎట్టి పరిస్థితులలోనూ 33 శాతం ఇవ్వాలని మనం కోరాము. ఇదే కాకుండా రెవెన్యూ డెఫిసిట్ గ్రాంట్సు ఉన్నాయి. దీని వల్ల చాలా వరకూ అన్‌రియలిస్టిక్‌గా పెట్టుకోవడం జరిగింది. ఆంధ్రరాష్ట్రానికే కాకుండా చాలా రాష్ట్రాలకు ఎఫెక్టు అవుతోంది. ఇదే కాకుండా పాపులేషన్ 1971 బెంచ్ మార్కుగా పెట్టుకుని, పాపులేషన్‌ను అంతా ఫ్రీజింగుగా పెట్టుకుని అక్కడ నుంచి ఇవ్వాలని చెప్పడం జరిగింది. ఆ విధంగా కేంద్రంలో ఇచ్చే గ్రాంట్సుకి, ఎయిడ్‌కి, టాక్సులకి అన్నింటికీ ఇదే బెంచ్ మార్కుగా పెట్టుకున్నారు.

ఉ. 10 .20

అయితే ఇక్కడ మాత్రం 94-95, 95 -96, 96-97, ఈ మూడు సంవత్సరాలకు యావరేజ్ తీసుకొని పర్ క్యాపిటా క్యాలిక్యులేట్ చేస్తూ, 1991 పాప్యులేషన్ ఫిగర్స్ కాకుండా, పైన చెప్పిన సంవత్సరాల నుండి తీసుకోవడం జరిగింది . మేము 1971 సెన్సెస్ ఫిగర్స్ తీసుకోమని రిక్వెస్ట్ చేయడం జరిగింది . పాప్యులేషన్ ఫిగర్స్ తీసుకొంటే, పావర్టీకి కూడా బెంచ్‌మార్క్ తీసుకొంటే బాగుంటుంది . మనం ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం పావర్టీ ఫిగర్స్ తీసుకొంటున్నాము . దానివలన డిఫరెంట్ ఫిగర్స్ వస్తునాయి . ఇది కాకుండా పేదరికాన్ని ఎవరయితే పెంచి పోషిస్తున్నారో ఆ రాష్ట్రాలకు ఎక్కువ ప్రయోజన ం కలిగే పరిస్థితి వస్తున్నది ,ఇది కూడా కరక్టు కాదు , అన్ని రాష్ట్రాలను కన్సల్ట్ చేసి అందరు ముఖ్యమంత్రుల కన్సల్టేషన్‌తో కటాఫ్ డేట్ పెడతే సరిపోతుంది . రాబోయే రోజులలో కటాఫ్ డేట్ 1971 పెట్టుకొని ఆ ప్రకారం ముందుకు పోతారు . ఆ విధంగా రాష్ట్రప్రభుత్వాలు గానీ, మిగిలిన ఆర్గనైజేషన్లు గానీ దానినే ఉపయోగిస్తాయి . మొట్టమొదటిసారిగా అన్నిరాష్ట్రాల వారు తప్పకుండా కటాఫ్ డేట్ ఉండాలని అందరూ ప్రతిపాదించారు . డెట్ రిలీఫ్ ఫండ్ గురించి ఏదయితే ఇ . ఆర్ .సి ఇచ్చారో దానిని ఇన్‌క్లూడ్ చేయకూడదనీ, రెవిన్యూ రిసీట్స్ ఆర్టికల్ 275 ప్రకారం, రెవిన్యూ డెఫిసిట్స్‌ను గ్రాంట్ల క్రింద ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది . దీనిని తీసివేయాలని చెప్పాము . అసిస్టెన్స్ ఫ్రం సెంట్రల్ గవర్నమెంట్ నుండి చూచినపుడు, స్పెషల్ క్యాటగరీ స్టేట్స్‌కు లిబరల్‌గా ఇవ్వాలనీ, అదేవిధంగా ముందుకు పోవాలని చెప్పడం జరిగింది.. ఇది కాకుండా 2000 -2001 సంవత్సరానికి మనమంతా ఆ సంవత్సరపు ఫిగర్స్ పెట్టుకున్నాము అన్ని రాష్ట్రాలు పెట్టుకున్నాయి మనం 11వ ఫైనాన్స్ కమిషన్ నుండి మనకు రు 736 కోట్ల రూపాయలు వస్తాయని ఆశపెట్టుకున్నాము . మనం ఆ విధంగా కూడా ఇబ్బంది పాలయ్యే పరిస్థితి వుంది . దీనిని ఆనర్ చేయాలనీ, ఏ విధంగా కట్ చేయాలో చేయాలని రిక్వెస్ట్ చేశాము . డెట్స్‌ను రీషెడ్యూచేయాలని రిక్వెస్ట్ చేశాము స్పెషల్ క్యాటగరీ స్టేట్స్‌ను లిబరల్‌గా కన్సిడర్ చేసి, ఈ విధంగా ఆర్థిక సహాయం చేయాలని చెప్పాము లోకల్‌బాడీస్ డీవాల్యుయేషన్ ఫండ్ ఎక్కువ ఇవ్వాలనీ, 11 ఫైనాన్స్ కమిషన్ ఎనామలీస్‌ను కరక్టు చేయాలని కమీషన్‌ను కోరడం జరిగింది 37.5 శాతం తీసుకొంటే మనకు ఇప్పుడు ఎలొకేట్ చేసిన ఫండ్స్‌లో రు 22,571 కోట్లు ఇంకా మిగిలే అవకాశం ఉంది . ఆ డబ్బు ఏదయితే పెర్‌ఫార్మెన్స్ చేస్తున్నాయో ఆ రాష్ట్రాలకు ఇవ్వమని కోరడం జరిగింది ఈ విషయంలో 11వ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్‌ను, సభ్యులను కలవడం జరిగింది అన్ని రాష్ట్రల ఆవేదన ఏమిటంటే, రిఫాంమ్స్‌తో ముందుకు పోతున్నాము, అభి వృద్ధి జరగాలంటే రిఫాంమ్స్ ముందుకు పోవాలి . 11వ ఫైనాన్స్ కమిషన్ రికమండేషన్లు ఈ విధంగా ఉన్నందున ఇబ్బందుల పాలయే అవకాశం ఉందని స్పష్టంగా చెప్పడం జరిగింది . ఈ హౌస్‌లో వచ్చిన ఫీలింగ్స్, దేశం మొత్తం మీద ఎకనామిస్ట్‌లు వారు అనుకొనేది చాలా స్పష్టంగా చెప్పడం కూడా జరిగింది 11వ ఫైనాన్స్ కమిషన్ ఈ విషయంలో సుముఖంగా ఉన్నట్లు కనిపించింది . ఏదయతే కొంత నష్టం జరిగిందో, ఆ విషయంలోఫైనల్‌గా 10 రోజులలో ఒక రిపోర్టు ఇవ్వబోతున్నాము, కాబట్టి ఈ పరిస్థితిలో తప్పకుండా మీ మనోభావాలను కూడా దృష్టిలో పెట్టుకొని తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది . ఈ టీం ఏదయితే వెళ్లామో కొంతవరకు కన్విన్స్ చేయగలిగాము . మన రాష్ట్రాలకు మంచి జరిగే పరస్థితి వుంది ఇక్కడ చాలా స్పష్టంగా చెప్పాము . మనం వెనుకబడిన రాష్ట్రాలకు వ్యతిరేకం కాదు . మనకున్న ప్రత్యేకమయిన పరిస్థితులలో రిఫాంమ్స్ చేసుకొంటూ కొంతవరకు కంట్రోల్ చేయగలిగాము .ఇప్పుడు మీరు ఇచ్చిన రికమండేషన్స్ వలన రాష్ట్రం పూర్తిగా నష్టపోయే అవకాశం ఉందని కూడా చెప్పడం జరిగింది అదేవిధంగా ప్రధానమంత్రిగారిని, ఫైనాన్స్ మంత్రిగారిని కలిసినపుడు, అవసరమయితే డెవలప్‌మెంట్ ఫండ్ క్రియేట్ చేసి , ఏ రాష్ట్రాలయితే నష్టపోతున్నాయో వాటికి ఈ ఫండ్ నుండి ఇవ్వాలని కోరాము . దేశంలో మొట్టమొదటిసారిగా 11వ ఫైనాన్స్ కమిషన్ మీద చర్చ జరిగింది . అన్ని రాష్ట్రాలు ఆలోచిస్తున్నాయి . ఏవిధంగా పనిచేసే, రిఫాంస్ చేసే రాష్ట్రాలకు నష్టం లేకుండా చేయాలి ? వెనుకబడిన రాష్ట్రాలకు ప్రత్యేక సహాయం ఏవిధంగా ఇవ్వాలి ? ఒకసారి సహాయం వచ్చిన తరువాత వారు కూడా ముందుకు పోవడం కోసం ఏవిధంగా ప్రయత్నం చేయాలనేదానిపైన కూడా చర్చ జరపాలని తెలియజేస్తున్నాను . 10 రోజులలో 11 వ ఫైనాన్స్ కమిషన్ రిపోర్టు ఇచ్చిన తరువాత, ప్రధానమంత్రిగారు కాని, ఫైనాన్స్ మంత్రిగారు కానీ ఆలోచించి ఏమిచేయాలో చేస్తామని హామీ ఇచ్చారు ఇవన్నీ చూచిన తరువాత మళ్లీ సమావేశమై, ఏవిధంగా ముందుకు పోవాలో, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడం కోసం, అందరం కూడా ఏకీభావానికి వచ్చామని తెలియజేస్తూ,

ఈ శాసనసభలో ఇప్పుడు చాలాసార్లు మొన్న చర్చించినపుడు కూడా మీరంతా సహకరించారు. మీ సహకారాన్ని తీసుకొంటూ, కేంద్రంతో మాట్లాడి, మన రాష్ట్రానికి న్యాయం జరగడం కోసం ప్రయత్నం చేస్తానని తెలియజేస్తూ, మళ్లీ మీ అందరి సహకారానికి మనస్పూర్తిగా ,అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను .

డా . ఆర్ రవీంద్రనాథ రెడ్డి : అధ్యక్షా, నేను 11వ ఫైనాన్స్ కమిషన్ మీద మాట్లాడినప్పుడు ఒకవిషయం చెప్పడం జరిగింది ఒకవైపు ఫైనాన్స్ కమిషన్ ఒక అభిప్రాయానికి వచ్చింది డెవలప్ అయిన రాష్ట్రాలకు తక్కువ కేటాయింపులు చేయడం జరిగింది . మరి ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు మీరు డెవలప్‌మెంట్ సరిగా చేయలేదు, ఎలివేషన్ ప్రోగ్రాం సరిగా చేయలేదని గ్రాంటు ఆపివేయడం జరిగింది . అందువలన ఈ రెండింటి సమ న్వయం మాకు అర్థం కాలేదని మేము చెప్పడం జరిగింది ఫైనాన్స్ కమిషన్ ప్యారామీటర్స్, నామ్స్ చర్చించడం జరిగింది . ప్రస్తుతం రు 25 వేల కోట్ల రూపాయలు ఇంకా డిస్ట్రిబ్యూట్ చేయవలసి ఉంది . వీటిని కొత్త గైడ్‌లైన్స్ ప్రకారం ఇస్తుందా ? పాత గైడ్‌లైన్స్ ప్రకారం ఇస్తుందా ? వివరించాలి .

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు : గైడ్‌లైన్స్ చూచినపుడు, 10, 11 ఫైనాన్స్ కమిషన్‌లలో తేడా ఉంది . పాప్యులేషన్‌కు 10వ ఫైనాన్స్ కమిషన్ 20 శాతం పెట్టారు . 22వ ఫైనాన్స్ కమిషన్ 10 శాతం పెట్టారు . ఏరియా 10 వ ఫైనాన్స్ కమిషన్ 11 పెట్టగా, 11వ ఫైనాన్స్ కమిషన్ 7.5 శాతం పెట్టారు పావర్టీ డిస్టెన్స్ క్యాలిక్యులేట్ చేసినప్పుడు భారతదేశంలో ఏ రాష్ట్రంలోఅయితే ఎక్కువ పర్ క్యాపటా ఇన్‌కం వస్తుందో, వాటిని 94-95, 95-96, 96-97 వరకు తీసుకొని వాటికి మూడు రాష్ట్రాలను తీసుకొని ప్రధానంగా గోవా, పంజాబు, మరొక రాష్ట్రాని తీసుకొన్నారు . అందులో మూడు సంవత్సరాల యావరేజ్ తీసుకొని పర్ క్యాపిటా సీలింగ్ పెట్టుకొని, అక్కడనుండి మూడు సంవత్సరాల యావరేజ్ అన్ని రాష్ట్రాల నుండి తీసుకొని డిస్టెన్స్‌ను బట్టి 62.5 శాతం టోటల్ వెయిటేజి ఇచ్చారు అంతకుమునుపు 60 శాతం ఇస్తే, ఇప్పుడు2 .5 శాతం పెంచారు ఈ విషయాన్ని 11వ ఫైనాన్స్ కమీషన్‌ను అడిగాము స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలయినా, ప్రతి సంవత్సరానికి పావర్టీ తగ్గాలి గానీ, మీరు పేదరికానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు దానికి కారణం చెప్పమని గట్టిగా అడిగితే, మూడు నాలుగు సంవత్సరాలలో పేదరికం పెరిగిందని చెప్పారు .

ఉ.10.30

పేదరికం పెరిగిన దానిని ఏ విధంగా కంట్రోల్ చేయాలనేదానిని మీరు ఆలోచించకుండా మీరు వెయిటేజ్ ఇచ్చు కుంటూ పోతే, ఎవరైతే పేదరికాన్ని పెంచిపోషిస్తున్నారో, వారికే ఇచ్చినట్లవుతుంది, ఇది మంచి పద్ధతి కాదని చెప్పాము. ఈ రోజు రిసోర్సెస్ వెస్ట్ బెంగాల్, బీహార్, యు.పి. కంటె ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా లేవు. వారు ఎన్నో చెప్పారు, ఎన్నో ఆర్టికల్స్ చూశారు. 'పెర్ఫార్మింగ్ స్టేట్స్' 'రీఫార్మింగ్ స్టేట్స్' ఏవైతే వున్నాయో అక్కడ వారికి ఇన్‌వెస్టిమెంట్ ఎక్కువ వస్తోంది, వరల్డ్ బ్యాంక్ అప్పు ఇస్తున్నారు, ఇంటర్నేషనల్ ఏజన్సీస్ నుంచి వనరులు ఎక్కువగా వస్తున్నాయి, మీకు రిసోర్సెస్ ఎక్కువగా వున్నాయి, వారికి రావడంలేదు కాబట్టి వారికి ఇచ్చాము అని అంటున్నారు. మనకు ప్రత్యేకమైన సమస్యలు ఎన్నో వున్నాయి. తీవ్రవాద సమస్యలు, లా అండ్ ఆర్డర్ సమస్యలు, ముఠా సమస్యలు ఎన్నో వున్నాయి.

సబ్సిడీలు ఎక్కువగా ఇచ్చుకుంటూ, అన్నీ రేషనలైజ్ చేసుకుంటూ, ఈ రోజు పేదరికాన్ని నిర్మూలించడ ం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాము. ఈ రోజు మన రాష్ట్రాన్ని చూస్తే, మనం పెద్దగా మిగులుబాటుగా లేము. ఎన్నోసార్లు మనం మాట్లాడుకుంటున్నాము. సౌత్ ఇండియాలో మనం వెనుక వున్నాము. నార్త్ ఇండియాకంటె ముందర వున్నాము. ఆ రకంగా మనం ఇన్ బిట్వీన్ తీసుకురాగలిగాము, ఒక డైరక్షన్ ఇవ్వగలిగాము. ఒక డైరక్షన్ ఇచ్చినందువల్ల మనకు ఇబ్బంది వచ్చింది, ఇది మంచి పద్ధతి కాదని స్పష్టంగా చెప్పాము. ఎవరైతే ఒక మంచి గవర్నమెంటును ఇచ్చి, ఆ

గవర్నమెంటు ద్వారా అక్కడ వుండే వనరులను ఉపయోగించుకుని పేదరిక నిర్మూలన కోసం కృషి చేయాలి కాని, పేదరికాన్ని పెంచకూడదని అందరూ చెప్పిన తరువాత, కమిషన్ కూడా చాలావరకు కన్విన్స్ అయ్యారు. అయితే వారికి ఈ రోజు వున్న ప్రధాన సమస్య ఫస్ట్ రిపోర్ట్, సెకండ్ రిపోర్ట్ అనేవి. వారు అదే చెప్పారు. 'మేము ప్రెలిమినరీ రిపోర్టును జనవరిలో ఇచ్చాము, తరువాత సెకండ్ రిపోర్టును ఇచ్చాము, ఎ.టి.ఆర్.ను కూడా తయారు చేసి పార్లమెంట్ క్యాబినెట్‌కు సబ్మిట్ చేసాము, ఈ స్థాయిలో మేము ముందుకు పోలేము' అని చెప్పారు. అయితే మీకు ఒక అవకాశం వుంది, ఫైనల్ రిపోర్టు 10 రోజులలో ఇవ్వబోతున్నాము, మీరు సరియైన సమయంలో వచ్చారని చెప్పారు.

మేము మీరు చెప్పింది ప్రతి దానినీ విన్నాము, న్యాయం చేయడం కోసం అన్ని విధాలా ప్రయత్నం చేస్తాము, ఫైనల్ రిపోర్టులో ఏ రాష్ట్రంలో అయితే ఎకనామిక్ రిఫార్మ్స్ వున్నాయో, బాగా పనిచేసే రాష్ట్రాలు ఏవైతే వున్నాయో, వాటికి ఏ విధంగా వెయిటేజ్ ఇవ్వాలో, ఆ విధంగా ఇస్తామని చెప్పారు. ఆ సందర్భంలో మేము చెప్పింది ఏమిటంటే, 35.7 శాతం మినిమమ్‌గా పెట్టుకుంటే, మీరు ఇప్పటికే అలొకేట్ చేసిన రిసోర్సెస్ పోను రు.22,571.00 కోట్లు తేడా వుంటుంది. డబ్బులను రీఫార్మింగ్ స్టేట్స్‌కు ఒక ఫార్ములా పెట్టుకుని ఇవ్వగలిగితే కొంతవరకు ఉపయోగపడుతుంది. ఇది కాకుండా మీరు ఏ విధంగా చేయగలుగుతారో ఆలోచించమని చెప్పాము. 1990-95లో ఒకసారి 38 శాతం నుంచి 44 శాతం వరకు ట్రాన్స్‌ఫర్ చేసారు. వాటికి కూడా ప్రిసిడెంట్స్ వున్నాయి. మీరు సీలింగ్ పెట్టడం కరెక్ట్ కాదని కూడా చెప్పాను. దాని మీద కొంత వరకు కన్విన్స్ అయినట్లు కనపడ్డారు. ఏమి చేస్తారో చూడాలి.

ఫైనాన్స్ మినిస్టర్, ప్రధాన మంత్రిగారితో మాట్లాడినపుడు ఒకవేళ వారు రిపోర్టు ఇస్తే ఇది కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్ కాబట్టి దీనిని మార్చలేమని అంటున్నారు కాబట్టి మీరు ఒక డెవలప్‌మెంట్ ఫండ్‌ను క్రియేట్ చేసి ఏ రాష్ట్రాలైతే నష్టపోయాయో ఆ రాష్ట్రాలకు ఇవ్వగలిగితే మేము ముందుకు పోవడానికి అవకాశం వుంటుంది. మీరు మాత్రం డబ్బులు ఇవ్వలేకపోతే ఆ రాష్ట్రాలు పూర్తిగా నష్టపోవడమే కాకుండా మధ్యలో వున్నాము, రిఫార్మ్స్ తీసుకొస్తున్నాము కాబట్టి ఈ రిఫార్మ్స్ మధ్యలో ఒదిలిపెడితే అటూ కాకుండా, ఇటూ కాకుండా మేము కూడా వెనుకకు పోయే పరిస్థితి వస్తుంది కాబట్టి మమ్మల్ని ముందుకు పోనీయండి, మీరు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని ప్రత్యేక సహాయం చేయండి, ఆ ఇచ్చే సహాయం పేదరిక నిర్మూలన కోసం ఇవ్వమని అడిగాము. ఈ రెండు విషయాలూ చెప్పిన తరువాత, అందరు చీఫ్ మినిస్టర్స్ చెప్పిందీ విని, ఈ మీటింగ్ బాగానే జరిగింది, కరెక్ట్ టైమ్‌లో వచ్చా ము, దానిపైన ఏమి జరుగుతుందో చూసి, ఆ విధంగా రిపోర్టు వచ్చిన తరువాత, మరొకసారి అవసరమైతే కూర్చుని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి అప్పుడు ఏమి చేయాలో ఆలోచిస్తాము.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

1. వరంగల్ జిల్లా సంగం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో 5గురు వ్యక్తుల సజీవ దహనం గురించి

శ్రీ ఇ.దయాకర రావు (వరదన్నపేట): అధ్యక్షా, వరంగల్లు జిల్లా, తిమ్మాపూర్ గ్రామంలో 2-8-2000 వ తేదీ, బుధవారం రాత్రి 8.00 - 12.00 గంటల మధ్యలో మంత్రాల మూఢాచార మూర్ఖత్వంలో సుమారు ఐదుగురిని సజీవదహనం చేయడం జరిగింది. మరో ఇద్దరు గ్రామస్తులను గాయపరచడం జరిగింది. అందులో నలుగురు

మహిళలు, ముగ్గురు ఎస్.సి.లు చనిపోవడం జరిగింది. మంత్రాల మూఢాచారాలను నమ్మి ఆ గ్రామస్తులంతా ఏకమై ఈ కార్యక్రమం చేయడం జరిగింది. నేను హోమ్ మినిస్టర్‌గారికి మనవి చేసేదేమంటే, ఈ గ్రామమే కాదు, తెలంగాణాలోని ఎన్నో గ్రామాలలో ఈ మూఢాచారాల నమ్మకం కొనసాగుతోంది, దానిని పోగొట్టడానికి ప్రభుత్వం సరియైన చర్యలు తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎందుకంటే, తెలంగాణాలో, ముఖ్యంగా వరంగల్లు జిల్లాలో దాదాపు 10, 15 సంవత్సరాలనుంచి చాలా గ్రామాలలో చాలా మంది చనిపోవడం జరిగింది. రాష్ట్రంలో ఎక్కడా జరగని సంఘటన తిమ్మాపురం గ్రామంలో జరగడం ఎంతో విచారించదగ్గ విషయం . నేను ప్రభుత్వానికి తెలియజేసేదేమిటంటే, గతంలో 3 సంవత్సరాల క్రిందట వెలుగురంగంపేట గ్రామంలో మంత్రాల ప్రయోగం పేరిట ఒకరిద్దరు చనిపోవడం వల్ల, మంత్రగాళ్లు వున్నారనే అపోహతో మోరుగు యాకయ్య అనే ఆర్.ఎం .పి . డాక్టరును సంప్రతించడం జరిగింది. ఆయన మీ గ్రామంలో ను, మరొక 2, 3 గ్రామాలలోను మంత్రాలను ప్రయోగించడం జరుగుతోంది, అందువల్లనే ఎక్కువమంది చనిపోవడం జరుగుతోందని చెప్పడం జరిగింది. అప్పుడు ఆ విషయాన్ని ఎస్.ఐ. దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎస్.ఐ.ఇమ్మీడియట్‌గా చర్య తీసుకుని, యాకయ్యను, ఆతనిని సంప్రతించిన గ్రామస్తులనందరినీ పిలిచి మందలించి, ఆ గ్రామంలో మంచి వాతావరణాన్ని కల్పించడం జరిగింది.

ఆ 3 సంవత్సరాల నుంచి తిమ్మాపురం, వెలుగురంగంపేట, ముంద్రాయి గ్రామాలు అనుమానాలతోనే ఇప్పటివరకు వుండడం జరిగింది. మంత్రప్రయోగ కారణంగానే ఎంతోమంది చనిపోతున్నారని తిమ్మాపురం గ్రామంలో ప్రబలంగా నమ్మడం జరుగుతోంది. కాని వారు వాస్తవంగా అనారోగ్య కారణంతో చనిపోతున్నారు. ఈ మధ్య భిక్షపతి అనే యువకుడు, కళాకారుడు, ప్రజలలో మంచి పేరున్న వ్యక్తి చనిపోవడం జరిగింది. ఆయన వరంగల్లు వెళ్లి తిరిగి గ్రామానికి వచ్చి చనిపోవడం చూసి, కేవలం మంత్ర ప్రయోగం కారణంగానే ఆయన మరణించడం జరిగిందని గ్రామస్తులు ప్రగాఢంగా నమ్మడం జరిగింది. అదే పరిస్థితులలో ఒక మహిళ విషం త్రాగి చనిపోయి, చనిపోయేముందు, నేను మంత్ర ప్రయోగం వల్లనే చనిపోతున్నానని గ్రామస్తులందరి మధ్య చెప్పడం జరిగింది . ఆ మాటతో గ్రామస్తులకందరికీ నమ్మకం కుదిరి, 10, 15 మంది గ్రామస్తులు కలసి, రాత్రి ఆ ఐదుగురిని, మరొక ఇద్దరిని గ్రామం నడిబొడ్డుకు తీసుకువచ్చి కట్టేయడం జరిగింది.

ఉ.10.40

**(డా. ఎం . వి. కృష్ణారావు అధ్యక్షస్థానంలో ఉన్నారు)**

కొనుసూరి యల్లయ్య, కొనుసూరి రాజమ్మ వీరు భార్యాభర్తలు. శ్రీమతి వీరలి ఉప్పకాంతం, 40 సంవత్సరాలు యస్.సి., శ్రీమతి వేల్పుల నర్సమ్మ బి.సి, శ్రీమతి చట్టబోయి ఐలమ్మ, 50 సంవత్సరాలు – ముదిరాజ్ . వీరు ఐదుగురిని తీసుకువచ్చి ఆ గ్రామం నడిబొడ్డున కట్టేసి వారిని కొడుతూ, కారంపొడి చల్లుతూ, విపరీతంగా హింసించి గ్యాస్ నూనెను డీలర్ నుండి గ్యాస్ నూనెడబ్బా గుంజుకొని వారి మీద పోసి సజీవంగా దహనం చేశారు. ఇద్దరు వ్యక్తులను అనుమానించి వారిని తీసుకువచ్చారు. కొంత మంది గ్రామస్థులు అటకాయించడంవల్ల చిన్న గాయాలతో బయటపడ్డారు. ఇది జరుగుతున్నప్పుడు కిషన్ మరియు ఇంకొక వ్యక్తి ప్రక్కనున్న పోలీసు స్టేషన్‌కి వెళ్లి చెబితే అక్కడ పోలీసువారు స్పందించలేదు. ఇది చాలా దురదృష్టకరమయిన విషయమని మంత్రిగారితో తెలియచేస్తున్నాను. అక్కడ పోలీసులు సరయిన సమయానికి స్పందిస్తే, ఈ ఘాతుకం కాకపోయేదని ఇప్పటికీ చుట్టుప్రక్కల గ్రామాలలో అంటున్నారు. సబ్ ఇన్స్‌పెక్టర్‌ని సస్పెండ్ చేయడం వల్ల కొంతవరకూ ప్రజలు ఊపిరితీసుకోగలిగారు. ఏది ఏమయినా ఇది చాలా దురదృష్టకరమయిన విషయం .

ఈ తెలంగాణా జిల్లాల్లో ఇంకా ఈ మూఢ నమ్మకాల మీద చాలా విశ్వాసం ప్రజలలో ఉంది. దీనిని పోగొట్టడానికిగాను ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఈ విషయం నాకు తెలిసిన వెంటనే నేను ముఖ్యమంత్రిగారికి ఉదయం 6 గంటలకు తెలియచేసాను. వారు వెంటనే స్పందించి లక్ష రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అందుకుగాను ముఖ్యమంత్రిగారికి మా నియోజక వర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. వారి కుటుంబం రోడ్డుపాలయ్యింది. అందులో ఒకామెకి నలుగురు బిడ్డలున్నారు. వారిని పోషించడానికి ఆధారం లేదు. వారి కుటుంబంలో అందరూ వీధిన పడ్డారు. వారికి ఎక్స్‌గ్రేషియా లక్ష రూపాయలు సరిపోదు. దానినికూడా పెంచవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సంఘటన గురించి తెలిసిన వెంటనే ఖమ్మం జిల్లాలో ఉన్న మా జిల్లా మంత్రి శ్రీహరిగారు స్పందించి ఆనాడు ఆ సంఘటినా స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించారు. వెంకటేశ్వరరావుగారు, రాజయ్యగారు జిల్లాలోని శాసనసభ్యులు స్పందించి ఆ కుటుంబాలకు ధైర్యాన్ని ఇచ్చారు. గ్రామానికి వెళ్లి అందరికి ధైర్యాన్ని ఇచ్చారు.

అయితే ఆ శవాలకు దహన సంస్కారాలు చేయడానికి గ్రామస్థులు ఎవరూ ముందుకు రాలేదు. ఎవరూ సహకరించలేదు. వారికి సహకరిస్తే, మాకు ఏమయినా అవుతుందనే భయంతో ఎవరూ ముందుకు రాలేదు. అప్పుడు మేము జిల్లా పార్టీ తరఫున కుటుంబానికి రు.1000 లు ఇచ్చి దహన సంస్కారాలను చేయించడం జరిగింది. ఆ కుటుంబాలు చాలా పేద కుటుంబాలు. గాయపడిన పోషాల యశోద, పండుగ రేణుక పేదవారు. వారు సగంవరకు కాలిపోయారు. వారికి ఏ రకమయిన ఆర్థిక సహాయం చేయలేదు. వారికి ప్రభుత్వపరంగా సహాయం అందచేయాలని ముఖ్యమంత్రిగారికి ఈ సంధర్భంగా కోరుతున్నాను. గ్రామంలో మూఢ నమ్మకాలు చాలా మందికి ఉన్నాయి. వాటిని పారద్రోలడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్రమాలు తీసుకోవాలి. రాబోయే జన్మభూమిలో ఈ మూఢ నమ్మకాలు పోవడానికిగాను కార్యక్రమాలు ఏర్పాటు చేయవలసిందిగా కూడా కోరుతున్నాను. మంత్రకారులు, భూత వైద్యులు ఎంతో మంది ఈవిధంగా చేస్తున్నారు. ముఖ్యంగా తెలంగాణా జిల్లాల్లో ఎక్కువగా వుంది. ఒక్కో గ్రామంలో ఇటువంటివారు ముగ్గురయినా ఉంటారు. మహిళలయితే కాళ్లకి కడియాలు, బొట్లు పెట్టుకొని, బుట్ట నెత్తిన పెట్టుకొని గ్రామాల్లో తిరగడం జరుగుతోంది. వారికి ఏమీ పని ఉండదు. సాయంత్రం పూట భయపెట్టి డబ్బులు వసూలు చేయడం జరుగుతోంది. తెలంగాణా ప్రాంతాల్లో ప్రతీ గ్రామంలో ముఖ్యంగా ఇద్దరి ముగ్గురి వరకూ మంత్రాల పేరుతో బ్రతికేవారు ఉన్నారు. అటువంటి వారిని పోలీసులు కఠినంగా శిక్షించాలి.

మంత్రాలు వస్తాయనే పేరుతో తిరిగేవారిని అరికట్టేటట్లు చేయాలి. వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయాలి. గ్రామంలో వారంటే అందరికి భయం . హడల్. భూత వైద్యులు కూడా ఉన్నారు. తిమ్మాపురం గ్రామంలో యాకయ్యఅనే అతను ప్రతీ ఇంటికి వెళ్లి వంద రూపాయల చొప్పున వసూలు చేసాడు. మంత్రాలు వస్తాయి దానివల్లే వారు చనిపోయారని ఈ గ్రామస్థులు 5గురిని చంపడం జరిగింది. ఈ యాకయ్య, ఇంకా ఆర్.ఎమ్.పి డాక్టర్ మొదలయిన వారందరిని గుర్తించి యాక్షన్ తీసుకోవాలి. ఈ మూఢ నమ్మకాలు తొలగిపోయేందుకు ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఇంకా చేయవలసిన ప్రయత్నాలు ఉన్నాయి. ఈనాడు టి.వి.లో మంత్రాలు, తంత్రాలు ఉన్న సీరియల్స్ ఎక్కువగా ఉన్నాయి. తులసీదళం, మంత్రజాలం, శక్తిమాన్, భూంభూం శకలక మొదలగు సీరియల్స్ వస్తున్నాయి. వాటిని బ్యాన్ చేయాలి. అటువంటివి రాకుండా చూడాలి. అటువంటి వాటివల్ల గ్రామాల్లోవారు ఈ మంత్ర తంత్రాలపై విశ్వాసం పెట్టుకుంటున్నారు. అటువంటి సినిమాలు కూడా కొన్ని రావడం జరుగుతోంది. వాటిని బ్యాన్ చేయాలని తమద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

ముఖ్యంగా నేను కోరేదేమంటే, ఎస్.సిలకు ఎక్స్‌గ్రేషియా లభించింది కానీ బి.సిలకు కొంత ఆలస్యం జరిగింది. ముఖ్యమంత్రిగారు బి.సిలకు ఎక్స్ గ్రేషియా వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. దెబ్బతగిలి కాలినవారు ఉన్నారు. వారిని ఆదుకోవాలి. వాస్తవంగా చంపినవారు పది పదిహేను మంది ఉన్నారు. కాని ఈనాడు దాదాపు 120 మందిపై కేసులు పెట్టారు. ఆడవారు చంపారని అంటే కేసులు ఉండవని ఎవరోగ్రామస్థులు చెబితే ఆడవారంతా వచ్చి మేమే చంపామని అన్నారు. నేను,

కలెక్టర్‌గారు, ఎస్.పిగారు అక్కడికి వెళ్లినప్పుడు ఆడవారంతా వచ్చి తామే చంపామని చెప్పడం జరిగింది. వారిపై కేసులు పెట్టారు. వాస్తవంగా ఆడవారు లేరు. మొగవారే చంపడం జరిగింది. సెంట్రల్ జైలులో ఆడవారు ఉన్నారంటే మేమంతా వెళ్లి చూసాము. అసలు వారు చేయలేదు. అందులో ఒకామెకు అక్కడే సెంట్రల్ జైలులోనే డెలివరి అయ్యింది. ఇంకొకామె రేపో, ఎల్లుండో డెలివరి అయ్యే పరిస్థితి ఉంది. ఆడవారంతా అమాయకులు. మేమ చంపామని అంటే కేసులు ఉండవని వారలా చెప్పారు. వారిపై కేసులు ఎత్తివేయవలసిందిగా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. విచారించి ఎవరయినా ఉంటే వారిపై కేసు పెట్టమనండి. వెంటనే విచారించమనండి. ఈ తెలంగాణా ప్రాంతంలో ఉన్న ఈ మూఢ నమ్మకాలను అరికట్టడానికి తగు చర్యలు తీసుకోమనండి.
ఉ.10.50

ఆ కార్యక్రమాలు ప్రక్క గ్రామాలలో జరుగుతున్నాయి. కాబట్టి జన్మభూమి కార్యక్రమంలో సాంస్కృతిక కళాకారులతో కార్యక్రమాలు రూపొందించి ఈ మూఢనమ్మకాలను ప్రజల మది నుంచి పోగొట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. ప్రకాష్‌రెడ్డి(నర్సంపేట్):- అధ్యక్షా, 2.8.2000 నాడు తిమ్మాపూర్ గ్రామములో సంగం మండలంలో ఏడుగురికి మంత్రాలు వస్తాయనే అపోహతో, కొంత మంది వ్యక్తులు డబ్బుకి కక్కుర్తి పడి, తప్పు ద్రోవ పట్టించడం వల్ల గ్రామస్థులు కొంత మంది అయిదుగుర్ని సజీవ దహనం చేయడం జరిగింది. ఇది దురదృష్టకరమైన సంఘటన. చనిపోయిన అయిదుగుర్లో నలుగురు మహిళలు ఒక్క పురుషుడు ఉన్నారు. వీరిలో ముగ్గురు ఎస్.సి. లు, ఇద్దరు బి.సి.లు ఉన్నారు. ఇరవై ఒకటవ శాతాబ్దములో కుడా మంత్రాల వల్ల అనారోగ్యానికి గురౌతున్నారని ప్రజలు ఆలోచించడం అన్నది దురదృష్టకరమని తెలియజేస్తున్నాను. ఇటువంటి సంఘటనలు ఇంకా జరగడానికి కారణమేమంటే, ప్రజలలో అక్షరాశ్యత లేకపోవడం, గ్రామీణ ప్రాంతాలకు విద్యా, వైద్య సదుపాయాలు సక్రమంగా అందుబాటులో లేకపోవడం వల్ల ఇటువంటి సంఘటనలకు ఆస్కారం ఏర్పడుతోంది. ఈ సంఘటన రాత్రి 8 – 12 గంటల ప్రాంతములో జరిగింది. ఆ సందర్భంలో గ్రామాలలో ఉన్న యువకులు ఇద్దరు శ్రీ అడ్డకల్లు వెంకటేశ్వరులు, ఇంకో అతను వెంటనే సమాచారం అందించారు. పోలీసులకు ఎక్కడ సమాచారం అందుతుందో నన్న ఉద్దేశ్యముతో టెలీఫోను వైర్లను కట్ చేయడం జరిగింది. పొలాల ద్వారా ఉన్న అడ్డదార్లను దాటి వీరు పోలీసులకు వెళ్లి సమాచారం చెప్పారు. అక్కడ ఎస్.ఐ. లేకపోవడం వల్ల వరంగల్ ఎస్. ఐ. ని కాంటాక్ట్ చేసి వారు ఫోనులో చెప్పడం జరిగింది. అయినప్పటికీ అక్కడ ఉన్న ఎస్.ఐ. సక్రమంగా స్పందించ పోవడం వల్లే ఈ దురదృష్టకర సంఘటన చోటు చేసుకొంది. స్థానికంగా ఉన్న పోలీసు వారు కుడా సక్రమంగా స్పందించడం జరుగలేదు. ఆ రోజు డ్యూటీలో ఉన్న పోలీసు వారిపైన, ఎస్.ఐ. పైన హోం శాఖ మంత్రిగారు తప్పక చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఈ గ్రామంలోనే కాదు తెలంగాణా ప్రాంతములోని ప్రజలకు ఏ చిన్న జ్వరం వచ్చినా, పుళ్లు, గాయాలు నయం కాకపోయినా భూత వైద్యం చేయించుకోవడం, మంత్రాలు వేయించుకోవడం కోసం భూతవైదుల వద్దకు వెళుతున్నారు. భూతవైద్యులు ప్రజల నుండి డబ్బులు లాక్కొని, **వీభూది** ఇవ్వడం జరుగుతోంది. ఈ సజీవ దహనం సంఘటన జరిగిన పిదప కూడా అనేక సంఘటనలు జరిగాయని తెలియజేస్తునాను. నర్సంపేట నియోజకవర్గంలోని ద్వారకాపేట, రేబల్లి, శివాజీనగర్‌లో ఇటువంటి సంఘటనలు చోటుచేసుకోవడం జరిగింది. పోలీసు, రెవిన్యూ వ్యవస్థలు వెంటనే స్పందించడం వల్ల ఇటువంటి దురదృష్టకర సంఘటనలు జరుగకుండా నివారించారు. ద్వారకాపేటలో గ్రామ సభ నిర్వహించారు. నర్సంపేటలొ మంచి డాక్టర్లను తీసుకువెళ్లి వారిచే అనేక విషయాలు చెప్పించడం జరిగింది. భూత వైద్యులు కొందరు స్వార్థముతో బ్రతుకుదెరువు కోసం ఏర్పాటు చెసుకొన్న వ్యవస్థను గురించి కూడా ఈ గ్రామసభలో చెప్పడం జరిగింది. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు దృష్టికి వచ్చినప్పుడు అధికారులు స్పందించి గ్రామసభలను నిర్వహించి ప్రజలను చైతన్యవంతము చేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. మూడు నెలలకొక పర్యాయము మనము ' **జన్మభూమి** ' కార్యక్రమాన్ని చేపడుతున్నాము. దీంట్లో భాగంగా సామాజిక, సాంఘీక సమస్యలపై చర్చలు చేపట్టడం జరుగుతోంది. రాబోయే ' **జనభూమి** ' కార్యక్రమములో ముఖ్యముగా తెలంగాణా ప్రాంతములోని, గ్రామీణ ప్రాంతాలలో వీటిపై ఒక చర్చను పెట్టి ప్రజలలో చైతన్యము తీసుకురావడానికి ప్రయత్నము చేయాలని కోరుతున్నాను. మంత్ర తంత్రాలకు

సంబంధించిన సీరియళ్లు టెలివిజన్‌లో ప్రసారం కావడం జరుగుతోంది. ఈ సీరియల్ చివరలో రిజల్ట్ ఎట్లా ఉంటుందో తెలియదు కానీ, ప్రస్థుతం మంత్రాలతో ఏదైనా సాధించవచ్చనేది చెప్పబడుతోంది. ఇటువంటి సీరియళ్లను నిషేధించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కొన్ని ప్రాంతాలను గుర్తించి గుప్త నిధి లభిస్తుందనీ, దీనికి గాను మంత్ర తంత్రాలకనుగుణంగా కొన్ని శాంతులు జరపాలనీ, నరబలి ఇవ్వడం వల్ల ఆ గుప్త నిధి లభిస్తుందని గ్రామీణ ప్రాంతాలలో కొందరు చెపుతుంటే కొందరు వాటిని అనుసరించడం జరుగుతోంది. ఇటువంటివి సంబంధిత అధికారుల దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. అక్కడ సంఘటన జరిగిన వెంటనే స్థానిక శాసనసభ్యులు, మంత్రులు, ఎం.పి.లు వెళ్లి సమీక్షించి రావడం జరిగింది. 5 గురి సజీవ దహనమే కాకుండా, మరికొంత మంది పాక్షికంగా దెబ్బతిన్నవారు ఉండడం జరిగింది. వీరంతా పేద కుటుంబానికి చెందిన వారు. వీరిని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని ముఖ్యమంత్రి గార్ని కోరుతున్నాను. 5గురు కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరిగింది. ఆ కుటుంబములో ఇంకా చిన్న పిల్లలు ఉన్నారు. ఆర్థికంగా సంపాదించి పెట్టే వారు ఇంకెవరూ ఆ కుటుంబంలో లేరు. వారికి ఐ.ఏ.వై. క్రింద ఇళ్లు కానీయండీ, ఎస్.సి. మరియు బి.సి. ఫైనాన్స్ కార్పోరేషన్స్ ద్వారా ఆదుకోడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేస్తున్నాను. నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**శ్రీ బి. రాజయ్య (పర్కాల్):-** అధ్యక్షా, నేటి సమాజములో మూఢ నమ్మకాలపై విశ్వాసం తగ్గుతున్నప్పటికీ కూడా అక్కడక్కడా ఇవి గోచరించడం జరుగుతోంది. ఇరవై ఒకటవ శతాబ్దములో ఇటువంటి సజీవ దహనాలు, మూఢ నమ్మకాలు, మంత్రతంత్రాలు అనే వాటితో ఈ విధంగా 5గుర్ని సజీవ దహనము చేయడమన్నది దురదృష్టకరమైన విషయమని తెలియజేస్తున్నాను. మానవుడు వైజ్ఞానిక పరంగా ఎంతో అభివృద్ధిని సాధించి చంద్రమండలంలో కూడా స్థావరాలను ఏర్పాటు చేసుకొంటున్న ఈ పరిస్థితుల్లో, ఈ విధంగా జరగడం చాలా విచారకరమైన విషయం. శాసనసభ్యులం, మంత్రులం ఆ గ్రామానికి వెళ్లి పరిస్థితులు సమీక్షించడం జరిగింది. ఆ గ్రామంలో పెత్తందారీ వర్గానికి చెందిన వారు లేరు. వ్యవసాయం చేసుకొనే వ్యవసాయ కూలీలు మాత్రమే అక్కడ నివశిస్తున్నారు. తెలంగాణా ప్రాంతములో నాగరికత తెలియని రోజులలో ఏ చిన్న జ్వరము వచ్చినా, కాలునొప్పి వచ్చినా, కాళ్లపై పుళ్లు వచ్చినా, దేవుడు, దయ్యాలు, భూతాలని నమ్మి, చేతబళ్లు చేశారనే పరిస్థితి ఉండేది. ఆ విధంగా ప్రజలు అనుమానముతో మరణించే పరిస్థితులు ఉండేవి.

ఉ.11.00

ఈరోజు సైంటిఫిక్‌గా ఎంతో ఎదిగిన సమాజంలో, విద్యవున్నప్పటికీ, ఆగ్రామంలో ఇలాంటి సంఘటనలు జరగడం విచారకరం . మన ముఖ్యమంత్రిగారు ఈ సందర్భంలో చక్కటి నిర్ణయం తీసుకుని, సంపూర్ణ అక్షరాస్యత ఈ రాష్ట్రంలో తీసుకురావాలని కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. దాని ప్రకారం విద్య ద్వారా అందరూ సమాజానికి దోహదపడే అవకాశం వుంటుందనీ, సమాజంలో పేద, గొప్ప, చిన్న, పెద్ద వయస్సుతో సంబంధంలేకుండా, వృద్ధాప్యంలో కూడా , అందరూ చదువుకోవాలనీ, అలా చదువుకుని తమ భవిష్యత్తును మార్చుకోవాలనీ ఈ అక్షరాస్యతా కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగింది . ఈ నాడు ఈ సంఘటన జరగడం పట్ల తమ విచారాన్ని వెలిబుచ్చుతూ, మన ముఖ్యమంత్రిగారు మరణించిన వారందరికీ లక్ష రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అయితే ఈ విషయమై బయట కొన్ని చర్చలు జరుగుతున్నాయి. కొన్ని అపోహలు చెలరేగుతున్నాయి. ఎస్.సిలు, బిసిలు అనే విభేదం లేకుండా బాధితులందరికీ సహాయాన్ని అందించాలనీ, సహకరించాలని కోరుతున్నాను. ఈనాడు టి.విలలో వచ్చేటువంటి సీరియల్స్ కొన్ని ప్రతివారిని లేనిపోని ఆలోచనలకు గురి చేస్తున్నాయి. జాదూను కూడా నేర్పడం జరుగుతోంది. కనుక అలాంటి కార్యక్రమాలను బ్యాన్ చేసి, సైంటిఫిక్‌గా జనాలలో ఒక నమ్మకం కలిగించే విధమైన కార్యక్రమాలను చూపాలనీ, సమాజాన్ని వెలుగుబాటలోకి తీసుకువెళ్లే ప్రయత్నాలు చేయాలనీ తమ ద్వారా మనవి చేస్తున్నాను. అందుకోసం ప్రభుత్వం ఒక కార్యక్రమాన్ని చేపట్టాలనీ, దానిద్వారా ప్రజలలో ఒక అవేర్‌నెస్ కలుగజేయాలనీ

మనవి చేస్తున్నాను. ఈ సంఘటన జరిగిన చోటుకు పోలీసు స్టేషను అతిసమీపంలోనే వుంది. ఈ విషయమై పోలీసు స్టేషనులో అధికారులకు తెలియజేయబడినప్పటికీ, అక్కడి అధికారులు పట్టించుకోక పోవడం, నిర్లక్ష్యవైఖరి అవలంభించడం దురదృష్టకరం . అలా నిర్లక్షవైఖరిని అవలంభించిన అధికారులపై కఠిన చర్యలను తీసుకుని, ఇకపై అటువంటివి జరుగకుండా చూడాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను. నాకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం.ధర్మారావు(హన్మకొండ):- వరంగల్ జిల్లా, సంగం మండలం, తిమ్మాపురం గ్రామం పోలీసు స్టేషనుకు రెండు కిలో మీటర్ల దూరంలో వుంది. అక్కడ మూఢనమ్మకాలతో, మంత్రాలకు, తంత్రాలకు లోనై మారణహోమానికి 5 గురు వ్యక్తులు బలవడం జరిగింది. స్వాతంత్ర్యం లభించిన 52 సంవత్సరాల తరువాత కూడా ఈవిధమైన దురదృష్టకరమైన సంఘటనలు చోటు చేసుకోవడం చాలా బాధాకరంగా వుంది. ప్రత్యేకించి తెలంగాణా ప్రాంతాలలో మైసమ్మపేరుతో, మంత్రాలు, తంత్రాల పేరుతో అనేక సంఘటనలు చోటు చేసుకుంటూ వుంటాయి. ఈ విషయాలు పత్రికలలో కూడా రావడం వాస్తవమేనాని హోంమంత్రిగారిని తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. వరంగల్ జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరిగియి. చెన్నారావుపేట మండలం, లింగాపురం గ్రామ సంఘటన, నర్సంపేట సంఘటనను గూర్చి పరిశీలించాలని మనవి చేస్తున్నాను. నా నియోజక వర్గంలో పోలీసు స్టేషను ఒక ఫర్లాంగు దూరంలో వుంది. ఎస్.ఐకి కనపడే విధంగానే, పోలీసు స్టేషనుకు ఎదురుగానే ఒక నివాస స్థలం వుంది. ఈ నివాసంలో ప్రతి శనివారం దాదాపు 500 మందిదాకా వైద్యం నిమిత్తం వస్తూ వుంటారు. ఈ విషయాలపై పత్రికలలో రోజూ వస్తున్నప్పటికీ, ప్రభుత్వయంత్రాంగం గానీ, పోలీసులుగానీ పట్టించుకోవడంలేదు. ఇది సామాజిక సమస్య. అయినప్పటికీ , ఈ సమస్య పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ ఏడిపార్టుమెంటు తీసుకుంటుంది? తెలియజేయవలసిందిగా హోం శాఖా మంత్రిగారిని కోరుతున్నాను. తిమ్మాపురంలో జరిగిన సంఘటన కేవలం ఒక్క రోజులో జరిగిందికాదు. అది ప్రీ ప్లాన్డ్‌గా జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ విషయాలను గూర్చి పోలీసు వారికి ముందుగానే తెలియజేసినప్పటికి, ఆ యంత్రాంగం నిర్లక్ష్య వైఖరి వహించడం వల్లనే ఈ సంఘటన జరిగిందని మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఈ సంఘటన వెనుక అనేక కారణాలు వున్నాయని , పదేపదే గౌరవ సభ్యులు చెప్పారు . ఈ సంఘటనలో ఐదుగురు మరణించడం జరిగింది. పోలీసులకు ఈ విషయమై తెలియచేసినప్పటికీ, వారు సరైన సమయంలో స్పందించకపోవడం మూలంగా , ఈ మారణ హోమం జరిగిందని తెలియజేస్తున్నాను. సంఘటన స్థలానికి పోలీసు స్టేషను రెండు కిలో మీటర్ల దూరంలో వుంది . ఆగ్రామం నుంచి మధ్యరాత్రి ఇలా జరిగిందని పోలీసు స్టేషనుకు ఫోన్ చేసినప్పటికీ, ఎవరూ పట్టించుకోలేదు. ఆ గ్రామం నుంచి ఇద్దరు వ్యక్తులు , వెంకటేశ్వరరావు,కిషన్ ,అన్న వ్యక్తులు నడచి వచ్చి వెళ్లి పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు తగు చర్య తీసుకోకపోవడం సమంజసమాని ప్రశ్నిస్తున్నాను. పోలీసు స్టేషనులో ప్రమాదం పొంచి వుందని తెలియజేసినప్పటికీ ఎటువంటి చర్యా తీసుకోకపోవడం విచారకరము. నిజానికి ఇది సైకో మాదిరిగా వుంది. ఈ రోజు ఈ సంఘటన జరగడానికి అనేక కారణాలను చూపడానికి ఆస్కారం వుంది. నర్సంపేట, లింగాలపురం రెండు సంఘటనలు వున్నాయి. మనకు రికార్డులు కూడా వున్నాయి. వీటిని హోం మంత్రిగారు గుర్తించాలి. ఏది ఏమైనప్పటికీ సభ్య సమాజం బాధపడేవిధంగా , మనమంతా తలలు దించుకునేవిధంగా , ఈనాడు ఈవిధంగా ఇంకా మూఢనమ్మకాలుండటం మూలంగా, ఈ హత్యలు, మారణ హోమాలు జరిగాయి. దీనికి హోం మంత్రిగారు బాధ్యత వహించి , ఈ విషయమై ప్రత్యేకమైన శ్రద్ధవహించాలని తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.
ఉ.11.10

ఈ మూఢ నమ్మకాలు, మూఢ విశ్వాసల పట్ల ప్రధానంగా ఒకలోపం అనేటటువంటిది ఏర్పడుతుంది. ఈ రోజు గ్రామాల్లో వైద్య సదుపాయాలకు దూరంగా వుంటున్నారు. కడుపు నొప్పి, కాలు నొప్పి , ఇంకొక నొప్పి వచ్చినా వైద్యం లేకపోవడంవలన మూఢ నమ్మకాలకు స్థానం కల్పించినటువంటి విషయాన్ని ఒకసారి పరిశీలించాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణా ప్రాంతంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడైతే మూఢ నమ్మకాలు ఉన్నాయో అక్కడ మెడికల్ ఫెసిలిటీస్

ఇన్‌క్రీజ్ చేయడం, మెడికల్ క్యాంప్స్ నిర్వహించాల్సిన అవసరం ఉన్నది. అప్పుడు వీటన్నిటిని ఐడింటిఫై చేయవచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా ఏవిధంగా అయితే మైక్రో లెవల్ సర్వే చేస్తున్నామో, దీని విషయమై కూడా ఆలోచించి ఒక కార్యక్రమాన్ని ముఖ్యమంత్రిగారు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. రాబోయే రోజుల్లో సైకలాజికల్‌గా రిపీటెడ్‌గా ఈ రకమైనటువంటి మారణ హోమాలకు అవకాశం కూడా వుందని తెలియచేస్తున్నాను. ఈ సంఘటనకు ప్రధానమైన కారకుడు మొరుగు యాకయ్య అతను ఆర్.ఎం .పి. డాక్టరుగా పనిచేస్తున్నాడు. ఎరువురంగపేట, మొండ్రాయి, తిమ్మాపూరు గ్రామాలలో జగిరిన సంఘటనలకు ఇతనే ప్రధాన కారకుడుగా ఉన్నాడు. ఇతని మీద ప్రైమా ఫేసీ క్రింద కేసు బుక్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. గ్రామం మొత్తాన్ని బాధ్యత చేయడం బాధాకరం . క్రిమినల్స్‌ను పిన్‌పాయింటుగా లిస్టు అవుట్ చేసి వాళ్లను మాత్రమే శిక్షంచడం కోసం కేసు బుక్ చేయడానికి ఆస్కారం కల్పించాలని మీ ద్వారా కోరుతున్నాను. గ్రామంలో ఉన్న యువకులను తల్లులను దీనిలో ఇరికించటం ఇది చాలా బాధాకరమైన విషయం . ఎవరైతే కల్‌ప్రిట్సు ఉన్నారో వాళ్లను తప్పనిసరిగా శిక్షించవలసిందిగా కోరుతున్నాను. నేను కొన్ని సూచనలు చేస్తున్నాను . పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలను ఐడింటిఫై చేసి ఈ సంఘటనలు చోటు చేసుకొన్న గ్రామాలలో అప్రమత్తంగా వ్యవహరించడం కోసంప్రత్యేకమైన క్యాంప్స్ నిర్వహించడం . తెలంగాణా ప్రాంతంలో గ్రామ సభ , జన్మభూమి కార్యక్రమాలలో దీని గురించి ప్రజలలో ఎవేర్‌నెస్ తీసుకురావడం కోసం ప్రత్యేకమైన కార్యక్రమం తీసుకొని బాధ్యతాయుతంగా ముందుకు వెళ్లాలి. తప్పనిసరిగా చేతబడి వీటి గురించి ప్రభుత్వం ఒక కార్యక్రమం చేపట్టాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు: అధ్యక్షా, వరంగల్లు జిల్లా సంగం మండలంలోని తిమ్మాపూరు గ్రామంలోనే కాదు, తెలంగాణా ప్రాంతంలో మూఢ నమ్మకాల మీద , మంత్రాలు మీద, గుప్త నిధుల మీద రోజు సంఘటనలు జరుగుతున్నాయి. ఉదాహరణకు నా నియోజక వర్గంలో వర్దమానకోటలో మంత్రగాడు అనే పేరు మీద ఒక ఎస్.సి.ని హత్య చేయడం జరిగింది. నూతనకల్లు మండలంలో దిలిసినపల్లి గ్రామంలో గుప్తనిధి ఉందనే పేరు మీద 6 నెలలు క్రితం కొంతమంది మంత్రగాళ్లను తీసుకొచ్చారు. తిరుమలగిరి మండలంలో తాటిపాముల గ్రామంలో గుప్త నిధి వుందనే పేరు మీద అక్కడ ఒకతన్ని చంపడం జరిగింది. 1985లో గొట్టపర్తి గ్రామంలో మాచెర్ల అంజయ్య గుప్త నిధి వున్నది అంటే పోలీసులు వచ్చి గుప్త నిధి ఎక్కడ వుందో చెప్పమని కొడితే లాకప్‌డెత్ కూడా జరిగింది. స్వాతంత్ర్యము వచ్చి 53 సంవత్సరాలైన ఈ రోజు గ్రామీణ ప్రాంతాలలో బలహీన వర్గాలు, ఎస్.సి లు , గిరిజనులు ఆర్థిక స్థోమత లేక జ్వరం వచ్చినా ,అనేక రకాలైన వ్యాధులు వచ్చినా ఆసుపత్రులకు వెళ్లకుండా 100, 200 రూపాయలు ఇచ్చి మంత్రిగాళ్ల వద్దకు వెళ్లే పరిస్థితి వుంది. గత 5 సంవత్సరాలలో సూపర్ స్పెషాలిటిస్ ఆసుపత్రులకు దీటుగా ప్రాథమిక వైద్యాన్ని అందించాలని ఉద్దేశ్యంతో కార్యక్రమం చేసినా ఇంకా ప్రజలలో చైతన్యం రాలేదు. పోలీస్, ఆరోగ్య శాఖల ద్వారా కాని జన్మభూమి ద్వారా కాని ప్రజలను చైతన్యవంతం చేయవలసిన అవసరం వుంది. ఈ మూడు కార్యక్రమాల ద్వారా మూఢ నమ్మకాలను తొలగించవలసిన అవసరం ప్రభుత్వం మీద ఉన్నదని తెలియచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు జన్మభూమి కార్య క్రమాల ద్వారా మూఢ నమ్మకాలను తొలగించడానికి కళాకారుల ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకొనిరావాలి అని విజ్ఞప్తి చేస్తున్నాను. గత ప్రభుత్వాల కన్నా ప్రాథమిక వైద్యాన్ని ప్రజలకు అందించడం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మండల కేంద్రాలలో కట్టడం డాక్టర్లను నియమించడం జరిగినా ఇంకా ప్రజలలో మూఢ నమ్మకాలు ఉన్నాయి. వచ్చే జన్మభూమిలో మూఢ నమ్మకాలను తొలగించడానికి ప్రజలను చైతన్యవంతం చేయడానకి ప్రయత్నం చేస్తారా అని ఈ సభ ద్వారా ముఖ్యమంత్రిగారి దృ ష్టికి తీసుకొని వస్తున్నాను. వరంగల్లు జిల్లాలోని తిమ్మాపూరు గ్రామంలో జరిగిన సంఘటనను ఖండిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను.

శ్రీ టి .దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, వరంగల్లు జిల్లాలోని తిమ్మాపూరు గ్రామంలో జరిగిన సంఘటనపైన గౌరవ సభ్యులు ఇచ్చినటువంటి 304లో వివరాలు అన్నీ చెప్పడం జరిగింది. ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. 2/3 తేదీ అర్థరాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఈ గ్రామంలో కొంతమంది చేతబడి చేస్తున్నారు అనేటటువంటి అనుమానంతో 5గురు వ్యక్తులను

సజీవదహనం చేశారు. దాంట్లో పెట్టబోయిన అయిలు మల్లమ్మ, వేలపుల నరసమ్మ, కొల్కనూరి ఎల్లయ్య, కొల్కనూరి రాజమ్మ, ఏరోళ్ల ఉపకాంత అనే వారు చనిపోయారు. అదే విధంగా పండుగ రేణుక పోషాల యశోదలు అనే వారు అక్కడ నుంచి పారిపోవడం జరిగిందని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఈ సంఘటనకు 15 రోజులు ముందు బిక్షపతి , నిర్మల అనే వ్యక్తులు చనిపోవడం జరిగింది. వారు కూడా ఈ చేతబడి మూలంగా చనిపోయారు అనే టటువంటి అనుమానంతో గ్రామస్థులు అందరూ కలసి దీనికి బాధ్యులైనటువంటి వారిని శిక్షించాలని చెప్పి ఒక నిర్ధారణకు వచ్చారు. కిరోసిన్ డీలర్ నుంచి కిరోసిన్ తీసుకొచ్చి ఈ 5గురి మీద కిరోసిన్ చల్లి సజీవ దహనం చేశారని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామస్థుడైన మోరుగు యాకయ్య ఆర్.ఎం .పిగా ఉన్నటువంటి వ్యక్తి. ఆ చుట్టుప్రక్కల ప్రాంతాలలో ప్రాక్టీస్ చేసుకొంటూ ఈ గ్రామంలో చేతబడిచేసే వాళ్లు ఉన్నారని వీరు పేర్లు చెప్పడం దీనికి ప్రధాన కారణంగా ఉన్నది. ఇద్దరు వ్యక్తులు చనిపోయారని అనుమానంతో ఈ గ్రామస్థులు అంతా కలసి వీరిని గ్రామం మధ్యలోకి తీసుకొని వచ్చి సజీవ దహనం చేశారని ఈ సందర్భంగా మీకు తెలియచేస్తున్నాను.
ఉ.11.20

అధ్యక్షా, పోలీసులు అక్కడకు చేరుకుని ఐ.పి.సి.148, 307, 302 సెక్షన్ల క్రింద సంగం పోలీస్ స్టేషన్లో కేసు నమోదుచేసి 42 మందిని అరెస్ట్చేశారు. ఇం కా 22 మందిని అరెస్ట్చేయటానికి చర్యలు తీసుకుంటున్నామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. గౌరవసభ్యులు తెలియచేసినట్లు నిందితుల్లో మహిళలు కూడా ఉన్నారు. ఇన్వెస్టిగేషన్చేసి ఆ ఇన్వెస్టిగేషన్లో నిర్ధారణ అయినప్పుడే మహిళలను కూడా అరెస్ట్ చేయటం జరిగింది. కొంతమంది అమాయకులను అరెస్ట్చేయటం జరిగిందని దయాకరరావుగారు చెప్పారు. ఈ విషయంలో విచారణ జరిపించి అమాయకులైనవారి పేర్లు తొలగిస్తాము. ఇది ఒక సాంఘిక సమస్య. ఈ సమస్య తెలంగాణా జిల్లాల్లో ప్రబలంగా ఉంది. ఒకసారి స్టాటిస్టిక్స్ చూస్తే ప్రధానంగా వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో ఈ సమస్య చాలా అధికంగా ఉంది. మిగతా జిల్లాల్లో, ప్రధానంగా శ్రీకాకుళంలో ఒక చిన్న సంఘటన జరిగింది. వెస్ట్గోదావరిలో కూడా ఈ సమస్య కొంత ఉన్నది. గత నాలుగు సంవత్సరాలుగా చూస్తే 1997లో మొత్తం 50 మంది, 1998లో 40 మంది, 1999లో 50 మంది, నడుస్తున్న సంవత్సరంలో 30 మంది వరకు చనిపోయారు. గత మూడు సంవత్సరాలుగా జిల్లాలవారీగా చూస్తే వరంగల్లో 32 మంది, కరీంనగర్లో 25 మంది, రంగారెడ్డిలో 6 మంది, మహబూబ్నగర్లో 15 మంది, నల్గొండలో 23 మంది, నిజామాబాద్లో 23 మంది, మెదక్లో 10 మంది, ఖమ్మంలో 16 మంది, ఆదిలాబాద్లో 26 మంది, వెస్ట్గోదావరిలో ఒకరు ఈ మూఢనమ్మకాలవల్ల చనిపోయారు. దీనికి ప్రధాన కారణం నిరక్షరాస్యత. ఆవిధంగా చేస్తే మంత్రాలు సిద్ధిస్తాయనే ఒక రకమైన మూఢనమ్మకంతో అక్కడి ప్రజలు చేస్తున్నారు. చాలా సంవత్సరాలుగా పేరుకుపోయిన ఒక విశ్వాసంతో, నమ్మకంతో ఇలాంటి కార్యక్రమాలకు ఒడిగట్టటం జరుగుతోంది. అయితే ఈ సంఘటన జరగగానే గౌరవ ముఖ్యమంత్రిగారు ఎక్స్గ్రేషియా ప్రకటించారు. ఆ తరువాత విక్టిమ్స్ను ఆదుకోవటానికి జిల్లా కలెక్టర్, ఎస్.పి., డి.ఐ.జి. మరియు స్వచ్ఛందసంస్థలు ఆ ప్రాంతానికి వెళ్లి మూఢనమ్మకాలపై ప్రజలలో కొంత చైతన్యం తీసుకురావటానికి ప్రయత్నించాయి. ఇది ఒక గ్రామానికి సంబంధించిన సమస్య కాదు. వెనుకబడ్డ ప్రాంతాల్లో ఉన్న ప్రజల అమాయకత్వాన్ని, నిరక్షరాస్యతను ఆసరాగా తీసుకుని కొంతమంది ఈ సమస్యను సృష్టిస్తున్నారు. ఇప్పటికి కూడా చాలామంది ప్రజలు వీటిని నమ్ముతున్నారు, ఏదైనా జబ్బు చేస్తే చేతబడి చేశారని, బాణామతి చేశారని నమ్ముతున్నారు. నిజాం పీరియడ్నుండి ఈ సమస్య ఉంది. నిజాం పీరియడ్లో 'బాణామతి ఇన్స్పెక్టర్లు' అనే పోలీస్ ఇన్స్పెక్టర్లను పెట్టారు. అంత భయంకరంగా ఈ సమస్య ఉండేది. అనాదినుండి కొన్ని గ్రామాల్లో ఈ నమ్మకాలు కొనసాగుతున్నాయి. ప్రజలలో ఈ సమస్యపై చైతన్యం తీసుకురావటమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలి. కొన్ని జిల్లాల్లో ఇది ప్రధానంగా ఉంది కాబట్టి ఆయా జిల్లాల్లో వచ్చే జన్మభూమిలో దీనిని ఒక అంశంగా పెట్టి ప్రజలలో చైతన్యం తీసుకురావటానికి, మూఢనమ్మకాలను తొలగించటానికి ప్రయత్నం చేస్తాము. టి.వి.లలో ఈమధ్య కాలంలో ఇటువంటి సీరియల్స్ చాలా వస్తున్నాయి. వాటిపైన కూడా ఏమిచేస్తే బాగుంటుందనే ఆలోచన చేస్తాము. అటువంటి సీరియల్స్ ఈ మూఢనమ్మకాల ఆధారంగానే ఉంటాయి కాబట్టి వాటి విషయంలో ఏమిచేస్తే బాగుంటుందనే ఆలోచనచేస్తాము. దానికి సంబంధించిన వ్యక్తులతో

తొందరగా ఒక సమావేశం ఏర్పాటుచేసి వీటిని ఏవిధంగా కంట్రోల్ చేయాలనే ఆలోచనచేస్తాము, తప్పనిసరిగా దీనిపై చర్య తీసుకుంటాము.

రాజమ్మ, మరో ఇద్దరు బి.సి.లకు ఎక్స్‌గ్రేషియా రాలేదని చెప్పారు. ఇమ్మీడియెట్‌గా కలెక్టర్‌గారికి చెప్పి ఎక్స్‌గ్రేషియా వచ్చేట్లు ఏర్పాటుచేస్తాము. ఇది ఒక సాంఘిక సమస్య. ఆ ప్రాంతంలో ఉన్న ప్రజల్లోని మూఢనమ్మకాలు దీనికి ప్రధాన కారణం. వాటిని తొలగించటానికి ఒక కార్యక్రమంలాగా తీసుకుని జిల్లా యంత్రాగం, ప్రజానాట్యమండలి, మరికొన్ని స్వచ్ఛందసంస్థలవారు ఈ గ్రామాలకు వెళ్లి ప్రజలను చైతన్యపరుస్తారని మీకు తెలియచేస్తున్నాను. స్వచ్ఛందసంస్థలు ఇంకా ముందుకురావాలి. ఇటువంటి కార్యక్రమాలు చేయటానికి ప్రభుత్వం ఒక్కటే సరిపోదు, ప్రజలలో చైతన్యం తీసుకురావాలంటే అందరం కలసి కొన్ని కారక్రమాలు తీసుకుంటే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదు. పేద, బడుగు వర్గాలకు చెందిన అమాయకులను సరైన రీతిలో ఎడ్యుకేట్ చేయకుండా చాలామంది ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. మంచి కార్యక్రమాలను తీసుకుని ఈ మూఢనమ్మకాలని తొలగిస్తే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదు. మా జిల్లాలో కూడా నేను చూశాను. వికారాబాద్, తాండూరు, మారుమూల ప్రాంతాలు మరియు చాలా వెనుకబడిన ప్రాంతాలవారికి ఏది చెప్పినా విన్పించుకోరు, ఊరంతా అదే విశ్వాసంతో ఉంటారు. ఎవరో ఏదో చేస్తున్నారని, వారికి మంత్రాలు వచ్చని, వారిని శిక్షించాలనే అపోహాలోనే ఉంటారు. ఇది జరిగిన గ్రామానికి పోలీసులు వెళ్లినప్పుడు నేరస్థులైనవారు తామే చేశామని ముందుకువచ్చారు. గ్రామానికి, సమాజానికి చెడుచేస్తున్నందువల్ల తామే శిక్షించామని వారన్నారంటే వారు ఏవిధంగా మూఢనమ్మకాల్లో మునిగి ఉన్నారో తెలుస్తోంది. అందువలననే వారిని చైతన్యపరచటం మన తక్షణ కర్తవ్యంగా తీసుకోవాలి. ఇందుకొరకు ప్రభుత్వమేకాకుండా స్వచ్ఛందసంస్థలు కూడా ముందుకురావాలి. డిస్ట్రిక్ అడ్మినిస్ట్రేషన్‌ను కూడా తప్పనిసరిగా చర్యలు తీసుకోమని చెబుతాము. రేషన్‌ను గ్రామానికి నిలిపివేశారని చెప్పారు. అటువంటిది ఏమీలేదు. రేషన్‌షాప్ డీలర్‌కూడా ఇందులో అరెస్ట్ అయ్యాడు కాబట్టి ప్రక్క గ్రామంలో ఉండే డీలర్‌నుండి రేషన్ తీసుకోమని చెబుతున్నాము. అమాయకులైనవారు ఎవరైనా ఈ కేసులలో ఇరుక్కొని ఉంటే తగిన విచారణ జరిపించి వారి పేర్లు తొలగిస్తామని తెలియచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఇ. దయాకరరావు: ప్రభుత్వ కార్యక్రమాలన్నీ ఆ గ్రామానికి నిలిపివేయటం జరిగింది. నిత్యావసర వస్తువులుగాని, ఎలక్ట్రిసిటీగాని అన్నీ ఆపుచేయటం జరిగింది. ఇందులో గ్రామం అంతా ఇన్‌వాల్వ్ కాలేదు, 10, 15 మంది మాత్రమే ఇన్‌వాల్వ్ అయ్యారు, ఆ విషయం మీ రిపోర్ట్‌లో కూడా ఉంది. కనుక దయచేసి ప్రభుత్వం ఇచ్చే కార్యక్రమాలు ఆ గ్రామానికి అందచేసి సహాయంచేయాలని కోరుతున్నాను. ప్రతి గ్రామంలో భూతవైద్యం చేస్తామని ఒకరిద్దరు తిరుగుతూంటారు. వారిని గుర్తించి వారికి ఏదైనా శిక్షణా కార్యక్రమం పెట్టండి. తప్పుచేసే వారెవరైనా ఉంటే వారిని శిక్షించండి. గ్రామాల్లో ఇటువంటివారు తిరుగుతున్నారు. ఈ సంఘటన జరిగిన తరువాత ప్రజల్లో ఇప్పుడు ఇంకా భయంపెరిగిపోయింది. మమ్మల్ని చంపుతారంటూ ప్రతి పోలీస్‌స్టేషన్‌కు రెండు, మూడు పిటిషన్లు వచ్చాయి. అటువంటి వారందరిపైనా కేసులుపెట్టి జైళ్లలో పెట్టారు. దోషులను గుర్తించి వారిపైన యాక్షన్ తీసుకోండి. మంత్రాలు వేస్తామనే వ్యక్తులు కొందరు ఉన్నారు. 4, 5 గ్రామాల్లో అటువంటి వ్యక్తులు ఉన్నారు. వారిని కూడా గుర్తించాలి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: గౌరవసభ్యులు తెలియచేసినట్లు పూర్తిగా గ్రామాన్ని శిక్షించటం సరైనది కాదు. అటువంటిది ఏమైనా జరిగితే ఆవిధంగా చేయకుండా ఉండటానికి నేను చర్యలు తీసుకుంటాను. రేషన్ అక్కడ ఇవ్వటంలేదని గౌరవసభ్యులు చెప్పారు. నాకు ఇచ్చిన సమాచారం ప్రకారం రేషన్‌ను ప్రక్క గ్రామంలోని డీలర్‌కు ఎటాచ్‌చేశారు. ఆవిధంగా చేయకపోయినట్లయితే ఇమ్మీడియెట్‌గా చేయమని చెబుతాము. ఎలక్ట్రిసిటి ఆపేయటం సరైనది కాదు, ఆవిధంగా చేయకూడదు. వెయ్యిమంది వరకు జనాభా ఉన్న ఆ గ్రామంలో సుమారు 64 మంది ఇన్‌వాల్వ్ అయితే మొత్తంగా గ్రామాన్ని పనిష్‌చేయటం సరైనది కాదు. ఈ విషయంలో తప్పనిసరిగా చర్య తీసుకోవటం జరుగుతుంది. మంత్రాలు, తంత్రాలు చేస్తామనిచెప్పి

కొంతమంది బహిరంగంగా చెప్పుకుంటున్నారు. వాళ్లను కంట్రోల్ చేయటం కోసం ఒక యాక్ట్ ఉన్నది. "DRUGS AND MAGIC REMEDIES ACT, 1954" అనే యాక్ట్‌ను ఉపయోగించి వారి పై యాక్షన్ తీసుకునేట్లు చేస్తామని చెబుతున్నాను.
ఉ.11.30

శ్రీ జి.రామకృష్ణారెడ్డి :- అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో మంత్రాల నెపంతో హత్యలు జరిగిన విషయం మనం చూశాం . ఇంతకుముందే హోంమంత్రిగారు మాట్లాడుతూ, ఏఏ జిల్లాలో ఎన్నెన్ని హత్యలు ఈ విధంగా జరిగాయో చెప్పారు. మంత్రాలున్నాయని, మంత్రగాళ్లున్నారని వారిని గ్రామ బహిష్కరణ చేసిన సంఘటనలు అనేకం వున్నాయి. ఇలాంటి నేరాలను అరికట్టడానికి ఒక ప్రత్యేక చట్టాన్ని ప్రభుత్వం తీసుకొస్తే బాగుంటుంది. ఈవిధంగా జరిగినపుడు జనరల్‌గా మర్డర్ కేసులు పెడుతున్నాం, మంత్రాలు అన్నవి ఎక్కడా లేవు, ఏ వైద్య శాస్త్రంలో కూడా లేవు. కొంతమంది అమాయకులను మంత్రగాళ్లని, మూఢనమ్మకాలతో వారిని గ్రామ బహిష్కరణ చేయడంతో వారి కుటుంబాలు వీధిన పడి నానా తంటాలు పడుతున్నారు, కాబట్టి వీటిని అరికట్టడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తే బాగుంటుందని హోం మంత్రిగారిని కోరుతున్నాను.

ఈరోజు మనం చాలా గ్రామ ప్రాంతాల్లో చూస్తున్నాం, సరైన వైద్య సదుపాయాలు లేక ఈ మంత్రాలు, తంత్రాల మీద ఆధారపడుతున్నారు ప్రజలు. గ్రామ ప్రాంతాల్లో గల ప్రైమరీ హెల్త్ సెంటర్లు సక్రమంగా పనిచేయడం లేదు, ఎ.ఎన్.ఎం .లు సరిగా పని చేయడం లేదు. ప్రజల్లో వైద్యం గురించి సరైన అవేర్‌నెస్ తీసుకరాకపోవడం వల్ల ఈవిధంగా జరుగుతోంది. ప్రైమరీ హెల్త్ సెంటర్సులో సరిగా డాక్టర్లు లేరు. విధిగా డాక్టర్లు అక్కడ పని చేయాలి, ప్రైమరీ హెల్త్ సెంటర్లు సక్రమంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలి. దీనికి దానికి లింకు వుంది కాబట్టి , ప్రైమరీ హెల్త్ సెంటర్లలో డాక్టర్లు లేకుంటే తప్పకుండా వారిని ఎపాయింట్ చేసి అక్కడ అందరూ సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకొని, గ్రామీణ ప్రాంతాల్లో ఈవిధమైన సంఘటనలు జరగకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి.రాజయ్య:- అధ్యక్షా, కొన్ని గ్రామాల్లో ఒక లైసెన్సు పొందినటువంటి విధానంగా ఈభూతవైద్యులు మంత్రాలు, తంత్రాలు, చెట్లు కట్టడం చేస్తుంటే, కొన్ని వందల సంఖ్యలో మంది బారులు తీరుతున్నారు. ఇది లైసెన్సు పొందిన వైద్యంగా కొనసాగుతోంది. వీటిని అరికట్టడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్:- గౌరవ సభ్యులు రామకృష్ణారెడ్డిగారు, రాజయ్యగారు మాట్లాడుతూ, వీటిని అరికట్టడానికి ఒక ప్రత్యేక చట్టం తీసుకరావాలని అన్నారు. ఈరోజు డ్రగ్ మరియు మ్యాజిక్ రెమిడీస్ యాక్ట్ ఒకటి వుంది, ఆ యాక్ట్‌లో, ఎక్జిస్టింగ్ యాక్ట్సులో కొన్ని సెక్షన్స్ వున్నాయి, వాటి ప్రకారం చర్యలు తీసుకోవడానికి అవకాశం వుంది. మంత్రాలు, తంత్రాలు చేసే వారిమీద ఎటువంటి చర్యలు తీసుకుంటారని అడిగారు. ఈ ప్రాక్టీసు చేస్తున్న వాళ్లను ఈ సెక్షన్స్ కిందకు తీసుకరావడం జరుగుతుంది. ప్రజల్లో అవేర్‌నెస్ తీసుకరావడానికి ప్రోగ్రాం పెట్టాలి, గౌరవసభ్యులు చెప్పినట్లుగా, ఏ వైద్య శాస్త్రంలో కూడా ఈ మంత్రాలు, తంత్రాలు లేవు. గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్ ఫెసిలిటీస్ పెంచవలసిన అవసరం వుంది. గ్రామీణ ప్రాంతాల్లో కొంతమంది ఏదో వారికి తోచిన విధంగా భూతవైద్యమని, మంత్రాలు, తంత్రాలు చేయడం, వ్యాధి నయం అయితే వారికి పలుకబడి రావడం, అయితే ఇటువంటి సంఘటనలు జరిగినపుడు జనం అంతా వీరిని అనుమానించడం జరుగుతోంది. ప్రజల్లో అవేర్‌నెస్ తీసుకరావడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను.

## 2. హైదరాబాద్‌లోని ఎం .ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి నుండి రేడియోధార్మిక పరికరం గల్లంతగుట గురించి .

డా.కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, మన రాష్ట్రంలో నిజాం నవాబు పేరుతో ఏర్పాటైన అతిపెద్ద క్యాన్సర్ హాస్పిటల్ ఈ ఎం.ఎన్.జె . క్యాన్సర్ హాస్పిటల్ . గత 50 సంవత్సరాలుగా 250 పడకలతో అంతకన్నా ఎక్కువ క్యాన్సర్ వ్యాధి పీడితులకు వైద్యం చేస్తూ, మంచి పేరున్న హాస్పిటల్ ఇది . మంచివాడు, మంచివాడంటే మంచమంతా చెడగొట్టినట్లుగా ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు పూర్తికాకముందే పేపర్లలో వచ్చిన వార్తలు, ప్రజల ఆందోళన ఎం.ఎన్.జె. హాస్పిటల్ ప్రతిష్టను, స్థాయిని దిగజార్చాయని మనవి చేస్తున్నాను. దీనికి కారణమేమంటే, క్యాన్సర్ వ్యాధిని నయం చేయడానికి ఉపయోగించే 73 మిల్లీ క్యురీస్ పరిమాణం గల రేడియేషన్ నీడిల్స్ మాయం అయినట్లు వార్తలు వచ్చాయి. మామూలుగా అయితే ఇలాంటి రేడియో యాక్టివ్ సబ్‌స్టాన్స్ మాయం అయినా, ఛోరీ జరిగినా 24 గంటల్లోగా అణు ధార్మిక సంస్థ అయిన ఎ.ఇ.ఆర్.బి.కి హాస్పిటల్ అధికారులు తెలియజేయాలి. అలా జరగక పోగా జూన్ 25, 26 తారీఖుల నాడు జరిగిన ఈ సంఘటన గురించి ప్రభుత్వానికి గాని, సమాజానికి గాని తెలియనీయకుండా ఉంచడం విచారకరమని మనవి చేస్తున్నాను.

ఈ సంఘటన గురించి ఒకసారి ఆలోచిస్తే, ఈ రేడియేషన్ నీడిల్స్ మాయం అయిన తర్వాత అక్కడ వున్నటువంటి రేడియేషన్ డిపార్టుమెంటులో, పరిసరాల్లో, హాస్పిటల్ వేస్టును డిస్పోజ్ చేసే గోల్కొండ ప్రాంతంలో వెతికిన తర్వాత అక్కడ దొరక్కపోతే నగరంలో వున్నటువంటి న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్‌కు సంబంధించిన అధికారి డాక్టర్ సింగ్ సలహాలు తీసుకోవడం జరిగింది. వారు వచ్చి ఈ సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నా ఫలితం లేకుండా పోయింది. అపుడు బాబా ఆటోమిక్ రీసెర్చ్ సెంటర్, ముంబాయి వారి సహాయం కోరితే, ఇక్కడ వున్న వైద్య నిపుణులను అక్కడికి పిలిపించి ఎన్ని రకాలుగా చర్చలు చేసినా ఫలితం శూన్యం .దీనితో డాక్టర్ .భట్టా నాయకత్వంతో ఒక స్పెషల్ టీమును ఇక్కడికి పంపించి హాస్పిటల్ వర్గాలకు సహాయం చేసినా కూడా ఈ నీడిల్స్ దొరకలేదు. తర్వాత ఎ.ఇ.ఆర్.బి(ఆటోమిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డు) అధికారి డా .పార్థసారథి సహాయం కోరితే, ఆయన ఇక్కడి వాస్తవాలను చూసిన తర్వాత, హాస్పిటల్ వర్గాల బాధ్యతారాహిత్యం వల్లే ఇది జరిగింది, దీనికి హాస్పిటల్ డాక్టర్లు గాని, సిబ్బందిగాని బాధ్యత వహించాలని చెప్పి ఆయన విమర్శించిన సంగతిని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదేవిధంగా డా. ఆనంద్ అబ్కార్ (రేడియేషన్ అండ్ ఇమేజ్ అసోసియేషన్ మాజీ సెక్రటరీ జనరల్) కూడా ఈ సంఘటన పూర్వాపరాలు పరిశీలించిన తర్వాత, ఇది యాధృశ్చికంగా జరిగింది కాదు, సిబ్బంది నిర్లక్ష్యం వల్లే జరిగిందని చెప్పారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇది యాధృశ్చికంగా జరిగింది కాదు, అనుకోకుండా జరిగిన పొరపాటు కాదు, ఈ రేడియేషన్ నీడిల్స్ విషయంలో గాని, రేడియేషన్ డిపార్టుమెంటులోగాని అవసరమైన, కావలసిన విధానాలు ఎన్నుకోలేదు, ఎన్నుకోకపోవడం వల్లే ఈవిధంగా జరిగిందని మనవి చేస్తున్నాను. ఉదాహరణకు బ్రాకీ థెరపీ లో క్యాన్సర్ కణితులను తొలగించడానికి గాని, బ్రెస్ట్ క్యాన్సర్‌కు గాని, స్త్రీలలో వచ్చే కొన్ని సమస్యలను తొలగించడానికి ఉపయోగించే ఈ ప్రత్యేకమైన నీడిల్స్‌ను ప్రత్యేకమైన రూములో పెట్టి వాటిని చికిత్స సమయంలో బయటకు తీసినపుడు వాటి కెపాసిటి ఎంతవుంది, చికిత్స పూర్తయిన తర్వాత వాటి కెపాసిటి ఎంత వుందనే విషయాలకు సంబంధించి ఒక రికార్డును మెయిన్‌టెయిన్ చేయాలి, ఆ రికార్డులో ఎప్పటికపుడు వీటిని ఎంటర్ చేయవలసిన అవసరం వుంది. ఏ టైములో తీసుకెళ్లామో, ఆ టైములో వాటి కెపాసిటి ఎంత వుందో రికార్డు చేయవలసిన అవసరం ఎంతైనా వుంది.

ఉ.11.40

చికిత్స పూర్తి అయిన తరువాత రూమ్‌లోకి తీసుకువెళ్లి దాని కెపాసిటీ ఎంత ఉందో రికార్డు చేయవలసిన అవసరం ఉంది . హాస్పిటల్‌లోని రేడియేషన్ డిపార్టుమెంటులో రేడియేషన్ భద్రతా ఏర్పాట్లు సరిగా జరుగుతున్నాయా లేదా అని రేడియేషన్ కమిటీని ఒక దానిని ఏర్పాటు చేస్తే బాగుంటుందని తెలియచేస్తున్నాను. గత రెండు నెలల క్రితం రేడియం నీడిల్సు పోతే

ఇంతవరకు ప్రభుత్వానికి చెప్పలేదు. పోయిన బాధ కంటే దానిని ఏ విధంగా కప్పిపుచ్చుకోవాలనే ఆలోచన యాజమాన్యంలో ఎక్కువగా కనపడుతోంది. రేడియం నీడిల్సు యొక్క అణు ధార్మిక ప్రభావం సుమారు 30 సంవత్సరాలు ఉంటుంది . వాస్తవానికి వాటియొక్క ధార్మిక ప్రభావం పూర్తి అయిన వెంటనే మరల వాటిని బాబా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్‌కి అప్పచెప్పాలి. అక్కడి నుండి అణు ధార్మిక పదార్థాలను తెచ్చుకున్న తరువాత, వాటి లైఫ్ పీరియడ్ అయిపోయిన తరువాత వాటిని తిరిగి ఇస్తున్న సంధర్భాలు లేవు. ఇది మేనేజ్‌మెంట్ లోపాల వల్ల జరిగిందని తెలియచేస్తున్నాను. ఈ రోజు వరకు గోల్కొండ ప్రాంతాలలో కాని, హాస్పిటల్ పరిసరాలలో కాని ఇవి దొరకలేదు. అంటే చోరీ చేయబడిందని అర్థం . ఇప్పటి వరకు కూడా పోయిన వాటికి ఫలానా వాళ్లు బాధ్యులని నిర్ణయం జరగలేదు. ప్రభుత్వం ఈ దోషులను నిర్ధారించడంలో, వాస్తవాలను తెలుసుకోవడంలో విచారణ చేసి ఒక నిర్ణయానికి వచ్చిందా అని గౌరవ మంత్రివర్యులను అడుగుతున్నాను. దోషులు దొరికితే వారిపై ఏ విధమయిన చర్య తీసుకున్నారు? అణుధార్మిక సంస్థ కాని, బాబా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్ వారు చేసిన సూచనలను వారు ఎంత వరకు పాటిస్తున్నారో చూడాలి .

చోరీ జరిగిందని హాస్పిటల్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నీడిల్స్ వల్ల ఎవరికీ ప్రమాదం లేదని అంటున్నారు. రేడియో అణు ధార్మిక పదార్థాలు ఏ విధంగా చికిత్సకు ఉపయోగ పడతాయో, ఆ విధంగానే మామూలు ఆరోగ్య వంతునికి ఇవి క్యాన్సర్ వ్యాధి కలిగించే ప్రమాదం ఉందని తెలియచేస్తున్నాను. పోయిన వస్తువు అటువంటి ప్రమాదకరమైనది కాదంటే, అది క్యాన్సర్ చికిత్సకు కూడా ఉపయోగపడదని అర్థం . వీటి విషయంలో భవిష్యత్తులో ఎటువంటి చర్యలు తీసుకుంటారు? ఎవరికైనా ఇవి కనపడినా ఇది ఫలానా రేడియమ్ నీడిల్ అని తెలియకపోవచ్చు. కాబట్టి ఈ నీడిల్ గురించి మీడియా ద్వారా ప్రచారం చేసి, అవి కనపడినట్లయితే హాస్పిటల్‌కు గాని, ప్రభుత్వానికి కాని అప్పచెప్పాలని ప్రజలకు తెలియచేయవలసిన అవసరం ఉందని మనవి చేసుకుంటున్నాను. జరిగిన దానికి బాధ్యులెవరో సక్రమమైన విచారణ చేయాలి. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరుగకుండా చూడాలని గౌరవమంత్రి వర్యులకు తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా.డి.శివరామ్ః అధ్యక్షా, ఇది చాలా దురదృష్టకరం . మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు ఇది చాలా సామాన్యమైన విషయం అయినది. చీటికి మాటికి ఇటువంటివి జరగడం చూస్తున్నాము . జవాబుదారీ తీసుకునే పని మాత్రం కనపడడం లేదు. దీని గురించి శివప్రసాద్‌గారు కూడా చెప్పారు. జెనిసిస్ ఆఫ్ ది హోల్ ఇష్యూ చూస్తే. రేడియం నీడిల్స్ జూన్ 26వ తేదిన మిస్ అయినట్టు తెలుస్తుంది. ఇది ఒక స్ప్రింగు. ఎస్.ఎమ్. అణుధార్మిక పదార్థం. అలాంటివి 27బిట్సు ఉన్నాయి . వాటిని అక్కడ 6 అప్లికేటర్సు ద్వారా యూజ్ చేసే అవకాశం ఉంది. అవి జూన్ 26వ తేదిన మిస్ అయితే ఆగస్టు 16వ తేదీ వరకు జనరల్ పబ్లిక్‌కు కాని, ప్రభుత్వ దృష్టికిగాని వచ్చినట్టు కనపడటం లేదు. ఇది చాలా సీరియస్ విషయం . మామూలు ఆర్టికల్ అయితే ఫర్వాలేదు. వీటిని క్యాన్సర్ చికిత్సలో వాడతారు . దానిని ఇంకొక రకంగా వాడితే చాలా ఎక్కువ దుష్పరిణామాలు కలిగే అవకాశం ఉంది. So, it should be brought to the notice of the public and the Government has also not been informed of the issue. గవర్నమెంట్‌కు ఎప్పుడు తెలిసిందో మనకు తెలియదు. ఆగస్టు 16న పేపరులో వచ్చే వరకు తెలియని పరిస్థితి. దీని గురించి రకరకాలుగా చెప్పారు. ఆటమిక్ కమీషన్ ఎక్స్‌పర్ట్స్ కొన్ని స్టేట్‌మెంట్సు ఇవ్వడం కూడా జరిగింది. ఇది హాస్పిటల్ యొక్క బాధ్యతా రహితమైన ప్రవర్తన వల్ల జరిగింది. సూపరింటెండెంట్ నుండి దానిని హ్యాండిల్ చేసే ఆఫీసరు వరకు చాలా బాధ్యతగా ఉండాలి. కాని వారియొక్క బాధ్యతా రాహిత్యం వల్ల జరిగింది. కూలంకషంగా అధ్యయనం చేసి యాక్షన్ తీసుకోవలసిన అవసరం ఉంది. Otherwise, this may lead to a lot of unwanted reactions. ఎందుకంటే , ఇంకొక విషయం మీ దృష్టికి తీసుకువస్తాను. ప్రజలలో ఎందుకు అనుమానాలు వస్తున్నాయంటే నీమ్స్‌లో ఎమ్‌ఆర్‌ఐలో ఉన్న ఒక పార్ట్ చెడగొట్టడం జరిగింది. కొంతమంది వెస్టెడ్ ఇంట్రస్ట్‌తో ప్రయివేటు వారికి అడ్వాంటేజ్ వచ్చే విధంగా అలా చేయడం జరిగింది . ఆనాడు దాని గురించి అసెంబ్లీలో డిస్కషన్ కూడా వచ్చింది. ఇది కూడా ఆ విధంగా ఏమైనా తీశారా? ఇది ఒక అణుధార్మిక పదార్థం . ఉలవపాడులో 1990లో ఒక హాస్పిటల్ కట్టి దానిలో ఎక్స్‌రే యూనిట్ పెట్టడం

జరిగింది. అక్కడ అప్‌గ్రేడెడ్ మెటర్నిటీ హాస్పిటల్ . 30 బెడ్సుతో హాస్పిటల్ కట్టారు . ఏదైనా కొత్తగా ఒకటి ఇన్‌స్టాల్ చేస్తే అది తెల్లవారి నుండి పనిచేయని పరిస్థితి ఏర్పడింది. పదిసంవత్సరాల నుండి ఇప్పటివరకు అది ఏమైందో తెలియదు. ఇటువంటి పద్ధతిలో ఎన్ని హాస్పిటల్సు ఉన్నాయో తెలియని పరిస్థితి దీని వల్ల ప్రజలలో మిస్‌కన్సెప్షన్ వస్తుంది. వాటి గురించి పూర్తి స్థాయిలో మంత్రిగారు ఇన్‌వెస్టిగేట్ చేయించాలి.

అలాగే ఈ ఎమ్ఎన్‌జె క్యాన్సర్ హాస్పిటల్ పరిస్థితి కూడా చాలా అస్థవ్యస్థంగా ఉంది. ఇప్పటి వరకు ఈ హాస్పిటల్‌కుపూర్తి కాలపు డైరెక్టర్ లేరు. దిస్ ఈజ్ ది ప్రీమియర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్. ఇది క్యాన్సర్ ట్రీట్‌మెంట్ కోసం ప్రత్యేకించబడింది. రెండు సంవత్సరాల నుంచి పూర్తి స్థాయి డైరెక్టర్ లేరు. ఇది చాలా హాస్యాస్పదంగా ఉంది. కొంత కాలం డిఎమ్ఇగారిని, కొంతకాలం ఐఎఎస్ ఆఫీసర్‌ని ఇన్‌చార్జిగా పెట్టడం జరిగింది. ఈనాడు కార్పోరేట్ హాస్పిటల్సు చాలా వస్తున్నాయి. కార్సినోమా సర్విక్స్ వ్యాధి వస్తే బయట రు .50 వేల నుంచి రు.60 వేల వరకు ఖర్చు అవుతుంది.

ఉ.11 .50

అలాంటి పరిస్థితులలో హాస్పిటల్ ను జాగ్రత్తగా ఎడ్మినిస్ట్రే షన్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది . ఇది చాలా సెన్సిటి వ్ విషయం . శ్రీ శివప్రసాదరావుగారు చెప్పినట్లు , this may lead to lot of unpleasant and unwanted reactions. వెంటనే దూరదర్శన్‌లోగాని, అదర్‌పబ్లికేషన్స్ ద్వారా గాని ఈ విషయాన్ని పబ్లిక్ దృష్టికి తీసుకురావలసిన అవసరం వుంది . దొరుకుతుందా లేదాయనే విషయం ప్రక్కన పెట్టి, రాబోయే కాలంలో ఇలా జరుగకుండా చూడాలి ఎవరి మీద రెస్పాన్సిబిలిటి ఫిక్సు చేస్తారు? వెంటనే పూర్తిస్థాయి డైరెక్టరును నియమించి,రెస్పాన్సిబిలిటి వుండేమనుష్యులను పెట్టాలి. అక్కడఅణుధార్మిక ఇన్‌స్టిట్యూట్ రెగ్యులెటరి కమిటి వెళ్లాల్సిన అవసరం వుంది . కాని 30 ఏళ్లుగా జరగడం లేదు . దానికి కారణం తెలియాల్సిన అవసరం వుంది . ఒక్క ఈ ఆసుపత్రిలో కాదు మిగాత ఆసుపత్రులలో జరుగుతున్నది . కోట్లాది రూపాయలు పెట్టి ఇన్‌స్ట్రుమెంట్సు కొంటున్నారు . చెడిపోతే 10 వేలు ఖర్చు చేసి దానికి మరమత్తులు చేయకుండా నిరుపయోగంగా పెడుతున్నారు . ఎన్నిసార్లు చెప్పినా కూడా అవసరమైన రిపేరు చేస్తామంటారు కాని చేయరు . ఎప్పుడు అడిగినా కూడా రేపు అంటారు – మళ్లీ రేపు అంటారు . సరైన భాధ్యత తీసుకుని చేయాల్సిందిగా కోయకుంటూ నాకు ఇచ్చిన అవకాశానికి మీకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను .

డా. ఎస్ . అరుణ :– 26 6 2000 తేదీన స్పింగులను మార్చిన తర్వాత, మామూలుగా ఆటో రేడియోగ్రాఫ్‌ను చేసినపుడు, సిలెండ్రకల్ నీడిల్ యాపంలో 1 .6 సెం . మీ . పడవు, 0 .3 సెం . మీ . వ్యాసం గల కాషియం 137 లోని 73 ఎంసిఐ . సింగల్ రేడియేషను సోర్స్ కనపడకుండా వునవ్న మాట వాస్తవం . ఎంఎన్ జె . ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ, రీజినల్ సెంటరు ఆవరణ లోపల అంతర్గత సోదాను 26. 6 . 2000 చేయడం జరిగింది . 27 6 .2000 తేదీన కూడా సెర్చి చేయడం జరిగింది ముంబాయిలోని టాటా అటామిక్ రిసెర్చి సెంటరు స్థానిక ప్రతినిధి అయిన డా డి .ఆర్.. సింగ్‌కు 27 .6 . 2000 తేదీన ఈ విషయాన్ని తెలియచేయడం జరిగింది . ఆయన సహాయాన్ని కోరడం జరిగింది . ఎటువంటి ఆలస్యం చేయకుండా వారు కూడా సహాయాన్ని అందిస్తామని చెప్పారు . సోదా చేయాల్సిందిగా సలహా ఇవ్వడం జరిగింది . 1 .7 . 2000, 2 .7.2000 తేదీలలో ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని, ప్రత్యేకంగా సోదాలు నిర్వహించారు . ఆసుపత్రి అధికారులు, సిఎస్ . 137 రేడియో యాక్షన్ సోర్సు కనపడకుండా పోయిన విషయం

గురించి ముంబాయిలోని బి ఎ .ఆర్ .సి.కి కూడా తెలియపరిచారు . బిఎఆర్సి కి చెందిన ఇద్దయ సైరిస్టులు 18 .7 .2000 తేదీన క్యాన్సరు ఇన్స్టిట్యూట్ను సందర్శించడానికి పంపించారు . ఆసుపత్రి అకారులతోబాటు ముమ్మరంగా సోదాలు చేశాము . ప్రత్యేకమైన సోదాలు మొదలుపెట్టడం జరిగింది హాస్పిటల్ వైపుగాని, చుట్టుప్రక్కల 2కి . మీ . చుట్టూ వున్న నివాస గృహాలను కూడా సోదా చేయడం జరిగింది . హాస్పిటల్ ఏరియాస్ను థరోగా ఇన్వెస్టిగేషన్ చేసి, పరీక్షచేయడం జరిగింది కాని విచారకర ం -- అది ఎక్కడ కూడా ట్రేస్ చేయలేకపోవడం జరిగింది . ఆసుపత్రిలో ఎడ్మిట్ అయిన రోగులను రెవ్యూ చేయడం జరిగింది . వారిలో కూడా ఎటువంటి సూచనలు, రేడియేషన్ నష్టాలు ఏమి కనపించలేదు . ఇ ది సామాన్య ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదు . దీనిని మార్కెట్లో అమ్ముకునే అవకాశం కూడా లేదు ఎటువంటి పేలుడు పదార్థాలు తయారు చేయడానికి ఉపయోగపడదు . ప్రస్తుత సోర్సు కనిపించకుండా పోవడానికి ముందు హైదరాబదులోని ఎమ్ ఎన్జె ఇన్స్టిట్యూట్లో 27 సోర్సులు లభ్యంగా వుండేవి . ప్రస్తుతానికి 26 సోర్సులు లభ్యంగా వున్నాయి . ఎంతో విలువైన వస్తువులు -- 8 – 10 వేలు వుంటుంది . ఎవరు కూడా దొంగలించడానికి సహకరించరు . భద్రతా నిర్వహణా విధానం పాటించడం జరుగుతున్నది . రేడియేషన్ అంకాలిజిస్టులు ప్రత్యక్ష పర్యవేక్షణ లో అర్హ్యులైన, సుశిక్షితులైన రేడియేషను అంకాలజిస్టులు మాత్రమే రోగులకు చికిత్స చేస్తున్నారు . కనపించకుండా పోయిన సోర్సులో 26 నీడిల్స్ పోవడం జరిగింది . కేవలం 11 సంవత్సరాలలో మాత్రమే వీటిని రికవరి చేయడం జరిగింది . 1957లో స్థాపించినవ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ 45 సంవత్సరాలుగా ఇటువంటిది జరగలేదు . సాధారణంగా జరిగే మానవ ఎక్సిడెంటుగా భావిస్తున్నాము . సాధారణంగా కింద పడి వుండవచ్చు . రూమ్స్ కడిగేటప్పుడు డ్రేన్స్లో పోయే అవకాశం ఎక్కువగా వుంది . ప్రివియస్గా జరిగిన ఎక్సిడెంటు ఇటువంటిది కావడం వల్ల వాటి పరిధిలోకి తీసుకోవడం జరిగింది ఇది జరిగిన తరువాత రేడియేషన్ కమిటి వేసిన పార్థసారథి కూడా చెప్పడం జరిగింది వారు కూడా హాస్పిటల్ను సందర్శించి , వారు స్వయంగా చెప్పారు . ఏమిటంటె, సోర్సు సెకర్ 11 సోర్సు అని చెప్పడం జరిగింది . 1 నుండి 11 వరకు లెవెల్స్ వుంటాయి . 4వ లెవెల్కు కింద వుంటె అది ప్రమాదకరం కాదని, రెండవ లెవెల్కు చెందినది ఇది ప్రమాదం ఏదీ వుండదని అన్నారు . రిస్కు ఏమీ లేదు అని పార్థసారథిగారు చెప్పడం జరిగింది . అయినా కూడా తగిన చర్య గురించి సూచించాల్సిందిగా అడగడం జరిగింది . వారి సూచన ప్రకారం మేము రేడియేషన్ సేఫ్టీ కమిటిని వేయడం జొరిగింది .. ఈ రేడియేషన్ సేఫ్టీ కమి వెంటనే మీట్ కావడం జరిగింది అలాగే, ఈ కమి టి అన్ని సూచనలు చేయడం జరిగింది . వారు చేసిన ప్రొటొకాల్ ప్రకారం ఈ లాగ్ పుస్తకం లో నమోదు చేయడం జరిగింది . హెడ్ ఆఫ్ది డిపార్టుమెంటు బుక్కును వెరిఫై చేయడం జరిగింది . మంత్లికి ఒకసారి హెడ్ ఆఫ్ది డిపార్టుమెంటు వారిని పిలిచి మిటింగు పెట్టడడం జరుగుతుందాని పార్థసారథిగారు చెప్పారు ఇన్స్టిట్యూషన్ను సర్ప్రైజ్ విజిట్ చేయడం జరిగింది లొ రేడియేషన్ సోయ్సు హాస్పిటల్లో తక్కువ చెస్తాము . దానివల్ల ఎటువంటి ప్రమాదం లేదని తెలియచేయడం జరిగింది . ఈ సోర్సు గురించి గౌరవసభ్యులు చెపుతున్నారు -- ఈ ఇన్స్టిట్యూషన్కు సరైన డైరెక్టరు లేకపోవడం వల్ల ఈ ప్రమాదం – ప్రాబ్లమ్స్ వస్తున్నాయని . ఈ ప్రభుత్వం కూడా ఆలోచిస్తున్నది . దానికొరకు ప్రత్యేకంగా ఇన్ఛార్జి డైరెక్టరును వేయడం జరిగంది . వారి అధ్వర్యంలొ చాలావరకు ఇవన్ని స్ట్రీమ్లైన్ చేయడం జరిగింది . రాబోయే కౌన్సిల్ మీటింగులో తప్పకుండా చర్యలు తీసుకుంటాము .డైరెక్టరును వేసి, రిమోట్తో, ఆటొమెటిక్గా, టెక్నాలజీతో వాటిసోర్సుతో మానవ సంబంధమైన ప్రమాధాలు రాకుండా వుండడానికి లేటెస్టు ఎక్నాలజీని యూజ్ చేయడానికి 1. 2 కోట్లతో కొత్తె మెషిన్స్ను ఏర్పాటుచేయడానికి ప్రభుత్వంలో ఈ ఫైలు సర్క్యులేట్ అవుతోంది . మిరు చెప్పారు – మెషిన్స్ బాగా లేవని – తప్పకుండా వాటిని కూడా పరిశీలన లోకి తీసుకొని వెంటనే వర్కింగు కండిషన్లో తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము..

మ.12.00

గౌరవ సభ్యులు తెలియచేసినట్లుగా ఈ స్ప్రింగ్‌ని చిన్న గుండుసూదిలా ఉండే దానిని రేడియోలో ప్రసారం చెయ్యలేదని అన్నారు. ఆల్‌రెడీ డమ్మీ రిసోర్సెస్‌ని ప్రజలందరకూ చూపాము. ప్రజలు భయభ్రాంతులు అవుతారని అటామిక్ రీసెర్చి వారితో సంప్రదించిన తరువాత ఇటువంటివి చెయ్యవచ్చా, లేదా అనేది చూడాలి. తప్పకుండా వారు అటువంటి ప్రకటన చెయ్యవచ్చు అంటే, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండదు అనుకుంటే తప్పకుండా ఇది చేస్తాము. దీని వల్ల ఎటువంటి డేంజర్ లేదని గత రెండు మీటింగ్స్‌లో ప్రపంచవ్యాప్తంగా చెప్పారు. మరొక మాట చెబుతున్నారు. ఈ కమిటీ మీట్ అయి ఇక్కడ తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకుంటోంది. పేషెంట్స్ గురించి అడిగారు. ఆల్‌రెడీ ఈ కమిటీకి చెప్పడం జరిగింది. ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డు వారు కాంపిటేటివ్ అథారిటీ. ఈ మ్యాటర్‌ని వారు డీల్ చేస్తారు. వారికి చెప్పడం జరిగింది. ఎంక్వయిరీ చేస్తున్నారు. అది ప్రోగ్రెస్‌లో ఉంది. ఎంక్వయిరీ పూర్తి అయిన తరువాత, దాని ప్రకారం బాధ్యతారహితంగా పని చేసిన వారి మీద ఖచ్చితంగా డిసిప్లినరీ యాక్షన్ తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తగిన చర్యలతో, కట్టుదిట్టమైన చర్యలతో ఆరోగ్య శాఖ ముందు పోతున్నది. మరీ ముఖ్యంగా పేద ప్రజలకు సేవ చెయ్యడానికి ముందుకు పోతున్నది. క్యాన్సర్ రేడియేషన్ నీడిల్ పోయిన తరువాత, ట్రీట్‌మెంట్ స్టాప్ చేసిన తరువాత లెటర్ పెట్టాము. 11వ తేదీన లెటర్ పెట్టాము. మూడు కిట్స్‌లో ఒకటి ఉపయోగించవచ్చని అన్నారు. 21వ తేదీనుంచి మళ్లీ క్యాన్సర్ ట్రీట్‌మెంట్ ప్రారంభించారు. పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకున్నాము. పోయిన నీడిల్ వెతుకుతాము. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. ఆల్‌మోస్ట్ డ్రెయిన్‌లో కొట్టుకుని పోయి ఉండచ్చు. 4 మీటర్ల లోపల ఉంది. అయినా కూడా సర్వేకి చర్యలు తీసుకుని ఎక్కడుందో కనిపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాము. రిటన్ ఆఫ్ ది రేడియేషన్ సోర్స్ టు బి.ఎ.ఆర్.సి అన్నారు. ఆల్‌రెడీ లెటర్ పెట్టాము. ఇది ఎస్టిమేషన్ డిస్పోజల్ డిపార్ట్‌మెంట్‌కు వెళ్లింది. వారు మనకు కన్‌సెంట్ ఇస్తే వెంటనే రేడియేషన్ సోర్స్‌ని రిటర్న్ చెయ్యడం జరుగుతుంది.

డా. కోడెల శివప్రసాద రావు: అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ జూన్ 25,26 తేదీలలో ఈ రేడియేషన్ సోర్స్ పోగానే హాస్పటల్ సిబ్బంది ఆ పరిసరాలలో వెతికారని అన్నారు. నేను స్పష్టంగా అడుగుతున్నాను. ఆ వస్తువు ఎప్పుడు పోయింది? దానిని ప్రభుత్వ దృష్టికి వారు ఎప్పుడు తెచ్చారు? దాని వల్ల కామన్ పీపుల్‌కు ఉపయోగం ఉండదు. హాస్పటల్ వేస్ట్‌ను గోల్కొండ ప్రాంతంలో వేస్తారన్నారు. అక్కడ చెత్తలో దొరకలేదు. కాబట్టి టెక్నికల్ పీపుల్ దొంగిలించి ఉండవచ్చును. దీని విలువ రు. 7 వేలు, రు. 8 వేలకు మించి ఉండదు అన్నారు. ఈ రకంగా జరగడం ఇది 26వ సారి . డ్రయినేజిలో పడి ఉంటుందేమోనని మంత్రిగారు అంటున్నారు. హాస్పటల్స్ అథారిటీస్ వారే చెప్పారు. ఈ నీడిల్స్ వల్ల ప్రజలకు ఇబ్బంది ఉండదు. కంటెంట్స్ మాత్రమే కాదు, కంటైనర్ కూడా పోయింది, దాని నుంచి రేడియేషన్ బయటకు రాదు కనుక ఫరవాలేదు అన్నారు. అంటే డ్రయినేజీలో పోలేదని అర్థం . మామూలు వారికి ఉపయోగించదు. కనుక సాంకేతికంగా తెలిసిన వారే దొంగతనం చేసి ఉండాలి. ఇది పెద్ద ప్రమాదకరమైన విషయం . ప్రభుత్వ హాస్పటల్స్‌లో పరికరాలు ఈ రకంగా దొంగతనం చెయ్యడానికి అలవాటు పడితే, అదీ ఇది 26వ సారి అంటున్నారు, దీనికి అంతం ఎక్కడ? ఉచితంగా ప్రభుత్వ హాస్పటల్స్‌లో రోగులకు సేవ చెయ్యవలసిన పరిస్థితులలో, ప్రభుత్వం ఖర్చు పెట్టే డబ్బుకు విలువ ఉండదని మనవి చేస్తున్నాను. స్పష్టంగా మంత్రిగారు సమాధానం చెప్పాలి. రేడియేషన్ సేఫ్టీ కమిటీ మీట్ అయినదని అన్నారు. సిఫార్సు చేశారన్నారు. అసలు ఆ కమిటీనే లేకపోవడం వల్ల, వారికి అందులో బాధ్యత లేదు. వారికి ఎకౌంటబిలిటీ లేదు. తిలాపాపం తలా పిడికెడు అన్నట్లు, అందరినీ బాధ్యులను చేస్తున్నారని వారే అన్నారు.
మ.12.10

మీరు ఎప్పుడు సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేశారు? ఎప్పుడు మీట్ అయ్యారు? ఎప్పుడు సిఫారసు చేశారు? అది మీరు ఎప్పుడు అమలు చేయబోతున్నారు? దయచేసి మంత్రిగారు సమధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్((పొన్నూర్):- అధ్యక్షా, జూన్ 26 న పోతే ప్రభుత్వానికి ఎప్పుడు తెలియజేశారు, అన్నది ప్రధానమైన ప్రశ్న. అలాగే వారు ఇచ్చిన సమాధానంలో వివిధ సంస్థల వారు వచ్చి పరిశీలించారని అన్నారు. పేపర్లలో వచ్చింది.

ఏమైనా సరే ప్రధానంగా ఇక్కడ ఏదైతే అణు ధార్మిక పదార్థం వినియోగించారో - పారిశ్రామిక సంస్థలు కాని, హాస్పిటల్స్ కాని ఇవన్నీ కూడా తప్పనిసరిగా ఈ యొక్క సేఫ్టీ కమిటీ ఉండాలని ఒక నిర్దేశం ఎప్పటి నుంచో అమలులో ఉంది. వాటిని అమలు చేయలేకపోవడానికి కారణాలు ఏమిటో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. అలాగే ఇటువంటి అణు ధార్మిక పదార్థాలను వినియోగించే హాస్పిటల్స్‌లో ఏ ఒక్క వస్తువు వినియోగించినా ఆ హాస్పిటల్స్‌లో రికార్డులు ఉంటాయి. కాని ఇటువంటి ప్రధానమైన ఏదైతే ప్రకృతి మీద సైడ్ ఎఫెక్ట్స్ ఉండే ఈ అణు ధార్మిక పదార్థాలను వినియోగించే చోట్ల రికార్డులు లేకపోవడం చాలా బాధాకరమైన విషయం. దాదాపు 30,40 సంవత్సరాల నుంచి ఈ హాస్పిటల్‌లో సేవలను అందిస్తున్న పరిస్థితిలో ఈ యొక్క రికార్డులు ఇన్ని సంవత్సరాల నుంచి మెయిన్‌టెయిన్ చేయకపోవడానికి కారణం ఏమిటి? దానిని బట్టి చూస్తే ఉన్న డాక్టర్సు కాని, ఎవరు కాని వారు ఎంత అశ్రద్ధతో ఉన్నారో అన్న విషయం దీనిద్వారా సుస్పష్టంగా తెలుస్తున్నది. ఎవరైనా సరే ఈ ప్రొసీజర్ లాప్సెస్ అన్నది ప్రధానమైన విషయంగా చెప్పడం జరుగుతున్నది.

అలాగే మంత్రి గారు ఇచ్చిన సమధానంలో కాని, పేపర్లలో హాస్పిటల్స్ వారు ఇచ్చిన సమాధానాలు కూడా చెప్పారు. ఈ యొక్క పదార్థం పోవడం వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందీ లేదు, దాని వల్ల ఎటువంటి నష్టం రాదని చెప్పారు. మళ్లీ దానిలోనే చెప్పారు - ఈ సి.సి.ఎమ్ 137 ఉపయోగించేది ఏదైతే ఉన్నదో దాని లైఫ్ టైమ్ 30 సంవత్సరాలు అన్నారు. ఎవరి మీద దాని ఎఫెక్ట్ పడుతుందో వారికిబ్లడ్ సర్క్యులేషన్‌లో మార్పుఉంటుంది, అలాగే క్యాన్సర్ కూడా వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఆ విధమైన పరిస్థితులు ఉన్నప్పుడు దీని వల్ల ఎటువంటి నష్టం లేదని ఏ విధంగా తెలియజేస్తున్నారో మాకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

డా. డి. శివరామ్:- ఇప్పుడు సెకండ్ లెవల్ అని జీరో టు సెవన్ లెవల్ అని ఏదో చెప్పారు. అసలు దీనిని క్యాన్సర్ వైద్యంలో వాడుతున్నారు అన్నారు. ఇట్ హేజ్ గాట్ సమ్ పవర్. కాబట్టి ఆటమిక్ రేడియేషన్ ఉంది. దాని ద్వారా ఇవన్నీ వాడుతున్నాము. సో వెదర్ ఇటీజ్ సెకండ్ లెవల్ ఆర్ సెవెన్త్ లెవల్ అన్నది ఇష్యూ కాదు. ఆటమిక్ పవర్ ఉంది కాబట్టి దీనిని వాడుతున్నారు. లెటజ్ నాట్ ట్రై టు కవర్ ఆల్ దీజ్ థింగ్స్.. పోయిన దానిని ఎవరూ ఏమీ చేయలేరు. ఫర్దర్‌గా ఎలా ఉండాలి అన్నది చూడాలి. జీరో టు సెవెన్త్ లెవల్, సెకండ్ లెవల్ అని కాకుండా ఇటీజ్ బీయింగ్ యూజ్డ్ టు క్యూర్ క్యాన్సర్. దానిలో వాడుతున్నారు అంటే ఇట్ హేజ్ గాట్ సమ్ ఆటమిక్ పవర్, రేడియేషన్ పవర్ మొదలగునవి ఉన్నాయి. దానికి సరయిన రెస్పాన్సిబుల్ పర్సన్స్‌ని పెట్టండి. మళ్లీ ఇప్పుడు ఇన్‌ఛార్జ్ డైరెక్టర్‌ని పెట్టారు. ఇటీజ్ నాట్ ఎ సొల్యూషన్ ఫర్ ఇట్. సరయిన రెస్పాన్సిబుల్ పీపుల్ ఉంటేనే ఇవన్నీ సరిగా జరుగుతాయి. మీకు తెలుసు, ఏదైతే సరయిన అథారిటీ ఉంటుందో అక్కడ అన్నీ కూడా సక్రమంగా నడుస్తాయి. దయచేసి వీలయినంత త్వరగా వాటిని అన్నిటినీ ఒక పద్ధతి ప్రకారం తీసుకురావలసిందిగా కోరుకుంటున్నాను. ప్రజలకు మళ్లీ ఇలాంటి అభిప్రాయం కలగకుండా చేయండి. ఆటమిక్ వేల్యూ లేదని చెప్పవద్దు. వీలైతే దొరుకుతుందేమో చూడండి. లేకపోతే వుయ్ హేవ్ టు టెల్ టు పబ్లిక్. ఇది పొరపాటున మీ హేండ్లింగ్‌లోకి వస్తే దానిని జాగ్రత్తగా ఉండమని చెప్పడం ప్రభుత్వం యొక్క బాధ్యత. దయచేసి మంత్రి గారు ఈ విషయాన్ని గుర్తించవలసిందిగా కోరుతున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:- అధ్యక్షా, మామూలుగా ఒక వస్తువు పోయి దొరకకపోతే అది పనికి రాని వస్తువు, దాని విలువ తక్కువ అని చెప్పడం జరుగుతుంది. ఒకవేళ వస్తువు దొరికితే మాత్రం ఎంతో ప్రమాదకరమైన వస్తువు దొరికింది అని చెప్పడం గతంలో వింటూ ఉన్నాము. ఇప్పుడు కూడా వింటున్నాము. ఇందులో రెండు యాస్పెక్ట్స్ ఉన్నాయి. ఒకటి నెగ్లిజెన్స్, రెండవది క్రి మినల్ యాస్పెక్ట్. ఒకవైపు బాధ్యతారాహితం - ఏదైతే ఆటమిక్ నీడిల్స్ మిస్ అయితే దానిని గ్రహించకుండా గార్బేజ్‌లోకి పోయిందో ఎక్కడికి పోయిందో డిటెక్ట్ చేయలేకపోతున్నాము అని చెప్పడం జరుగుతోంది. కనుక్కోలేకపోతున్నామని చెప్పడం జరుగుతున్నది. మామూలుగా అది రేడియమ్ యాక్టివిటీ ఉన్న మెటీరియల్. మంత్రి గారు కూడా డాక్టర్ కనుక వారికీ

తెలుసు. క్యాన్సర్ నివారణ కొరకు ఏదైతే వాడుతున్నారో క్యాన్సర్ రావడానికి కూడా అదే కారణం అవుతున్నది. అటువంటి వస్తువు కనపడకుండా పోయి జనసమాజంలోకి వెళ్లినప్పుడు క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉంటాయి. ఎవరికో ఒకరికి కంటాక్ట్ అవుతాయి. ఇటువంటప్పుడు విరివిగా ప్రచారం చేయవలసిన అవసరం ఉంది. రేడియమ్ యాక్టివిటీ వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి ఎవరికైనా దొరికితే జాగ్రత్తగా అప్పచెప్పవలసిందిగా చెప్పవలసిన బాధ్యతి ఉంది. నెగ్లిజెన్స్ పార్ట్ క్రింద విచారణ జరపాలి. రెండవది, క్రిమినల్. డాక్టర్ శివప్రసాద్ గారు చెప్పడం జరిగింది. ఇక్కడ దొంగతనం జరిగింది అని చెబుతున్నారు. దాని వాడకం గురించి తెలిసో తెలియకో జరిగి ఉంటుంది.. ఇక్కడ ఇన్వెస్టిగేషన్‌జరగాలి. ఎవరు దొంగిలించారు? ఎక్కడకు పోయింది? ఇన్వెస్టిగేషన్ జరగాలి. దాని విలువ తెలిసిన వాడో, తెలియని వాడో దొంగతనం చేసి ఉంటారు. కంటైనర్‌తో సహా పోతే దాని మీద ఇన్వెస్టిగేషన్ జరగవద్దా? క్యాన్సర్ హాస్పిటల్స్ ఎక్కడ ఉన్నాయో అక్కడకు పోయి ఇన్వెస్టిగేషన్ జరుపుతున్నారా? ఈ రెండు యాస్పెక్ట్స్ దృష్టిలో పెట్టుకుని చేయాలి. ఒకటి నెగ్లిజెన్స్ పార్ట్. రెండవది క్రిమినల్ పార్ట్. ఇవి రెండూ దృష్టిలో పెట్టుకుని మంత్రి గారు ఎటువంటి చర్యలు తీసుకున్నారు? తెలుగులో ఒక సామెత ఉంది. ''చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకోవడం '' అని . దీనికి ఒక కమిటీ ఏర్పాటు అయ్యి వారు కొన్ని స్టెప్స్ తీసుకోవడం, భవిష్యత్తులో ఈ స్టెప్స్ తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఇది సరయిన పద్ధతి కాదు.

రేపు బాబా ఆటమిక్ వారు అడుగుతారు. నీడిల్స్ రిటర్న్ చేయవలసిన అవసరం ఉంది. మిస్ అయ్యాయని చెప్పడానికి లేదు. ఎవరైతే నెగ్లిజిబుల్‌గా బిహేవ్ చేశారో, మిస్ అయ్యాయని చెప్పారో వారిని గుర్తించారా? ఎంక్వయిరీ ఎంతవరకూ వచ్చింది? రెండవది – ఈ దొంగతనం జరిగి తిరిగి రీయూజ్ అవుతాయా అన్నది ఇన్వెస్టిగేషన్ చేయవలసి ఉంటుంది. వారిని గుర్తించడానికి ఏమి ప్రయత్నం చేశారు? ఎంక్వయిరీ చేసి ఎవరైతే కల్‌ప్రిట్స్ ఉన్నారో, ఎవరు దోషులు ఉన్నారో వారి మీద ఎటువంటి చర్యలు తీసుకుంటారో మంత్రి గారు చెబుతారా?

డా. ఎస్. అరుణ:– ఎంక్వయిరీ కమిటీ వేశాము. అది ప్రాసెస్‌లో ఉంది. ఎవరైతే దీనికి బాధ్యులో, ఎవరు దోషులో, ఎవరు దీనికి బాధ్యత వహించి ఉంటారో వారి మీద తప్పకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రెగ్యులర్ డైరెక్టర్‌ని వేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాము. అతి త్వరలోనే రెగ్యులర్ డైరెక్టర్‌ని వేసి మళ్లీ ఎక్కడా ఇటువంటి అవకతవకలు లేకుండా ఉండడానికి అన్ని చర్యలు తీసుకుంటాము. ఫ్యూచర్‌లో ఇటువంటి మిస్సింగ్ రాకుండా చుస్తాము. 26 సార్లు అన్నది మొత్తం భారత దేశంలో, ఒక్క మన రాష్ట్రంలో కాదు. తప్పకుండా చర్యలు తీసుకుంటాము. గౌరవ సభ్యులు చెప్పినట్లు పబ్లిక్‌కి ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటాము.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:– సమాధానం ఇంత సింపుల్‌గా ఉంది. మా ప్రశ్నే పెద్దగా ఉంది సర్.

మ.12.20

## 2000 – 2001 సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు)

## సాధారణ చర్చ (కొనసాగింపు)

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి (నందికొట్కూర్):– అధ్యక్షా, దాదాపుగా అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయినప్పటి నుంచి కూడా ఈ పవర్ రిఫార్మ్స్ మీద చర్చలో పాల్గొనాలని ఎన్నోసార్లు ప్రయత్నం చేసినా కూడా అది విఫలయత్నంగానే వుండి పోయింది. ఈనాడు బడ్జెట్ మీద చర్చ మొదలయింది. సభలో ప్రతిపక్ష పార్టీలు లేవు. వారంతా ఏదో ఉద్యమం అని, బయట

నిరాహార దీక్షలో వుండి అత్యంత ప్రాధాన్యత వున్న ఈ బడ్జెట్ మీద చర్చలో పాల్గొనకపోవడం చాలా దురదృష్టకరం. ముఖ్యంగా ఈ బడ్జెట్ ఎంతో ప్రాధాన్యతతో కూడుకున్నది. వాస్తవంగా మనం ఒకసారి చరిత్రలో వెనక్కు తిరిగి చూసుకోవలసిన అవసరం వున్నది. అదేమిటంటే స్వాతంత్రానికి పూర్వం నేషనల్ అసెంబ్లీలో గోపాలకృష్ణ గోఖలేగారు అనేక సందర్భాలలో బడ్జెట్‌పై చర్చ చేస్తూనే ఆ బడ్జెట్ ప్రసంగాలే అందరిని ఉత్తేజపరచి ఆ నాడు స్వాతంత్ర్యాన్ని తెచ్చిపెట్టాయని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను. దేశం ఎంత నష్ట పోతున్నది, బ్రిటీష్ వాళ్ల దోపిడీకి ఎంత గురి అవుతున్నది, మన ఆర్థిక పరిస్థితులు ఏమిటని ఆ నాటి ప్రసంగాన్ని మనం ఒకసారి గుర్తు చేసుకోవాలి . ఒకసారి మహాత్మాగాంధీగారు కూడా తన పొలిటికల్ గురువు ఎవరంటే గోపాలకృష్ణ గోఖలేగారని అంగీకరించి పబ్లిక్‌గా ఆయన ఎనౌన్స్ చేయడం కూడా జరిగిందంటే మరి బడ్జెట్ సమావేశాలకు ఎంత ప్రాధాన్యత వున్నదో, బడ్జెట్ మీద చర్చకు ఎంత ప్రాధాన్యత వున్నదో గమనించాలి. మొత్తం రాష్ట్రానికి సంబంధించిన ఆర్థికపరిస్థితిలో అంతకు ముందు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఏమి అమలుపరిచారు, దానిలో వున్న లోపాలు ఏమిటి, ఈబడ్జెట్ ఏ టార్గెట్ , ఏ ఆబ్జెక్టివ్స్ , ఏ ప్లాన్‌తో మనం ముందుకు పోతున్నామని నిర్ణయం చేసుకునే ఈ బడ్జెట్ సమావేశాలలో ప్రతిపక్షాలు పాల్గొనకపోవడం ఇది ప్రజా సేవలో భాగంగా కాదు. మరి ప్రజాసేవ చేయడం కాదని ఈ సందర్భంగా వాళ్లకు నేను గుర్తు చేస్తున్నాను. మేమంతా మాట్లాడాలని తయారై వుంటే కూడా మా నోర్లు నొక్కి మాకు అవకాశం లేకుండా చేశారు. ఈ సందర్భంగా నాకు ఒక కథ జ్ఞాపకం వస్తున్నది. వాళ్లు కూడా చాలా కథలు చెప్పారు. కృష్ణదేవరాయలు సభ జరుపుతున్నప్పుడు అందులో చాలా మంది మేధావులు, గొప్ప వాళ్లు, సామంతులు వున్నారు. అయ్యా మీ ఉద్దేశ్యంలో చాలా క్లిష్టమైన సమస్య ఏదని కృష్ణదేవరాయలు అడిగితే ఒకరేమో సముద్రాన్ని ఈదడం చాలా కష్టమని అన్నారు. అయ్యా లేదు, లేదు ఆకాశాన్ని మింగడం పెద్ద క్లిష్టమైనది అని కొందరు చెప్పారు. ఇంకా ఎవరెవరి అభిప్రాయాలు వాళ్లు చెప్పారు. అప్పుడు తెనాలి రామకృష్ణుడు లేచి ఇవన్నీ పెద్ద సమస్యలు కాదు కానీ వాస్తవమైన సమస్య ఏమిటంటే చిన్న పిల్లలను సముదాయించడం చాలా కష్టమని ఆయన చెబితే ఇదేమిటయ్యా చిన్న పిల్లలను సముదాయించడం కష్టమని చెబుతున్నారు, ఇదేమి పెద్ద పని అని తెనాలి రామకృష్ణడిని అందరు ప్రశ్నించారు. అప్పుడు చూద్దామని అందరి ఆధ్వర్యంలో ఆ రోజు చిన్న పిల్లవాడిని సభలో ప్రవేశపెట్టారు. వాడు సభలోకి రావడం, రావడం లడ్డూలు కావాని అన్నాడు. సరే అని లడ్డూలు తెచ్చి ఇచ్చారు. అవి బాగా తిని మరల ఏడ్పు మొదలు పెట్టాడు. ఇప్పుడే లడ్డూలు అడిగితే ఇచ్చాము గదా తిని మరల ఎందుకు ఏడుస్తున్నావని అడిగితే నాకు చిలక కావాలని అన్నాడు. అప్పటికప్పుడు రాణివాసం నుంచి చిలకను తీసుకుని వచ్చి ఇస్తే కొంత సేపు ఊరకుండి మరల ఏడుపు మొదలు పెట్టాడు. మరల ఎందుకు ఏడుస్తున్నావు, చిలక ఇచ్చాము, లడ్డూలు ఇచ్చాము , ఇంకా ఏమి కావాలని అడిగితే నాకు ఒక వజ్రం కావాలని అన్నాడు. వజ్రం తెచ్చి ఇచ్చారు. కొంతసేపు మాత్రమే ఆ వజ్రాన్ని చూసి సంబరపడి మళ్లీ ఏడుపు మొదలుపెట్టాడు. ఈ ఏడుపును ఏవిధంగా మాన్పించాలని చాలా ఆలోచన చేసి ఇంకా ఏమి కావాలని అడిగితే ఒక ఏనుగును తీసుకరమ్మన్నాడు, ఏనుగును అప్పటికపుడు సభలోకి తెచ్చారు. ఏనుగును చూసిన కొంతసేపటికి మళ్లీ ఏడుపు మొదలుపెట్టాడు. మళ్లీ ఎందుకు ఏడుస్తున్నావు, చిలకను తెచ్చాం, అని అడిగితే ఒక సూదిని తెమ్మన్నాడు, సూదిని తీసుకొచ్చారు, ఆ సూది బెజ్జంలో ఈ ఏనుగును దూర్చమన్నారు. ఇది కాదు నాయనా, అని ఆ పిల్లవాడికి నమస్కారం పెట్టి ఆ పిల్లవాని తల్లిదండ్రులను పిలిపించి వారితో ఆ పిల్లవాణ్ణి పంపించారు. రామకృష్ణుడికి ఆ కథ తెలిసివుంటే, ఆ పిల్లవాణ్ణి కాదు, ఈ సభలో అల్లరిచేసే ప్రతిపక్ష నాయకులను పిలిపించేవారు. వాళ్లను తృప్తి పరచడం మన చేత కాదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చాలా రోజుల వరకు వారి డిమాండ్లు సామాజిక ప్రాధాన్యత ఆధారంగా వుండేవి. ఇంకా సంఘానికి, నా వూరికి, నామండలానికి, నా జిల్లాకు, దేశానికి ఏమి చేస్తావు? అని అడిగే పరిస్థితులు ఆనాడు వున్నాయి. కాని సంఘం ప్రాధాన్యత పోయి ఈనాడు వ్యక్తి ప్రాధాన్యత వచ్చి, నాకు ఏమి చేస్తావు, నా కుటుంబానికి ఏమి చేస్తావు, నా కులానికి ఏమి చేస్తావని డిమాండ్ చేసే పరిస్థితికి రావడంతో అందరినీ తృప్తి పరచే విధంగా ప్రభుత్వం ఎన్నో నిర్ణయాలు తీసుకొంటున్నది. దానిలో ముఖ్యంగా ఈనాడు ఎన్నో ఏరియాల్లో ప్రభుత్వం పట్టించుకుని, ఎంతోమందిని తృప్తి పరచేందుకు ప్రభుత్వం ఈనాడు చర్యలు తీసుకుంటున్నది, పాలసీలు చేస్తున్నదంటే మనం ఒకసారి గమనించవలసిన అవసరం వుంది. ముఖ్యంగా గ్రామాల

అభివృద్ధి, మండలాల అభివృద్ధి, అదేరకంగా గ్రామాల్లో ఉన్న మహిళలు, చిన్న పిల్లలు, వికలాంగులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, బాల కార్మికులు, స్కూలు పిల్లలు, రైతుల సమస్యలు, మైనారిటీల సమస్యలు, బడుగు బలహీన వర్గాలు, నిరుద్యోగులు, ఎంతమంది ఉన్నారో వారికి ఉపాధి కల్పించే విషయం, వ్యవసాయం రంగం బాగా పని చేస్తున్నదా, లేదా అన్న ఆలోచనతో ఎన్నో పాలసీలు చేస్తున్నారు. పశుగణాభివృద్ధి, అదే రకంగా చెరువులు, వాటి మరమ్మత్తులు, దేవాలయాలు, చర్చిలు, మసీదులు, షాదీ ఖానాలు, వీధి దీపాలు, రైతులకు రుణాలు, కరెంటు సౌకర్యం, కాటేజ్ ఇండస్ట్రీస్, రైతులకు గిట్టుబాటు ధరలు, మరియు కూరగాయలు చౌకగా వుండాలని చెప్పి, రైతు బజార్లు, భారీ ప్రాజక్టులు, వలస నివారణ, శాంతి భద్రతలు, దీపం పథకం, వృద్ధాప్యంలో నిస్సహాయంగా పనిచేసుకుని బ్రతకలేని వృద్ధులకు, వితంతువులు, కుటుంబంలో ఎవరైనా ప్రమాదంలో చనిపోతే, వాళ్లకు ఏమైనా సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం పని చేస్తున్నది. ఎస్.టి .లకు సహాయం చేయాలని, స్కూల్స్, హైస్కూల్స్ ఏర్పాటు చేయాలని,టీచర్స్ నియామకం జరగాలని, భారీ ప్రాజెక్టులు కట్టాలని, కులవృత్తుల వారికి సహాయం చేయాలని, త్రాగునీరు అందుతుందా, లేదా? డ్రైనేజి వ్యవస్థ సక్రమంగా ఉందా? లేదా? పేద వాళ్లకు ఇళ్లు ఉన్నాయా, లేదా? అదేవిధంగా బియ్యం పథకం సరిగా అమలు అవుతున్నదా, లేదా? పేద వాళ్లకు సబ్సిడీ బియ్యం ఇస్తున్నారా, లేదా? ఇన్ని సబ్జెక్టులు తీసుకుని ఈనాడు ప్రభుత్వం ముందుకు వెళుతున్నది.

మ.12.30

ఈనాడు తెలుగుగంగ, నాగార్జునసాగర్ మొదలగు భారీ ప్రాజెక్టులను నిర్మాణం చేసేటటువంటి ప్రభుత్వ విధానాలకు మనం సహకరించకపోతే ఖచ్చితంగా మనం వెనుకబడిపోతామని ఈసందర్భంగా మనవిచేస్తున్నాను. ప్రజలు కట్టిన డబ్బుతో, ప్రజాధనంతో మనం ప్రభుత్వ పరిపాలన చేస్తున్నాము. ఈ సందర్భంగా ప్రజలకు జవాబుదారీగా వుండాలి. ఉద్యోగస్థులకు యిచ్చే జీతాలు కానీయండి, మరొకటి కానీయండి ప్రజలు కట్టిన పన్నుల నుండే చెల్లిస్తున్నాము . ప్రజలకు జవాబుదారీగా వుండాలనే వుద్దేశంతోనే గ్రామసభలను నిర్వహిస్తున్నాము . పరిపాలనా యంత్రాంగం మొత్తం గ్రామసభంకలకు పోయి , గ్రామంలో కూర్చొని, వారి సమస్యలను గురించి తెలుసుకొని, అక్కడే ప్రణాళికను సిద్ధం చేసుకొని, ఆ గ్రామ సమస్యలను తీర్చే పరిస్థితి ఈనాడు వుంది. ప్రజలను ఏది మంచిది, ఏది చెడ్డది అని అడిగినప్పుడు, వారు ఫలానా విధంగా చేయాలని , తమ ఆధ్వర్యంలో , ఆజమాయిషీలో ప్రతి నిర్ణయం తీసుకోవాలని కోరడం జరిగింది. ప్రతి పైస ప్రజల అనుమతితో ఖర్చు చేయడం కోసమే గ్రామసభలను ఏర్పాటు చేయడం జరుగుతోంది. శాసనసభంలో జరుగుతున్న వ్యవహారాలను చూస్తూ వుంటే , ఈ అల్లరును చూస్తూ వుంటే, గ్రామసభలే శాసనసభకంటే పవిత్రంగా వున్నట్లుగా కనబడుతోంది. జన్మభూమి కార్యక్రమాల్లో గ్రామసభలకు ప్రాముఖ్యం పెరుగుతోంది . స్వాతంత్ర్యానంతరం మొట్టమొదటిసారిగా మహిళాభ్యున్నతి కోసం, ప్రజాభివృద్ధి కోసం, ప్రభుత్వ పథకాల్లో ప్రజలు భాగస్వాములు కావడం కోసం ఈ ప్రభుత్వం జన్మభూమి పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.

ఈనాడు కాంగ్రెస్ వారు ఉద్యమం, ఉద్యమం అంటున్నారు. కరెంట్ ఛార్జెస్ పెరిగాయని అంటున్నారు. ఎందుకు పెరిగాయనే విషయంలో ఒక్కసారి వెనక్కి తిరిగి చూడవలసిన అవసరం వుంది. అన్ని ఉద్యమాలు ఉద్యమాలు కావు . చరిత్ర తెలిసిన వారు వీటిని ఉద్యమాలని అనరు. ఈ దేశంలో కులాలకు, మతాలకు, భాషలకు, ప్రాంతాలకు అతీతంగా ఉద్యమం వచ్చింది ఒకేసారి . ఈ దేశంలో గాంధీ గారి నాయకత్వంలో స్వాతంత్ర్య పోరాటం వచ్చింది. ఈ రాష్ట్రంలో ఒకమాదిరి ఉద్యమాలు రెండుసార్లు వచ్చాయి. ' జై ఆంధ్ర, జై తెలంగాణ ' ఉద్యమం ఒకసారి, మరొకసారి యన్. టి. రామారావును దించి భాస్కరరావుగారు ముఖ్యమంత్రి అయినప్పుడు ప్రజలు ఎదురు తిరిగినప్పుడు ఒకసారి ఉద్యమాలు వచ్చాయి . ఈ కరెంట్ ఉద్యమం మాస్ ఉద్యమం కాదని గుర్తు చేస్తున్నాను. ఏ ఉద్యమం అయినా ప్రజల మద్దతు వుంటే ఉద్యమం తప్ప , నాయకులు నిలబడి ఉద్యమం చేస్తే ఉద్యమం కాదని తెలియజేస్తున్నాను. ఇటువంటి ఉద్యమాలు కేవలం స్వార్థ ప్రయోజనాల కోసం మాత్రమే పరిమితమై వుంటాయి . ఇటువంటి ఉద్యమాలను మానుకొని, ఈ రాష్ట్ర ప్రగతి కోసం కలిసికట్టుగా పనిచేయాలని,

ముందుకుపోవలసిన అవసరం వుందని గుర్తు చేస్తున్నాను.ఈనాడు చాలా దారుణమైన పరిస్థితులు వున్నాయి. రాజకీయంగా ఎంతకు దిగజారిపోయారనేది తెలియజేస్తున్నాను. పవర్ ఛార్జెస్ పెరిగినందువల్ల తమకు అధికారం వస్తుందని వారు ఆశపడుతున్నారు. ఎందుకంటే అంతకుముందు ఉల్లిగడ్డల ధరల పెరుగుదల వల్ల, ఉప్పు ధరలు పెరిగినందువల్ల వాటిమీద దుష్ప్రచారం చేసి మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీలలో వారు అధికారంలోకి వచ్చారు. పవర్ ఛార్జెస్ పెరిగినందున మరలా దుష్ప్రచారం చేసి అధికారంలోకి రావాలని వారు చూస్తున్నారు తప్ప మరొకటి కాదు. ఇంకా ఎంతకు దిగజారిపోయారంటే నా నియోజకవర్గంలో నేను పోటీ చేస్తున్నప్పుడు ఊ రూరా తిరిగి ఫ్రీ కరెంట్ యిస్తామని ప్రచారం చేశారు. తెలుగు దేశం అభ్యర్థిని ఓడించవలసిందిగా కోరారు. ఈ నాయకులు యింకా ఏమేమి చెబుతున్నారనేది చెప్పకూడదు. లాలూ ప్రసాద్ యాదవ్ పాట్నా మునిసిపల్ ఎలక్షన్స్ సందర్భంగా పట్టణ వీధులను

پٹنہ شہر کے میونسپل الیکشن میں اپنی تقریر میں للّو پرسادیادو نے کہا تھا کہ ہیمامالنی جتنی خوبصورت ہے
اتنا ہی خوبصورت پٹنہ شہر کو بنادوں گا۔

---

అని ప్రామిస్ చేశారు. దానిమీద ఎంతో ఆందోళన, యాజిటేషన్ బీహారులో వచ్చింది. కానీ చేసింది మాత్రం ఏమీ లేదు. ఇటువంటి తప్పుడు వాగ్దానాలు చేస్తూ కేవలం ఎలక్షన్స్‌ను దృష్టిలో వుంచుకొని, స్వార్థప్రయోజనాల కోసం చేయడం తప్ప వేరొకటి కాదు. పవర్ సెక్టార్‌ను గురించి వారిని గుండెల పైన చెయ్యి వేసుకొని చెప్పమనండి. అధికారంలో వున్న ప్రతి ప్రభుత్వం నాటి నుండి నేటి వరకు కూడా కేవలం ఎలక్షన్స్‌ను దృష్టిలో వుంచుకొని పవర్ సెక్టర్‌ను పాడు చేశారు తప్ప మరేమీ కాదు. కాంగ్రెస్ హయాంలో ఈ సెక్టార్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసి చావుబ్రతుకుల పరిస్థితికి నెట్టివేశారు. బడ్జెట్‌కు సంబంధించి మనం మూడు సెక్టార్స్‌ను చూడవలసి వుంది. ఈ మూడు సెక్టార్స్‌కు సంబంధించి మనం తెలుసుకోవలసినవి చాలావున్నాయి .

(బెల్ )

అధ్యక్షా, దయచేసి మరొక ఐదు నిముషాలు సమయం యివ్వండి. మనం సాధించింది, సాధించబోయేది లెక్క చూడవలసిన అవసరం వుంది. గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్షన్ రు. 79492 కోట్లుగా మనం టార్గెట్ పెట్టుకున్నాము.. ఇందులో దాదాపు 5. 25 శాతం రైజ్ కావాలని టార్గెట్‌గా పెట్టుకున్నాము. శాలరీ ఎక్స్‌పెన్సెస్ తగ్గించామా, లేదా అనేది చూస్తే నాన్‌ప్లాన్‌లో శాలరీ ఎక్స్‌పెన్సెస్ అంతకుముందు దాదాపు 25.7 శాతంవుంటే, పిఆర్‌సి యింప్లిమెంట్ చేసినప్పటికీ 18.9 శాతానికి ఈ ఎక్స్‌పెండిచర్‌ను మనం రెడ్యూస్ చేయగలిగాము. అదేరకంగా అగ్రికల్చర్ సెక్టార్ తరువాత సర్వీసెస్, సెకండరీ సెక్టార్స్ చూసినప్పుడు సర్వీసెస్ సెక్టార్‌లో గ్రోత్ 9. 49 శాతం మనం సాధించగలిగాము. సెకండరీ సెక్టార్‌లో 7.9 శాతం గ్రోత్ రేట్ వుంది. ఇక్కడ. గమనించవలసిన విషయం ఏమంటే ఎగ్రికల్చర్ సెక్టార్‌లో మాత్రం నెగెటివ్ గ్రోత్ రేట్ వుంది. దాని గురించి డిస్కస్ చేయవలసిన అవసరం వుంది. అదే రకంగా పవర్ సెక్టార్ క్రింద దాదాపు రు. 2,600 కోట్లు బడ్జెట్ కేటాయించడం జరిగింది. పవర్ సెక్టార్‌ను బాగుచేయాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎంతో అవసరమైన ఈ పవర్ సెక్టార్‌ను కాంగ్రెస్ వారు పాడు చేశారు. 1948లో ఆనాడు చట్టం నిర్దేశించింది ఏమంటే, దాన్ని స్వయంప్రతిపత్తితో వ్యాపార సూత్రాలపై రన్ చేయాలని. ఆ రకంగా చట్టం చేస్తే, దాన్ని పక్కకు పెట్టి , అందులో జోక్యం చేసుకొని పవర్ సెక్టార్‌ను పాడు చేసింది ఎవరని అడుగుతున్నాను .

మ.12.40

1951 నాటికి మన రాష్ట్రంలో విద్యుత్తు వున్న గ్రామాలు, పట్టణాలు కలిపి 197 మాత్రమే వుండేవి. ఈనాడు 30 వేల గ్రామాలకు విద్యుచ్ఛక్తి యిస్తున్నాము. 1951లో 620 పంప్‌సెట్స్ ఈ రాష్ట్రంలో వుంటే, ఈనాడు 18 లక్షల 80 వేల పంప్‌సెట్స్ ఆథరైజ్డ్ మరియు 20 వేల అనాథరైజ్డ్ పంప్ సెట్స్ కలిసి మొత్తం 19 లక్షల పంప్‌సెట్స్ వున్నాయి .నాకు బాగా జ్ఞాపకం వుంది . నేను 1975లో మొట్టమొదటిసారిగా బాంబేలో టివిలో చిత్రహార్ చూశాను . ఏషియన్ గేమ్స్ చూడడం కోసం కర్నూల్‌లో నేను బూస్టర్ పెట్టించినప్పుడు కర్నూల్ ప్రజానీకం అంతా మా ఇంటికి వచ్చి చూడడం జరిగింది. ఇండియా, పాకిస్థాన్ మధ్య హాకీ మ్యాచ్ చాలా ఆసక్తికరంగా సాగింది. ఆనాడు ఇప్పుడున్నంతగా విద్యుచ్ఛక్తి అవసరాలు లేవు. ఈనాడు ప్రతి ఇంటిలో టివి, ఫ్రిజ్ వుంటున్నాయి . ఈనాడు రకరకాల ఛానల్స్ టివిలో వస్తూ వున్నాయి . కరెంట్‌ను ఎన్నో రకాలుగా కంజూమ్ చేస్తున్నాము . జనాభా పెరుగుతూ, ఒక్క కుటుంబం నాలుగు కుటుంబాలుగా ఏర్పడుతోంది. ప్రతివారికి అవసరాలు ఎక్కువ అవుతున్నాయి . పవర్ సెక్టార్‌ను బాగు చేయవలసినఅవసరం ఎంతయినా వుంది. వ్యవసాయానికి, పవర్‌కు కనెక్షన్ చాలా వుంది. వ్యవసాయానికి , పవర్‌కు లింకప్ చేయవలసిన అవసరం చాలా వుంది. మా నందికొట్కూరు నియోజకవర్గంలోని మా గ్రామంలో ఒక పేదవానికి బాగా జబ్బు చేసింది. ఆ రోగగ్రస్థుని తీసుకొని వెళ్లి నందికొట్కూరులోని డాక్టర్‌కు చూపించితే అతనికి జబ్బు చాలా ముదిరిపోయినట్లుగా చెప్పాడు డాక్టర్. ఆ రోగగ్రస్థుని కర్నూల్ ఆసుపత్రికి తీసుకువెళ్లి చూపితే అక్కడ కూడా ట్రీట్‌మెంట్ లేదని, హైదరాబాదుకు తీసుకువెళ్లి చూపమని, అక్కడ యింకా నాణ్యమైన ఆసుపత్రులున్నాయని, మొత్తం మీద లక్షరూపాయలు ఖర్చవుతుందని చెప్పారు. రోగి బంధువులు ఏ రకంగా లక్ష రూపాయలు సంపాదించి రోగిని బ్రతికించుకోవాలా అని ఆలోచించితిరిగి గ్రామానికి వచ్చారు. గ్రామంలోని వారందరినీ అడిగి అప్పు చేసి రోగిని తీసుకొని వెళ్లి హైదరాబాదు లోని ఆసుపత్రిలో చేర్చితే , అక్క డ ఆపరేషన్ చేసి బ్రతికించారు. అదే విధంగా ఈ పవర్ సెక్టర్ కూడా రోగిష్టిగా తయారయింది. మనం ఈ సెక్టార్‌ను కూడా బ్రతికించుకోవలసిన అవసరం వుంది. రోగగ్రస్థమైన ఈ సెక్టార్‌ను బ్రతికించుకోవడానికి కృషి చేస్తున్నాము తప్ప , వీరు చేస్తున్న దుష్ప్రచారం మాత్రం వాస్తవం కాదు అధ్యక్షా. మాట్లాడితే ప్రపంచబ్యాంక్ అంటున్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రపంచబ్యాంకు ద్వారా వారు మాత్రం అరేంజ్‌మెంట్స్ చేసుకోలేదా? 1951 నుండి వారు చేసుకున్న అగ్రిమెంట్స్ మాట ఏమిటి? మన్‌మోహన్‌సింగ్ గారు 1994లో యురుగ్వే మల్టీ లేటరల్ ట్రేడ్ ప్యాక్ట్ సందర్భంగా , దేశాన్ని పూర్తిగా తాకట్టు పెట్టే విధంగా చేసినప్పుడు ఎందుకు అలా చేశారని అడుగుతే ఇదంతా గ్లోబలైజేషన్‌లో భాగం అని చెప్పారు. గ్లోబలైజేషన్ వల్ల చాలా చేసుకోవచ్చని అన్నారు. అందువల్ల కొన్ని నష్టాలు కూడా జరుగుతాయని అన్నప్పుడు వారేమన్నారంటే that the egg has to be broken if one has to eat omlet అని అన్నారు. ఆరోజు ఆరకంగా మాట్లాడిన కాంగ్రెస్ వారు ఈరోజు మరొక రకంగా అంటున్నారు. ఆనాడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనేకసార్లు హెచ్చరిక చేయడం జరిగింది. అయినప్పటికీ లెక్క చేయకుండా , ఆనాడు కాంగ్రెస్ వారు అనేక రకాల షరతులకు లోబడి ప్రపంచబ్యాంకు వారితో ఒప్పందాలు చేసుకోవడం అనేక సార్లు జరిగిందనే విషయం ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. ఆ ఒప్పందాలకు లోబడి వీరు ఎన్నిసార్లు రూపాయి విలువను తగ్గించలేదు? ఎన్నిసార్లు వారి ఒత్తిడికి లోబడి యింటర్‌నేషనల్ మార్కెట్‌లో రూపాయి విలువను తగ్గించలేదు? వారి కండిషన్స్‌లో కొన్ని నేను చెబుతాను. '' ప్రభుత్వం వివిధ రంగాల్లో యిచ్చే సబ్సిడీలను తగ్గించాలి. అన్ని రకాల ప్రభుత్వ కంట్రోల్స్ తొలగించాలి. సాంఘిక సంక్షేమ పథకాలపై పెట్టే ఖర్చు తగ్గించాలి. అన్ని రంగాలలోని కార్మికుల సంఖ్యను తగ్గించాలి. ఫ్రీ ట్రేడ్‌కు అడ్డంకులు వుండకూడదు. కోటా పద్ధతి తగ్గించాలి. ముడిసరకుల ఎగుమతిని ప్రోత్సహించాలి. విదేశీ రుణాలపై వడ్డీ వాయిదా వేయాలి. ప్రైవేటీకరణ ద్వారాలు తెరవాలి. విదేశీ పెట్టుబడులకు స్వాగతం పలకాలి. జనాభా పెరుగుదలను అరికట్టాలి. వాస్తవ వేతనాలలో కోతపెట్టాలి. షేర్ మార్కెట్‌ను ప్రోత్సహించాలి. వ్యవసాయ రంగంలో ప్రైవేటీకరణ చేయాలి. బ్యాంకింగ్ , భీమా , ద్రవ్యసంస్థలను విదేశీ కంపెనీలకు అప్పచెప్పాలి. ఈ రకంగా ఎన్నో కండిషన్స్‌తో 1951 నుండి చేస్తూ వచ్చారు. మల్టీ నేషనల్స్‌కు ఈ దేశాన్ని అప్పచెప్పింది ఎవరు అని ప్రశ్నిస్తున్నాను. ఈనాడు ఇండస్ట్రీస్ అన్నీ మూతపడిపోతున్నాయి. జీడిమెట్లకు వెళ్లినా, బాలానగర్‌కు

వెళ్లినా మూతపడ్డ గేట్స్ దర్శనం యిస్తున్నాయి. గేట్స్ తెరవడానికి కూడా వీలు కాకుండా చుట్టూ పిచ్చిమొక్కలు పెరుగుతున్నాయి. ఈ ఇండస్ట్రీపస్ మూతపడడానికి కారణం ఏమిటి అని అడుగుతున్నాను. ఇక్కడ ఒక ఎగ్జాంపుపల్ యిస్తాను. మల్టీ నేషనల్స్ వలన ఈనాడు అన్‌ఎంప్లాయ్‌మెంట్ సమస్య ఎక్కువ అవుతోంది. దీన్ని మనం సాల్వ్ చేయలేని పరిస్థితికి వచ్చాము . ముఖ్యంగా ఇండస్ట్రీస్ మూతపడడానికి కారణం మల్టీ నేషనల్స్. వారిని ప్రోత్సహించింది కాంగ్రెస్ ప్రభుత్వం . బ్రెజిల్, చిలీ మొదలగు వెనుకబడిన దేశాల గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్షన్ కన్నా ఎక్కువగా సేల్స్ టర్నోవర్ చేస్తున్న మల్టీ నేషనల్స్ వున్నాయి .వాటికి దేశాన్ని అప్పచెప్పారు కాంగ్రెస్ వారు. ఈనాడు వారు చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి , మనమే అలా చేశామని చెప్పడం ఏమీ బాగా లేదు. ఆర్థికవ్యవస్థ, ఇంటర్‌నేషనల్ ట్రేడ్, మల్టీనేషనల్స్, కండిషనాలిటీస్, ఇవన్నీ అర్థంచేసుకునే వారు ఎవరూ వారు చెప్పేది నమ్మే పరిస్థితిలో లేరు. ఈ బడ్జెట్ చర్చ సందర్భంగా నేనొక విషయం చెప్పదలచుకున్నాను.

(బెల్ )

అధ్యక్షా, నాకు ఐదు నిముషాల టైము కావాలి. అధ్యక్షా, గ్రామ సభలను ఏర్పాటు చేస్తున్నాము. పరిపాలన చక్కగా వుంది. పేదరిక నిర్మూలన కోసం ఎన్నో స్కీములు చేస్తున్నాము. సోషల్ సెక్టార్‌లో, యితర సెక్టార్స్‌లో ఎంతో అభివృద్ధి సాధిస్తున్నాము. ముఖ్యంగా జియస్‌డిపి రు. 79,492 కోట్లు వుంది. ఇందులో ప్రైమరీ సెక్టార్, సెకండరీ సెక్టార్, సర్వీసెస్ సెక్టార్, మూడు వున్నాయి. ముఖ్యంగా అగ్రికల్చర్ సెక్టార్‌లో నెగెటివ్ గ్రోత్ రేట్ కనబడుతోంది. ఇది చాలా దారుణం . దీనికి సంబంధించి మనం మేలుకోవలసిన అవసరం వుంది. గతంలో కూడా బడ్జెట్ డిస్కషన్స్ సందర్భంగా నేను ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను. ఈనాడు జియస్‌డిపిలో అగ్రికల్చర్ కంట్రిబ్యూషన్ కేవలం 28 శాతం మాత్రమే వుంది .
మ.12.50

సెకండరీ సెక్టారులో 24.19 శాతం ఉంటే, పెరిఫెరల్‌గా 47.15 శాతం డొమెస్టిక్ ప్రోడక్ట్సుకు కంట్రిబ్యూట్ అవుతోంది. 1951లో అగ్రికల్చర్ సెక్టారుకు దాదాపు 70 శాతం మొత్తం జి.ఎస్.డి.పి.లో కంట్రిబ్యూట్ చేస్తే, ఈనాడు 28 శాతానికి తగ్గిపోయింది. నేను మనవి చేసేది, జనాభాలో అగ్రికల్చర్ సెక్టారు మీద బ్రతికే వారు 70 శాతం మంది అయితే, మిగతా సర్వీసు మరియు సెకండరీ సెక్టార్లలో 15, 15 శాతం అనగా 30 శాతం మంది ఉన్నారు. ఈ 30 శాతం డొమెస్టిక్ ప్రోడక్ట్సులో షేరు చూస్తే సెకండరీ సెక్టారుకు రూ.16,720 కోట్లు, సర్వీసు సెక్టారులో రూ.30,434 కోట్లు జి.ఎస్.డి.పి.లో ఉంది. మరి అగ్రికల్చర్ సెక్టారులో దారుణంగా ఉత్పత్తి పడిపోతోంది. పాపులేషన్ మొత్తం దాని మీదనే ఆధారపడి ఉంది. అయినా ప్రైమరీ సెక్టారు రేషియో చూస్తే 1, సెకండరీ సెక్టారు 3, సర్వీసు సెక్టారు 6 రేషియోలో ఉంది. ఫుడ్ గ్రేన్స్ ఎవయిలబిలిటీ గ్రామాలలో తగ్గిపోతోంది. అగ్రికల్చర్ మీద ఆధారపడి ఉన్న వారికి ఈనాడు ఉన్న పెర్‌క్యాపిటా ఇన్‌కం కేవలం రూ.4 వేలు మించి లేదు. అదే రకంగా ఈ పెర్‌క్యాపిటా ఇన్‌కం సర్వీసు సెక్టారులో దాదాపు రూ.30 వేలుంది. సెకండరీ సెక్టారులో ఉద్యోగం చేస్తున్నవారికి రూ.17 వేలుంది. రూ.4 వేలు మాత్రమే తలసరి ఆదాయం ఉన్న, ఆకలికి అలమటించే అగ్రికల్చర్ సెక్టారును నెగ్లెక్ట్ చేయడానికి వీలు లేదు. ఈ విషయంలో త్వరలో చర్య తీసుకోకపోతే లా అండ్ ఆర్డర్ మరియు మిగతా విషయాలపై ప్రభావం పడే పరిస్థితి వస్తుంది. సాంఘికంగా, ఆర్థికంగా దెబ్బ తిన్న అగ్రికల్చర్ సెక్టారులో బ్రతుకుతున్న 70 శాతం మంది తలసరి ఆదాయాన్ని పెంచకపోతే ఖచ్చితంగా వారికి సమాధానం చెప్పగలిగే పరిస్థితి ఉండదని గుర్తుంచుకోవాలి. ఏ రాజకీయాలు చేసినా ఒకటి మాత్రం జ్ఞాపకం ఉంచుకోవాలి. మహాత్మా గాంధీ గారు ఏం చెప్పారంటే "recall the face of the poorest and the weakest man whom you may feel and ask yourself the step that you contemplate is going to be of any use to him. Will he gain anything by it? Will it restore to him the control over his own life and destiny? In other words, will it lead to self-reliance for the hungry and spiritually starving millions, then you will find your doubts yourself in a melting way" దీనిని దృష్టిలో ఉంచుకుని మనం ముందుకు పోవలసి ఉంటుంది. దానిలో భాగంగానే పవరు సెక్టారును బాగు చేయడం, వ్యవసాయదారులను దృష్టిలో ఉంచుకోవడం . ఎక్కడ అన్యాయం జరిగినా, ఉదాహరణకు మా ప్రాంతంలో కరువు

వచ్చింది, ఒక్కొక్క రైతును గ్రామ సభలో పేరెట్టి పిలిచి, '' రాముడూ, రా, తీసుకోమ్మా ఈ చెక్కు'' అని, '' నాగన్నా, ఇదిగో నువు నష్టపోయింది, తీసుకో '' అని చెప్పి ఇచ్చింది ఈ ప్రభుత్వమే. వాటర్‌షెడ్ గాని, వాటర్ యూజర్సు అసోసియేషన్ గాని ఏది చేసినా చారిత్రాత్మకంగా నిలబడే విధంగా ముందుకు పోతున్నాం. అధ్యక్షా, మీ ద్వారా తెలియజేసేది, పవర్ సెక్టారులో ఖచ్చితంగా రిఫారమ్సు తేవాల్సిందే. రోగ గ్రస్థ అయిన, దింపుడు కళ్లం దగ్గరున్న పవరు సెక్టారును, ఎన్ని త్యాగాలు చేసి అయినా సరే రక్షించుకోవాల్సిందే. ఈ రాష్ట్రాన్ని అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దాల్సిందే. అయితే పేద వారిని దృష్టిలో ఉంచుకుని, అగ్రికల్చర్ సెక్టారులో బ్రతుకుతున్న 70 శాతం జనాభాను దృష్టిలో ఉంచుకుని, కొన్ని మార్పులు తీసుకురావలసిన అవసరం ఉందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

CHAIRMAN: I am to announce to the House that the Minister for Finance & Legislative Affairs will reply to the general discussion on the Budget 2000-2001 at 4.30 p.m., today, i.e. Wednesday, the 23rd August, 2000, so as to enable the Members to participate in the discussion.

మ.1.10

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, రాష్ట్రంలో వర్షాలు ఎక్కువగా పడి, చాలా ప్రాంతాలలో వరదలు రావడం జరుగుతోంది. ఇవన్నీ మీద్వారా ప్రజలకు తెలియజేయాలనే దృష్టితో ఈ స్టేట్మెంట్ చేస్తున్నాను.

[Hon'ble Speaker in the Chair]

మ.1.10

## ముఖ్యమంత్రి స్టేట్‌మెంటు
## భారీ వర్షాలు, వరదల వల్ల రాష్ట్రంలో సంభవించిన నష్టాల గురించి

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, రాష్ట్రంలో వర్షాలు ఎక్కువగా పడి, చాలా ప్రాంతాలలో వరదలు రావడం జరుగుతోంది. ఇవన్నీ మీద్వారా ప్రజలకు తెలియజేయాలనే దృష్టితో ఈ స్టేట్‌మెంట్ చేస్తున్నాను.

నిన్న, ఈరోజు అంటే 22, 23 తేదీలలో వర్షాలు ఎక్కువగా పడ్డాయి. కర్నూలు, నంద్యాలల్లో 16 సెంటీమీటర్లు నిన్న ఒక్క రోజే పడింది. మొన్న ఒక్క రోజే 10 సెంటీమీటర్లు పడింది. అవనిగడ్డలో 16 సెంటీమీటర్లు పడింది. మచిలీపట్నంలో 15 సెంటీమీటర్లు, అదే విధంగా కైకలూరులో 7 సెం .మీ., ఒంగోలులో 15 సెం .మీ. జిల్లా అంతా యావరేజ్‌గా పడింది. గుంటూరు జిల్లా బాపట్లలో 13 సెం .మీ., రేపల్లెలో 11 సెం .మీ.,రంగారెడ్డి జిల్లా వికారాబాదు, దిండిగల్లుల్లో 13 సెం .మీ . పడింది . వికారాబాదులో మొన్న 27 మి .మీ. పడింది. నెల్లూరులో 12 సెం .మీ., కడపలో 10, జమ్మలమడుగులో 9, వెస్ట్‌గొడావరి జిల్లా తాడేపల్లిగూడెంలో 7, తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురంలో 8, హైదరాబాదులో 7 సెంటీ మీటర్ల చొప్పున రాష్ట్రమంతటా హెవీ రెయిన్స్ పడ్డాయి. ఆ రకంగా ఆలోచిస్తే కృష్ణా జిల్లాలో మొత్తం 6 రోజులలో 24 సెంటీమీటర్లు పడింది. ఈ రోజు మచిలీపట్నంలో చాలా ఎక్కువగా నీరు వుండడం జరిగింది. క్రాప్స్ కూడా దెబ్బతినే పరిస్థితి వచ్చింది. కృష్ణా జిల్లాలో ఎక్కువ వర్షాల వల్ల చాలా రోడ్లు కట్ అయిపోయాయి. కృష్ణా జిల్లాలోనే కాదు, చాలా జిల్లాలలో రోడ్లు కట్ అయ్యాయి.

అదేవిధంగా భట్టిప్రోలు దగ్గర ఒక రోజులో 24 సెంటీమీటర్ల వర్షం పడడం, గుంటూరు జిల్లా అంతా హెవీ రెయిన్స్ పడడం, ఎన్.హెచ్.5 మొత్తం బ్లాక్ అవడం, అనేక ప్రాంతాలలో బ్రీచెస్ కూడా అవడం జరిగింది. అంతే కాకుండా ప్రకాశం జిల్లాలో అయితే 5 రోజులలోనే 23 సెంటీ మీటర్ల వర్షం పడడం, నిన్న ఒకే రోజున 10 సెంటీ మీటర్ల వర్షం పడడం, తాండూరులోనూ, సింగరాయకొండ వద్ద 20 సెంటీమీటర్ల వర్షం పడడం, జిల్లా అంతా యావరేజ్‌న 10 సెంటీమీటర్ల వర్షం నిన్న ఒకే రోజున పడడం జరిగింది. కర్నూలు జిల్లాలో అయితే, అక్కడ పడిన వర్షాలకు చాలావరకు, కర్నూలు టౌన్‌కు బయట ప్రపంచంతో కమ్యూనికేషన్ కట్ అయింది. ఆ రకంగా హెవీ రెయిన్స్ పడుతున్నాయి. 4 అడుగుల మేరకు నీరు రోడ్డు మీద ఫ్లో అవుతోంది. నంద్యాలలో 376 మి .మి., కోయిలకుంట్లలో 157 మి.మి., మహానందిలో 191 మి.మి. -- ఈ విధంగా జిల్లా అంతా హెవీ రెయిన్స్ పడ్డాయి. అదేవిధంగా గుంటూరు జిల్లాలో చూస్తే, చిలకలూరిపేటలో నలుగురు, రెంట చింతలలో ఒకరు, ఇంకొక ఇద్దరు ఇతర ప్రదేశాలలోను, మొత్తం 7 మంది జిల్లాలో చనిపోవడం జరిగింది.

మ.1.20

ప్రకాశం జిల్లాలో ముగ్గురు చనిపోయారు. తాళ్లూరు మండలంలో గోడ కూలిపోయి ముగ్గురు చనిపోయారు. ఈనాడు కర్నూలులో ఒకరు చనిపోయారు. నల్గొండలో ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగాయన చనిపోయారు. మొత్తం చూసినట్లయితే

ఇప్పటికి 14 మంది చనిపోయారు. నంద్యాల, కర్నూలు మధ్యలో లారీ వస్తూ ఉంటే ఈ వాటర్‌కి లారీ టర్న్ కావడం ముగ్గురు కొట్టుకుపోవడం జరిగింది. వారి ఆచూకీ తెలియడం లేదు. నల్గొండలో రోడ్లు చాలా చోట్ల బ్రీచెస్ అయినాయి. కర్నూలు, గుంటూరు, ప్రకాశం, కృష్ణా, నెల్లూరు, నల్గొండలో హెవీ రైన్స్. 150 మి.మీ నుండి 350 మి.మీ అంటే 15 సెం .మీ నుండి 35 సెం.మీ వర్షపాతం పడింది. ఇప్పటికే 5,000 మందిని గుంటూరు, కర్నూలు, ప్రకాశం జిల్లాలో రెస్క్యూ ఆపరేషన్ క్రింద సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగింది. అవసరమయిన చోట్ల క్యాంప్స్ పెట్టడం జరిగింది. కర్నూలు జిల్లాలో త్యాగలపల్లి మండలంలో చిన్నబొడనం గ్రామంలో ఆర్.టి.సి బస్సు వాగులో చిక్కుకుపోవడం, బస్సులోని వారంతా బస్సు పైన ఉండడం జరిగింది. గుంటూరు జిల్లాలో కారంపూడి మండలంలో ఒక లాడ్జ్ కొలాప్స్ అయ్యింది. ఆ సమాచారం ఇంకా అందవలసి ఉంది. దాచేపల్లిలో ఒక పోలీస్ స్టేషన్ పూర్తిగా నీటిమయం అయ్యింది. అక్కడి నుండి వారందరిని ఏ విధంగా రక్షించుకోవాలో అదికూడా చూస్తున్నారు.

1-6-2000 నుండి 16-8-2000 వరకు సౌత్‌వెస్ట్ మాన్‌సూన్ వల్ల 398.2 మి.మీ వర్షం రావలసిఉండగా, 464.7 మి.మీ వర్షం వచ్చింది. అంటే రాష్ట్రం మొత్తం యావరేజ్‌గా 17 శాతం వర్షం ఎక్కువగా వచ్చింది. ఇటీవల చూసినట్లయితే ప్రకాశంలో మామూలు వర్షపాతంకన్నా 70శాతం ఎక్కువగా, కర్నూలులో 58 శాతం ఎక్కువగా, గుంటూరులో 50 శాతం ఎక్కువగా ఈ 16వ తేదీకి వర్షపాతం నమోదు అయ్యింది. ఈ మూడు జిల్లాల్లో ఈ ఐదారు రోజులలో వర్షపాతం ఇంకా ఎక్కువగా నమోదు అయ్యింది. గుంటూరు జిల్లాలొ యావరేజ్‌గా 21వ తేదికి చూసినట్లయితే 31.5, ప్రకాశంలో 46.1, కర్నూలులో 29.00 సెం.మీ. నమోదు అయ్యింది. 22,23- అంటే నిన్న ఈ రోజు ఎక్కువ వర్షాలు పడుతున్నాయి.

నిన్న, ఈ రోజువరకు లో ప్రెషర్ ఫార్మ్ కావడం, అది డిప్రెషన్‌గా కన్‌వర్ట్ అయ్యింది. లొకేషన్ చూసినట్లయితే, 150 కి.మీ. ఈస్ట్ ఆఫ్ విశాఖపట్టణం, బే ఆఫ్ బెంగాల్‌లో ఫార్మ్ కావడం జరిగింది. దీని వల్ల రాబోయే 2 రోజులు అంటే 48 గంటలలో ఎక్కువ వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉంది. దీని వల్ల మాడరేట్ నుండి హెవీ రైన్ ఫాల్ వచ్చే 48 గంటలలో వచ్చే సూచనలు ఉన్నాయి. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి,ఖమ్మం, వరంగల్, నల్గొండ, మహబూబ్‌నగర్, రాయలసీమ మొత్తం ఎక్కువ వర్షాలు వచ్చే అవకాశం ఉంది. 7 సెం.మీ.కన్నా అదనంగా కృష్ణా, గుంటూరు,నెల్లూరు, ప్రకాశం, కడప, కర్నూలు, నల్గొండ, ఖమ్మంలలో వర్షపాతం వచ్చే అవకాశం ఉందని ఫోర్‌క్యాస్ట్ చేస్తున్నారు. ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్స్‌ని రిక్వెస్ట్ చేసి అవసరమయిన చోట్లకు పంపించాము. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్ ఫరూక్‌గారు ఇప్పుడే బయలుదేరి నంద్యాలకు వెళ్లారు. రీహ్యాబిలిటేషన్‌ని నేను చూస్తున్నాను. నేను వెళ్లవలసి ఉంది. కానీ సాయంత్రం మాల్‌దివ్స్ ప్రెసిడెంట్‌గారికి సెండాఫ్ ఇవ్వాలి, కాబట్టి రెవెన్యూ మినిస్టర్‌గారిని ఇప్పుడు వెళ్లమంటున్నాము. రెండు గంటలకు వారు వెళుతున్నారు. మూడు జిల్లాలను వారు తిరిగి ఏ విధంగా ఆపరేషన్స్ జరుగుతున్నాయో పరిశీలిస్తారు.

ఇక్కడ, జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ పెట్టారు. వాటి ద్వారా అవర్‌లీ ఇన్‌ఫర్‌మేషన్ తెప్పించుకొని ఏ విధంగా చేయాలో చూసుకొని ముందుకు పోగలము. ఈనాడు మన రాష్ట్రంలో వర్షాలుఎక్కువగా పడ్డాయి. శ్రీశైలం, నాగార్జునసాగర్ క్యాచ్‌మెంట్ ఏరియాలో వర్షాలు లేవు. ఇది ఆందోళనకరమయిన విషయం. శ్రీశైలం మొత్తం రిజర్వాయరుకి 165 టి.యం.సి. నీరు తక్కువగా ఉంది. నాగార్జునసాగర్‌లో 185 టి.యం.సి తక్కువగా ఉంది. ఈ రెండు రిజర్వాయరులో 350 టి.యం.సి ఇప్పటికే తక్కువగా ఉవదని తెలియచేస్తున్నాను. పోయిన సంవత్సరానికి, ఈ సంవత్సరానికి పోల్చి చూసినట్లయితే, 260 టి.యం.సి ఈ రిజర్వాయరులో తక్కువగా ఉంది. మిగిలిన రిజర్వాయర్లు చూసినట్లయితే, సింగూరులో 29 టి.యం.సికిగాను 22 టి.యం.సి ఉంది. పోయిన సంవత్సరంకన్నా 2టి.యం.సి ఎక్కువగా ఉంది. నిజాంసాగర్‌లో 6 టి.యం.సి ఎక్కువగా ఉంది. తుంగభద్రలో పూర్తిగా ఉంది. జూరాల వాటర్ క్యాచ్‌మెంట్ కృష్ణాలో వస్తుంది కాబట్టి సరిపోతుంది. సోమశిల పోయిన సంవత్సరం కన్నా ఈ సంవత్సరం 20 టి.యం.సి అదనంగా ఉంది. కండలేరు, సోమశిల ఇంటిగ్రేటెడ్ కాబట్టి 2 టి.యం.సి తక్కువగా ఉంది. ఈ

విధంగా శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో ఇప్పటికీ కొంత నీరు తక్కువగా ఉంది. మొత్తంగా చూసినట్లయితే, వర్షాలు పడ్డాయి. నిన్నటివరకూ కరువు పనులు విపరీతంగా చేపట్టాము. రు. 385 కోట్లు ఖర్చు పెట్టి కరువు పనులు చేశాము. ఈనాడు పంటలు నష్టపోతున్నాము. చెఱువులు చాలా చోట్ల తెగిపోయాయి. నంద్యాలలో రెండు చెఱువులు తెగిపోయాయి.

గంట గంటకి సమాచారం ప్రతీ రోజూ హౌస్‌లో స్టేట్‌మెంట్ ఇవ్వమంటున్నాను. సదరు యం.ఎల్.ఏలు ఆ సమాచారాన్ని ఇస్తారు. అక్కడ జరిగింది ఫోన్‌లో తెప్పించుకుంటూఉంటే రిలీఫ్‌పైన కాన్‌సంట్రేట్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా మొత్తం రాష్ట్రంలో ఉండే ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశాము. ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెప్పించుకుంటున్నాము. చీఫ్ సెక్రటరిగారిని ఇబ్బందిపెట్టి టైమ్ టు టైమ్ మానిటరి చేయడం జరుగుతోంది. వచ్చిన సమాచారాన్ని వారు మనకు పాసాన్ చేస్తారు.

ఈ విధంగా సమాచారాన్ని అందరి ముందు పెట్టి ఎక్కడెక్కడ రిలీఫ్ క్యాంప్స్ అవసరమో అక్కడ వాటిని ఓపెన్ చేయమంటున్నాము. లోతట్టు ప్రాంతంలో ఉండే కుటుంబాలను షిఫ్ట్ చేయమన్నాము. ఎయిర్‌ఫోర్స్‌ని రిక్వెస్ట్ చేసి కర్నూలు, రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలలో ఎక్కడ అవసరమో అక్కడ వారి సహాయం కోసం హెలికాప్టర్స్‌ని ఆపరేట్ చేయమన్నాము. రెవెన్యూ, పోలీసువారిని అప్రమత్తం చేశాము. ఇరిగేషన్ విభాగాన్ని అప్రమత్తం చేశాము. చెఱువులు తెగిపోకుండా ఎక్కడికక్కడ సదరు డిపార్ట్‌మెంట్‌ని యాక్టివేట్ చేశాము. హెల్త్ డిపార్ట్‌మెంట్‌ని యాక్టివేట్ చేసి ఎక్కడా రోగాలు ప్రబలకుండా ముందుగా ఏమి చర్యలు తీసుకోవాలో తీసుకున్నాము. ట్రాఫిక్ రెస్ట్రిక్షన్స్ చూస్తున్నాము. నేషనల్ హైవేస్ కట్ అవుతున్నాయి.

నంద్యాలకి బయటి నుండి మార్గం లేకుండా రోడ్లు కట్ అయినాయి. త్రాగునీటికి సంబంధించి కొన్ని చోట్ల ఇబ్బందులు ఉన్నాయి. వాటన్నింటికి చర్యలు తీసుకోవాలని చెబుతున్నాము. ఎటువంటి చర్యలు చేపట్టామో అందరికి చెప్పవలసిన అవసరం ఉంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించి అందరికి అందచేస్తానని తెలియచేస్తున్నాను.

MADAM SPEAKER: The House is adjourned to meet again at 4.30 p.m. in the evening today.

(Then the House adjourned at 1.28 p.m. to meet again at 4.30 p.m. today.)

-------

(The House reassembled at 4.30 P.M with Dr.M.V.Krishna Rao in the Chair.)

CHAIRMAN: Now, General Discussion on Budget. Sri Appala Suryanarayana will speak.

## 2000 - 2001 సం వత్సరానికి వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెటు)

## సాధారణ చర్చ (కొనసాగింపు)

**శ్రీ జి. అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం):-** అధ్యక్షా, నేటి ఉదయం సెషన్‌లోనే బడ్జెటుపై ఆర్థిక శాఖ మంత్రి సమాధానము చెప్పాల్సి ఉండేది. అయితే, శాసనసభ్యులు అనేక మంది బడ్జెటుపై జరుగుతున్న చర్చలో పాల్గొంటామనీ, తమకీ అవకాశం ఇవ్వమని కోరిన పిమ్మట ఈ సాయంత్రం చర్చని ప్రారంభించడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈ సందర్భములో, రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోకుండా, రాష్ట్రములో ఉన్న ఆర్థిక పరిస్థితులేమిటో,ఆర్థిక వనరులను ఏ విధంగా సమకూర్చుకోవాలో, సమకూర్చుకొన్న వనరులను రాష్ట్రాభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఏవిధమైన ఖర్చులు చేయాలన్న విధానంలో పూర్తి స్థాయిలో అధ్యయనం చేసిన ఆర్థికశాఖామంత్రి ప్రవేశపెట్టిన బడ్జెటుని బలపరుస్తున్నాను. గతంలో, అనేక సందర్భాలలో బడ్జటు ప్రవేశ పెట్టి, శాసనసభ ఆమోదం పొందినా, శాఖాపరంగా బడ్జెటులో కేటాయింపులు చేసినా, ఆ కేటాయింపులు, ప్రభుత్వ పరంగా ఆయా శాఖలలో ఖర్చు చేసే విధానానికి ఏమాత్రం పొంతన లేకపోయేది. ఇది సరైన పద్ధతి కాదని ఇదే శాసనసభలో అనేక సందర్భాలలో చర్చించడం కూడా జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ విధానం కొనసాగరాదని, అదే సందర్భంలో కేటాయింపులను శాఖలు ఖర్చు చేసే విధానంలో పొంతన ఉండాలన్న ఉద్దేశముతో ఒక వినూత్నమైన విధానంలో జీరో బేస్డ్ బడ్జెటు ప్రవేశపెట్టారు. ఆర్థిక శాఖ మంత్రితో క్యాబినెట్ సబ్ కమిటీని వేసి మంత్రుల అభిప్రాయాలను తెలుసుకొని ఈ బడ్జటుని పెట్టినా కొంతమంది **''జీరో బేస్డ్ బడ్జెట్ ఈజ్ ఈక్వల్ టు జీరో బడ్జెట్''** అని అనడం సమంజసమైంది కాదు. ఆర్థిక శాఖ మంత్రి కష్టపడి రూపొందించిన బడ్జెటిదని ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను. ప్రతి శాఖా ముందుగానే వనరులను సమీకరించుకొని, ఆ సమీకరించుకొన్న వనరులను క్రింది స్థాయి వరకు డిస్కస్ చేసుకొని, ఆయా శాఖలలో ఉన్న ముఖ్యాంశాలలోని అతి ముఖ్యాంశాలను పరిశీలించి, క్రమబద్ధంగా చేసుకొని, ఈనాడు ఖర్చుచేయడమన్నది చాలా సంతోషదాయకమైన విషయమని తెలియజేస్తున్నాను. శాఖపరమైన అవసరాలను ముందుగానే తెలుసుకొని, బడ్జెటు కేటాయింపులు చేసుకోవడం వల్ల, బడ్జెటు కేటాయింపులకు, ఖర్చులకు పొంతన ఉంటుందని తెలియజేస్తున్నాను. ప్రతి కేటాయింపు పూర్తిస్థాయిలో ఖర్చు చేయడానికి అవకాశం ఉంటుంది. ఆయా శాఖలను నిర్వహించే వారికి ఏ ఏ కార్యక్రమాలు తీసుకోవాలో నిర్ణయించుకొని వాటిని చేపట్టే స్వేచ్ఛ వారికి ఉంటుందని తెలియజేస్తున్నాను. గతంలో బడ్జెటులో ఏ కార్యక్రమాన్నైనా పెట్టుకొన్నా , ఆర్థిక శాఖ అనుమతిస్తే తప్ప ఆ కార్యక్రమాన్ని తీసుకోలేని సందర్భాలు అనేకం ఉన్నాయి. నేడు ప్రవేశ పెట్టిన ఈ విధానం చాలా మంచిదని తెలియజేస్తున్నాను. శాఖపరమైన ఖర్చు చేసేప్పుడు ఎక్కడైనా అనవసరమైన ఖర్చులుంటే అవి లేకుండా చేసుకోడానికి ఈ బడ్జెటు పనికి వస్తుందని తెలియజేస్తున్నాను. అందుకోసం, రాష్ట్రములో ఉన్న మానవ వనరులను, ఆర్థిక వనరులను, పూర్తి స్థాయిలో ఈ ఆర్థికాభివృద్ధికి ఉపయోగించుకోగల్గుతామనే విషయంలో అనేక రకలైన చర్యలు తీసుకోడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. నేను మనవి చేసేదేమంటే, మళ్లీ పూర్వ పద్ధతి లేకుండా ఏదైనా ఒక శాఖ ఒక కార్యక్రమాన్ని చేద్దామని ముందుకు వెళ్లినప్పుడు, ఆ శాఖ తన వనరుల ద్వారా తన కార్యక్రమాన్ని చేసుకోడానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాల్సిన బాధ్యత మీపైన ఉంది. ఆ విషయంలో ఖచ్చితమైన పర్యవేక్షణను ఆర్థిక శాఖ మంత్రి చేయాల్సి ఉంటుందని మనవి చేస్తున్నాను.

మనది అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం. అభివృద్ధి చెందుతున్న దేశంలో ఒక భాగం. అటువంటి పరిస్థితుల్లో, రాష్ట్రస్థాయిలోగానీ, జాతీయ స్థాయిలో కానీ, ఇంటర్నేషనల్ స్థాయిలో గానీ వనరుల్ని సమీకరించుకొనే బాధ్యత ప్రభుత్వం పై ఉందని మనవి చేస్తున్నాను. గతంలో ఈ శాసనసభలో ఉన్న అనేక మంది సభ్యులు చైనా, మలేషియా, సింగపూర్ వంటి దేశాలను సందర్శించి అక్కడి విధానాలను అధ్యయనం చేశారు. చైనాలో కమ్యునిజం ఉంది. షాంగై పట్టణాన్ని చూసినప్పుడు పూర్తిస్థాయిలో ప్రయివేటు ఇన్‌వెస్ట్‌మెంట్‌ని వారు అట్రాక్ట్ చేశారు. వరల్డ్ బ్యాంకు నిధులను తీసుకొన్నారు. ఈ షాంగై పట్టణాన్ని అభివృద్ధి చేసేప్పుడు వారు ఒక బుక్‌ని పబ్లిష్ చేయడం జరిగింది. ఆ బుక్ ని నేను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం

వల్ల అక్కడ డొమెస్టిక్ ప్రొడక్ట్ అభివృద్ధి చేసుకోవడం జరిగింది. పర్‌క్యాపిటా ఇన్‌కం పెంచుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను. సింగపూర్, మలేషియా దేశాలు కూడా ప్రపంచ బ్యాంకు నిధులను తేసుకోవడం జరిగిందని గుర్తు చేస్తున్నాను. ఈ శాసన సభలో గతంలో చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక రోడ్లను అభివృద్ధి చేయడానికి ప్రపంచ బ్యాంకు నిధులను తీసుకొని వచ్చారు. అప్పుడు అందరూ ఆయన మంచి పని చేశాడనీ, మంచి రాజనీతిని చూపించారని పొగిడారు. ప్రయివేటైజేషన్‌ని శ్రీ రాజీవ్ గాంధీ గారు, శ్రీ పి.వి. నర్శింహారావు గారు, శ్రీ మన్మోహన్ సింగ్ గార్లు కూడా ఎంకరేజ్ చేశారు. నేడు మన శాసన సభ్యులు కొంత మంది నిరాహార దీక్ష చేస్తున్నారు. వారి శిబిరాల వద్ద కొన్ని బ్యానర్స్ కట్టబడి ఉన్నాయి. వాటిపై **'' ప్రపంచ బ్యాంకు జీతగాడు చంద్రబాబునాయుడు''** అని వ్రాయడం జరిగింది. అది ఎంతవరకు ముదావహం అని అడుగుతున్నాను. ఇది సరైన చర్య కాదని మనవి చేస్తున్నాను. ఈనాడు చంద్రబాబు నాయుడు వరల్డ్ బ్యాంకు జీతగాడైతే ఇదే ఐడియాలజీని ముందుకు తీసుకువెళ్లిన చెన్నారెడ్డి గారు, పి.వి నర్సింహారావు గారు తదితర అనేక నాయకులు అదే కోవకి చెందుతారా? అని అడుగుతున్నాను. ఈవిధంగా మాట్లాడడం సరైనది కాదని మనవి చేస్తున్నాను. ప్రపంచ బ్యాంకు నుండి రుణాలు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నందుకు చాలా మంది మెచ్చుకొన్నారు. మలేషియా, సింగపూర్ లలో ఋణాలు తెచ్చుకొని రోడ్లు వేసుకొన్నారు. వీరు ప్రజల నుండి రెమ్యునరేటీవ్‌గా ట్యాక్స్ వసూలు చేసుకొంటున్నారు. టోల్ గేట్స్ పెట్టుకొని వారు ఆర్థికాభివృద్ధిని చేసుకొంటున్నారు. ఈ విధంగానే మన ప్రభుత్వం కుడా తప్పక ఫాలో కావాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ఈనాడు బడ్జెటులో రూ. 328.93 కోట్లు డెఫిసిట్ అనీ, ప్రారంభ నిల్వలు రూ.281.8 కోట్లు ఉండడం వల్ల రూ.47 కోట్లు మాత్రమే డెఫీషియన్సీ వచ్చినట్లు ఆర్థిక శా మంత్రి గారు చెప్పడం జరిగింది. ఈనాడు 11వ ఆర్థిక సంఘం వచ్చింది. దీని వల్ల రూ.737 కోట్లు తక్కువ వస్తుందని అధ్యయనం చేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారు అనేక చర్యలు తీసుకొంటున్నారు. రెవిన్యూ లోటుని చూచినప్పుడు రూ.3840 కోట్లు ఉంది. తప్పక ఈ డెఫిసిట్ ఇంకా పెరుగుతుందన్న నా అభిప్రాయాన్ని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అయితే డెఫిసిట్ బడ్జెటు అనేది అభివృద్ధి నిరోధకం మాత్రం కాదని, అభివృద్ధికి ఒక ఇండికేటర్ అని చాలామంది ఎకానమిస్టులు చెపుతూ తెలియజేసిన విధానాలు ఉన్నాయని ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఈ డెఫిసిట్ బడ్జెటు తప్పనిసరి విధానమని మనవి చేస్తున్నాను.

సా.4.40

అయితే ఇక్కడ జాతీయ ప్రభుత్వంలో ఆ యొక్క కమిషను ఒక విధానం చెప్పింది. వనరుల సమీకరణలో పరిమితులు విధించడం అనే చర్యతీసుకుంటామన్నారు. ఈవనరుల సమీకరించే విషయంలో పరిమితులు విధించేప్పుడు, ఏవిధంగా వనరులను సమీకరించుకుంటామనే విషయమై , మన ఆర్థిక మంత్రిగారు అధ్యయనం చేయవలసిన అవసరం వుందని తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా ఈ డెఫిసిట్ వల్ల ద్రవ్యోల్బణం పెరుగుతుంది. అయినప్పటికీ నాకు సంతోషదాయకమైన విషయం ఏమిటంటే రాష్ట్ర ప్రజానీకానికి ఎటువంటి ఇన్‌ఫ్లేషను లేకుండా, ఈనాడు బియ్యం కోసం రూ.1002 కోట్లు ఇవ్వడం జరిగింది. అలాగే మార్కెట్ ఇన్‌టర్‌వెన్షన్‌కు కూడా మనం చర్యలు తీసుకున్నాము. అలాగే రైతు బజారులు పెట్టుకోవడం వల్ల , ఈనాడు వ్యవసాయం తాలూకు విప్లవం మూలంగా ఈ ఇన్‌ఫ్లేషన్‌ను జాతీయ స్థాయిలో 4.44 శాతం వుంటే, మన రాష్ట్రంలో 2.2 శాతం వుంది . అంటే మనం తీసుకున్న చర్యలవల్ల , మనకు ఈ ఇన్‌ఫ్లేషన్ తాకిడి ఏమాత్రం తాకలేదు. ఇది చాలా సంతోష దాయకం . అలాగే నాన్ ప్లాన్ బడ్జెటు, ప్లాన్ బడ్జెటు తాలూకు ఖర్చు అని వుంటాయి. నాన్ ప్లాన్ తాలూకు ఖర్చు తగ్గించేందుకు, ఆర్థిక శాఖామంత్రి గారు అనేక చర్యలు తీసుకున్నారు. ఇది చాలా మంచిదని తెలియజేస్తున్నాను. సాధారణంగా నాన్ ప్లాన్ అంటే కమిటెడ్ ఎక్స్‌పెన్‌డిచర్. కాబట్టి అభివృద్ధికోసం వనరులు వినియోగించడానికి అవకాశం వుండదు. అటువంటి పరిస్థితులలో ప్లాన్ బడ్జెటును మనం అధికంగా ఉపయోగించుకోవలసి వుంటుంది. అటువంటి సందర్భాలలో ఈనాడు మనం ఉద్యోగస్తుల జీతభత్యాలు పెంచినప్పటికీ, డి.ఏ ఇచ్చినప్పటికీ కూడా , ఈ బడ్జెటు పెరగలేదు. ఈ నాన్‌ప్లాన్ బడ్జెటు చూస్తే 19.1 శాతం నిలుపుదల చేయడం కనపడుతోంది ఇది చాలా సంతోషదాయకం . అదేవిధంగా మన ఆర్థిక

మంత్రిగారు మంచి స్ట్రాటజీ తీసుకున్నారు. ఆరోగ్యం, విద్య, వైద్యం, శాంతిభద్రతలూ అన్నీ మనకు కావాలి. అటువంటి పరిస్థితులలో తప్పకుండా టీచర్స్‌కు, డాక్టర్స్‌కు, పోలీసు డిపార్టుమెంటుకు కావలసినంత ఎంప్లాయ్‌మెంట్ ఇవ్వడం ఆనందదాయకమైన విషయమని తెలియజేస్తున్నాను. ఈ సందర్భంలో చాలా మంది క్రిటిసైజ్ చేస్తున్నారు. ఎంప్లాయ్‌మెంట్ ఆపర్చ్యూనిటీస్‌ను కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం తాలూకుదా అని నేను అడుగుతున్నాను? నిరుద్యోగ సమస్యను తీర్చడం కోసం ప్రభుత్వం , ఉద్యోగాలను పెంచవలసి వుందా అని కూడా నేను అడుగుతున్నాను. ఈ విధంగా చేయడం సాధారణంగా ఏ ప్రభుత్వానికీ సాధ్యంకాదని మనవి చేస్తున్నాను. అందువల్ల ఈ ఉపాధి అవకాశాలను కల్పించడం కోసం ఏ ప్రభుత్వం అయినాసరే ఒక కాటలిస్టుగా వ్యవహరించి , ప్రయివేటు నిధులను తెచ్చుకోవడం, అదేవిధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని అభివృద్ధి చేయడం, అలాగే చాలా వరకు కన్‌స్ట్రక్టివ్‌గా వెళ్లి , ఎంప్లాయ్‌మెంట్ జనరేషను చేయవలసిన గురుతర బాధ్యత ప్రభుత్వానికి వుంటుంది. అందువల్ల మన ఫైనాన్స్ మినిష్టరుగారు చేసిన విధానం చాలా సంతోష దాయకమని మనవి చేస్తున్నాను. అదేవిధంగా సి.ఎం.ఇ.పై గురించి, డాక్టర్స్ గురించి, వనసంరక్షణ సమితుల గురించి , వాటర్‌షెడ్స్ గురించి ఈనాడు విపరీతంగా ఖర్చుపెట్టి, గ్రామీణ ప్రాంతాలలో ఏ విధంగా ఎంప్లాయ్‌మెంట్ అవకాశాలు కల్గించాలన్న విషయంలో ఫైనాన్స్ మినిష్టరుగారు తీసుకున్న చర్యలు చాలా ముదావహమైనవని తెలియజేస్తున్నాను. అదేవిధంగా పబ్లిక్ అండర్‌టేకింగ్ అనేది ఒక నావల్ కాన్సెప్ట్. దానిని మనం ఇంట్రడ్యూస్ చేశాము. అయితే చాలా రాజకీయపార్టీలు, కార్మికులను అనవసరంగా రెచ్చగొట్టడం వల్లగానీ, బ్యూరోక్రాట్స్ వల్లగానీ, ఈనాడు ఈ పబ్లిక్ అండర్‌టేకింగ్స్ దెబ్బతిన్నాయి. ఇటీవల ఆర్.టి.సి వారు ఒక చక్కని కార్యక్రమాన్ని తీసుకుని, దానిని వెలికి తెచ్చి, పబ్లిక్ అండర్‌టేకింగ్స్‌కు రక్షణ కల్పించవలసిన అవసరం వుందని గ్రహించారు. అందుకుగాను , వారు కాన్వాస్ చేస్తామని ముందుకు రావడం ముదావహం . ఈనాడు ప్రభుత్వం కేవలం ఉపాధి అవకాశాలను కల్పించడానికే కాటలిస్ట్ అవాలి తప్ప, నిరుద్యోగ సమస్యను సాల్వ్‌చేయడానికి, ఎంప్లాయ్‌మెంటును జనరేట్‌చేయడానికి బాధ్యత వహించదని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ప్లాన్ విషయంలో చూసినట్లయితే, గతంలో రూ. 5,479.50 కోట్లు వుంటే, ఈనాడది రూ.8,228.12 కోట్లకు పెరిగింది అంటే సుమారు 51.6 శాతం పెరగడం ఆనందదాయకం . ఇందుమూలంగా అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి అవకాశం వుంటుందని తెలియజేస్తున్నాను. ఇందులోని అంశాలను చూసినట్లయితే, ఎలక్ట్రిసిటీకి అత్యధిక ప్రాధాన్యం యిచ్చారు. ఇరిగేషన్, వ్యవసాయం, ట్రాన్స్‌పోర్టులకు, సామాజిక రంగాలకోసం కేటాయించడం చాలా సంతోషదాయకంగా వుంది. ఏది ఏమైనప్పటికీ ఈనాడు పవర్‌ను మనం రక్షించవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను. ఎప్పుడైనా సరే ఒక రాష్ట్రం తాలూకు డొమెస్టిక్ ప్రాడక్ట్ పెంచుకోవాలనుకున్నప్పుడు, ప్రైమరీ ఇన్‌కమ్ అనీ, సెకండరీ ఇన్‌కమ్ అనీ వుంటుంది. అలాగే సర్వీసు రంగానికి సంబంధించిన ఆదాయాలు వుంటాయి. అటువంటి సందర్భాలలో ఏరంగాన్ని అభివృద్ధి చేయాలన్నా ఎలక్ట్రిసిటీ కావాలి. కాబట్టి సుమారు 2,606 కోట్ల రూపాయలు దీనికి ఎలాట్ చేయడం సముచితంగా వుందని తెలియజేస్తున్నాను. ఈనాడు మనం దీనికి సబ్సిడీ కూడా యిస్తున్నాము. అలాగే డెట్ సర్వీసెస్ కోసం రూ. 738 కోట్లు యిస్తున్నాము. కరెంటులో రూ. 2,364 కోట్లు ప్రభుత్వం సబ్సిడీగా యిస్తున్నది. అటువంటి పరిస్థితులలో మనం కేటాయించిన కేటాయింపులు ఇంకా పెంచుకోవలసి వుందన్న భావన నాకు కలుగుతోందని తెలియజేస్తున్నాను. ఈనాడు వాస్తవాలు యిలా వుంటే ఎలక్ట్రిసిటీ గురించి డిస్కషను చేస్తున్నారు. ప్రజలను పెడత్రోవ పట్టించాలన్న ప్రయత్నం చేయడం మనకు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నదని తమ ద్వారా మనవి చేస్తున్నాను. అదేవిధంగా ఎలక్ట్రిసిటీ విషయమై మన శాసనసభ్యులు ప్రవర్తించిన విధానం చూస్తే, నాకు అనిపించేదేమంటే, గతంలో మన రామకృష్ణుడుగారు ఇక్కడ సభాపతిగా వున్నప్పుడు, మా అందరితో కలిసి ఎథిక్స్ కమిటీని ఒకదానిని వేశారు. అది శాసన సభలో రిపోర్టు కూడా సమర్పించింది. నాటి ఎథిక్స్ కమిటిలో ఛైర్మన్‌గారు నేడు రాజకీయాలను వదలి పెట్టి ఆయన సన్‌కి యిచ్చారు. ఇప్పుడు ఆ కమిటీ సభ్యులలో నేను ఒక్కడినే మిగిలి వున్నాను. ఈనాడీ శాసన సభను చూస్తే, ఈ జరుగుతున్న విధానాన్ని చూసినట్లయితే, ఎథిక్స్ కమిటీ విధానం ఏవిధంగా అమలు చేయబడుతుందో అర్థం కావడంలేదు. దీనిని గూర్చి అధ్యయనం చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. ఆనాడు

మేము వైజాగ్ వెళ్లినప్పుడు, నేటి శాసనసభ సభ్యురాలు శ్రీమతి పి. వరలక్ష్మిగారు, నాడు యూనివర్శిటీ నుంచి కమిటీకి వచ్చారు. ఆనాడామె 'The perception of the people about the Assembly' ఈ శాసన సభ సభ్యులమీద చాలా తక్కువగా వుందనీ, అలాటప్పుడు ఏవిధమైన చర్యలు తీసుకోగలుగుతారని అడిగారు. మరి ఈనాడు ఆమె కూడా ఈ శాసనసభలో సభ్యులుగా వున్నారు. ఏవిధమైన పర్సెప్షన్ ఉందో అర్థం చేసుకోవలసివుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

ఇక వ్యవసాయానికి సంబంధించి అనేక చర్యలు తీసుకోవడం చాలా సంతోషదాయకం . ఇరిగేషన్ విషయంలో అనేక చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ల్యాండ్ అక్విజేషన్ రేట్లు నేడు చాలా పెరిగిపోయాయి.

ఈనాడు గోదావరీ జలాలను 775 టి.ఎం.సి.ని మనం పొందవలసి వుంది. అందుకుగాను పోలవరం ప్రాజెక్టును మనం బాగు చేసుకోవలసి వుంది. అలాగే కృష్ణా జలాలను మనం ఉపయోగించుకోవాలి. మన జిల్లాలోని వంశధార నీటిని కూడా ఉపయోగించుకోవాలి. అటువంటి పరిస్థితిలో ఇరిగేషన్ విషయంలో ఖచ్చితమైన చర్యలు తీసుకొని, అవసరం అయితే బాండ్లు తీసుకోవలసి వుంది. ఈ ప్రభుత్వం అప్పులు తెస్తున్నదనే ప్రజల మాటలకు బాధపడకుండా వుండాలి. ఎందుకంటే నేటి ప్రపంచ ఫెనామినాయే యిదని తెలుసుకోవాలని కూడా తెలియజేస్తున్నాను. ఎక్కడ ఎవరు ఏవిధంగా అనుకున్నప్పటికీ, నేటి పరిస్థితులలో ఏ దేశమైనా ఫైనాన్స్ మొబిలైజ్ చేయాలంటే, అందరి సహాయసహకారాలు తీసుకుని తీరవలసిందే, కనుక ఎవరు ఎన్ని విధాలుగా డిస్కషన్స్ చేసినా బాధపడవలసిన అవసరం లేదనీ మనవి చేస్తున్నాను. అదేవిధంగా ఇంకా చాలా కార్యక్రమాల కోసం డబ్బు ఖర్చు చేయాలన్న విధంగా ఈనాడు చాలా మంచి కాన్సెప్ట్ తీసుకున్నారు. ఇవన్నీ ఎకనమిక్ కాన్సెప్ట్స్ అని నేను ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. అమర్త్యసేన్ ఎకనమిస్టుగా నోబుల్ బహుమతి గ్రహీత. ఆయన కూడా విద్య, వైద్యం, ఆరోగ్యాలను ప్రజలలో పెంపొందించడం మూలంగా ఖచ్చితంగా హ్యూమన్ రీసోర్సెస్ మొబిలైజ్ అవుతాయనీ, అందువల్ల సమాజం అభివృద్ధి చెందడం జరుగుతుందని చెప్పడం జరిగిందని ఈ సందర్భంగా తమకు తెలియజేస్తున్నాను. ఈవిధంగా జరగడం పర్‌కాపిటా ఇన్‌కమ్ పెరిగిందన్న దానికి నిదర్శనమని కూడా ఆయన చెప్పారు. పంజాబ్ రాష్ట్రాన్ని చూసినట్లయితే, భౌతికంగా అది అభివృద్ధి చెందనప్పటికీ, తలసరి ఆదాయంలో ఈ అభివృద్ధిని సాధించిందంటే , అందుకు కారణం అక్కడ వున్న హ్యూమన్ రీసోర్సేసనని మనవి చేస్తున్నాను. మీరు నాకు అవకాశం యిచ్చినందుకు, ఈ అవకాశాన్ని దుర్వినియోగపరచకుండా, నేను కూడా ఎథిక్స్ కమిటీలో సభ్యుడను కనుక మీరు చెప్పిన వెంటనే, మీమాటకు విలువ యిచ్చి, ముగిస్తూ నాకీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.
సా.4.50

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, సాధారణంగా ప్రతిపక్షపార్టీలు బడ్జెటు గురించి మాట్లాడుతూ ఇది అభివృద్ధి నిరోధకం,తప్పులతడక, ప్రజాసంక్షేమానికి హానికరంగా వుంది, కాకిలెక్కలు అని చెబుతూవుంటారు. ఆనవాయితీ, సాంప్రదాయం అదే పద్ధతి. అధికార పక్ష సభ్యులు బడ్జెటు గురించి మాట్లాడేటప్పుడు ఇది చాలా చక్కగా వుంది, చాలా ఉత్తమంగా వుంది అని చెప్పడం పరిపాటే. కాని పార్టీలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా, నిష్పక్షపాతంగా, కొన్ని విషయాలు చక్కగా , సూటిగా స్పష్టంగా మీ ద్వారా సభకు మనవిచేస్తున్నాను. మంత్రి వర్గ ఉపసంఘం, వివిధ శాఖాధిపతులు, ఎంతో కష్టపడి సుదీర్ఘంగా కూలంకషంగా అన్నీ విషయాలు చక్కగా చర్చించి తయారు చేసిన ఈ బడ్జెటు అర్థవంతంగా సమంజసంగా ఉచితంగా ఉన్నదని చెప్పేదానికి నేను ఎంతో సంతోష పడుతున్నాను. పాతపడిన కాలం చెల్లిపోయిన విధానాలకు స్వస్తి చెప్పి విన్నూత్నమైన , విప్లవాత్మకమైన, చారిత్రాత్మకమైన పద్ధతిలో ప్రజలయొక్క మౌలిక సదుపాయాలను దృష్టిలో ఉంచుకొని వారి జీవన ప్రమాణాలు పెంచేదానికి తయారు చేయబడింది, ఇది ఈ బడ్జెటు ముఖ్య ఉద్దేశ్యం అని మీకు మనవిచేస్తున్నాను. అభివృద్ధికి, సంక్షేమానికి సమానంగా ప్రతిపత్తిని ఇచ్చి విద్యా, ఆరోగ్య రంగాలు, గృహ నిర్మాణం, నీటిపారుదల వంటి వాటికి నిధులు కేటాయించడం చాలా శుభపరిమాణం.ఈ బడ్జెటులో ప్రణాళికా వ్యయం 50 శాతం పెంచడం, ప్రణాళికేతర వ్యయం 8

శాతానికి తగ్గించడం ఈ ప్రభుత్వానికి ఉండే ముందు చూపు ని తెలియచేస్తుంది. ప్రణాళికా వ్యయంలో 31.67 శాతం విద్యకు ప్రణాళికేతర వ్యయంలో 64 శాతం అభివృద్దికి కేటాయించడం మాత్రం చాలా చక్కని అవకాశం . దురదృష్టవశాత్తు 11వ ఆర్థిక సంఘంలో చేసిన సిఫార్సులవల్ల మన రాష్ట్రానికి నష్టం రాబోతోంది. అసలే ప్రకృతి వైపరీత్యాలతో , కరువుకాటకాలతో, వరదలతో, సతమతమవుతున్న ప్రజానీకానికి ఈ నష్టం మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు వుంది . ముఖ్యమంత్రిగారు నిన్ననే ఢిల్లీ వెళ్లి వివిధ రాష్ట్రల ముఖ్యమంత్రులతో సమావేశమై ఈ కష్టాన్ని గట్టెక్కించే ప్రయత్నం చేసినందుకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. ఈ ప్రభుత్వానికి ఒక ఆలోచన వుంది. ఈ ప్రభుత్వం దాపరికంలేని స్వచ్ఛమైన, నీతివంతమైన, సమర్థవంతమైన పరిపాలన అందించాలని ఆంధ్రప్రదేశ్ను ఆంగ్ల అక్షర క్రమంలోనే కాకుండా అభివృద్ధి పదంలో కూడా అగ్రస్థానంలో నిలపాలని, పీడిత, తాడిత ప్రజానీకానికి బడుగు బలహీనవర్గాల చీకటి జీవితాల్లో వెలుగులు చిందాలని పేదరికాన్ని నిర్మూలించడం, పచ్చదనం, పరిశుభ్రతగల రాష్ట్రంగా తీర్చిదిద్దాలని, నిరక్షరాశ్యతను నిర్మూలించి సంపూర్ణ అక్షరాస్యతా రాష్ట్రంగా మార్చి తీరాలని అభివృద్ధికి ఆటంకంగా మారుతున్న అధిక జనాభా నియంత్రణను చేయాలని ఈ ప్రభుత్వ కృషి చేస్తున్నది. సమాజంలో సగ భాగానికి పైగా ఉన్న మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చాలని ఈ రాష్ట్రాన్ని ఆర్థికంగా , సామాజికంగా రాజకీయంగా సాంస్కృతిపరంగా , అత్యాధునిక సాంకేతిక రంగంలో కూడా ఏ రాష్ట్రానికి తీసిపోని రీతిలో ఒక ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో ఎన్నెన్నో అసాధారణమైన , అద్భుతమైన, అమోఘమైన కార్యక్రమాలు , విధానాలను చేపట్టడం ప్రతిఒక్కరి మన్నలను పొందిన విషయాన్ని సభా ముఖంగా తె లియచేస్తున్నాను. ఈ ప్రభుత్వం కంటే ముందున్న ప్రభుత్వాలను చూస్తే ఏ కులబలమో, ,దనబలమో, కండబలమో ఉండే వాళ్లే అధికారంలో కొనసాగేవారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కుల,మత, వర్గ, వర్ణ, విచక్షణ లేకుండా ఎస్.సి .,ఎస్.టి ., బి.సి, మహిళలు, మైనారిటీస్ ప్రతి ఒక్కరు ఎం పి టి సి ల నుంచి సాక్షాత్తు మంత్రి పదవి వరకు పొందారంటే ఈ చైతన్యాన్ని, స్ఫూర్తిని, ఈ అవగాహన ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని ఈ సభా ముఖంగా మీకు తెలియచేస్తున్నాను. ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాలు ప్రజల వద్దకు పాలన, శ్రమదానం, జన్మభూమి, వనసంరక్షణ సమితులు, వాటర్షెడ్ కమిటీలు, విద్యాకమిటీలు, రైతు బజారులు, నీటి సంఘాలు, సిఎంఇవై, డ్వాక్రా, పొదుపు సంఘాలు, ఎస్.సి., ఎస్.టి , బి.సి, మహిళలు, మైనారిటీస్ సంక్షేమం.

మన రాష్ట్రంలో దాదాపు 20 లక్షల మంది చేతి వృత్తుల వారు ఉన్నారు. గీత, చేనేత, మత్స్య, మేదర, వడ్డెర, వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, నాయిబ్రాహ్మణ, రజక వారికి పాతపడిన కాలం చెల్లిపోయిన వస్తువులు కాకుండా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్నిప్రవేశపెట్టి వాళ్లయొక్క జీవన ప్రమాణాన్ని పెంచే దానికి ఈ ప్రభుత్వం కృషి చేసిందని నేను సభాముఖంగా తెలియచేస్తున్నాను. సమాజంచేత నిర్లక్ష్యం చేయబడిన ఎన్నో అవమానాలకు గురి అవుతున్న ఎస్ .సి.లకు వరప్రసాదంగా ముందడుగు అనే కార్యక్రమాన్ని చేపట్టింది. ఆదే విధంగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న స్వాతంత్ర్యం వచ్చి 54 సంవత్సరాలు దాటినా కొండల్లోనో, గుట్టల్లోనో ఇప్పటికి నివశిస్తున్న గిరిజనులకు చైతన్య అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. దేవుడిచేత చిన్నచూపు చూడబడి దురదృష్టవశాత్తు వికలాంగులైన వారికి చేయూత అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. అర్ధాంతరంగా దుర్మరణం చెందిన కుటుంబాలను ఆదుకొనేందుకు ఆపద్బంధు అనే కార్య క్రమాన్ని అదే విధంగా మహిళాభ్యుదయం గురించి చెప్పవలసిన అవసరాన్ని ఒకసారి గుర్తు చేస్తే అనాదిగా వస్తున్నటువంటిది కార్యేషు దాసి, కరుణేషు మంత్రి, భోజ్యేషు మాత, శ యనేషు రంభ , క్షమయా ధరిత్రి అని పరిపరి విధాలుగా మహిళలను పొగుడుతున్నారు. అయితే ఏ నాయకుడు కాని పార్టీ కాని వారికి చేసింది ఏమి లేదు. ఈ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి సౌభాగ్యానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. ప్రభుత్వ సంస్థల్లో, ప్రభుత్వ రంగ సంస్థల్లో అదే విధంగా స్థానిక సంస్థల్లో 33.3 శాతం రిజర్వేషన్ పాటించడం . వ్యవసాయ భూముల పట్టాలు, ఇళ్ల పట్టాలు, చౌక ధరల డిపోలు ఇవి అన్నీ స్త్రీలకే కేటాయించడం జరిగింది. బాలికా సంరక్షణ పథకం, భాగ్యశ్రీ, కల్పతరువు, బాలికా సంరక్షణ యోజన, సుఖీభవా, దీపం వంటి పథకాలు ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆడది అయి పుట్టే కంటే అడవిలో మ్రానైపుట్టేది మేలు అని ఒక సామెత ఉండేది. ఈ ప్రభుత్వం ప్రజాయుత, ప్రజాహిత, సంక్షేమ కార్యక్రమాలు చూస్తావుంటే నాకు అనిపిస్తుంది మేము ఎందుకు ఆడవాళ్లగా పుట్టలేదు అనే అసూయ కలిగే రీతిలో

కార్యక్రమాలు చేపట్టింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం కని, విని, ఎరగని రీతిలో యావత్ భారత దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని కార్యక్రమాలను చేపట్టిందని మీకు తెలియచేస్తున్నాను. 3 లక్షల 40 వేల డ్వాక్రా గ్రూపులను 48 లక్షల 50 వేల మంది సభ్యులతో 650 కోట్ల రూపాయలతో ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మహిళల ఆర్థిక స్థితిని పెంచి మగవారికి ఏ రంగ ంలో తీసిపోమని రుజువు చేసింది ఈ ప్రభుత్వం . ఈ సువిశాల భారత దేశానికి ఒక మహిళ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు కూడా ఈ కార్యక్రమాలు చేయలేకపోయారు చెప్పి నేను గర్వపడుతున్నాను. ఇంటికి దీపం ఇల్లాలు, ఇల్లాలు తల్లిగా, చెల్లిగా, భార్యగా ఎన్నో సేవలు చేస్తున్న ఆమెకు దీపం వెలిగించేదానికి 50 కోట్ల రూపాయలతో 15 లక్షల గ్యాస్ కనక్షన్సు ఇవ్వడానికి నిర్ణయం తీసుకొన్నారు.

ఈ శతాబ్దంలోనే అత్యంత పవిత్రమైన కార్యక్రమంగా ఈ జన్మభూమి కార్యక్రమాన్ని పరిగణిస్తున్నాము. జన్మభూమి స్వర్గం కన్నా గొప్పది అని భావిస్తున్నాము.రామరావణ యుద్ధం జరిగింది, రావణాసురుడు చనిపోయాడు, విభీషణుడు రాముడి దగ్గరకు వచ్చి మీరు గెలిచారు ఈ రాజ్యాన్ని మీరు తీసుకోండి అని ఒక మాట చెబుతాడు. విభీషణా ఈ గడ్డ మీద నీవు పుట్టావు, ఈ నీరు నీవు త్రాగావు, ఈ గాలి పీలుస్తున్నావు వీళ్లయొక్క స్థితిగతుల పరిస్థితి నీకు బాగా తెలుసు. ఈ జన్మభూమి నీది నీవే పరిపాలించికో అని చెప్పాడు. ఆ రోజుల్లోనే జన్మభూమి కాన్సెప్టును ప్రవేశపెట్టారు. ఎక్కడో విదేశాల్లో పుట్టిన మనుషులను ఈ దేశానికి ప్రధానిగా అత్యున్నతమైన పదవిలోకి తీసుకొని వస్తామంటే శ్రీరాముడు చెప్పిన జన్మభూమి కాన్సెప్టును 80 కోట్ల ప్రజలు ఒకసారి ఆలోచించవలసిందిగా సభాముఖంగా తెలియచేస్తున్నాను.

ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, అంకితభావం ఉన్నదని చెప్పి రెండు సార్లు మమ్ములను గెలిపించారు. తప్పకుండా వీళ్ల కష్ట నష్టాల్లో మేము భాగం పంచుకోవాలనే చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం పనిచేస్తుంది. ఈ ప్రభుత్వం శ్రమదానం కార్యక్రమానికి ప్రతి ఒక్కరు కష్టపడండి, నేను నిద్రపోను, మీరు నిద్రపోవద్దు, అందరం కష్టపడి పనిచేద్దామని చెప్పి ఈ ముఖ్యమంత్రిగారు ప్రజా సంక్షేమమే పరమావధిగా అదే వృత్తిగా, అదే ఊపిరిగా, అదే జీవితంగా, అదే సర్వస్వంగా భావిస్తూ రోజుకు 18 గంటల పాటు కష్టపడి ఈ ఆంధ్ర ప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చాలనే ఆలోచనతో ఉన్న ముఖ్యమంత్రిగారికి ప్రతి ఒక్కరు సహకారం అందించాలని సభా ముఖంగా తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను. జై హింద్ .

సా.500

SRI ASADUDDIN OWAISI : Speaker Sir, let me first express my sincere thanks for giving me this opportunity.

Sir, as we know, the Hon'ble Finance Minister has presented the Zero Based Budget. Sir, this Zero Based Budget is a tip of an ice-berg and the invisible portion is much bigger than the visible portion.

Sir, tracing back to the history of Zero Based Budget , we can know that this kind of budget was first introduced in England in the year 1924. There, Mr. Hilton Young started the concept of Zero Based Budgetting. The same practice was adopted in the United States of America in the year 1962, in the Agricultural Department. There, again it was discontinued due to various reasons.

Sir, Mr. Peter Pias, who was known as the Father of the Zero Based Budgeting, was the Chief Executive Officer of a company, and was known as excess instrument. He wanted to earn more profits and wants to cut costs and losses. So, basically the Zero Based Budgeting is a management concept, but unfortunately, we are applying the same in the Government now. For example, even President Jimmy Carter during his tenure wanted that the Zero Based Budgetting be adopted in the Federal Budget. But the US Congress had opposed such a move and President Carter was stopped from presenting a Zero Based Budget.

Sir, so, one can categorically say that Zero Based Budgetting will have adverse affects. On a comparison with the State's finances, I can say that public at large are vexed with this Government. Madam, before the present Hon'ble Finance Minister, his predecessor was there. He presented over many Budgets and during his tenure so many tax increases have taken place. The power tariff has been increased four times and the bus-fares have been increased more than three times Surprisingly, still the State's finances have not improved. They have not improved even at the cost of lifting the prohibition. Sir, in fact , they have deteriorated under this Government. Sir, amidst all these problems, the Andhra Pradesh Government had taken World Bank Loan in the year 1998, under Economic Restructuring Programme.

Sir, with your permission, I would like to pose some questions to the Hon'ble Finance Minister, to which I will hope he will give relevent answers at the time of his reply .

Sir, according to the World Bank Document, the Government of Andhra Pradesh should prepare and submit to the World Bank before June, 2000 a Fiscal Reform Programme, satisfactory to the bank, by way of submitting a detailed additional action plan and the future measures to be implemented by the Government of Andhra Pradesh to achieve those objectives.

What I want to know from the Hon'ble Minister is, did the Government submit any such document to the World Bank. Could he please take this House into confidence and place before it those documents, because I personally think that those documents are not a threat to national security. So far two reviews have taken place in the year 1998/99. Kindly make those documents available to this august House.I will also request the Hon'ble Finance Minister through you to kindly explain to the House the findings of the World Bank in this connection.

Sir, in the month of September 2000, there is going to be a mid-term review of all APRP Projects and then the second stage of Economic Restructuring Pogramme would be formulated. The first phase is going to be completed on 31st of December 2001. So, let the Government clarify as to what assurances were given by them to the World Bank ? One of the assurances given by them, as we know , is that the fiscal deficit would be reduced. Sir, in this connection, I am quoting some

figures, which are not out of my mind , but from page-31 of the World Bank Appraisal Document. In that the Government have given an assurance to the World Bank stating that in the year 1998/99 the fiscal deficit would be reduced to 3.1%. Likewise, the World Bank has given specific targets to the Government to be achieved in the subsequent years, for which the Government have also given their assurance.

Sir, for the year 1999-2000 they had put a target of 3.4, in the year 2000-2001 it was 2.9%, in the year 2001/2002 it was 2.7 and for the year 2002/2003 it was 2.5%.

Sir, the Government have agreed to fulfil the targets fixed by World Bank. Sir, can the Finance Minister tell this august House the extent of fiscal deficit arrived at to the GSDP during the last three or four years including this year. Sir, I want to the know from the Hon'ble Finance Minister through you that how far the Government have achieved the targets set by the World Bank ? The Government have also given an assurance to the World Bank that they will achieve positive balance by 2001 and the revenue surplus is going to be 0.4%. In the present Budget Speech of the Hon'ble Finance Minister, the Revenue Deficit was shown as Rs.3841 crores, which works out to be 2.8% of GSDP. They have given an impression that it is surplus, but the actual position depicts that they are in minus now. Sir, the Government have given an assurance that with the reforms being carried out in the power sector, the deficit would come down to 2.9%. I can confidently say that this Government will not even fulfil the targets set by the World Bank. But in the meanwhile, due to Government's non-cooperative attitue the people are reeling under tax burden. Hikes are everywhere. To name a few, there was a drastic power hike, bus-fare hike and now I heard that even Metropolitan Water Supply and Sewerage Board was asked to collect an additional compounding fees of Rs.500/-.

Sir, to be frank, the people of the State are not happy with this Government. In the month of September 2000 there is going to be a midterm review to be conducted by World Bank with regard to APRP Projects. At that time, I can confidently say that the World Bank Officials also will not be happy with the performance of this Government.

.

Sir, that is why an Urdu Poet had very well commented on this Government in the following manner.

نہ خدا ہی ملا نہ وصال صنم ھوا

Sir, there is an Urdu saying, which says....

بد ھونا بدنام نہ ھونا یہ حکومت بد بھی ھوگئی اور بدنام بھی ہوگئی

Sir, if we observe the Budget Speech of the Hon'ble Finance Minister, we can find that in a way he is trying to blame his predecessor Mr. Ashok Gajapathi Raju. Mr. Ashok Gajapathi Raju. Mr. Ashok Gajapathi Raju is an honourable man. The Finance Minister is not supposed to blame him. For that matter I could not even blame Ramakrishnudu Garu also.

CHAIRMAN : The Finance Minister also is an honourable man.

SRI ASADUDDIN OWAISI : Sir, you are absolutely right. Mr. Ramakrishnudu Garu is also an honourable man. So, I do not blame both the Finance Ministers, because they are just signing the documents as shown by the Hon'ble Chief Minister.

SRI Y. RAMAKRISHNUDU : Sir, I have a point to make.

SRI ASADUDDIN OWAISI : Sir, I am not yielding. Let me first finish my speech.

SRI Y. RAMAKRISHNUDU : Sir, I am not interfering with his speech. Kindly allow me.

CHAIRMAN : You can speak.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఒవైసి గారు మాట్లాడిన దాని మీద అనుమానం వస్తోంది. నేను ప్రోవోక్ చేస్తున్నట్లుగా మార్నింగ్ మాట్లాడారు. ఇప్పుడేమో నేను జెంటిల్‌మెన్ అని మాట్లాడుతున్నారు. ఏది కరెక్టని నేను అనుకోవాలి?

SRI ASADUDDIN OWAISI : Sir, he is absolutely right. First, le me clarify one point. I have no grudge or animosity against anybody. Yes, I had criticised him in the morning because the power tariff has been increased exorbitantly by the Government. It is an area where we have to offer our criticism. Now, I sympathise with him because he is carrying on the legacy of his predecessor, Mr. Ashoka Gajapathi Raju.

Sir, coming back to my speech, we all know that under APRP project, Primary Education, Health, Nutrition, Rural Road Upgrading and Maintenance, Irrigation and Public Enterprise are the six subjects for which the World Bank Loan was offered. Through you, can the Hon'ble Finance Minister categorically say, what are the targets fixed and conditionalities imposed by the World Bank for all

these six subjects? How much has the Government achieved with regard to World Bank Capital Outlay which should be 1.1% of GSDP of 1997-98?

ఎం.510

For 2000-01 what is the capital outlay and capital expenditure? Let the Finance Minister say. I am not an economist. He has all the machinery at his disposal. He has wonderful bureaucrats who are well-versed with economics. In the item 'Capital Expenditure' in the 'Budget at a glance' pages 3417 and 7293 no new assets at all have been created. Whatever money he is getting, he is spending beyond that.

He said in his Budget Speech that the present financial year is expected to end with Rs. 47.05 crores. Because of 11th Finance Commission it has increased. What is the actual deficit? Let the Finance Minister say in black and white the actual figures. It is also a fact that the public debt is now Rs.34116.98 crores. In a single year there has been an increase of Rs. 7355.42 crores. For Debt Servicing this Government is paying Rs.4046.06 crores. I can say that in fact Sri Chandrababu Naidu is growing debt burden to posterity and not for prosperity. When he became Chief Minister what was the debt of the State? It is standing now at Rs. 34116.98 crores. Rs. 4000.00 crores we are giving for debt repayment, interest and every thing.

As regards APSRTC, it has to raise an annual plan of Rs.319.00 cror**es.** No contribution is given by the State Government. It is a known fact that for RTC if the State Government gives its contribution, matching grant will be given by the Central Government. The Government is asking the RTC to create Rs.319.00 crores. As regards Singareni Collieries, the Government is charging a cess on coal from it. What are the Government's investments in both these sectors? The Government is not investing in equities in these. The Central Government is forgetting about this. Every year, nearly 15% of gross earnings are being taken from the RTC. It comes to Rs. 600 to 650 crores. This year the Finance Minister has fixed the target of Motor Vehicles Tax at Rs.100.00 crores. I can categorically say that there will be no expansion and loan capital. The RTC and Singareni Collieries will become sick thereby giving a golden opportunity to the Hon'ble Chief Minister to privatise them also. The Managing Director Sri Appa Rao attended several International Conferences. In one of such Conferences he had said that Andhra Pradesh pays the highest motor vehicle tax in the country. Earlier, the Government was charging the RTC per seat per quarter. It is now charging 15% of its gross earnings. This is how the Finance Minister wants to develop the State's economy.

Regarding Industries, a policy document - Target 2000 - was issued. Rs.1.00 lakh crores will be released through this target document. I want to know from the Hon'ble Finance Minister. Five years have elapsed since Target 2000 was issued. What is the actual position now? How many projects you have received? What is their employment potentiality? How many have been

commissioned or under implementation? As regards Knowledge Park - how many units have been commissioned so far? Rs.1200.00 crores was the target of Andhra Pradesh for getting software exports. But we have achieved only Rs.1000.00 crores.

Having regard to the Public Distribution system - what action has been taken on the report of Lakadawala? Why the Government has so far not taken any corrective measures? At one time the Government says that Lakadawala is wrong in coming to the conclusion that the Andhra Pradesh has above-poverty level, but at the same, the Government does not want to give ration cards. House-hold surveys have been done under the last Janma Bhoomi round. It is the right of a poor person to be given the ration card. If the Government does not give the ration card, how will he survive. How can he survive? He cannot go and purchase rice in black market. He cannot buy kerosene in black market. There are thousands of eligible and genuine poor people who are in need of ration cards. But this Government is not interested in that.

In his Budget speech the Finance Minister talks about infrastructure and stated that the Government had identified 31 important Infrastructure Development projects and also Window shopping. For that he require one lakh crore outlay. How is he going to do it? In what way he is going to do?

In regard to Tourism - late Sri T. Anjaiah, the then Hon'ble Chief Minister started Buddha Poornima project. It is continuing even now. When will it be finished?

As regards Hyderabad Metro Water Supply and Sewerage Board - the Hon'ble Finance Minister was very kind enough to give Rs. 1.00 crore to it - Rs.50.00 lakhs for water supply and sewerage system, and Rs. 25.00 lakhs for water supply to slums. No money was given for removal of fault water-supply distribution system. For the first time this year no money has been given for augmentation of water supply from River Krishna to Twin cities. For re-modelling of sewerage system Rs.25.00 lakhs was given. Tata Plan has been prepared by the Board. The Government knows what amount is required? Even now after summer is over we are getting alternate day water supply. On this point, the Hon'ble Chief Minister is just now making a statement in this august House that Hyderabad has received so much of water now.

The Government wants Hyderabad to become a Finance Hub. We are also for it. But what about basic amenities? What about safe and clean drinking water? In the last Assembly Session, the Hon'ble Chief Minister promised in this House that he would convene a meeting. Did he stick to the promise? When the meeting was convened the Hon'ble Home Minister sri Devender Goud, myself, BJP Leader and Sri Vijaya Rama Rao, the Hon'ble Minister for R&B were there. What is happening? People of Hyderabad are demanding clean and safe drinking water. Which the Government is not able

to provide. But the Hon'ble Chief Minister is claiming Hyderabad as Hi-tech City. People are falling sick. He can go and see how many children are there in the hospitals. How many doctors are busy in looking after these small children because of contaminated water supply. For Municipal Corporation of Hyderabad Rs.2.72 crores have been given, for Twin cities Improvement scheme Rs.200.00 lakhs , for UCD establishment charges Rs.30.00 lakhs and for greening of Hyderabad Rs.36.00 lakhs. How can the Municipal Corporation of Hyderabad work with Rs.2.72 crores. It has to cater to the needs of 12 Assembly Constituencies of Hyderabad city. How the Commissioner Sri Mahanthy is working day and night? I have seen him working till 9 or 10 in the night. The Government still wants Hyderabad to be clean and green. It still wants CC roads to be there, tar roads

సా.5.20

to be there. Whenever a foreign dignitary comes, Sri Mahanthy is expected to lay Air-port road, this road and that road. Hyderabad is the capital of Andhra Pradesh. Huge allocation should be made for Municipal Corporation of Hyderabad for supply of drinking water.

Rs.120.00 crores have been given for Janma Bhoomi. I want to know from the Finance Minister how the Janma Bhoomi is contributing to the human index ie., Literacy, Health and Communication. Third Round of Janma Bhoomi has taken place after the Government has come to power. People are ready to pay for Shramadanam. The Collectors of Hyderabad and Rangareddy say that they cannot take it. I can give a specific example which happened in the Constituency of my colleague Sri Sajjad. People of Tolichowki, Nizam colony and Quli Qutub Shah colony have paid Rs.50,000 towards laying of water supply line. But the Collector of Hyderabad says that he does not have money to take up the work. Quli Qutub Shah Urban Development Authority contractors are crying that a huge money was due to them under Janma Bhoomi works.

Regarding Minorities - I have just now gone to the Hon'ble Minister for Primary Education because he is well-versed with facts and figures. I asked him what is the percentage of SCs. He said 16%. STs he said 6%. Minorities are 7 to 8% as per the recent survey done. For development of SCs in Education field Rs.44.79 crores have been given and Rs.5.65 crores towards Centrally Sponsored schemes for 16% of people. For 6% of STS, Rs.112.63 crores have been given for their education upliftment.

(INTERRUPTIONS)

For 7% of Muslim minority how much amount has been given for education upliftment. He has given only Rs.1.51 crores - Rs.20.00 lakhs towards Open Urdu School, Rs.31.00 lakhs towards competitive examination and Rs.100.00 lakhs for upliftment of Urdu in schools. Is this enough? Does it not amount to injustice done to the Muslim minority? When SCs and STs were given funds according

to their percentage, the Muslim minority has also the same right for being allocated more funds according to their percentage for their economic and social upliftment.

(INTERRUPTIONS)

Not a single pie is allocated for the development of Urdu as a Second Languauge. I have a document over here. In Karimnagar district, a representation was given to the concerned Minister of Tourism. There are 66 vacant posts which have not been notified. In our Party's calculation, more than 900 posts of Urdu Pandits have not been notified at all. I have to pass on this representation. Let the Hon'ble Minister see for himself. The Hon'ble Minister could verify that the concerned DEOs in Hyderabad and Nizamabad are not at all notifying the exact vacant posts there.

The Hon'ble Finance Minister in his Budget speech says that PWG activities are being crushed with iron hand. I want to read from the Explanatory Memorandum Part-I page No.5. There is an increase of Rs.1610.00 crores in the Revised Estimate of Revenue Expenditure for the year 1999-2000. Main increase for various Heads is there. For Police it is Rs.90.68 crores. He has given them nearly Rs.1850.00 crores last year. Now it has been increased by Rs.100.00 crores extra. Rs.988.00 crores have been given to the Police Department and last year there was an increase of Rs.90.65 crores. But still the Finance Minister says that he is going to crush PWG activities with iron hand. He is always saying this. I once again reiterate my Party stand that there needs an exchange of dialogue. The Government of India had a dialogue with Hizabul Mujahuddin. They have come forward and have shown their magnanimity and talked to them. What stopped the State Government to talk with PWG. We have been stating time and again that an environment be created first. The Government stop all these illegal encounters and illegal murders.

One more thing - Bio data at a Glance. Page 1 - Revenue Receipts 1999-2000. Share of Central taxes Rs.384950.51 and Revenue Receipts estimates Rs.3343300. The Government is not able to achieve 384 target. Finance Minister has gone for Rs.41544100 lakhs. This is nothing but window-dressing. He has given figures in his Book. Let the Government come out clearly.

Power Tariff issue. I want the Finance Minister to please explain to the House. He has given subsidy of Rs.1626.00 crores to AP TRANSCO. Why was that shown as a Plan? Why was it not shown under Non-Plan? Don't subsidies come under non-Plan? I am not an economist. But I stand to be corrected. I can categorically say that even the Plan Outlay of Rs. 8004.00 crores has not still got the approval of the Planning Commission. Tomorrow the Planning Commission might say to cut it down. The Finance Minister then says, 'What can I do? The Central Government has done it.' The Ruling Party has so many MPs who can exert pressure. Day in and out the Government is crying about Eleventh Finance Commission. Let them take strong stand against it.

Today, the Congress and Left Parties have issued a statement that if the Hon'ble Chief Minister invites them for a dialogue, they are willing to accept that invitation, come and speak to him on power tariff hike. The Opposition Parties are demanding roll back. Now, they have come down to only suspend the hike. This should not be seen as a sign of weakness. This should be considered in the interest of the State to lessen the burden of the common person of Andhra Pradesh. The BJP Members have gone to them. I am sure that my good friend Dr. K.Lakshman also went to them. Let the Government come forward and suspend the power tariff hike. The House Committee is already decided to be constituted. My proposal to the Government is that Rs.120.00 crores, which the Government is giving for Janma Bhoomi can be diverted towards power tariff hike at least for 5 to 6 weeks and the time limit to that extent can be given to the House Committee to submit its report. Janma Bhoomi is not at all fruitful. Half of that money is being sent to the Government officers towards their travel expenditure and allowances. Let that money be given as subsidy for five weeks' period. We are willing to accept it. Let the House Committee visit all the States where reforms are taken up in four or five weeks' time. If not that, let this House be adjourned now, before 16th of September, all the Members of the House Committee can go and see as to what are the reforms effected there and give a proposal.

In 1890 China was to borrow. Even in early 1900 they had to borrow from commercial banks to pay salaries. This Government is borrowing for everything. That day is not far off when the interest burden and per capita income will be the same.

I hope the Finance Minister when he stands up for reply, will give a categorical state what assurance he had given to the World Bank to reduce fiscal deficit and revenue deficit and assure us that he would give all the documents which are not given so far. The Cabinet Sub-Committee's proposal should also be given to all the members of the House. It is not a secrete document. When that could be debated in their Mini-Mahanadu and by their Polit-Bureau, it can be debated in this august House also.

Thank you, very much.

సా.5 .30

డా .కె. లక్ష్మణ్ :- అధ్యక్షా, ఈ సంవత్సరం జీరో బేస్డ్ బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు ప్రభుత్వం ప్రకటించింది . ప్రచారం కూ డా దానికి ఇవ్వడం జరిగింది . దాదాపు 5 సంవత్సరాలుగా ఎక్సర్‌సైజ్ చేసి, కెబినెట్ సబ్‌కమిటీనివేసి సెక్రెటరీస్ అందరిని, వివిధ డిపార్టుమెంట్సుకు సంబంధించిన వారిని పిలిపించి దుబారా ఖర్చులు , వ్యయాన్ని కూడా తగ్గించేటటువంటి ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు చదవడం జరిగింది . గతంలో ఎంత ఖర్చు పెట్టాము అనే విషయాన్ని పరిగణలోకి తీసుకోకుండా ఈ సంవత్సరం చేపట్టే పనులు, కార్యక్రమాలుకూడా ఒక నిర్దుష్టమైన ప్రణాళికతో

పూర్తి చేసే రీతిలో, గతాన్ని శూన్యంగా భావించి, వర్తమానాన్ని , భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ బడ్జెట్‌ను రూపొందించారు. జీరో బేస్డ్ బడ్జెట్‌గా ప్రవేశపెట్టారు . వాస్తవంగా బడ్జెట్ ను చూసిన తరువాత ఈ రాష్ట్ర ప్రజలు నిరాశ చెందారు . అది – ఓల్డు వైన్ ఇన్ న్యూ బాటిల్ – అన్నట్లుగా ప్రజలు ఊహించిన దానికి భిన్నంగా ఉంది. ఇది ఒక వినూత్నమైన పద్ధతిలో వుంటుందని భావించారు. కాని అది వారిని నిరాశపరచింది . ఇఈ సంవత్సరం రాష్ట్రానికి అన్ని రకాలుగా కలిపితే 29,171 .28 కోట్లు ఆదాయం ఉంటుందని అంచనావేసారు . రు. 29,521 కోట్లు ఖర్చుగా అంచనాలు వేసి, 328 93 కోట్ల లోటు వుంటుందని ఈ రాష్ట్ర బడ్జెట్ మనకు చూపిస్తున్నది . గత సంవత్సరం ప్రవేశపెట్టిన మామూలు బడ్జెట్‌లో ఇప్పటివరకు అంచనా లెక్కల ప్రకారంగా 355.17 కోట్లు వుండగా, అత్యంత శ్రద్ధ వహించి తయారుచేసిన ప్రస్తుత బడ్జెట్ లోటు 328.93 కోట్లు వుండడం గమనార్హం. లోటు అనే విషయానికి వచ్చినపుడు ఒకరకంగా 47 కోట్లు అని, 328 93 కోట్లు అని వివిధ రకాలుగా చెప్పడం జరిగింది . వాస్తవంగా ఒక వ్యక్తి ఆదాయం వెయ్యి రూపాయలు వుంటె, అది చాలక రు. 500 లు అప్పు చేస్తే దానికి భిన్నంగా 17 వందలుం ఖర్చు చేస్తే, మొత్తం ఆదాయం 1500 లెక్క చెప్పి 200 మాత్రమే లోటు అని చెప్పగలమా? అప్పు చేసిన రు. 500 ప్లస్ రు. 200 కలిపిరు. 700 లోటు వుందని చెప్పడానికి బదులుగా ఈ విధంగా అప్పులు పరిగణలోకి తీసుకోకుండా లోటును ఈ విధంగా బడ్జెట్‌లో చూపారు . లోటు పెరిగితే కొత్తగా అప్పు పెరుగుతుందనే వాస్తవమైన విషయం . మొత్తం బడ్జెట్ అంతా కలిపి 30 వేలు కోట్లు అయితే, 34 వేల కోట్లు అప్పు వుంది. 5 సంవత్సరాల క్రితం 1995 –96లో అన్ని రకాల అప్పులు కలిపి ఈ రాష్ట్రానికి 13 కోట్లు వుంటె, ఈరోజు దాదాపు 34 కోట్లుకు అప్పు చేరింది . ఈ సంవత్సరం 4 వేల కోట్లు అసలుకు వడ్డీ చెల్లించడానికే సరిపోతున్నది . ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ చూస్తే, ఏడాదికేడాది అప్పులు పెంచుకుంటున్నట్లుగా, వుంది . ప్రణాళికేతర వ్యయాన్ని 2 వేల కోట్లకు జీరో బేస్డ్ బడ్జెట్ వల్ల చూపుతూ వున్నాము . బడ్జెట్ పత్రాల ప్రకారం 1999 –2000 ఖర్చు 16,541 కోట్లు అయితే, ఈ సంవత్సరం 2000 –2001 కు 19,680 కోట్లు వుంది ఆ విధంగా చూస్తే, 3239 కోట్లు ఎక్కువగా వుంది . ఇది నమ్మశక్యంగా వుంది . గత సంవత్సరం ఈ రాష్ట్ర ప్రభుత్వం అప్పుల రుణ భారం 2 వేల కోట్లు ఈ సంవత్సరానికి 34 వేల కోట్లకు చేరుకోవడం జరిగింది . కేవలం ఈ సంవత్సరం 8 వేలు కోట్లు అయితే మిగిలేది దాదాపు ఈ రాష్ట్ర జనాభాకు తలసరి వెయ్యి రూపాయలు అప్పుగా కనిపిస్తుంది ఒక వైపు ప్రభుత్వం పన్నులు పెంచలేదని చెపుతూ, రాష్ట్రంలో అనేక చోట్ల ల్యాండు వాల్యును పెంచడం జరిగింది. దాని వల్ల రిజిస్ట్రేషన్ ఛారీలు పెరిగాయి . సామాన్యుడి మీద ఈరోజు భారం పెరగడం వల్ల అనేక మంది కూడా రిజిస్ట్రేషన్ కు ఎగనామం పెడుతూ, నోటరీల పేరు మీద ప్రభుత్వానికి రాబడి రాకుండా ప్రయత్నాలు జరుగుతున్నాయి. పన్నులు పెంచలేం అనే నెపంతో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచడం జరిగంది . దీనిని ఒకసారి అర్థం చేసుకోవలసిన అవసరం వుంది . గతంలో కేవలం బ్రిడ్జిలపై కొంత కాలం టోల్ టాక్సు వసూలు చేసేవారము . రోడ్సు వచ్చాక వాటిపై కూడా రుసుము వసూలు చేస్తున్నారు . ఈ విషయం చూస్తే ప్రధానంగా విద్యారంగంలో చాలా చిన్నచూపు చూడడం జరిగింది ప్రభుత్వం చదువుకుందాం అనే కార్యక్రమాన్ని చేపట్టింది . ఈ రకంగా ఆంధ్రప్రదేశ్ దేశంలో అక్షరాస్యతలో 26వ సంఖ్యలో వుంది . కింది నుంచి 5వ ప్రణాళికలో వున్నాము . ఈరోజు రాష్ఠంలో 56 శాతం అక్షరాస్యులు వుంటె, హైదరాబాదులో 72 శాతం, మహబూబ్‌నగర్‌లో 3౦ శాతం అక్షరాస్యత వుంది . ఈ విధంగా, ఆర్థిక , సాంఘిక, సామాజిక, వెనుకబడిన వర్గాలు, ఎస్‌సి, ఎస్‌టి, మహిళలు, మైనారిటీలు, నిరక్షరాస్యులుగా చెలామణి కావడం వారు ఉన్నటువంటి ఆవాసాలు, పాఠశాలలు లేకపోవటం,, స్టూడెంటుకు టీచరుకు వున్న నిష్పత్తి సరిగా లేదు ఒకటి నుంచి ఆరవ తరగతి వరకు డ్రాప్ అవుట్స్ వున్నారు . 5౦ లక్షల మంది విద్యార్థులు 5 సం . నుండి 14 సం . లోపు విద్యకు దూరంగా వుండడం జరుగుతోంది . 3 కోట్లకు పైగా నిరక్షరాస్యులు ఈ రాష్ట్రంలో వున్నారు ఆ విధంగా 5౦ లక్షల మందిని -- ''చదువుకుందాం'' -- అనే కార్యక్రమం పేరు మీద వీరందరిని కూడా అక్షరాస్యులుగా చేయాలని అంటున్నారు – అక్షరాస్యులుగా చేయడం అంటె, రీడ్ – రైట్– అర్థమెటిక్ ( ఆర్‌ఆర్‌ఏ . ) లో కనీస పరిజ్ఞానాన్ని పెంపొందించడం . – ప్రాథమిక విద్య, ఉన్నత విద్య, కాదు . కనీస పరిజ్ఞానంతో, నేర్చుకోవడానికి ఈ రోజు మన కళ్ల ముందు

వున్న పరిస్థితిని చూస్తే, ప్రాథమిక విద్యలో గత సంవత్సరం ప్రణాళిక వ్యయంలో 440 . 52 కోట్లు వుండగా ప్రస్తుతం 430 . 03 కోట్లు వుంది . వయోజన విద్యకోసం కనీసం గతంలో 22 5౦ కోట్లు వుంటె, దానిని 10 కోట్లకు తగ్గించారు . సెకండరిస్థాయిలో వృత్తి విద్యాకోర్సుకు 79 కోట్లు వుండగా, ప్రస్తుతం 39 50 కోట్లకు తగ్గించారు . నిర్దుష్టమైన ప్రణాళికలతో పోతున్నామని చెపుతున్నప్పటికి డి.ఎస్ .సి . పేరు మిద దాదాపు 25 వేల టీచర్లను నియామకం జరుగుతోంది అని ప్రభుత్వం చెపుతున్నది . వాస్తవంగా – చదువుకుందాం – అనే కార్యక్రమం ఆచంణలో పెట్టాలంటె, 5౦ లక్షల మందిని సంవత్సరానికి, చేర్చాలి ....మొట్టమొదటి సంవత్సరం 20 లక్షల మందిని తీసుకువచ్చి, 1: 40 రేషియో ప్రకారం కనీసం మొదటి సంవత్సరానికి 20 వేల మంది టీచర్సును నియామకం చేయవలసిన అవసరం వుంది .

సా.5.40

ఈ రోజు ఉన్నటువంటి టీచర్స్‌లో 25 వేల మందిలో 10 వేల మంది రిటైర్ అవుతున్నారు. అదనంగా 25 వేల మందిని రిక్రూట్ చేస్తే, 50 వేల మంది టీచర్స్‌కి రిటైర్ అయిన 10 వేల మంది పోతే, మొత్తం 60 వేల మంది టీచర్స్ కావాలి. 5 సంవత్సరాలలో చూస్తే, 1,25,000 టీచర్స్ నియామకం జరిగితేనే, 5౦ లక్షల మంది ప్రాథమిక విద్యకు దూరంగా ఉన్న వారికి అక్షరాస్యత పెంపొందింపిచేసే అవకాశం ఉంటుంది. 15 వేల హ్యాబిటేషన్స్‌లో కనీసం పాఠశాలలు లేవు. బాల కార్మికులు 17 లక్షల మంది ఉన్నారు. రాష్ట్ర జనాభాలో 2.5 శాతం ఉన్నారు. దేశంలోనే అత్యున్నత స్థానంలో చైల్డ్ లేబర్ మన వద్ద ఉన్నారు. ఈ పరిస్థితి ఉన్నప్పటికీ 'మళ్లీ బడికి' పథకం క్రింద 2 లక్షల మందిని చేర్చామన్నారు. అంతకు ముందు 2 లక్షల మందిని చేర్పిస్తే , ప్రతి సంవత్సరం 15 లక్షల డ్రాపవుట్స్ ఉంటే, మళ్లీ వారినే కంటిన్యూ చెయ్యడం అంటే, కేవలం వారోత్సవాలకు మాత్రమే పరిమితం కావడం తప్ప ప్రయోజనం ఉండదు. ప్రోగ్రాం ఓరియెంటెడ్ కాకపోతే సమస్య పరిష్కారం కాదు. కంటిన్యుయెస్ ప్రాసెస్‌గా ఉండాలి. విజన్–2020 ప్రకారం 2005 సంవత్సరానికి 95 శాతం లిటరసీ రేటును సాధిస్తామని అన్నారు. దానిని సాధించాలనే వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకుని, దానికి అనుగుణంగా బడ్జెటులో రూపకల్పన చేయవలసిన అవసరం ఉంది. కేంద్రంలో 1978లోనే లిటరసీ మిషన్‌ను ఏర్పాటు చేశారు. మన రాష్ట్రంలో ఇంకా ఆలోచనే కొనసాగుతోంది. ప్రాథమిక విద్య పరిస్థితి ఇట్లా ఉంది. ఉన్నత విద్య విషయం ఆలోచిస్తే, సామాజిక శాస్త్రాన్ని రద్దు చేసి, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను ప్రవేశపెట్టాలని భావించారు. బయోటెక్నాలజీ, ఫైనాన్స్, మేనేజిమెంట్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్, కెమిస్ట్రీ, ఫిజిక్స్, సెరికల్చర్, ఇన్‌స్ట్రుమెంటేషన్, సోషల్ వర్క్, మాథ్స్, ఎం .పి.ఎ.డి వంటివి పెట్టారు. ఇవన్నీ సామాన్యుడికి విద్య అందుబాటులో లేని విధంగా, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులనే పేరుతో వేల రూపాయలు ఫీజులు పెట్టి, ప్రవేశపెట్టారు. కృష్ణదేవరాయ యూనివర్సిటీలో బయోటెక్నాలజీ కోర్సుకు ఒకరికి ర్యాంకు వచ్చినా, సంవత్సరానికి రు. 50 వేలు పెట్టి చదవవలసిన పరిస్థితి వచ్చింది. పేమెంట్ సీటు అయితే ప్రతి సంవత్సరం రు. 1 లక్ష చొప్పున రెండు సంవత్సరాలకు రెండు లక్షలు పెట్టి చదువును కొనుక్కోవలసిన పరిస్థితి ఉంది. మెరుగైన ఉపాధి అవకాశాలు మధ్యతరగతి వారు, వెనుకబడిన వర్గాల వారు కోల్పోతున్నారు. దానికి ప్రభుత్వం ఈ రోజున సరైన గ్రాంటులు ఇవ్వడం లేదు. ఉస్మానియా యూనివర్సిటీకి రు. 50 కోట్లకు పైగా కోత పెట్టారు. అందువల్లనే యూనివర్సిటీలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను ప్రవేశపెట్టామని వారు అంటున్నారు. రు. 13 కోట్లు ఈ పేరుతో జనరేట్ చేసినా, మళ్లీ దాదాపుగా రు. 15 కోట్ల వరకూ క్రొత్తగా జనరేట్ చేస్తేనే కానీ వీలు కాని దయనీయ పరిస్థితి ఉంది. పే అండ్ అలవెన్స్‌లు, పెన్షన్ వంటి వాటికి రు. 63 కోట్లు, కంటింజెన్సీ ఖర్చు క్రింద రు. 11 కోట్లు, మొత్తం రు. 74 కోట్లు యూనివర్సిటీ బడ్జెట్ ఉంటే, మన ప్రభుత్వం నుండి రు. 59.50 కోట్లు ఇస్తున్నాము. మిగతా డబ్బు స్వయంగా జనరేట్ చేసుకుని, యూనివర్సిటీలను నడిపించాలని కోరడం వల్ల విద్య ప్రియం అవుతోంది. కేవలం ధనికులకే, ఉన్నత వర్గాల వారికే విద్య పరిమితం అవుతోంది కనుక దీనిని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలి.

ఈ రాష్ట్రంలో గృహ నిర్మాణం పథకం క్రింద పట్టణాలలో, గ్రామాలలో గృహ నిర్మాణ కార్యక్రమం చేపట్టారు. 1999–2000 జనవరి వరకు 5,95,229 ఇళ్లు అలాట్‌మెంట్ జరిగితే, 3,18,599 ఇళ్లు శాంక్షన్ చేస్తే, కేవలం సుమారు 63 వేల

ఇళ్లు మాత్రమే పూర్తి చేశారు. ఆ విధంగా అర్బ న్‌లో చూస్తే, 6o వేల ఇళ్లు అలాట్‌మెంట్ చేస్తే, 28 వేలు శాంక్షన్ అయితే, 17 వేలు మాత్రమే పూర్తి చేశారు. అంటే కేవలం 6 లక్షల ఇళ్ల టార్గెట్‌లో 1,63 వేల ఇళ్లు మాత్రమే లక్ష్యం పూర్తయింది. పట్టణ ప్రాంతాలలో గృహనిర్మాణ పథకం చాలా దయనీయంగా ఉంది. ప్రగతి మందకొడిగా ఉంది. యూనిట్ కాస్ట్ పట్టణాలలో రు.. 37 వేలు ఇస్తున్నారు. ఇది ఏమాత్రం చాలదు. కేవలం రూఫ్, పిల్లర్స్ వరకే రావడం వల్ల పూర్తి కావడం లేదు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. నూతన స్లమ్స్ వస్తున్నాయి. డ్రయినేజి, వాటర్, వీధి దీపాలు, రోడ్లు లేని పరిస్థితి కొనసాగుతోంది. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బండారు దత్తాత్రేయగారు స్పష్టంగా చెప్పారు. యూనిట్ కాస్ట్ రు. 50 వేలకు పెంచితే హడ్కో రుణం ఇస్తుంది అంటే కూడా ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకోకపోవడం వల్ల బలహీన వర్గాల గృహ నిర్మాణ పథకం మందకొడిగా సాగుతోంది.

నిరుద్యోగ యువత 35 లక్షల మంది ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజిలలో ఎన్‌రోల్ చేసుకొంటే, సి.ఎం .ఇ.వై పథకం క్రింద ఏమేరకు ఇచ్చారో గతంలో సంబంధిత మంత్రిగారు వివరాలు ఇచ్చారు. ఈ పేరుతో 75 వేల 124 యూనిట్స్‌కు దరఖాస్తు పెట్టుకుంటే, 41,234 యూనిట్స్‌కు మాత్రమే మంజూరు చేశారు. అందులో 16,424 యూనిట్స్ సరిగ్గా లేవు పెండింగ్‌లో 14,563 ఉన్నాయని చెప్పారు. గతంలో 5 మందితో యూనిట్ ఏర్పాటు చేసేవారు. అనేకసార్లు వారు సమావేశాలు పెట్టారు. ప్రొఫార్మా ఇచ్చారు. అందరూ కూడా గ్రూపును 5 నుంచి 3కు తగ్గించాలని, 35 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలకు ఏజ్ పెంచాలని అన్నారు. 5 గురు ఉండే గ్రూపును, 15కు పెంచేసి, సెల్ఫ్ హెల్ప్ పేరుతో మహిళా సంఘాలు ఏర్పాటు చేశారని, అదే విధంగా యువజన సంఘాలు కూడా ఏర్పాటు కావాలని, నెలకు వారి మాదిరిగానే మీరు కూడా కొంత డబ్బు సేవ్ చేసిన తరువాత, 6 నెలల తరువాత దానిని పరిగణనలోకి తీసుకుని, 20 రెట్లు రుణం ఇస్తామని అన్నారు. వాస్తవంగా నిరుద్యోగ యువకులు ఉద్యోగాల కోసం వెతుక్కుంటూ ఉండే పరిస్థితిలో, సేవింగ్స్ చెయ్యాలని వారిని ప్రేరేపించడం ఎంత వరకూ సమంజసం? ఈ ఆలోచన ఎవరి మదిలోకి వచ్చిందో కానీ అర్థం కావడం లే దు. వాస్తవంగా ఎన్ని యూనిట్స్ ఏర్పాటు అవుతున్నాయో, అంతకు కావలసిన రుణం ఇచ్చారా అనేది ఆలోచిస్తే, బడ్జెటు ఆశాజనకంగా లేదు.

ఆర్.టి.సి విషయం చూస్తే, దేశంలోనే పేరుపొందిన రవాణా సంస్థ ఇది. 1994-95 వరకూ కూడా ఈ సంస్థ రు.42 కోట్ల లాభంతో నడిచింది. 74 శాతం ఆక్యుపెన్సీ రేటు గల ఈ సంస్థ క్రమేణా 2000 జూన్ కి వచ్చేసరికి ఆక్యుపెన్సీ రేటు 68 శాతం తగ్గింది. రు. 22 కోట్లు నష్టానికి వచ్చిందంటే ఎవరు కారకులో? ఆలోచించాలి. ఆర్.టి.ఎ ఆర్.టి.సికి శల్యసారధ్యం వహిస్తోంది. ఇది నగ్న సత్యం .ఇల్లిసిట్ ఆపరేషన్స్ జరుగుతున్నాయి. ఆర్.టి.ఎ అధికారులు అవినీతిలో కూరుకుపోయి ఉన్నారు. అటువంటి అవినీతి అధికారులకే పదవులను కల్పించడం వల్ల ఈ రకంగా ఉంది. అక్రమ వాహనాలుచూస్తే 1524 బస్సులు, 1600లకు పైగా మేటడోర్ వాహనాలు, 8 వేల జీపులు, 7 వేలకు పైగా వాహనాలు, 18 వేలకు పైగా ఇతర వాహనాలు అక్రమంగా తిరుగుతున్నాయి. అంతేకాక రాష్ట్రం మొత్తం మీద కూడా290 డిపోలలో, దాదాపు 19 వేలకు పైగా బస్సులు నడుస్తున్నాయి. రోజుకు 1 కోటి 15 లక్షల మంది ప్రయాణీకులు తిరుగుతున్నారు. ఆర్.టి.సి లాభాల కంటే కూడా సామాజిక బాధ్యతతో నడవవలసిన సంస్థ. ఇటువంటిది నష్టాల ఊబిలోకి పోవడం అంటే అధికార యంత్రాంగ లోపభూయిష్ట విధానాలే కారణం . మోటార్ వెహికిల్ ట్యాక్స్ మన రాష్ట్రంలో 15 శాతం ఉంది. కర్నాటకలో 6 శాతం ఉంది. తమిళనాడులో 7 శాతం ఉంది. యు.పిలో 10 శాతం ఉంది. ఆర్.టి.సిలో నిర్వహణా వ్యయం తగ్గించి, పని తీరు పెంచవలసిన అవసరం ఉంది. అక్రమ రవాణా సంఖ్యను అరికట్టాలి. దానికి ఆర్.టి.ఎ వారు బాధ్యత వహించకుండా, ప్రయివేటు ఆపరేటర్లు స్టేజి క్యారియర్స్‌గా వారి వాహనాలను నడపడం జరుగుతున్నా పట్టించుకోకుండా, క్రమేణా ఆర్.టి.సిని ప్రయివెటైజేషన్ వైపు మొగ్గు చూపే విధంగా ప్రయత్నం చేస్తోంది. దాని విషయం తీవ్రంగా పరిగణించి, ఆర్.టి.సిని కాపాడాల్సిన అవసరం ఉంది.

సా.5.50

అదే విధంగా సంక్షేమం విషయానికి వచ్చినట్లయితే ఈ రోజు బి.సి, ఎస్.సి., ఎస్.టి. ల అభ్యున్నతికి పాటుపడుతున్న ప్రభుత్వం వాస్తవంగా ఈరోజు బడ్జెటు చూసినట్లయితే చాలా నిరాశాజనకంగా ఉంది. గతంలో కూడా చెప్పడం జరిగింది. 1 లక్షా 20 వేల మంది బి.సి విద్యార్థులకు స్కాలర్‌షిప్ బకాయిలు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో దాదాపు 50 శాతానికి పైగా ఉన్న బి.సి జనాభాలో 6 లక్షల మంది విద్యార్థులు చదివితే, లక్షా ఇరవై వేల మందికి స్కాలర్‌షిప్స్ ఇస్తున్నామని చెప్పి అందులో కూడా బకాయిలు చెల్లించకపోవడం దురదృష్టకరం. గతంలో బి.సి లకు బడ్జెటులో ప్రవేశపెట్టాము. ఒక్క కొత్త స్కీమ్ కూడా ఈసారి బడ్జెటులో మనం ప్రవేశపెట్టడం జరగలేదు. గతంలో నాన్ ప్లాన్‌లో రు.192 కోట్లు బి.సి. సంక్షేమం కోసం కేటాయించడం జరిగింది. ఈ రోజు రు.171 కోట్లకు తగ్గించి బిసి ల ప్రగతిని అడ్డుకున్నట్లుగా మనకు స్పష్టంగా కనపడుతున్నది. బి.సి లకు, ఎస్.సి లకు, ఎస్.టిలకు అనేక మందికి ఈరోజు ఎకనామిక్ అప్‌లిఫ్ట్‌మెంట్‌కు కార్పొరేషన్స్ ఉన్నాయి. వాటిని అన్నిటిని కలిపి జిల్లా ప్రణాళికలో మర్జ్ చేస్తామని ఈ రోజు చెబుతున్నారు. ఆ విధంగా మర్జ్ చేసినట్లయితే వారి ఉనికికే ప్రమాదం ఉన్న విషయం పరిగణనలోకి తీసుకోవాలి. కార్పొరేషన్స్ కూడా 20 శాతం మార్జిన్ మనీ ఇస్తే నేషనల్ బ్యాంక్స్ ఎవరూ కూడా ముందుకు రావడం లేదు. ఈ రోజు ఎస్.సి., ఎస్.టి, బి.సి., అన్ని మైనారిటీ కార్పొరేషన్స్ పరిస్థితి ఇలాగే ఉంది. 20 శాతం టార్గెట్ ఫిక్స్ చేసి కొద్ది మందికే పరిమితం చేయడం సమంజసం కాదు. ఎంతమంది అర్హులు ఉన్నారో అంతమందికి ఇవ్వాలి. కనీసం 20 శాతం అత్యధికంగా ఇచ్చినా రు.10 వేలు మాత్రమే ఇచ్చేది, ఈ బి.సి కార్పొరేషన్‌లో కనుక అది కూడా అర్హులు ఉన్న వారికి కల్పించకపోవడం అన్యాయం.

బిసి ల అభ్యున్నతికి ఏదయితే ఆదరణ పథకం పెట్టారో – చేతి వృత్తుల వారి కోసం – నేత, గీత, మత్స్య, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, చాకలి, మంగలి వీరందరికీ కూడా ఆధునికమైన పరికరాలను ఇస్తామని గతంలో చెప్పి నాసి రకమైన పరికరాలను ఇచ్చి ఆదరణ పేరు మీద కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, ఆ విధంగా అక్రమాలకు, అవినీతికి పాల్పడ్డారు. అనేక రకమైన పనిముట్లు ఈ రోజు నిరుపయోగంగా జిల్లా కేంద్రాలలో పడి ఉన్నాయి. ఈ రోజు చెబుతున్నారు. నాసిరకమైన పనిముట్లు ఇదివరకు సప్లయ్ చేశాము కాబట్టి వారికి తక్కువ రేటుకు వచ్చేసింది కాబట్టి మళ్లీ రెవ్యూ చేస్తాము అంటున్నారు. అక్కడ జరిగిన దాని మీద, అవినీతికి పాల్పడిన అధికారుల మీద ఏమి చర్య తీసుకున్నారు? ఎంతమందిని సస్పెండ్ చేశారు? దీనిలో ఎవరు బాధ్యులు?

అలాగే అవినీతి విషయానికి వచ్చేసరికి మచ్చుకి ఒక ఉదాహరణ చెబుతాను. సామర్లకోట, గుడివాడ లలో మరుగు దొడ్ల నిర్మాణం గురించి 239.26 కోట్ల రుపాయలతో 5.7 లక్షల మరుగు దొడ్లు నిర్మించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇస్తే 3.29 లక్షలు మాత్రమే నిర్మాణం చేసి దానిలో కూడా 50 వేలకు పైగా మరుగుదొడ్లు లేకుండా కనుమరుగైన సంగతి అందరికీ తెలిసిన విషయమే. ఆ విధంగా పరిస్థితులు ఉన్నట్లయితే అవినీతికి బాధ్యులైన అధికారుల మీద తీసుకున్న చర్యలు ఏమిటో కూడా స్పష్టం చేయకపోవడం చాలా శోచనీయం. ముఖ్యంగా ఈ జన్మ భూమి విషయంలో ఏదయితే చెప్పడం జరిగిందో అది జరగడం లేదు. ఈ జన్మభూమి పేరు మీద ఈ రాష్ట్రంలో దాదాపు రు. 2200 కోట్లకు పైగా కంట్రాక్టర్లకు బాకీ ఉన్న విషయం గుర్తు చేస్తున్నాను. హైదరాబాదు పట్టణంలో కులీకుతుబ్‌షా పేరు మీద నడిచే సంస్థకు 473 వర్క్స్ శాంక్షన్ అయితే 407 వర్క్స్ పూర్తి అయితే ఇంకా ఇప్పటికీ దాదాపు రు.5.27 కోట్లు చెల్లించవలసిన అవసరం ఉంది. మిగతా 58 పనులు గ్రౌండు కాకుండా ఉన్న పరిస్థితి ఈ రోజుకీ కొనసాగుతున్నది. జన్మ భూమి యొక్క ఉద్దేశ్యం, లక్ష్యం మంచిదే అయినా ఈ రాష్ట్రవ్యాప్తంగా కేవలం వ్యక్తిగత ప్రయోజనాల కోసం, ఆర్థిక ప్రయోజనాల కోసం పరిమితం చేసే పరిస్థితి క్రమేణా పెరుగుతున్నట్లు కనిపిస్తున్నది.

సామూహిక కమ్యూనిటీ బెనిఫిట్ స్కీమ్స్ అమలుపరచకుండా కేవలం ఈ రోజు విడో పెన్షన్స్, వృద్ధాప్యపు పెన్షన్స్ కేంద్ర స్థాయి నుంచీ వచ్చే నిధుల ద్వారా ప్రైవేటు వ్యక్తుల వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితం అవుతున్నది. నేషనల్ ఫ్యామిలి బెనిఫిట్

స్కీమ్ కాని, ఆపద్బంధు స్కీమ్ కాని, భీమా పథకాలు కాని ఏవైతే ఉన్నాయో, వాటికి కుడా నిర్దేశించిన వాటిని అమలు జరపకుండా కేవలం కొంతవరకే టార్గెట్ ఫిక్స్ చేసి పరిమితం చేయడం అది కుడా సమంజసం కాదు.

జన్మభూమికి సంబంధించి 11, 12, 13 ఈ మూడింటిలో పీపుల్స్ పార్టిసిపేషన్ వచ్చే పనులు ఎక్కడా చేపట్టకపోవడం సమంజసమా? 15 శాతం 30 శాతం కంట్రిబ్యూట్ చేయడానికి ముందుకు వస్తామని, అభివృద్ధి పనులు చేపట్టాలని చెప్పినా కూడా ఎక్కడా కూడా పరిగణనలోకి తీసుకోకపోవడం జరిగింది. కనీసం రాబోయే 14 వ జన్మభూమిలోనైనా ఇటువంటి పీపుల్స్ పార్టిసిపేషన్ కాని, అభివృద్ధి కార్యక్రమాలు కాని తీసుకోకపోతే ఈ జన్మభూమి వృధాగా పోయే ప్రమాదం ఉంది. 15 శాతం, 30 శాతం కంట్రిబ్యూట్ చేసి అర్ధాంతరంగా ఆగిపోయిన పనులకు కూడా కేటాయించిన నిధులు విడుదల చేసి దానిని కాపాడవలసిన అవసరం ఉంది అని స్పష్టం చేస్తున్నాను.

ముఖ్యంగా ఈ 2000 సంవత్సరాన్ని కేంద్రప్రభుత్వం గ్రామ సేవా సంవత్సరంగా పరిగణించి గ్రామ స్వరాజ్యం ద్వారానే అసలు, సిసలైన పరిపాలన కొనసాగించాలని, గ్రామీణ ప్రాంతాలలో ఎవరైతే ఉన్నారో వారికి 73, 74వ రాజ్యాంగ సవరణ ద్వారా స్వావలంబన పరిపాలన, స్వయం సంవృద్ధి , రామ రాజ్యం ఏర్పాటుచేయడానికి వీలవుతుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నది. దానికి అనుగుణంగా 60 శాతం పైగా నిధులు వ్యవసాయ గ్రామీణాభివృద్ధికి ఈ రోజు కేటాయించడం జరిగింది. ఆ విధంగా రిజర్వేషన్స్ పాటించి, ఆ విధమైన పరిపాలన జరపాలని చెప్పడం జరిగింది. 73, 74వ సవరణ ప్రకారం రాష్ట్రానికి 24 అంశాలు ఆ యొక్క స్థానిక సంస్థలకు బదలాయించాలని చెప్పినా కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు దాని మీద స్పందించ లేదు. ఆ విధంగా స్థానికంగా ఉన్న సంస్థలను బలీయం చేయకపోవడం ఎంతవరకు సమంజసం?

ఈ బడ్జెటు మన హైదరాబాదు పట్టణానికి వచ్చేసరికి నిజంగా జీరో బేస్డ్ బడ్జెటు జీరోగా మారిపోతున్నది. కృష్ణా జలాల తరలింపు శాశ్వత పరిష్కారం కోసం, జంటనగరాల యొక్క దాహాన్ని, దాహార్తిని తీర్చడానికి 1972 నుంచి చెబుతున్నా ఈరోజుకీ కేవలం కాగితాల వరకే పరిమితం అవుతున్నది. ప్రతి బడ్జెటులో కృష్ణా వాటర్ తరలింపు కోసం ప్రస్తావన వస్తున్నది కాని దాని కోసం ప్రత్యేకమైన నిధులు కేటాయించడం లేదు. ఈ సారి బడ్జెటులో దాని ప్రస్తావన కూడా తీసుకు రాలేదు. ఇది చాలా విచారకరమైన విషయం.

ఇక్కడ ముఖ్యంగా హైదారాబాదు మెట్రో వాటర్ వర్క్సు బోర్డు ఏదైతే ఉన్నదో రియల్లీ ఐ స్ట్రాంగ్లీ సింపతైజ్ విత్ ది ప్రజెంట్ ఎమ్. డి. కనీస మరమత్తులు చేపట్టడానికి కూడా రు. 5, 10 వేలు పెట్టి మరమత్తులు చేపట్టాలన్నా చేపట్టలేని దుస్థితిలో ఉంది. ఈ రోజు హైదరాబాదులో నూతన రోడ్లు వేయాలన్నా మునిసిపల్ కార్పొరేషన్‌లో శాంక్షన్ అయిన రోడ్లు వేయాలన్నా, కనీసం మంచినీళ్ల పైపులు మార్చుకోవడానికి కూడా వీలు లేని పరిస్థితి. దాని వల్ల అతిసార వ్యాధి ప్రబలంగా పెరుగుతోంది. మోడరన్ కంటామినేషన్ పెరిగి పోవడం వల్ల, డ్రైనేజీ పైపు లైన్సు, వాటర్ పైపు లైన్సు మార్చుకోవడానికి కనీస నిధులు లేకపోవడం వల్ల ఇబ్బందిగా ఉంది. వాటర్ వర్క్సుకు కూడా నామ మాత్ర నిధులు కేటాయించడం జరుగుతోంది.

పర్యాటక కేంద్రంగా హైదరాబాదును తీర్చిదిద్దుతామని చెప్పారు. దాని మీద స్పష్టంగా ఈ బడ్జెటులో ప్రణాళిక రూపొందించినట్లు లేదు.

అలాగే బోగస్ రేషన్ కార్డులు ఉన్నాయని గతంలో చెప్పారు. 11వ జన్మభూమిలో మల్టీ పర్పస్ హౌస్ హోల్డ్ సర్వే చేశాము, దానికి చట్టబద్ధత కల్పిస్తామని చెప్పారు. బోగస్ కార్డులు వీడౌట్ చేసి మిగతా రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు. ఇంతవరకు హైదరాబాదులో 25 వేల మంది రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు

పెట్టుకోవడం జరిగింది. ఇంకా దాదాపు 25 వేల మంది అర్హత కలిగిన వారు ఉన్నారు. కానీ ఏమాత్రం కూడా కార్డులు ఇచ్చే పరిస్థితి లేదు. దానిని గురించి ఈ ప్రభుత్వం క్షుణ్ణంగా ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ప్రతి జన్మభూమిలో ఈ హైదరాబాదు పట్టణంలో బలహీన వర్గాల వారికి ఇళ్ల పట్టాలు ఇస్తామని, రేషన్ కార్డులు ఇస్తామని చెబుతూ వస్తున్నారు. హైదరాబాదులోనే దాదాపు 20 వేల వీకర్ సెక్షన్ హౌసింగ్ స్కీమ్ పెండింగ్‌లో ఉంది. కేవలం రు.35 వేలతో యూనిట్ కాస్ట్ సరిపోకపోవడం వల్ల అర్థాంతరంగా ఆగిపోయి ఉన్నాయి. దానిని పూర్తి చేసి అదనంగా మళ్లీ న్యూ హౌసింగ్ స్కీమ్ హైదరాబాదులో టేకప్ చేయవలసిన అవసరం ఉంది. దానిని గురించి ఈ బడ్జెటులో ప్రస్తావన లేదు. ఈ రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టుల గూర్చి లేదు. స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి ఏదైతే గోదావరి నదీ జలాల వినియోగం ఉందో దాని గురించి కూడా ఈ బడ్జెటులో నిధుల కేటాయింపు లేదు. దాని మీద కోటి మందికి ఉద్యోగ అవకాశాలు, ఉపాధి కల్పించే పరిస్థితి ఉన్నప్పటికీ 50 వేల ఎకరాలు సాగు అయ్యే పరిస్థితి ఉన్నప్పటికీ, స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి అవకాశం ఉన్నప్పటికి గోదావరి నదీ జలాల వినియోగం మీద ప్రభుత్వం కూడా దాని మీద సానుకూలంగా సరయిన నిధులు కేటాయించకుండా చేయడం ఏదయితే ఉన్నదో అది చూస్తే వాస్తవానికి జీరో బేస్డ్ బడ్జెటు జీరోనే. ఈ రాష్ట్ర ప్రజలు అనుకున్న రీతిలో, ఊహించిన రీతిలో ఈ బడ్జెటును పెట్టలేకపోయింది అని భావిస్తున్నాను. ఆ విధంగా ఈరోజు ఉన్న వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఆర్థిక మంత్రి గారు దీనిలో ఉన్న లోటుపాట్లను గురించి పునరాలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

సా.6.00

శ్రీ ఎం. నరసింహులు(ఆలేర్):- అధ్యక్షా, గత 10 రోజులుగా మాట్లాడడానికి ప్రయత్నం చేస్తున్నాను. తమరి ఆశీర్వాదం వలన మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా నా స్థలం ఎక్కడనో నాకే తెలియని పరిస్థితిలో వున్నాను. నేను ఈ నాడు వున్న పరిస్థితి ఒక సారి ఆలోచిస్తే ఒక దళిత శాసన సభ్యుడిగా ఏమి మాట్లాడినా పేద వాడి కోపం పెదవికి చేటు అన్నట్లుగా వున్నది. అధ్యక్షా, ఒక విషయాన్ని గమనించాలి. ఏమి ఖర్మనో, ఏమి శాపమో కానీ 5 నెలలు కాంగ్రెసు శాసన సభ్యుడిగా వుండే దురదృష్టమైన పరిస్థితి నాకు వచ్చింది. రాజశేఖరరెడ్డిగారి కబంద హస్తాల నుంచి నేను బయట పడే అదృష్టం కూడా ఈ 5 నెలల లోపలనే దొరికినందులకు నేను సంతోషిస్తున్నానని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఏ పార్టీ అయితే రాజకీయ జన్మను ఇచ్చిందో ఆ పార్టీ మిత్రులతో , పెద్దలతో కలిసి నిలబడి మాట్లాడుకునే అదృష్టం కల్పించిన ముఖ్యమంత్రిగారికి మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీలో ఏ 20 శాతమో మంచి వాళ్లు వుండవచ్చు కానీ 80 శాతం పాపాల పుట్ట. ఆ పార్టీ గురించి చెప్పుకోవాలంటే గత్యంతరం లేక నాలాంటి వాళ్లు ఎంతో మంది అందులో నలిగిపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రలో సి.ఎల్.పి. నాయకుడు పాపం రెండు సార్లు పెద్ద ఫోజు ఇచ్చి రాజకీయ సన్యాసం చేస్తానని చెప్పాడు. ఆయన సభలో వుంటే మాట్లాడుదామని అనుకున్నాను. కానీ ఆయన సభలో లేకుండానే మాట్లాడే దురదృష్టకరమైన పరిస్థితి నాకు వచ్చింది. వారు వున్నప్పుడే మాట్లాడితే నా మాటలకు వారు ఏమి సమాధానం చెబుతారో అని నేను ఆశించాను కానీ నాకు ఆ అదృష్టం లేకుండా పోయింది. అయినా సరే ఒక మాటను తమ దృష్టికి తెస్తున్నాను. ఎంత పుణ్యాత్ముడో మరి నన్ను సస్పెండ్ చేశాడు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ప్రతి కార్యకర్తను కూడా చంపగలిగి అధికారంలోకి వచ్చేటటువంటి అధికార దురహంకారం కలిగిన వ్యక్తి రాజశేఖరరెడ్డిగారు. ముఖ్యమంత్రి పదవి కోసం అల్లాడుతున్నారు. పాపం రెండు సార్లు రాజకీయ సన్యాసం చేస్తానని చెప్పారు. బెరైట్స్‌కు సంబంధించి భావి తరాల వారి కోసం మ్యాన్యుమెంట్ క్రింద చూడాలని గవర్నమెంట్ ఫెన్సింగ్ వేస్తే 2,500 టన్నుల బెరైట్స్‌ను దొంగలించిన ఘనత మన ప్రతిపక్ష నాయకుడిది అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అంతే కాదు దాని మీద వాళ్ల ప్రభుత్వమే సీనియర్ ఐ.ఏ.ఎస్. అధికారి చేత 'నటరాజన్ ' కమిటీని వేసింది. ఆ కమిటీ ఏమి చెప్పిందంటే రాజశేఖరరెడ్డిగారు ప్రభుత్వ బెరైట్స్‌ను కొల్లగొట్టింది నిజమే అని చెప్పిన తరువాత ఏ మాత్రం నీతి నిజాయితీ వున్న నాయకుడు అయితే, భావి తరాల కోసం నాయకత్వం వహించాలనే ఆలోచన వున్న వారు ఎవ్వరయినా రాజకీయాలలో వుంటారా అని నేను అడుగుతున్నాను. అంతే కాదు గదా ఈనాడు నటరాజన్ కమిటీ చేసిన సిఫారస్ నిజమైనది

కాదు , సభా సంఘాన్ని వేయండి. అందులో దొంగలించినట్లు వస్తే నేను రాజకీయ సన్యాసం చేస్తానని ఆ నాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడే ప్రకటించుకున్నారు. సభా సంఘాన్ని వేశారు. రాజశేఖరరెడ్డిగారు ప్రభుత్వాన్ని కొల్లగొట్టి 2,500 టన్నుల బెరైట్స్‌ను దొంగతనంగా అమ్ముకున్నట్లుగా సభా సంఘం తీర్పు ఇచ్చిన తరువాత కూడా రాజకీయ సన్యాసం చేయకుండా ముఖ్యమంత్రి పదవి కోస తాపత్రయపడుతున్నారు.

SRI Y.RAMAKRISHNUDU:- Speaker Sir, every Member has got right to raise any point of submission. అయితే మనకు వున్న సిస్టం ప్రకారం ఏదయినా ఎలిగేషన్ చేయాలనుకున్నప్పుడు రూల్ 281 క్రింద నోటీసు ఇవ్వాలి. రెండవది సభ్యులు సభలో లేనప్పుడు ఈ విధంగా మాట్లాడడం మంచి పద్ధతి కాదు. సభ్యులు ఎలాగయినా సభకు వస్తారు. అప్పుడు నరసింహులుగారు మరల అవకాశం తీసుకుని మాట్లాడవచ్చు. మూడవది మన చర్చ ఇప్పుడు జనరల్ డిబేట్ మీద. అందుచేత బడ్జెట్ మీద చర్చ చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోర్(మహరాజ్‌గంజ్):- దయచేసి నరసింహులుగారు చేసిన వాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తే బాగుంటుంది.

శ్రీ ఎం. నరసింహులు:- అధ్యక్షా, ఏది ఏమయినా నేను ఎందుకు ,చెబుతున్నానంటే ప్రతిపక్షనాయకుడనే వ్యక్తి సమర్థవంతమైన వ్యక్తిత్వం కలిగి ప్రజా సమస్యలను పట్టించుకునే పద్ధతిలో వుండాలనేదే నా కోరిక. దానిని తెలియజేయడానికి ఈ విషయాన్ని తెలియజేస్తున్నానని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

(INTERRUPTIONS)

SRI ASADUDDIN OWAISI: Speaker Sir, I am on a point of order.

CHAIRMAN: What is your point of order?

SRI ASADUDDIN OWAISI: Speaker Sir, the Member is naming the person who is not present in the House. It is a known fact that he is on hunger strike. Therefore it is not a good parlimentary practice to name a person when he is not present in the House. Secondly, we should have some compassion on the Member who is on an indefinite fast. If the Member is in the House, he can name him and the Member would have definitely replied. I therefore request you to kindly expunge the words which the Hon'ble Member has said against the Leader of the Opposition as the same is against the parliamentary practices, against the ethics and also against the Rules.

ఛైర్మన్:- నరసింహులుగారు దయచేసి బడ్జెట్ మీద చర్చ కంటిన్యూ చేయండి.

శ్రీ ఎం. నరసింహులు:- నా బాధను చెప్పుకుందామన్నా కూడా నాకు అవకాశం ఇవ్వడం లేదు. నేను ఏమి చేయాలి? నేను 20 సంవత్సరాలుగా ఈ సభలో వున్న వాడిని. ఒక సీనియర్ శాసన సభ్యుడిగా ఎప్పుడు ఎలా మాట్లాడవలెనో నాకు కూడా

తెలుసు. కానీ ఒక విషయం తమ దృష్టికి తెస్తున్నాను. ఒక దళిత శాసన సభ్యుడిగా చెయ్యని తప్పుకు నన్ను సస్పెండ్ చేసి ఇవాళ నిర్ధాక్షిణ్యంగా , రాజకీయంగా నా తల నరికారు. పార్టీ పరంగా వారు చేసిన తప్పులను చెప్పడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను.

ఛైర్మన్:- నరసింహులుగారు దయచేసి సబ్జెక్ట్‌కురండి.

శ్రీ ఎం. నరసింహులు:- ఓవైసీగారు మీరు కూడా ఆలోచన చేయాలి. ఒక విషయాన్ని ఈనాడు గమనించాలి. పవర్ గురించి మాట్లాడుకుందాము. ఒకసారి వెనక్కు వెడితే కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం, ఈ రాష్ట్ర సంక్షేమం కోసం, ఈ రాష్ట్ర భవిష్యత్తు కోసం, ఎన్నడయినా ప్రణాళికలు చేసిందా? నేను ఆ నాడు విద్యుత్ మంత్రిగా వున్న కాలంలో కూడా ఈ విషయాలను చెప్పాను. తమిళనాడులో నైవేలి దగ్గర వున్న ఎన్.టి.పి.సి.కి సంబంధించిన పవర్ ప్రాజెక్టు వుంటే అక్కడి నుండి ఒక్క మెగావాట్ విద్యుత్తు కూడా ఈ రాష్ట్రానికి ఆ నాడు అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ తీసుకురాలేకపోయింది. అదే విధంగా కల్పాకంకు సంబంధించిన పవర్ ప్రాజెక్టు నుంచి కూడా ఆ నాడు ఎన్.టి. రామారావుగారు అడిగితే ఇచ్చారే కానీ సుమారుగా రెండు ప్రాజెక్టులకు సంబంధించి ఒక్క మెగావాట్ విద్యుత్ కూడా ఈ రాష్ట్రానికి రాలేదని నేను ఖచ్చితంగా చెబుతున్నాను. ఏది ఏమయినా, ఈనాడు రాష్ట్ర ప్రగతి గురించి చెప్పాలంటే తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుంచే ఆంధ్ర ప్రదేశ్‌కు ఒక గౌరవం వచ్చిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

ముఖ్యంగా తెలుగుదేశ ప్రభుత్వాధినేత ఎన్.టి. రామారావుగారు ఈ రాష్ట్రాన్ని భారతదేశంలో ఒక రాష్ట్రంగా తెలియజేశారు. చంద్రబాబునాయుడుగారు ఈనాడు క్లింటన్‌ను ఈ రాష్ట్రానికి తీసుకువచ్చి భారతదేశంలో ఆంధ్ర ప్రదేశ్ అగ్రస్థానంలో వుండే పద్ధతిలో నడిపిస్తూ వారు ప్రపంచ రికార్డులలోకి ఎక్కినందులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఏది ఏమయినా ఈనాడు ఎన్నో సబ్ స్టేషన్లు తెచ్చుకోవలసిన అవసరం వున్నది. లైన్స్ అన్నీ స్ట్రెంగ్తన్ చేసుకోవలసిన అవసరం వున్నది. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ పెంచుకోవలసిన అవసరం వున్నది. అనేక రకాలుగా ముందుకు సాగే తరుణంలో ఈనాడు ఎవ్వరి మీద భారం వేయకుండా ప్రభుత్వాన్ని నడపడం కష్టం. అయితే ఈనాడు ప్రత్యేకంగా ఒక కోటి పది లక్షల మంది వినియోగదారులలో ఇరుబది లక్షల మంది ఈనాడు వ్యవసాయదారులు వున్నారు. ముఖ్యంగా ఎవ్వరి మీద భారం వేయవద్దు అంటే ఒక ప్రక్క విలాసవంతులు, ఇంకో ప్రక్క కడు పేదవారు వున్నారు. ఈ ఇద్దరి మధ్య వుండే తారతమ్యం కూడా చూడవలసిన అవసరం వున్నది.

సా.6.10

ముఖ్యంగా ఎవరైతే ఒక లైట్ వేసుకుని, రెండు లైట్స్ వేసుకుని, ఒక ఫ్యాన్ వేసుకుని గడిపేవారికి ఈరోజు 50 యూనిట్స్‌కంటే ఎక్కువ కాల్చే అవకాశం లేదు. ఎవరైతే విలాసవంతంగా ఉంటారో వారికి మాత్రమే ఎఫెక్ట్ అయ్యేలా రేట్లు పెంచారు. ముఖ్యంగా వ్యవసాయదారులకు సంబంధించినంతవరకు జనవరిలో ఖచ్చితంగా రేట్లు రెవ్యూ చేస్తామని ముఖ్యమంత్రిగారు చెబుతూ వస్తున్నారు. వ్యవసాయదారుల విషయంలో గతంలో కొనసాగిన పద్ధతినే కొనసాగించాలని నేను గట్టిగా ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాను. అప్పుడే పేద రైతులు సంతోషంగా ఉంటారు. కరెంట్ లైన్స్ స్ట్రెంగ్థెన్‌చేసి, సిస్టమ్‌ను స్ట్రీమ్‌లైన్‌చేసి 24 గంటలూ కరెంట్ ఇచ్చే పద్ధతిలో ముందుకుపోతున్నామని ముఖ్యమంత్రిగారు చెప్పినప్పటికీ ప్రతిపక్ష పార్టీలు ఈరకంగా చేయటం సరికాదు. ఈ దేశం ఏమైపోయిందని నిరాహారదీక్ష చేస్తున్నారు? అధికారం మాకు రాలేదనా? నేను ముఖ్యమంత్రిని కాలేదనా? ఈ మాట అనే ధైర్యంకూడా మాకు లేదా? ఏదో కొంపలు కూలిపోతున్నట్లు ఆమరణ నిరాహారదీక్షలు చేస్తున్నారు. అధ్యక్షా, ప్రజలు అధికారం ఇచ్చారు, రాష్ట్రాన్ని పరిపాలించమని చెప్పారు. రాష్ట్రాన్ని పరిపాలించటానికి అవసరమైన మార్గాలు అన్వేషించే బాధ్యత ప్రభుత్వంపైన,

ముఖ్యమంత్రిగారిపైన ఉంది. ప్రతిపక్షంగా మీ ఆలోచనా విధానం ఏమిటో ప్రజలకు తెలియచెప్పాలి. కాని వీరు ఇలా నిరాహారదీక్షలు చేస్తున్నారు. ప్రజలు అంతా చూస్తూ ఉన్నారు. కరెంట్‌పైన ఉద్యమం చేస్తుంటే తెలుగుసేన వచ్చి ఆపుతోందంటున్నారు. ప్రజలంతా మావైపు ఉన్నారని వారంటున్నారు. మరి ప్రజలంతా వారివైపు ఉంటే తెలుగుసేన ఎక్కడినుండి వచ్చింది? ఈనాడు మాట్లాడుతున్న మాటలు కేవలం రాజశేఖర్‌రెడ్డిగారి వ్యక్తిగత మాటలు తప్ప ప్రజలకోసం మాట్లాడే మాటలు కాదు.

SRI ASADUDDIN OWAISI: Those Members are not here. Why is he commenting on them? They are not present here.

(At this juncture, Sri Syed Sajjad entered the Well of the House)

CHAIRMAN: Please resume your seats.He is not speaking about somebody.I have asked him to speak on the budget. He is speaking on the hunger strike of the Congress Party Members. You cannot object it.

SRI ASADUDDIN OWAISI: When they are not here and when they are on hunger strike how can he speak? The Chair should not allow selective criticism. Kindly cut the mike.You ask the Member not to comment on them.

CHAIRMAN:Let him say.

SRI ASADUDDIN OWAISI: Please give me mike, Sir.

CHAIRMAN: Mr.Owaisi.

(At this juncture, Sri Syed Sajjad resumed to his seat.)

.

SRI ASADUDDIN OWAISI: Mr.Chairman, Sir, those Members are not here. I request you to kindly direct the Member to speak about the subject. There is no need to speak on the Members who are on hunger strike. Remarks are made against them. Is he following the budget?

శ్రీ ఎమ్. నరసింహులు: అధ్యక్షా, ఈ రాష్ట్రంలో విద్యుత్‌ఛార్జీలు పెంచటం అనే విషయంలో ఈ సభలో ఉన్నవారందరికీ బాధగానే ఉంది, ముఖ్యమంత్రిగారికి కూడా బాధగానే ఉంది. కాని ఉన్న సమస్యలను ఏవిధంగా పరిష్కరించుకోవాలనే దాంట్లో పేదవాడికి తగ్గించి, ఉన్నవాడికి పెంచి అందరినీ సామాజికంగా ముందుకుతీసుకుపోవాలనే తలంపుతో ముఖ్యమంత్రిగారు పోతున్నట్లు పత్రికల్లో ముఖ్యమంత్రిగారు ఎన్నోసార్లు తన బాధను వ్యక్తంచేశారు. అంతేకాక జనవరిలో రెవ్యూ చేస్తామన్నారు. రాజశేఖర్‌రెడ్డిగారుగాని, కాంగ్రెస్‌పార్టీగాని ఈరోజు చేస్తున్నటువంటి పోరాటం అధికారం రాలేదనా? ప్రజల సమస్యల కోసమైతే

అసెంబ్లీలో మాట్లాడవచ్చు కదా? మొదట మాట్లాడమంటే ఏమి మాట్లాడారు? కుప్పకూలిపోయినట్లు మాట్లాడారు, అందులో పస లేదు. కేవలం తన వాదనను ఏదో విధంగా గెలిపించుకోవటం కోసం ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నారు తప్ప ప్రజల కోసం కాదు, అధికార దాహంతోనేనని మీద్వారా మనవిచేస్తున్నాను. ఓవైసిగారు క్రొత్త సభ్యుడు. పాపం ఆయనకు ఏ ఇబ్బందులూ లేవు. ఇబ్బందులు ఉన్నవారం కాబట్టి ఎక్కడో ఒక వేదిక మీద చెప్పుకోవలసిన బాధ్యత మాపై ఉంది, దయచేసి పెద్దలు గమనించవలసినదిగా కోరుతున్నాను. ఎస్.సి., ఎస్.టి., బలహీనవర్గాలవారి కోసం గురుకుల పాఠశాలలు పెట్టి.

(అంతరాయం)

SRI ASADUDDIN OWAISI: He has named me. I want to clarify. Rules are there. He has named me.

CHAIRMAN: Let him speak first.

SRI ASADUDDIN OWAISI: He has named me. He has named me.

శ్రీ సయ్యద్ సజ్జాద్(కార్వాన్): స్పీకర్‌గారూ, ఆయన పేరు తీసుకున్నాడు కదా, మాట్లాడనీయండిఆయన పేరు తీశాడు సర్. సీనియర్, జూనియర్ అని ఆయన ఎట్లా చెబుతాడు సర్.

CHAIRMAN: Mr. Owaisi, let him say what he wants to say. Let him say what he wants to say. He has not completed. Let him say what he wants to say.

SRI ASADUDDIN OWAISI: Rules are there. Let me give my explanation.

CHAIRMAN: Mr. Owaisi, let him say what he wants to say and then you can talk.

SRI ASADUDDIN OWASI: Let me explain, Sir.

CHAIRMAN: No. Let me tell you first. He has brought your name only when he was talking about SCs and STs about whom you have talked already.He has not quantified anything wrong against you.

SRI ASADUDDIN OWAISI: Why should he name me?

CHAIRMAN: He did not say anything adverse against you.

సా.6.20

శ్రీ సయ్యద్ సజ్జాద్: ఓవైసీ పేరు తీశాడు.

శ్రీ .వై. రామకృష్ణుడు: అధ్యక్షా, .....

ఛైర్మన్: మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ అఫైర్స్.

SRI Y. RAMAKRISHNUDU:Just I want to clarify. If any Member has used derogatory words about a particular Member then, that Member has got right to give explanation on the floor of the House. So, ఇక్కడ పర్సనల్ ఎక్సప్లనేషన్ ఇచ్చుకోవడానికి ఛాన్స్ ఉంది. కాని ఇక్కడ మెంబర్ మాట్లాడుతూ, ఎటువంటి డెరొగేటరీ మార్క్స్ పాస్ చేయలేదు .కేవలం రిఫర్ చేశారు. నన్ను నేమ్ చేశారనే సాకుతో మెంబర్ లేచి మాట్లాడటం మంచిది కాదు. If there is a derogatory word used by some Member on some other Member then, that Member has got right to retort it.

SRI ASADUDDIN OWAISI: Sir, through you, I would request my honourable friend - he is honourable friend. He is full of integrity. I know. I am facing him. My request to him is to speak on the budget. Let him not name me. Do not face me. People know what you are and what I am.He said red tiger. Do not speak on that. Speak on the budget. I am not at all disturbing him. Sir, kindly tell him not to name me.

CHAIRMAN: Suppose Narasimhulu tells the House that Owaisi is a good man then also are you going to complain against him?

SRI ASADUDDIN OWAISI: Sir, Owaisi is a good man only.

శ్రీ ఎం. నరసింహులు: అధ్యక్షా, నేను ఎవరి మీదనో అలిగేషన్స్ చేయవలసిన అవసరం నాకు లేదు . ఎందుకంటే రాజకీయాల్లో, ఆటుపోటులు ఎదుర్కొని ఆరితేరి అన్ని విషయాల మీద నాకు కూడ కొంత అవగాహన ఉన్న మేరకే మాట్లాడుతున్నాను అధ్యక్షా.

ఏది ఏమైన తెలుగుదేశం పార్టీ 1983లో అధికారంలోకి వచ్చిన తరువాత అంతకుముందు కనీసం తాలూకా హెడ్‌క్వార్టర్స్‌కు కూడ బస్ సౌకర్యం లేకపోతే, ఈనాడు మారుమూల గ్రామాలకు సహితం బస్‌సౌకర్యం కల్పించబడింది. అదే విధంగా మండలానికి ఒక సబ్-సేషన్ పెట్టి, ఒక హాస్పిటల్ కట్టి, అక్కడనే ఎం .ఆర్.ఓ., ఎం .పి .డి.ఓ .ఆఫీసు పెట్టి పేద ప్రజలందరూ ఒకచోట వచ్చి పనులు చేసుకునే సౌకర్యాన్ని తెలుగుదేశం పార్టీ మరియు ప్రభుత్వం కల్పించిదని మనవి చేస్తున్నాను. అదే 1989లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజలకు మేలు చేసి, మంచి పనులు చేసి ఉంటే, వారు ఎందుకు అధికారంలోకి రాలేకపోయారని మనవి చేస్తున్నాను.

ఈనాడు ఎస్.సి, ఎస్.టి., బలహీన వర్గాల వారి కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారు. గతంలో రెంటెడ్ బిల్డింగ్స్‌లో హాస్టల్స్ నిర్వహిస్తూ, ఈగలు, దోమలతో రకరకాలుగా పిల్లలు ఇబ్బందులు పడుతూ ఉంటే, వాటన్నింటిని తీసేసి, పక్కా బిల్డింగ్స్‌లో హాస్టల్స్ నిర్వహిస్తూ, భారతదేశంలోనే ఒక ఆదర్శవంతమైన విద్యా ప్రమాణాలు కల్గినటువంటి విద్యను ప్రత్యేకించి హరిజన, గిరిజన, బలహీన వర్గాలకు అందించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను .

అదే విధంగా ఈనాడు ఎంతో ఆదర్శవంతంగా ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకొని వెళ్లుతున్నారు. అదే విధంగా ఇంటర్మీడియేట్ కోర్సును కూడ గురుకుల పాఠశాలల్లో ప్రవేశపెట్టి, హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు ఎంతో మేలు చేస్తున్నటువంటి విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదే విధంగా అన్ని స్థాయిల్లో కంప్యూటర్ కోర్సులను పెట్టడానికి నిర్ణయం చేసినట్లుగా నేను చూశాను. అందుకు ఒక దళిత శాసనసభ్యుడిగా అభినందిస్తున్నాను. బ్యాక్‌లాగ్ వేకన్సీలను వెంటనే భర్తీ చేస్తామని చెప్పినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తూ, వెంటనే వాటిని భర్తీ చేయవలసిందిగా కోరుతున్నాను.

ఇకపోతే, దీపం పథకాన్ని మహిళల కోసం ప్రత్యేకంగా పేద వర్గాల, హరిజన, గిరిజన, బలహీన వర్గాల కోసం 10 లక్షల గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వడానికి ముందుకు వచ్చి, అందులో భాగంగా ముందుగా 5 లక్షల కనెక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఇంకొక 5 లక్షల గ్యాస్ కనెక్షన్స్ ఇస్తామని ప్రభుత్వం చెపుతున్నది. దానికి గాను ప్రత్యేకంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

గృహనిర్మాణం గురించి మీకు తెలుసు. 1983కు ముందు ఒక్కొక్క బలహీన వర్గాల ఇంటికి 400,1000 రూ.లు చొప్పున ఇస్తే, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత 6 వేల రూపాయల నుండి 17,500 రూ .ల వరకు , పట్టణాల్లో అయితే 25 వేల రూపాయల వరకు ఇచ్చి, పేద బలహీన వర్గాల వారికి గృహవసతి కల్పించిన సంగతి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఈనాడు నీరు–మీరు కార్యక్రమం చేపట్టి, తెలంగాణ ప్రాంతంలో ఎండిపోతున్న చెరువులను, సిల్ట్ అయిపోయిన చెరువుల్లో నీరు నిలువ ఉండేటట్లు చేసేందుకు దాదాపు 120 కోట్ల రూపాయల ఖర్చు తో సిల్ట్ తీయడానికి ముఖ్యంగా చెరువులు నీటితో నిండటానికి ఏర్పాట్లు చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

సందర్భంగా నేను ఆర్థికశాఖామంత్రిగారికి, ప్రభుత్వానికి ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. ఈనాడు శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌ను తొందరగా పూర్తి చేస్తామని ప్రభుత్వం చెపుతున్నది .అదే విధంగా వరద కాలు వ విషయంలో కూడ నేను ఆర్థికశాఖ మంత్రిగారికి మనవి చేసేదేమిటంటే, మా ఆలేరు, భువనగిరి, రామన్నపేట ప్రాంతాలకు ఎటువంటి నీటిసౌకర్యం లేదు. వరద కాలువ విషయానికి వస్తే మాకు మేలు జరుగుతుంది అని ప్రజలు ఆశిస్తున్నారు. కాబట్టి దయచేసి ఈ విషయాన్ని ప్లాన్‌లో పెట్టవలసిందిగా మనవి చేస్తున్నాను. ఈ ఫ్లడ్ ఫ్లో కెనాల్ మా ఆలేరు వరకు వచ్చి, కేవలం 20 వేల ఎకరాల వరకు మాత్రమే పారుతుంది. మిగతా ఆయకట్టుకు నీరు రాని పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి ఆలేరు, భువనగిరి, రామన్నపేట నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాలు కవర్ అయ్యేటట్లు ఫ్లడ్ ఫ్లో కెనాల్ వ్యవస్థను రూపొందించి, ప్లాన్‌లో చేర్చవలసిందిగా ప్రత్యేకంగా ఆర్థిక శాఖ మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా పెద్దలు ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

ఏది ఏమైన అధ్యక్షా, ఈనాడు తెలుగుదేశం పార్టీ, ప్రభుత్వం దేశంలోనే ఈ రాష్ట్రంలో ఒక నూతనత్వాన్ని తీసుకొని వచ్చి, అనేక రిఫామ్స్ తీసుకుని వచ్చి ముందుకు సాగుతున్నందుకు ప్రత్యేకంగా నా ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. అప్పులు తీసుకుని వస్తున్నారని అంటున్నారు. అప్పులు తీసుకొని వచ్చి మంచి పనులు చేస్తే ఎవరైనా అప్పులు ఇస్తారు. లేకపోతే ఇతరుల ముఖాలుచూస్తూ ఉంటే ఇవ్వరు. భారతదేశంలో చాల ప్రభుత్వాలున్నాయి, ఎందుకు తేలేకపోతున్నాయి? ఈ సందర్భంగా ఒక మాట చెప్పి ముగిస్తాను. ప్రపంచ బ్యాంకు నుండి ఈనాడు 300 కోట్ల రూపాయలు వస్తు న్నది. అది రుణం . గ్రాంటు విషయానికి వస్తే, చూడండి, డిపార్టుమెంటు ఆఫ్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ 300 కోట్ల రూపాయాలను గ్రాంటుగా ఇస్తున్నారు. ...చప్పట్లు కొట్టరేమయ్యా, ఇంతకన్నా గొప్ప సంతోషకరమైనది ఉందా?

(తెలుగుదేశం పార్టీ సభ్యులు చప్పట్లు కొట్టారు)

గ్రాంటు ఉచితంగా వస్తున్నది . నార్వే ప్రభుత్వం 18 కోట్ల రూ .లు, కెన్యా ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ 12 కోట్ల రూపాయాలను తీసుకొని వచ్చిన శక్తి ఒక్క చంద్రబాబునాయుడుగారికే దక్కిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ సందర్భంగా నేను ఒక విషయం మనవి చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంతకాలం పదవుల కోసం ప్రాకులాడారే తప్ప కొత్త ప్రాజెక్టులను తెచ్చింది ఏమీ లేదు. ఈవేళ విశాఖపట్టణం వద్ద సింహాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌ను 1000 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో ఈ రాష్ట్రానికి ఉపయోగపడే పద్ధతిలో , వేరే రాష్ట్రాలకు పంపిణీ లేకుండా , ఏర్పాటు చేసేందుకు చొరవ చూపిన ఘనత ముఖ్యమంత్రికే దక్కినందుకు నేను సంతోషిస్తున్నాను. నేను రాజకీయాల్లో ఉన్నా, లేకపోయినా, ఎస్.సి .కుల వర్గీకరణ విషయంలో నేను ఈ సభలో చెప్పిన విషయాలు మీ అందరికీ తెలుసు. చంద్రబాబునాయుడుగారు, అటు బాలయోగిని, ఇటు ప్రతిభా భారతిగారిని స్పీకర్స్‌గా చేసి, హరిజన, దళిత వర్గాలకు సముచిత స్థానాన్ని కల్పించి, సామాజిక న్యాయం కోసం చంద్రబాబునాయుడుగారు చేస్తున్న కృషికి వారిని అభినందిస్తున్నాను. ఇటీవల నేను ఆయన అభినందిస్తే, ఓహో మాకు వ్యతిరేకంగా మాట్లాడుతావా అని చెప్పి నన్ను వేరుగా చేసి మాట్లాడటం జరిగింది . దళితుడు ఎవరైనా గట్టిగా మాట్లాడేవాడు, సామర్థ్యం గలవాడయితే, వ్యక్తిత్వం గలవాడైతే కష్టాలపాలుకాకతప్పదు. దాంట్లో భాగంగానే నాకు కష్టాలు వస్తున్నాయి. అయితే నేను వాటికి భయపడను. రాబోయే కాలంలో చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో ఖచ్చితంగా ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతుందని, భారతదేశంలోనే కాక, ప్రపంచంలో నే ముందుకు సాగుతుందని మరొకసారి మనవిచేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ, నా బాధ, నాకు ఉన్న ఆలోచనా విధానాన్ని చెప్పుకోవడానికి అప్పుడప్పుడు నాకు అవకాశం ఇవ్వవలసిందిగా గౌ.స్పీకర్‌గారిని కోరుతున్నాను.

శ్రీ కె. కోటేశ్వరరావు: అధ్యక్షా, ఈనాడు ఈ రాష్ట్రంలో ప్రప్రథమంగా ఆర్థిక శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన జీరో బేస్డ్ బడ్జెట్‌ను అభినందిస్తున్నాను. అత్యంత ఆదర్శవంతమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, ప్రభుత్వ ం ఏ లక్ష్య సాధనకోసం ప్రయత్నిస్తున్నదో , దాని కోసం అన్ని కార్యక్రమాలను సమీక్షించి 12 క్యాబినెట్ సబ్ కమిటీలను ఏర్పాటు చేసి క్రింది స్థాయి వరకు కార్యక్రమాలను తీసుకొనివెళ్లేందుకు విస్తృతంగా చర్యలు తీసుకుంటూ, ప్రజోపయోగ కార్యక్రమాలను నిర్వహిస్తు న్న విషయంలో ఎవరికి అపనమ్మకం ఉండవలసిన అవసరం లేదని భావిస్తున్నాను.

సా.6.30

ఈనాడు మనం చూస్తే ఈ బడ్జెట్ ఎక్సర్‌సైజ్‌లోనే మొట్టమొదటగా అర్థం అవుతోంది, ప్రణాళికా పరంగా ఉన్న బడ్జెటు 50.14 శాతానికి పెంచుకోవడం, అట్లాగే ప్రణాళికేతరంగా ఉన్న బడ్జెటును దాదాపు 8 శాతం తగ్గించిన ఘనత ఈ తెలుగుదేశ ప్రభుత్వానిదే. అట్లాగే సత్ఫలితాలు రావడానికి ప్రణాళికేతరంగా ఉన్న వ్యయాన్ని ఉత్పాదక రంగంలో ప్రజోపయోగ కార్యక్రమాల కోసం పెట్టడానికి, దాదాపు 60 శాతం కేటాయించిన సంగతి ప్రస్తావిస్తున్నాను. అట్లాగే వార్షిక బడ్జెటులో అత్యధిక ప్రాధాన్యత రంగాల కోసం మనం చేసుకున్న కేటాయింపులు చూస్తే దాదాపు రూ.1426 కోట్లు మనం నీటి పారుదల రంగానికి కేటాయించాము. అట్లాగే ఈ రాష్ట్రంలో గతంలో ఉన్న రూ.1300 కోట్లు పైగా ఉన్నదాని కంటే ఇది అధికంగా చేసిన కేటాయింపు అని ఒకసారి గుర్తు చేస్తున్నాను. అట్లాగే విద్యుత్ రంగం మీద చాలా చర్చలు జరుగుతున్నాయి. అత్యంత ప్రాధాన్యతా రంగానికి చెందిన దీనికి గతంలో రూ.836 కోట్లు ఉంటే ఇప్పుడు ఒక్కసారిగా రూ.2600 కోట్లు ప్రణాళికా పరంగా కేటాయించి, అట్లాగే ప్రణాళికేతరంగా అదనంగా రూ.700 కోట్లు కేటాయించి భారతదేశంలోనే ఏ రాష్ట్ర చరిత్రలోనూ బడ్జెటు కేటాయింపు లేని విధంగా ఉత్పాదక రంగానికి అత్యంత పెద్ద పీట వేసిన ఘనత ఈ ప్రభుత్వానికి చెందుతుందని మనవి చేస్తున్నాను. రూ.3300 కోట్లు ఈనాడు విద్యుత్ రంగానికి ఇస్తున్నాము. విద్యుత్ రంగానికి కేవలం సబ్సిడీ పూర్వకంగా ఇవ్వడానికి కారణం మనకు తెలుసు,

మంచి క్వాలిటీ కరెంటును ఈ రాష్ట్రంలో తీసుకురావలసిన బాధ్యత అధికారంలో ఉన్న ప్రభుత్వానికి ఉంది. ప్రజలకు బాధ్యత వహించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ప్రజావసరాలు తీర్చాల్సిన నైతిక బాధ్యత కలిగి వుంది. వారి అవసరాలను గుర్తించే విజ్ఞత ఈ ప్రభుత్వానికి ఉంది. ఇది నిజమైన ప్రజాప్రభుత్వం . ప్రజల అభీష్టం మేరకు పని చేసి, ప్రజాస్వామిక లక్ష్యాలతో పని చేస్తూ, కష్టమైనప్పటికీ రూ.8,246 కోట్లు ఉన్న ప్రణాళికా వ్యయంలో 3వ వంతు, 32 శాతం ఒక్కసారిగా కేవలం విద్యుత్ రంగానికి కేటాయించడం అందరూ హర్షించాల్సిన విషయమని గమనించాలి. అట్లాగే భవిష్యత్తు అంధకారం కాకూడదని, ఈ రాష్ట్రం అంధకారంలో ఉండకూడదాని ఈ రంగానికి కావలసినది ఇచ్చి, ప్రణాళికా పరంగా రాష్ట్రప్రభుత్వం పని చేయాలని, క్వాలిటీ కరెంటును ఉత్పత్తి చేయాలని ప్రభుత్వ ఉద్దేశం . జనరేషను రంగంలో ఎట్లా చూసినా అగ్రగామిగా ఉన్నాం . టి అండ్ డి అనగా ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషను రంగాలలో అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాలని, గత ఒక్క సంవత్సరంలోనే వెయ్యికోట్ల రూపాయలను పెట్టుబడి పెట్టి, ఈ రంగానికి కావలసిన మెరుగులు తీసుకువచ్చిన సంగతి గుర్తు చేస్తున్నాను. అందుకనే ఈనాడు చూస్తే, ప్రయారిటీ రంగంలో మొట్టమొదటి దశలో ప్రయారిటీని ఫిక్సు చేసి బడ్జెటును రూపొందించుకున్నాము. నీటిపారుదల రంగాన్ని నిర్లక్ష్యం చేయలేదు. గతంలో ఉన్న రూ.1345 కోట్లకు భిన్నంగా రూ.1465 కోట్లను ఈనాడు నీటిపారుదల రంగానికి పెట్టి, ఉత్పాదక రంగంలో అభివృద్ధిని సాధించడానికి కృషి చేస్తున్నాం . ఏ రాష్ట్రానికైనా, దేశానికైనా ప్రధానమైనది నీటిపారుదల రంగం . అట్లాగే విద్యుత్ రంగం . సరైన లక్ష్య సాధన కొరకు పెట్టుబడులు పెడుతూనే కావలసిన లక్ష్యాన్ని సాధిస్తున్నాము. విజ్ఞతతో, లక్ష్యంతో ఈ ప్రభుత్వం కేటాయింపులు చేస్తూ వస్తోంది. 18 శాతం రవాణా రంగానికి మనం ప్రణాళిక బడ్జెటులో కేటాయింపులు చేశాం . 17.9 శాతం నీటి పారుదల రంగానికి కేటాయింపులు చేశాం . అట్లాగే వ్యవసాయ రంగానికి కేటాయింపులు చేస్తూ వచ్చాము. ఇట్లా ఏ రంగాన్నీ నిర్లక్ష్యం చేయడం లేదు. ఉత్పాదకత పెంచినపుడే తలసరి సగటు ఆదాయం పెంచడానికి వనరులు పెరుగుతాయి. ఆ విధంగా తలసరి ఆదాయం పెరగడానికి ఈ ప్రభుత్వం పని చేస్తోంది. ఈ రాష్ట్రంలో ఏ కార్యక్రమం మొదలు పెట్టినప్పటికీ మొదట విమర్శించేది రాజకీయ పక్షాలు, నాయకులు. అనుత్పాదక రంగంలో ఫలితాలు సాధించలేమని విమర్శలు చేసిన పెద్దలు, వారు అధికారంలో ఉన్న ఇతర రాష్ట్రాల అధికారులు, ముఖ్యమంత్రులు ఆంధ్ర రాష్ట్రానికి వచ్చి, భారతదేశంలోనే ఆంధ్రరాష్ట్రం అన్ని రాష్ట్రాలకు అగ్రగామిగా ఉన్నట్లు, ఆదర్శప్రాయంగా గుర్తిస్తున్నారు. " మన రాష్ట్రంలో కూడా అభివృద్ధి సాధించాలంటే, అక్కడ ఉన్న కార్యక్రమాలు ఒక్కసారి చూసి రావాలి, అమలు చేసుకోవాలి, తప్పదు, ఇది ప్రజాస్వామిక వ్యవస్థ, ఎక్కడ మంచి ఉంటే అక్కడ పోక తప్పదు " అని వారు గుర్తించి, పని చేస్తున్న సంగతి గుర్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాకపోతే ద్వంద్వ నీతిని వారు ప్రదర్శిస్తున్నారు. ఆయా రాష్ట్రాలలో వారు చెప్పే విషయాలు ఒక విధంగానూ, అదే విషయాలలో ఇక్కడ వేరే విధంగా చేసే ప్రసంగాలను చూస్తే రాజకీయ లబ్ధి కోసం చేస్తున్నట్లు తెలుస్తుంది. కాని చైతన్యవంతమైన ప్రజానీకం తప్పకుండా వారి నిజస్వరూపాన్ని అర్థం చేసుకుంటుంది. అందుకనే ద్వంద్వ ప్రమాణాల ద్వారా మభ్య పెట్టే రోజులు పోయాయి. వారిలో చైతన్యం వచ్చింది.

ఒకసారి చూస్తే ఈ జనాభాలో సగ భాగం ఉన్న మహిళల కోసం ఆర్థిక, సాంఘిక, సామాజిక రంగాలలో వారిని ముందుకు తీసుకువెళ్లడం కోసం అనేక కార్యక్రమాలు చేసింది చంద్రబాబునాయుడు గారి నేతృత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వమే. అన్ని రంగాలలో చూస్తే, మహిళలకు కావలసిన ప్రాధాన్యత నిచ్చింది ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం . మహిళలను ముఖ్యంగా ముందుకు తీసుకురావడానికి ఏ ప్రభుత్వమైనా, ప్రజానీకమైనా అందరి భాగస్వామ్యం లేనిదే సాధ్యం కాదనే ఆలోచనతో ప్రజల భాగస్వామ్యానికి కార్యక్రమాలను రూపొందించి నాంది పలికింది ఆంధ్రరాష్ట్రంలో ఉన్న చంద్రబాబునాయుడు గారి నేతృత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం . ఈనాడు చూస్తే ఎన్నో సామాజిక కార్యక్రమాలలో చైతన్యవంతులైన మహిళలు, సోదరీమణులు ముందుకు వస్తున్నారు. ఆర్థికపరమైన భాగస్వాములవుతున్నారు. ఈనాడు చూస్తే, డ్వాక్రా గ్రూప్పు భారతదేశంలో ఎక్కడా లేవని సుస్పష్టంగా అర్థమవుతోంది. ఈనాడు రూ.600 కోట్ల ఆర్థిక లావాదేవీలు డ్వాక్రా గ్రూపుల ద్వారా జరుగుతున్నాయి. వీటిలో లక్షలాది మంది సభ్యులున్నారు. దాదాపు 2 లక్షల 80 సంఘాలుంటే, వాటిలో 60 లక్షల సభ్యులున్నారు. అందుకనే, సామాజిక రంగంలో ఉండే అందరికీ అవగాహన పెంపొందించాలని, ఆర్థికపరంగా భాగస్వాములైతే అన్ని విధాలా చైతన్యం వస్తుందనే ఆలోచనతో అన్ని

కార్యక్రమాలలో సోదరీమణులు భాగస్వాము లవుతున్నారు.  రాజకీయపరంగా భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఒకసారి చూస్తే అర్థం అవుతుంది. ఆంధ్రరాష్ట్ర రాజకీయ చరిత్రలో స్వర్గీయ ఎన్.టి.రామారావు గారి నేతృత్వంలో స్థానిక సంస్థలలో మొట్టమొదటిసారి మహిళలకు, వెనుకబడిన వార్గాలకు అందరికీ రాజకీయ రిజర్వేషను కల్పించిన ప్రభుత్వం ఈ తెలుగుదేశం ప్రభుత్వమే.  దాని పర్యవసానంగా దేశంలో ఇటువంటి ఆలోచనలకు  ఇది నాంది అయిన విషయం ఎవరూ మరచిపోలేరని గుర్తు చేస్తున్నాను.  ఆ విధంగా చూస్తే అన్ని రంగాలలో ఈనాడు స్త్రీలు ముందుకు అడుగు వేస్తున్నారు.  జనాభాలో సగభాగం ఉన్న స్త్రీలు వారి భాగస్వామ్యంతో అన్ని రంగాలలో రాజకీయంగా, ఆర్థికంగా ముందడుగు వేస్తున్నారు.  ఆంధ్ర రాష్ట్ర శాసనసభను చూస్తే ప్రప్రథమంగా 1/3 వంతు సీట్లను స్త్రీలకు కేటాయించాలని తీర్మానం చేసి, ఢిల్లీకి పంపించిన రాష్ట్రం కేవలం భారతదేశంలో ఆంధ్రప్రదేశే నన్నది చరిత్రలో విస్మరించరానిది.  ఆ విధంగా చూస్తే రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు పోతున్నది.  ప్రయారిటీ రంగాలకు ఒకవైపు కావలసిన బడ్జెటరీ కేటాయింపులు చేసుకుంటూ, అనుత్పాదక రంగాలకు, ప్రణాళికేతర రంగాలకు కేటాయింపులు తగ్గించుకుంటూ, ఉత్పాదక రంగాలకు పెంచుకుంటూ వస్తున్నాం .  ఈనాడు విద్యారంగం చూస్తే అన్ని స్కూల్సుకు డి.ఎస్.సి. జరుగుతోంది.  29 వేల టీచర్సును ఈరోజు రిక్రూట్ చేస్తున్నాము.  మొన్న దాదాపు 30 వేల మందిని రిక్రూట్ చేయడం జరిగింది.  అంతకు ముందు లక్ష మందిని రిక్రూట్ చేసిన ఘనత ఈ తెలుగుదేశం ప్రభుత్వానిదే.

సా 6.40

ఎంప్లాయిమెంట్  జనరేషన్‌తో పాటు, విద్యావ్యాప్తికి  పనిచేసే కార్యక్రమాల ప్రాతిపదికగా  పనిచేస్తున్నది తెలుగుదేశం ప్రభుత్వం  అనేది అంతా గమనించాల్సిన అవసరం ఉంది .  కేవలం రాజకీయ లబ్ధికోసం విమర్శ చేసే  పెద్దలు ఈ విషయం గమనించాలని మనవిచేస్తునాను .  ఈనాడు అందరికీ అర్థం అవుతోంది . ఏదో రాజకీయం కోసం మాట్లాడకుండా, రాష్ట్రప్రగతి కోసం, కార్యక్రమాలు రూపొందించి,  ఒక లక్ష్యంతో పనిచేసే ప్రభుత్వంగా విజన్ 2020 పెట్టినప్పుడు అవహేళన చేసిన ప్రభుత్వాలు వున్నాయి .  కాంగ్రెస్‌పార్టీ మరికొన్ని ప్రభుత్వాలు అవహేళన చేసినా,  ఈ కార్యక్రమాన్ని ఈనాడు ఎన్నో రాష్ట్రలు ఆదర్శప్రాయంగా తీసుకొన్ని విషయం ఎవరూ కాదనలేని నగ్నసత్యం .  ప్రస్తుతం అస్సాం ప్రభుత్వం విజన్ 2020 డాక్యుమెంటుతో ముందుకు వస్తున్నది .  భారతదేశంలో  ఏ రాష్ట్ర చరిత్ర చూచినా,  ఒక లక్ష్యం లేనిదే ముందుకు  పోలేదనీ, అటువంటి లక్ష్యం ఎక్కడ ప్రారంభమవుతుందో  ఆ ప్రభుత్వమే ముందుకు  పోగలుగుతుంది .  అందుకనే విద్యుత్‌శాఖలో సంస్కరణలు తెచ్చాము . అన్ని రంగాలలో సంస్కరణలతో ప్రభుత్వం ముందుకు  పోతున్నది .  సంస్కరణలు లేకపోతే అభివృద్ధి లేదు  అనే సత్యాన్ని మనం  గ్రహించే పరిస్థితిలో  వున్నాము . ప్రజలు కూడా  గ్రహించారనేది వాస్తవం .  దీనిని రాజకీయం చేయాల్సిన అవసరం లేదు  .  వాస్తవాలను, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను తేటతెల్లంగా  ఈ ప్రభుత్వం చాలా క్లియర్‌గా ప్రజలముందు  నివేదన చేయడం  జరిగిందని  ఈ సందర్భంగా మనవిచేస్తూ,  ఈ ప్రభుత్వం  అన్ని లక్ష్యాలతో పనిచేసే ప్రభుత్వమనీ,  సాంఘిక సంక్షేమం కోసం అభివృద్ధి కోసం సమతుల్యంతో పనిచేసే ప్రభుత్వమని  ఈ సందర్భంగా మీ అందరికీ మనవిచేస్తూ,  ఈ ప్రభుత్వానికి  అందరూ రాజకీయాలకు  అతీతంగా మద్దతు  పలకాల్సిన అవసరం  ఉందని  కూడా మనవిచేస్తున్నాను .  అభి వృద్ధికి నిర్దిష్టమైన  లక్ష్యం  వుంది .  గమ్యం వుంది  ప్రజాస్వామ్య వ్యవస్థలో నైతికబాధ్యతలు చేపట్టి ఈ ప్రభుత్వం పనిచేస్తుంది  అనేది  అందరూ గమనించాల్సిన అవసరం  ఉంది .  అన్ని రంగాలలో యువత కోసం,వెనుకబడిన తరగతుల కోసం,  అన్ని రంగాలలో విస్తృత అభివృద్ధిని  దృష్టిలో పెట్టుకొని, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని  అన్ని కార్యక్రమాలు తీసుకొంటున్న ప్రభుత్వం  ఇది. బడ్జెట్ కూడా తదనుగుణంగా  అన్ని విధాల  ఆలోచించి, రియలిస్టిక్ వ్యూతో  తయారుచేసిన బడ్జెట్ అని తెలియజేస్తూ, ఆర్థికమంత్రిగారు  ప్రవేశపెట్టిన  ఈ బబ్జెట్‌కు  మనస్ఫూర్తిగా మద్దతు తెలియజేస్తూ  ఈ అవకాశం కలిగించిన స్పీకర్‌గారికి, మీకు ధన్యవాదలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను .  జైహింద్,  జై జన్మభూమి .

శ్రీ జె . ఆర్ పుష్పరాజు (తాడికొండ) : అధ్యక్షా, మొట్టమొదటగా మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను . ఈనాడు ఈ బడ్జెట్ డిస్కషన్‌లో ట్రెజరీ బెంచిస్ తరఫున సైండప్ చేసే అవకాశం కలిగించినందుకు ధన్యవాదలు తెలియజేస్తున్నాను . అదేమాదిరిగా మీ అందరికీ తెలుసు . ఒక వ్యక్తయినా, సంస్థయినా, లేకపోతే రాష్ట్రమయినా, దేశమయినా అభివృద్ధి సాధించాలంటే, వారికి స్పష్టమయిన లక్ష్యాలు వుండాలి . ఆ లక్ష్యాలు సాధించడానికి నిర్దిష్టమయిన కార్యాచరణ ప్రణాళిక వుండాల్సిన అవసరం వుందని మనకందరికీ తెలుసు. ఆ దిశలోనే ఈ రాష్ట్రప్రభుత్వం విజన్ 2020 డాక్యుమెంటుకు రూపకల్పన చేసిన సంగతి ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను . ఈ బడ్జెట్ చూచిన తరువాత ఆర్థికమంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు గారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో 2000 .2001 యాన్యువల్ ఫైనాన్స్ స్టేట్‌మెంటును మనస్ఫూర్తిగా సమర్థిస్తునాను . దీనిని చూచినపుడస ఒక విషయం స్పష్టమవుతున్నది . ఇందులో నిర్దిష్టమయిన లక్ష్యాలను చేరుకొనేవిధంగా ఈ బడ్జెట్ వుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . ఇంకొక ప్రధానమయిన అంశం ఏమిటంటే గత సంవత్సరం వలె కాకుండా ఈ సంవత్సరం సమర్పించిన బడ్జెట్ టార్గెట్ ఓరియంటెడ్ బడ్జెట్ . రాష్ట్రస్థాయినుండి జిల్లా స్థాయివరకు అక్కడనుండి మండల గ్రామస్థాయి వరకు వివిధ లక్ష్యాలను ప్రభుత్వం నిర్ణయించి, ప్రణాళిక, ప్రణాళికేతర నిధుల కేటాయింపు సక్రమంగా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకొన్నందుకు ఈ సందర్భంగా అభినందిస్తున్నాను . ఇంకొక ప్రధానమయిన అంశం ఏమిటంటే, రాష్ట్రప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ తేవాలని అనేకచర్యలు తీసుకోవడం జరిగింది . అందులో భాగంగా స్టేట్ లెవెల్ ఇవాల్యుయేషన్ కమిటీ, వివిధస్థాయిలలో పనిచేయడానికి లక్ష్యాలు, ఫిస్కల్ టార్గెట్స్‌తో పనిచేస్తున్నారా లేదా అనేదానికి నిర్ధారణ చేయడానికి రాష్ట్రస్థాయి కమిటీని ఏర్పాటు చేయడం, ఒక ఎకనామిక్ ఎడ్వయిజరీ కౌన్సిల్‌ను ఏర్పాటుచేయడం జరిగింది .దీనివలన రిసోర్సెస్ మొబిలైజేషన్ గానీ, ఎక్స్‌పెండిచర్ మేనేజ్‌మెంటు సామర్థ్యాన్ని తెచ్చేదానికి గానీ అవకాశం కలుగుతుంది . ఇవి కాక ఎసెట్స్ మేనేజిమెంటు మీద క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటుచేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను . ఈ విధంగా రాష్ట్రప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించడమే కాకుండా రాష్ట్రంలో ఆర్థిక క్రమశిక్షణ తెచ్చేదానికి ప్రయత్నం చేసినందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తునాను . ఈనాడు యాన్యువల్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంటు గమనించితే ఈ ఆర్థికసంవత్సరానికి ప్లాన్డ్ అవుట్‌లే రు 8228 కోట్లు కేటాయించడం గానీ, నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ రు . 2448 . 83 కోట్లు కేటాయించడం చూస్తే, ప్లాన్ ఎక్ష్సపెండిచర్ గత సంవత్సరం కంటే ఎక్కువగా ఉందని మనవిచేస్తున్నాను . నెట్ డెఫిసిట్ రు 368 .93 కోట్ల రూపాయలుబడ్జెట్ లో చూపిస్తున్నది . పాజిటివ్ ఓపెనింగ్ బ్యాలెన్స్ రు 281 .88 కోట్లుగా పరిగణన లోకి తీసుకొంటే, నెగెటివ్ బ్యాలెన్స్ రు . 47 .05 కోట్లు అని మనవిచేస్తున్నాను . ప్రధానంగా రాష్ట్రప్రభుత్వం చక్కగా పనిచేయడం వలన అనేక ఆర్థికవిజయాలు సాధించిన సంగతి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . జిడిపి ( గ్రాస్ డొమెస్టిక్ ప్రాడక్ట్ ) చూస్తే , దీనిని గత సంవత్సరంతో పోలిస్తే రు 5.25 శాతం పెరగడం జరిగింది . ప్రభుత్వం తీసుకొన్న అనేకచర్యల వలన పర్ క్యాపిటా ఇన్‌కం (తలసరి ఆదాయం ) గణనీయంగా పెంచుకోవడం జరిగింది . ఇది రు 3. 85 శాతంగా వుందని మనవిచేస్తున్నాను . చాలామంది అనేక సందర్భాలలో చెప్పడం, సూచనలు చేయడ ం కూడా జరిగింది నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లో కోత తగ్గించితే తప్ప రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని చెప్పినపుడు తదనుగుణంగా ప్రభుత్వం తీసుకొన్న చర్యల వలన 2000 .2001 సంవత్సరానికి 18 .1 శాతం పెరుగుదల రేటును నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ మీద కంట్రోల్ చేయడం జరిగింది గత సంవత్సరంతో పోలిస్తే ఇది 25 .7 శాతంగా ఉందని ఈ సందర్భంగా సభదృష్టికి తెస్తున్నాను . ఈ విధంగా ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ప్రభుత్వం తీసుకొన చర్యల వలన జిడిపి పెరగడమే కాకుండా తలసరి ఆదాయాన్ని కూడా పెంచడం జరిగిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . ఈనాడు ఈ బట్జెటులో గమనించితే ఇరిగేషన్ సెక్టారుకు గాని, పవర్ సెక్టారుకు గాన ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను .

సా.6.50

పవర్ సెక్టార్‌ను గురించి మాట్లాడుకునేటపుడు, రాష్ట్ర ప్రజలందరూ కొన్ని వాస్తవాలను తెలుసుకోవలసిన అవసరం వుంది. మనమందరం చూసాము, ఈనాడు మన స్టేట్ ప్లాన్ ఔట్‌లే ఈ ఆర్థిక సంవత్సరానికి రు.8228.12 కోట్లు

వుంటే ఈనాడు 'యాన్యువల్ రెవిన్యూ రిక్వైర్‌మెంట్' బై ట్రాన్స్‌కో -- అంటే రెగ్యులేటరీ కమిషన్ అలౌ చేసిన ట్రాన్స్‌కో యొక్క ఎ.ఆర్.ఆర్. రు.8336.00 కోట్లు. అంటే ఈనాడు స్టేట్ ప్లాన్ బడ్జెట్ కంటె కూడా ట్రాన్స్‌కోకు అనుమతించిన ఎ.ఆర్.ఆర్. ఎక్కువేనని ఈ సందర్భంగా ప్రత్యేకంగా నేను మనవి చేస్తున్నాను. అదేవిధంగా బడ్జెట్ కేటాయింపులు చూసినట్లయితే, ప్లాన్ క్రింద రు.2606.00, నాన్ ప్లాన్ క్రింద రు.738.00 కోట్లు, వెరసి రు.3344.00 కోట్లు ఈనాడు విద్యుచ్ఛక్తి రంగానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఇక్కడ కొన్ని వాస్తవాలను మనం తెలుసుకోవాలి. ఈనాడు జనరేషన్‌లో కాని, నెట్‌వర్క్ ఎక్స్‌పాన్షన్‌లో కాని, భారతదేశంలోని అన్ని రాష్ట్రాల కంటె ఈనాడు ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా వుంది. అదేవిధంగా ఈనాడు పి.ఎల్.ఎఫ్. అంటే ప్లాంట్ లోడ్ ఫాక్టర్ చూసినా, రాష్ట్రంలో వున్న థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రాలలో హయ్యస్ట్ పి.ఎల్.ఎఫ్. రికార్డ్ 92 శాతమని మనవి చేస్తున్నాను. నేషనల్ యావరేజ్ కేవలం 64.7 శాతం మాత్రమే వుంది. ఇది ఈ ప్రభుత్వం సాధించిన విజయం కాదా అని అడుగుతున్నాను.

అదేమాదిరిగా, ఇంకా కొన్ని విషయాలను మనం గమనించినట్లయితే, రెగ్యులేటరీ కమిషన్ గురించి కొన్ని వివాదాస్పద వార్తలను ప్రెడిక్ట్ చేస్తున్నారు. అది ప్రజలు కూడా తెలుసుకోవలసిన అవసరం వుంది. పవర్ సెక్టార్‌లో రిఫార్మ్స్ అనేవి ఈనాడు వచ్చినవి కాదు ఈ దేశంలో. ఈ సంస్కరణల పరిణామ క్రమాన్ని ఒకసారి గమనించినట్లయితే, ఆనాడు 1991వ సంవత్సరంలో ఎలక్ట్రిసిటీ సప్లయ్ యాక్ట్, 1948కు అమెండ్‌మెంట్ తీసుకొచ్చి, జనరేషన్‌లో ప్రైవేటు సెక్టార్‌ను ప్రోత్సహించినప్పటికీ కూడా అది విజయవంతం కాలేదు. ఎందుకంటే, ఆనాడు ప్రైవేటు పవర్ ప్రాజెక్ట్స్ ప్రొడ్యూస్ చేసిన విద్యుత్‌ను కొనుగోలు చేసినవి కేవలం ఆ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డులు మాత్రమే. అయితే ఆ స్టేట్ బోర్డుల ఆర్థిక పరిస్థితి చక్కగా లేనందువల్ల పవర్ జనరేషన్‌కు 1991లో చేసిన ప్రయత్నం విజయవంతం కాలేదు.

అదేవిధంగా ఈ రాష్ట్రానికి సంబంధించి 'హితేన్ భయ్యా కమిటీ'ని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం, దాని సిఫార్సులు వచ్చిన విషయం సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అదేవిధంగా ఇంకొక ప్రధానమైన అంశం ఏమిటంటే, 1996 వ సంవత్సరంలోనే ఒక ' కామన్ మినిమమ్ యాక్షన్ ప్లాన్ ఫర్ పవర్ సెక్టార్' అని భారత దేశం మొత్తం మీద నేషనల్ ఎజండాగా కూడా పెట్టిన సంగతిని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఆ సమావేశానికి ఈ దేశంలో వున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులందరూ కూడా హాజరు కావడం జరిగింది. ఒకసారి కాదు, రెండుసార్లు హాజరై, ఒక 'కామన్ మినిమమ్ ప్రోగ్రామ్'ను చాకౌట్ చే సుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావన చేస్తున్నాను. 'కామన్ మినిమమ్ యాక్షన్ ప్లాన్ ప్రోగ్రామ్' ఏమి చెప్పిందంటే జాతీయ స్థాయిలో కాని, రాష్ట్ర స్థాయిలో కాని ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌లను ఏర్పాటు చేసుకోవాలని, 'అన్‌బండ్లింగ్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ బోర్డ్స్ ఎట్ ట్రాన్స్‌మిషన్ కాని, జనరేషన్ కాని, డిస్ట్రిబ్యూషన్‌కు సంబంధించి వివిధ కార్పొరేషన్స్‌ని ఏర్పాటు చేయాలని, డిస్ట్రిబ్యూషన్ రంగంలో ప్రైవేటు వ్యక్తులను ప్రోత్సహించాలని ఒక కామన్ మినిమమ్ యాక్షన్ ప్లాన్ 1996లోనే ఈ దేశంలో ఏర్పాటు చేసి, నేషనల్ అజెండాకు ఏర్పాటు చేసిన సంగతి ప్రత్యేకంగా నేను గుర్తు చేస్తున్నాను.

ఈనాడు వారు చెబుతున్నారు, ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌ను తొలగించవచ్చు కదా అని. కమిషన్ మాట వినకుండా మన ప్రభుత్వం చేయవచ్చునని చెబుతున్నారు. ఈ సందర్భంగా ఒక మాట మనవి చేస్తున్నాను. 23-9-1999న ఈ రాష్ట్రంలో ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌ను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడైతే నియమించిందో ఆ రోజునుంచే The Government of Andhra Pradesh is no more a regulator. అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అంతేకాకుండా మరొక ప్రధానమైన అంశం ఏమిటంటే ఎలక్ట్రిసిటీ రిఫార్మ్స్ ఒక్క ఆంధ్ర ప్రదేశ్‌లోనే జరగడం లేదు. 1995 లో ఒరిస్సాలో జరిగాయి. అదేవిధంగా 1997లో రిఫార్మ్స్ యాక్ట్ హర్యానాలో పాస్ చేసుకోవడం జరిగింది. ఈ రాష్ట్రంలో ఎ.పి.స్టేట్ ఎలక్ట్రిసిటీ రిఫార్మ్స్ యాక్ట్‌ను 1998లో పాస్ చేయడం జరిగింది. అదేవిధంగా రాజస్థాన్ కాని,

కర్ణాటక కాని, ఉత్తర ప్రదేశ్ కాని, ఈనాడు సమగ్ర చట్టాలను పాస్ చేసుకున్న సంగతిని, అదేవిధంగా గుజరాత్, అరుణాచల ప్రదేశ్, మధ్య ప్రదేశ్, వెస్ట్ బెంగాల్, తమిళనాడు, ఢిల్లీ -- ఈ విధంగా మనం గమనిస్తే దాదాపు 16 రాష్ట్రాలు ఈ యాక్ట్‌ను పాస్ చేసుకొని రెగ్యులేటరీ కమిషన్‌ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందనే వాస్తవాన్ని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

తరువాత, ఇంకొక ప్రధానమైన అంశం ఏమిటంటే, ఈనాడు ప్రతిపక్షాలైన కాంగ్రెసువారు కాని, వామపక్షాల వారు కాని చెబుతున్నారు. వరల్డ్ బ్యాంకు ఒత్తిళ్లకు లోనై ఈ రాష్ట్ర ప్రభుత్వం సంస్కరణలను తీసుకువచ్చిందని, ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌ను ఈ రాష్ట్రంలోకి తీసుకువచ్చిందని ఈ పక్షాలవారు విమర్శిస్తున్నారు. అందుచేత రెగ్యులేటరీ కమిషన్స్ ఏర్పాటు అనేది ఒక్క ఆంధ్ర ప్రదేశ్‌కే పరిమితం కాదు. ఇతర రాష్ట్రాలలో కూడా వున్నాయి. ఈనాడు ఈ విధంగా వారు ఆరోపణ చేయడమనేది చాలా దారుణమైన విషయం . ఒకసారి మనం వెనుకకు చూసినట్లయితే, ఇక్కడ ఆంధ్ర ప్రదేశ్‌లో The Andhra Pradesh State Electricity Reforms Bill was passed on 24.4.1998 . 24-4-1998 న ఆంధ్ర ప్రదేశ్‌లో ఎలక్ట్రిసిటీ రిఫార్మ్స్ బిల్లు పాస్ అయితే, Publication of project appraisal documentý of the World Bank was on 25-1-1999న అని నేను మనవి చేస్తున్నాను. అంటే వరల్డ్ బ్యాంకు ఈ ప్రాజక్ట్ అప్రైజల్ డాక్యుమెంట్ పబ్లిష్ చేయడానికి ముందే, దాదాపు ఒక సంవత్సరం ముందే ఈ రాష్ట్రంలో రెగ్యులేటరీ కమిషన్ బిల్లును ఈ రాష్ట్ర శాసన సభ ఆమోదించిన సంగతిని నేను ప్రత్యేకంగా గుర్తుచేస్తున్నాను. ఇంకొక అంశాన్ని మనం గుర్తుంచుకోవాలి.

ఆనాటి ట్రాన్స్కో పరిస్థితిని మనం సమీక్ష చేసుకోవలసిన అవసరం వుంది. ఆనాడు మన రాష్ట్రంలో ఉత్పత్తి చేసిన విద్యుత్తే కాకుండా, ఎన్.టి.పి.సి. కాని, ఎన్.ఎల్.సి. కాని, ఎన్.పి.సి. కాని, ఈ రాష్ట్రంలో ఉన్న ఎ.పి. ఎలక్ట్రిసిటీ గ్రిడ్‌కు వారు కూడా పవర్ సప్లయ్ చేస్తున్నారు. అక్కడ నుండి మనం ఎలక్ట్రిసిటీ కొనుగోలు చేసిన సంగతి గుర్తు చేస్తున్నాను. ఆనాడు వున్న పరిస్థితి ఏమిటంటే, రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు పడి, చెల్లించలేని పరిస్థితులు వుంటే, ఈ సంస్థలన్నీ ఆంధ్ర ప్రదేశ్‌కు ఎలక్ట్రిసిటీ సరఫరాను నిలిపివేసిన పరిస్థితిని గుర్తు చేస్తున్నాను. ఆర్థిక సంక్షోభంలో ట్రాన్స్కో కూరుకుపోవడం, అదేవిధంగా మీరు గమనించినట్లయితే, ఇందాక ఒక గౌరవ సభ్యుడు కూడా చెప్పడం జరిగింది. ఈ దేశంలో వున్న నేషనల్ ఫండింగ్ ఏజన్సీస్ అన్నీ కూడా, అప్పులు ఇవ్వడానికి, పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రాని పరిస్థితిని నేను ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అదేవిధంగా, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ కాని, ఆర్.ఇ.సి. కాని, ఎల్.ఐ.సి. కాని, దాదాపు రు.900.00 కోట్ల వరకు బకాయిలు వారికి పెడితే వారు ఆర్థిక సహాయాన్ని నిలిపివేయడం జరిగింది ఆ రోజున. అదేవిధంగా ఐ.సి.ఐ.సి.ఐ. కాని, ఐ.డి .బి.ఐ. కాని -- వారు ఈనాడు ప్రపంచ బ్యాంకు అంటున్నారు -- అదే కాదు, ఈ దేశంలో వున్న ఆర్థిక సహాయ సంస్థలు కూడా మన ట్రాన్స్కోకు సహాయం చేయడానికి ఆ రోజు ముందుకు రాని సంగతిని నేను ప్రత్యేకంగా ప్రస్తావన చేస్తున్నాను.

( గౌ.సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు.)

రా.7.00

ఈనాడు అంతర్జాతీయ సంస్థలలో వరల్డ్ బ్యాంక్ కాకుండా డి.ఎఫ్.ఐ.డి, ఓ.సి.ఎఫ్, కె.ఇ.ఎఫ్,జర్మనీ మొదలైన సంస్థలు, ఇంటర్నేషనల్ ఫండింగ్ ఏజెన్సీలు ట్రాన్స్కోని ఆదుకోవడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో కేవలం వరల్డ్ బ్యాంక్ ఇన్‌ఫ్లుయన్స్‌తో ఈ సంస్కరణలు, ఈ రాష్ట్రంలో తీసుకువచ్చారనేది సహేతుకం కాదాఅని ఈ సంధర్భంగా మనవిచేస్తున్నాను. ఇంకా ప్రధాన మైనది ఈ టారిఫ్ హైక్. ఈనాడు టారిఫ్ హైక్ కేవలం 14.5 శాతం మాత్రమేఅని మనవిచేస్తున్నాను. ఆనాడు కాంగ్రెస్ పార్టీ

అధికారంలో ఉన్నప్పుడు, 1992లో ఒకే ఒక్క ఆర్థిక సంవత్సరంలో ఆనాడు 1.1.92న రు.344 కోట్లు పెంచే విధంగా 22శాతము టారిఫ్‌ని పెంచడం జరిగింది. అదే విధంగా 1.12.92న రు.358 కోట్లు పెంచే విధంగా అంటే 18 శాతం పెంచడం జరిగింది. 14.5 శాతం టారిఫ్ హైక్ ఇప్పుడు ఉంది. ఆనాడు ఒకేఒక్క సంవత్సరం 40 శాతం రెండు దఫాలుగా పెంచితే, వారు ఎవరి ఇన్‌ఫ్లుయన్స్‌తో పెంచారని అడుగుతున్నాను. ఈ విధంగా వాస్తవాలకు దూరంగా వారంతా ఈనాడు యాజిటేషన్ చేస్తున్నారు. వాస్తవాలు తెలుసుకొని వారి పంథాను మార్చుకొని శాసనసభ చర్చలో పాల్గొనవలసిందిగా ఈ వేదిక మీద నుండి వారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

ఈ తెలుగుదేశ ప్రభుత్వం స్థానిక సంస్థలను ఎప్పుడో బలోపేతం చేసింది. ఆనాడు 73-74వ రాజ్యాంగ సవరణ చేసిన తరువాత 3 అంచెల పంచాయితీ వ్యవస్థని 5 అంచెలుగా చేసి ఆనాడు ఎలక్షన్స్ పెట్టాము. ఆశించిన మేరకు ఫలితాలు రాలేకపోయాయి. ఆనాడు అన్ని రాజకీయపార్టీలు భావించింది ఏమంటే, 5 అంచెల వ్యవస్థకిగాను 3 అంచెల వ్యవస్థ సమర్థవంతంగా పని చేస్తుందని అధికార పార్టీ భావించినప్పుడు మనస్ఫూర్తిగా శాసనసభలో ఉన్న అన్ని రాజకీయపార్టీలు ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ 3 అంచెల వ్యవస్థే బాగా ఉంటుందని ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించడానికి సహకరించిన సంగతి నేను ప్రత్యేకంగా గుర్తు చేస్తున్నాను.

ఈ సంధర్భంగా ఒక్క విషయం మనవిచేయాలి. ఆనాడు పంచాయితీశాఖామాత్యులుగా ఉన్న స్వర్గీయ మాధవరెడ్డిగారు ఢిల్లీకి వచ్చారు. నేను అప్పుడు ఢిల్లీలో ఉండడం తటస్థించింది. మేము ఇద్దరం కలిసి ఢిల్లీలో ఏ.ఐ.సి.సి పంచాయితీరాజ్ విభాగ స్థానిక సంస్థలు చూసే ఇన్‌ఛార్జ్ మణిశంకర్ అయ్యర్‌గారి దగ్గరకు వెళ్లాము. ఇక్కడ మూడు అంచెల వ్యవస్థ కావాలని కోరాము. రాష్ట్రానికి సంబంధించిన పి.సి.సి కానివ్వండి, సి.ఎల్.పి కానివ్వండి ఏకగ్రీవంగా తీర్మానం చేయడానికి సహకరించింది కాబట్టి దయచేసి మీరు సహకరించి కాన్‌స్టిట్యూషనల్ అమెండ్‌మెంట్ తేవడానికి సహకరించండని ఆ రోజు కోరాము. అప్పుడు వారు అన్నదేమిటంటే, నేను ఏ.ఐ.సి.సి వ్యవహారాలు చూసే వ్యక్తిని. నాకు తెలియకుండా రాష్ట్ర పి.సి.సికాని, సి.ఎల్.పికాని చేస్తే నేను ఖాతరు చేయవలసిన అవసరం లేదు. నేను ఈ అమెండ్‌మెంట్‌కి ఒప్పుకోను అన్నారు. ఈ నాటికీ ఎన్నికలు జరపకుండా తాత్సారం చేయడానికి కాంగ్రెస్ పార్టీనే ప్రధాన కారణం. ఈనాడు వారంతా పంచాయితీ ఎన్నికలు పెట్టండి లేకపోతే స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టండిఅని సవాళ్లు విసురుతూ ఉన్నారు. ప్రజలు ఎప్పుడూ తెలుగుదేశం పార్టీవైపే ఉంటారు, ఉన్నారు. ప్రజాబలం మాకు ఉంది. ప్రజామోదం, ప్రజల తీర్పు తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉందని మనవిచేస్తున్నాను.

మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు, మున్సిపాలిటీ ఎన్నికలు, కార్పొరేషన్ ఎన్నికలు ఏది చూసినా కూడా పట్టణ ఓటర్స్‌కూడా తెలుగుదేశం పార్టీకే పట్టం కట్టారని ఈసందర్భంగా తెలియచేస్తున్నాను. ఎన్నికలకు తెలుగు దేశం పార్టీ ఎప్పుడూ భయపడే సమస్య లేదు. ఇప్పుడు కూడా స్థానిక సంస్థలలో మేమే విజయం సాధిస్తామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ప్రజాబలం మాకు ఉంది, ప్రజల మద్ధతు మాకు ఉంది. ఎన్నికలకు ఎప్పుడూ వెనకాడే సమస్య లేదు. ఈనాడు అన్ని రాష్ట్రాలలో ఈ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోంది. ముఖ్యంగా మహిళాభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోంది. భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు నుండి ఈ దేశంలో మహిళాభివృద్ధి కోసం ఎన్నో సంఘ సంస్కరణలు, ఉద్యమాలు జరిగాయి. పురుషులతో సమానంగా స్త్రీలకు అవకాశాలు లేకుండా ఉండడంవల్ల సాంఘిక, ఆర్థిక, సామాజిక రంగాలలో వెనకబడి ఉంటే వారికి సరయిన గుర్తింపు, ప్రోత్సాహం ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని మనవిచేస్తున్నాను.

ఈనాడు ఇక్కడి మహిళలు ఎంతో ఉద్యమ స్ఫూర్తితో, చైతన్యవంతులై ముందుకు పోతున్నారు. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ముఖ్యంగా ప్రత్యేకంగా గమనించవలసిన అంశం, డ్వాక్రా ఉద్యమం పొదుపు సంఘాల ఉద్యమం . ఇది ఎంత స్థాయికి పెరిగిందంటే, ఈనాడు రాష్ట్రంలో 75 శాతం మహిళలు పేదస్థితిలో ఉన్నారు. అక్షరాస్యతా శాతం

చూసినట్లయితే 50 శాతం కూడా మహిళలలో లేదు. అయితే నిరక్షరాస్యులుగా ఉండి, పేదతనంతో ఉండే వీరు ఈనాడు రు.3.4 లక్షల పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి 48 లక్షల మంది సభ్యత్వం కలిగి రు.650 కోట్లు పోగు చేశారుఅంటే ఈ ప్రభుత్వం మహిళలలో ఎంతో చైతన్యాన్ని తీసుకువచ్చిందని మనవిచేస్తున్నాను. వీరంతా చైతన్యవంతులై ముందుసాగాలని ఈ ప్రభుత్వం చూస్తూ ఉంది. ఈనాడు అక్షరాస్యతా శాతాన్ని పెంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. 91 సెన్సెస్‌లో చూసినట్లయితే, కేవలం 44 శాతంగా ఉంది. ఎస్.సిల అక్షరాస్యత 31.5శాతం, ఎస్.టి అక్షరాస్యత 17.1 శాతం మన రాష్ట్రంలో ఉంది. ఇది గమనించాలి. ఈ నేపథ్యంలో ప్రజలంతా అక్షరాస్యులు కావాలని కనీసం తమచుట్టూ జరుగుతున్న విషయాలు తెలుసుకోవాలనే పరిస్థితిలో ఉంటే ఈ ప్రజాస్వామ్యం విజయవంతం అవుతుంది, అభివృద్ధి సాధ్యమవుతుందని టోటల్ లిట్రసీకి సబంధించి ఒక నిర్దిష్ట కాలపరిమితిలో 2005 సంవత్సరం నాటికి ఈ రాష్ట్రంలో 95శాతం లిట్రసిని సాధించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇలా చూస్తూ ఉంటే, సమాజంలో ఉన్న అన్ని వర్గాలు, రాజకీయ పార్టీలు, ప్రజలంతా చిత్తశుద్ధితో ప్రభుత్వం చేస్తున్న కృషిలో పాలుపంచుకున్నప్పుడే ఈ లక్ష్యం నెరవేరుతుంది. ఈ 95 శాతం అక్షరాస్యత సాధ్యమవుతుందని మనవిచేస్తున్నాను. ఇంకొక ప్రధానమయిన అంశం ఏమిటంటే, ఈనాడు సమర్ధవంతంగా పనిచేసే ముఖ్యమంత్రి మనకు ఉన్నారు. పని చేసే ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉంది. మనమంతా ముందుకుపోతున్నాము.

రా.7.10

ఇక రాష్ట్రములో పెరుగుతున్న జనాభాను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తున్నాను. పేదరికం పోగొట్టి సహజవనరులను సద్వినియోగం చేసుకోవాలంటే జనాభాను తప్పక నియంత్రించాల్సి ఉంది. జనాభా పెరుగుదల రేటు 1.36 కోట్లు ఉంది. ఈనాడు రాష్ట్ర జనాభా 7.68 కోట్లు ఉంది. ఇదే విధంగా జనాభా పెరిగితే 2010 సంవత్సరానికి 10 కోట్లు మించుతుందని తెలియజేస్తున్నాను. ఈ విధంగా జనాభా పెరిగితే పేదరికాన్ని నిర్మూలించడానికి , రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ఆస్కారం ఉండదు. జనాభాని నియంత్రించడానికి ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి అందరం కలసి కట్టుగా కృషి చేయాలి. ఈ విషయంలో అందరి భాగస్వామ్యం ఉండాలని మనవి చేస్తున్నాను.

ఈనాడు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ముందు చూపుతో చేపడుతుంటే కొందరు హేళన చేస్తున్నారు. దీని పరమార్ధం ప్రజలు తెలుసుకొంటున్నారు. కొంత మంది వ్యక్తులు ఇంకా తెలుసుకోకపోవడం చాలా దురదృష్టకరమని తెలియజేస్తున్నాను. **నీరు – మీరు అనే కార్యక్రమాన్ని** ప్రభుత్వం చేపట్టి 12వ విడత **జన్మభూమి కార్యక్రమంలో** దీనిని ప్రత్యేకంగా చేపట్టింది. గతంలో ఉన్న పాలకులకు ముందు చూపు లేకపోవడం వల్ల, విజన్ లేకపోవడం వల్ల తీవ్ర దుర్భిక్షంవల్ల ప్రజలు దేశంలోనూ, రాష్ట్రములోనూ మగుతున్న పరిస్థితులు మనందరకు తెలుసు. రాజస్థాన్, గుజరాత్ లలో తీవ్ర క్షామ పరిస్థితులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ లో 688 మండలాలలను కరవు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది. సిట్యుయేషన్ చాలా అలార్మింగ్‌గా ఉంది. భూగర్భ జలాలు తరిగిపోతున్నాయి. తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు ఉంటే వీటిని నివారించడానికి, భావితరాల వారికి బంగారు బాట వేయాలని వారు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించి ప్రభుత్వం **నీరు – మీరు** కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తముగా ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములైనారని ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను. రాష్ట్రములో కురిసే ప్రతి వర్షపు నీటి బొట్టుని మనము సంరక్షించుకోవాలి. భూమిలో నీరు ఇంకేట్లు చేసుకొని భూగర్భ జలాలను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. దీంట్లో ప్రజలు భాగస్వాములు కావాలని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రములో వర్షాలు మూడు నెలలు కురుస్తాయి, మూడు నెలలు కురవవు. మూడు నెలలు కురిసిన వర్షపు నీరే త్రాగు మరియు సాగు నీటికి ఆధారముగా ఉంటుంది. కాబట్టి వర్షపు నీటిని భూమిలో చేర్చడానికి ఈ కార్యక్రమం విజయవంతమౌతోంది ప్రజలు సహకరిస్తున్నారు. 14.62 శాతం గా ఉన్న దీనిని 31.3 శాతానికి పెంచాలని ప్రభుత్వం చేస్తున్న కృషిలో అందరం భాగస్వాములం కావాల్సిన అవసరం ఉందిని తెలియజేస్తున్నాను.

ఈనాడు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం అభివృద్ధి చెందుతోంది. దేశాల సుదూర తీరాలను తొలగించి ప్రపంచమంతా ఒక గ్లోబల్ విలేజీ గా మారుతోందని తెలియజేస్తున్నాను. ఈ నెపద్యంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం లో మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు చేసిన సేవని ప్రసంసించాల్సిన అవసరం ఉంది. ఈనాడు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం పటం లో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకించి హైదరాబాద్ కి ప్రత్యేకమైన స్థానం కల్పించారు. ఆ రోజున అమేరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ వచ్చి అప్రీషియేట్ చేశాడు. అంటే హైదరాబాద్‌కి ప్రపంచ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం పటం లో స్థానము కలిగిందని మనవి చేస్తున్నాను. ఈ అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాన్యుడి సేవలో వినియోగించాలి, రాష్ట్రార్థికాభివృద్ధిలో ప్రజల జీవన ప్రమాణం పెంచడంలో ఒక మంచి ప్రజారంజకమై ఉన్న ప్రభుత్వం , ఎలక్ట్రానిక్ గవర్నెన్స్ ఇవ్వడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది . దీనికి నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.

ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజానీకానికి ఈ ఐ.టి. సేవలు వినియోగించాలి, సాటిలైట్ బేస్డ్ నెట్ వర్క్ లను రాష్ట్రప్రభుత్వం వినియోగించుకోడానికి ఇస్రో, మేసెట్ లతో మెమోరండమ్ ఆఫ్ అండర్ స్టాండింగ్ కి ఈ ప్రభుత్వం రీచ్ కావడం జరిగింది. దూర విద్య కానీయండీ, టెలీ మెడిసిన్, ఎలక్ట్రానిక్ గవర్నెన్స్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, కో–ఆపరేటీవ్ సెక్టార్, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలకు సహాయం చేయాలని ఈనాడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, పేదవారికి వినియోగించాలని ప్రయత్నం చేయడం ముదావహమని తెలియజేస్తున్నాను. ఈనాడు హైదరాబాద్‌లో హైటెక్ సిటీని నెలకొల్పడం జరిగింది. ఫిబ్రవరి 2002 నాటికి సైబర్ గేట్‌వే హైటెక్ సిటీ ఫేజ్ 2 ప్రారంభం కానుంది. ఈ నేపద్యంలో గణనీయమైన అభివృద్ధిని మనం సాధించిన వారమౌతామని తెలియజేస్తున్నాను. పేదవారి సంక్షేమం కోసం, అణగారిన ప్రజల కు అండగా ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి గార్ని ప్రత్యేకముగా అభినందిస్తూ సెలవు తీసుకొంటున్నాను. జైహింద్.

## ముఖ్యమంత్రి స్టేట్‌మెంటు
## భారీ వర్షాలు, వరదల వల్ల రాష్ట్రంలో సంభవించిన నష్టాల గురించి

(కొనసాగింపు)

**శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :–** అధ్యక్షా, ఉదయం నేను భారీ వర్షాల విషయమై స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. అప్పుడే రిలీఫ్ మినిస్టర్ గార్ని నంద్యాల వెళ్లి రమ్మన్నాను. ఆయన వెళితే ఎక్కడా దిగడానికి ఆస్కారం లేకపోయినందున తిరిగి వచ్చారు. 7 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ పెట్టి మిగిలిన జిల్లాల నుండి సమాచారం తెప్పించుకొన్నాము. రాష్ట్రములో భయంకరమైన పరిస్థితులు ఉన్నాయి. జిల్లాలలోని పరిస్థితులను చెపుతాను. ఈ రోజు అన్ని జిల్లాల్లో కంటే గుంటూరు జిల్లాలో పరిస్థితి తీవ్రంగా ఉంది. రెంటచింతల దగ్గర ఒక సుమో కారు కొట్టుకుపోయి 5 గురు మరణించారు. లారీ లో నుండి ఒకరు కొట్టుకుపోయి మరణించారు. కారంపూడి గ్రామంలోని ఒక లాడ్జీ కూలిపోయి ముగ్గురు చినిపోగా శవాలను బయటకు తీయడం జరిగింది. ఆ లాడ్జీ నుండి ఒకతను తప్పించుకొని చెప్పిందేమంటే ఆ శిధిలాలలో మరో ఆరుగురు చనిపోయి ఉన్నారని చెప్పారు. చిలకలూరిపేటలో ముగ్గురు చనిపోయారు. ఒక్క గుంటూరులో మొత్తం 19 మంది చనిపోయారని సమాచారం వచ్చింది. శిధిలాలలో చిక్కుకొని పోయి ఉన్న వారితో కలుపుకొంటే మొత్తం చనిపోయిన వారి సంఖ్య 25 వరకు ఉంటుంది. నల్గొండ జిల్లాలోని మిర్యాలగుడాలో ఇద్దరు, కోదాడలో ఒక్కరు, మునుగోడులో ఒక్కరు, కార్త్వాల్ గ్రామంలో ఇద్దరు, మొత్తం ఏడుగురు చనిపోయారు. ప్రకాశం జిల్లాలో 5 మంది, కర్నూలు జిల్లాలో 4గురు, చనిపోయారని తెలుస్తోంది. నెల్లూరులో ఒకరు, కృష్ణా జిల్లాలోని కంచికచర్ల లో ఒకరు చనిపోయారు. మొత్తం చనిపోయిన వారి సంఖ్య 34 మంది వరకు ఉంది. లాడ్జీ కూలి చనిపోయారన్న 6 గురిని కలుపుకొంటే మొత్తం 40 ఔతుంది. అంతేకాకుండా కర్నూలులో 4గురు చనిపోయారని సస్పిషన్ ఉంది. మొత్తం 44 మంది చనిపోయారనే పరిస్థితి ఉందని తెలియజేస్తున్నాను. చాగలమర్రిలో

ఒక బస్సుపై ఉన్న 40 మందిని ఏర్ ఫోర్స్ హెలీకాప్టర్ సహాయంతో రక్షించి వారిని కడపలో వదిలిపెట్టారని సమాచారం అక్కడి అధికారులు ఇచ్చారు. ఈ విధంగా 40 మందిని రక్షించడం జరిగిందని తెలియజేస్తున్నాను.
రా.7.20

అదే మాదిరిగా ఈ 44 మంది సేవ్ అయ్యారు. హైదరాబాదులో అయితే మూసీ నది చాలా డేంజరస్‌గా వుంది. ఎందుకంటే, వికారాబాదు, తదితర ప్రాంతాలలో హెవీ రెయిన్స్ పడడం మూలంగా పైనుండి నీరు వస్తున్నది. ఉస్మాన్‌సాగర్ బాగా నిండుతోంది. ఇటీవలి కాలంలో ఎన్నడూ లేని విధంగా నేడు ఈ వర్షాలు పడడం వల్ల ఇన్‌ఫ్లోస్ చాలా ఎక్కువగా వుండి, వరద నీరు బాగా వస్తున్నది. అందువల్ల రాత్రికి 4000 క్యూసెక్కుల నీరు వదిలే విధంగా అలర్ట్ చేసి, అనౌన్స్ చేయడం జరుగుతోంది. కొన్ని ప్రాంతాలలో గుడిసెలు వున్నాయి. లోతట్టు ప్రాంతాలలో నీరు వచ్చే అవకాశం వుంది. ఆ విధంగానే, మూసీలో కూడా నీరు వచ్చే అవకాశం వుందని తెలియజేసుకుంటున్నాను. అలాగే ఇంకా కొన్ని చోట్ల రోడ్లు 'బ్రీచ్ ' అవుతున్నాయి. కె.సి. కెనాల్ వద్ద 12 'బ్రీచెస్' వచ్చాయని ఇన్‌ఫర్మేషన్ ఇచ్చారు. డిటెయిల్స్ డిపార్ట్‌మెంట్‌ను అడిగి తెలుసుకోవలసి వుంది. వీడియో కాన్ఫరెన్స్‌లో చూడమని చెప్పాము. ఆ విధంగా ఈ రోజు కంట్రోల్ రూమ్స్ పెట్టి ఎఫెక్టివ్‌గా మానిటర్ చేస్తున్నాము. అయినా కూడా కొన్ని చోట్ల ఇంకా డిప్రెషన్ వుంది. ఈ రోజు ఉదయం కాకినాడ విశాఖపట్నం మధ్యలో గంటకు 80 కి. మీ. వేగంతో గాలులు వీస్తున్నాయి. అక్కడ డిప్రెషన్‌గా మారింది. ఇది రేపు ఉదయానికి క్రాస్ కావచ్చని వాతావరణ పరిశోధనా కేంద్రం వారు తెలియజేస్తున్నారు. ఇప్పుడు వున్న వేగాన్ని బట్టి అది డిలే కావచ్చు, కాకపోవచ్చు. ఇంకా సివియర్ అవుతుందేమో తెలియదు. ఇదే విధమైన పరిస్థితి కొనసాగినట్లయితే, ఖమ్మం, తెలంగాణా జిల్లాలు, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో మళ్లీ హెవీ రెయిన్స్ వచ్చే అవకాశం వుంది. ఇప్పటికే హెవీ రెయిన్స్ వున్నాయి, అవి ఇంకా 48 గంటల పాటు కొనసాగవచ్చునని ఫోర్‌కాస్ట్ చేస్తున్నారని తెలియజేసుకుంటున్నాను. ప్రస్తుతం వున్న పరిస్థితులు చాలా తీవ్రంగా వున్నాయి. దీనిని రాత్రికి రాత్రి మానిటర్ చేసుకుని రేపు ఉదయానికి మీకు ఇన్‌ఫర్మేషన్ ఇస్తాను. రాష్ట్రం మొత్తం మీద హెవీ రెయిన్స్ వున్నాయి.

వరదలను నివారించేందుకు ఏవిధంగా చేయాలో ఆ విధంగా చేస్తామని, ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తామని, అందుకుగాను, అవసరమైన చర్యలను తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాను. అయితే కొన్ని చోట్ల రోడ్లు కూడా బ్రీచెస్ అయి బ్లాక్ అయ్యాయి. చనిపోయిన కుటుంబాల వారికి ఒక్కొక్కరికి రూ. ఒక లక్ష చొప్పున వెంటనే ఇస్తున్నాము. ఇంకా వరదలలో చిక్కుకున్న వారిని కాపాడవలసిన అవసరం వుంది. ఈ రోజు ఎక్కడైతే వరదలు వచ్చి ముంపుకు గురయ్యారో అక్కడ క్యాంపులు పెట్టి లిబరల్‌గా వారిని ఆదుకోవాలని చెప్పడం జరిగింది. చనిపోయిన వ్యక్తులకు ఈ హౌజ్ తరపున సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబాల వారికి సానుభూతిని తెలియజేస్తున్నాను. పరిస్థితులు ఈ విధంగా వున్నాయి కనుక నిజానికి బడ్జెట్ స్పీచ్‌ను అటెండ్ అవవలసి వున్నప్పటికీ నేను 10 నిమిషాలలో బయటకు వెళ్లేందుకు అనుమతించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సయ్యద్ సజ్జాద్ : ఈ రోజు హైదరాబాద్‌లో హెవీ రెయిన్స్ వున్నాయి. నా నియోజక వర్గంలో నదీం కాలనీ ప్రాంతం , దుర్గా నగర్, నిజాం కాలనీ, హకీం కుంట, హీరా ఖానా, టోలీచౌక్; చార్మినార్ నియోజక వర్గంలో, బిలాల్ నగర్ ఇంకా ఇతర ప్రాంతాలలో వర్షం మూలంగా జనాలు చాలా ఇబ్బందుల పాలవుతున్నారు. ఇళ్లలోకి నీరు వచ్చేసింది. కనుక ఇన్‌చార్జ్ మినిష్టరు గారిని, ఎం .సి. హెచ్ కమీషనరు గారిని, కలెక్టరుగారిని పిలిచి రేపు ఒక మీటింగు పెట్టాలని కోరుతున్నాను. నా నియోజక వర్గంలో ప్రజలు చాలా ఇబ్బందుల్లో వున్నాము. మనుషులంతా నీళ్లలో మునిగే పరిస్థితి వుంది. కనుక అక్కడికి బోట్స్ పంపాలని మీద్వారా , సి.ఎం గారిని రిక్వెస్టు చేస్తున్నాను. యాకుత్‌పురా, చాంద్రాయణగుట్ట, చార్మినార్, పాతబస్తీ ప్రాంతాలలో

మొత్తం నీరు నిండిపోయింది. కనుక ముఖ్యమంత్రిగారు పరిస్థితులను పరిశీలించేందుకు గాను రేపు తప్పకుండా ఒక మీటింగు కండక్టు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- రిలీఫ్ కమీషనర్ ఇక్కడే వున్నారు, వారు మీరు చెప్పింది రాసుకున్నారు. ఇంతకు ముందే కలెక్టరు గారిని ఈ పనులకొరకు నియమించడం జరిగింది. ఎం .సి . హెచ్ స్పెషల్ ఆఫీసరును కూడా నియమించాము. వారు టైం టు టైం ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నదీ సిటీ కేబుల్‌ద్వారా తెలియజేయడం జరుగుతుందని కూడా తెలియజేస్తున్నాను. సజ్జాద్ గారు చెప్పిన విషయాలను రేపు మీటింగులో రిమైండ్ చేసి యాక్షను తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఇక్కడ వాటర్‌ను వదిలే విషయాన్ని ఎప్పటికప్పుడు, ఏ టైములో వదలుతున్నదీ, ప్రతి గంటకూ ఒకసారి ఇన్ఫర్మేషనును సిటీ కేబుల్ ద్వారా యివ్వడం జరుగుతుందని కూడా తెలియజేస్తున్నాను. అందుకోసం తగు ఆదేశాలను ఇవ్వడం జరుగుతుంది అవసరమైన చోట్ల తప్పకుండా బోట్స్‌ను, ఇంకా ఏమేమి కావాలో వాటిని యివ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ సయ్యద్ సజ్జాద్:- అధ్యక్షా, మా దగ్గర పరిస్థితులను పరిశీలించేందుకు మంత్రిగారిని రేపు పంపించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- మన వద్ద వున్నదే 36 మంది మంత్రులు. ప్రతి చోటకూ మంత్రిగారిని పంపాలంటే కష్టం . అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, తగు విధమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. I am requesting all the Ministers in the Planning Board and also the ministers incharge of the districts....అవసరమయితే రాత్రి మూసీ రివర్ ప్రాంతాలలో తిరిగి తగు చర్యలు తీసుకునేందుకు, ప్రజలకు ఎప్పటికప్పుడు తగు సూచనలను యిచ్చేందుకు కూడా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అందరికీ అందుబాటులో వుండేవిధంగా కంట్రోల్ రూమ్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## 2000 – 2001 సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) సాధారణ చర్చ మరియు ఆర్థిక మంత్రి ప్రత్యుత్తరము

(కొనసాగింపు)

శ్రీ వై.రామకృష్ణుడు:- అధ్యక్షా, బయట విపరీతమైన వరదలు, లోపల డ్రై ఎట్మాస్ఫియర్ వున్నాయి. ఈ రెండింటి మధ్యన ఇంచుమించు అందరూ వెళ్లిపోదాము అన్న మూడ్‌లో, నేను సమాధానం చెప్పే అవకాశం రావడం, ముఖ్యంగా బడ్జెటు, ప్రవేశపెట్టిన తరువాత అది కూడా ఒక నూతన విధానంలో ప్రత్యేకంగా మనకు వున్నటువంటి ఆర్థిక పరిస్థితులను కూడా అర్థం చేసుకుని, భవిష్యత్తులో ఈ ఆర్థిక పరిస్థితిని సెట్‌రైట్ చేస్తే తప్ప , రాష్ట్రం ఈ అనుకున్నటువంటి అభివృద్ధినిగానీ, సంక్షేమ కార్యక్రమాలను గానీ, అదే విధంగా విజన్ 2020 క్రింద వున్నటువంటి లక్ష్యాలను సాధించడానికి వీలు కాదన్న ఉద్దేశ్యంతో, ఒక నూతన పద్ధతిలో ఈ బడ్జెటును తయారు చేయడం జరిగింది. That is what is called "Zero based Budget" జీరో బేస్డ్ బడ్జెటును ప్రవేశపెట్టినప్పుడు, దురదృష్టవశాత్తూ, ఆరోజునే ప్రధాన ప్రతిపక్షాలైన, కాంగ్రెసు, సి.పి.ఐ.ఎం పార్టీలు సస్పెండు కావడం జరిగింది , మన రూల్స్ ప్రకారం బడ్జెటుపై దాదాపు ఆరు రోజులు జనరల్ డిస్కషను జరుగవలసి వుంది. ఈ 6 రోజులలో పవర్ మీద వున్నటువంటి ప్రత్యేకమయిన కారణాలవల్ల , మూడు బడ్జెట్‌పై రోజులూ డిస్కషన్ మొదలు కాలేదు. తరువాత 3

రోజులలో దాదాపు 11 మంది సభ్యులు మాట్లాడారు. ఎం .ఐ. ఎం . సభ్యులు ఒవైసీ గారు కూడా సింబాలిక్‌గా ప్రొటెస్ట్ చేస్తూనే వున్నారు. అందువల్ల , ప్రొటెస్ట్‌లు, డ్రై అట్మాస్ఫియర్‌లో జీరో బేస్డ్ బడ్జెటు మీద జనరల్ డిస్కషను జరగడం నాకు అంత సంతృప్తికరంగా లేదు. ఎందుచేతనంటే ముఖ్యంగా శాసనసభ్యులుగానీ, మిగతా లెజిస్లేచర్ బాడీలుగానీ, ప్రధానంగా బాధ్యత వహించి చేయవలసిన కార్యక్రమాలు వున్నాయి. రాజ్యాంగం ప్రకారంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో శాసన సభ్యులకు అత్యంత ప్రాధాన్యం వుంది.

రా.7.30

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో this is nothing but participatory Democracy. అందరు కూడా పార్టిసిపేట్ చేయాలి, ప్రజలయొక్క అభిప్రాయాలను ఈ సభ ద్వారా తెలియపర్చాలి. రూలింగ్ పార్టీలో ఉన్న వాళ్లకి సలహాలు ఇవ్వాలి. కన్‌స్ట్రక్టివ్ క్రిటిసిజం చేయాలి . ఆ కన్‌స్ట్రక్టివ్ క్రిటిసిజం ద్వారా ఈ రాష్ట్రాన్ని అన్నీ రంగాలలో ముందుకు తీసుకువెళ్లడానికి కృషి చేయాలి. అవసరం అనుకొన్నప్పుడు సందర్భాన్ని బట్టి ప్రభుత్వానికి మంచి సలహాలు ఇవ్వాలి. అదే విధంగా మంచి చేస్తున్నప్పుడు అప్రిషియేషన్ ఇవ్వవలసిన బాధ్యత కూడా ప్రతిపక్షాల మీద ఉంటుంది. శాసన సభ్యుల యొక్క ప్రధానమైనటువంటి విధులు రాజ్యాంగ ప్రకారం చూసినట్లయితే ఫైనాన్షియల్ కంట్రోల్, అడ్మినిస్ట్రేటివ్ సూపర్‌విజన్, లెజిస్లేటివ్ కంట్రోల్. ఈ 3 పాత్రలు శాసన సభ పనిని నిర్వహిస్తాయి. అసలు మనం ఈ విధులను నిర్వహిస్తున్నామా? లేదా? అనేటటువంటి అనుమానం కల్గుతుంది. ఈమూడింటిలో కూడా ప్రధానమైనటువంటిది ఫైనాన్షియల్ కంట్రోల్. ఎందుచేతంటే రాజ్యాంగం ప్రకారంగా ఈ బడ్జెటుని ప్రిపేర్ చేసి, అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తరువాత క్షుణ్ణంగా దీని మీద డిబేటు జరిగిన తరువాత ఆ డిబేటులో అందరూ పాల్గొని ఆ బడ్జెటుకి ఆమోదముద్ర వేసేటటువంటి బాధ్యత చట్ట సభలకు ఉంటుంది. ఆ బడ్జెటు పాస్ చేసిన తరువాత సూపర్‌విజన్ చేసేటటువంటి కంట్రోలు కూడా కమిటీల ద్వారా ఈ శాసన సభలకు ఉంటుంది. మనకు ఉన్నటువంటి హక్కులను ఉపయోగించుకోకుండా, అర్హతలను ఉపయోగించుకోకుండా రాజ్యాంగం ప్రకారంగా మనకు సంక్రమించినటువంటి విధులను నిర్వర్తించకుండా ,బాధ్యతగా ప్రవర్తించకుండా , ఎదో ఒక ఇష్యూ మీద పొల్టికలైజ్ చేసుకొంటూ మనకు ఉండేటటువంటి సమయాన్ని అంతా వృధా చేసుకొంటున్నాము. ఆ అనుమానం మనకే కాదు బయట ఉన్నవాళ్లకి కూడా కల్గుతుంది. దానికి సంబంధించిన రిపోర్ట్సు అప్పుడప్పుడు పేపర్లో చూస్తున్నాము. ఈ శాసనసభలో వాళ్లయొక్క ప్రతినిధులు, సమస్యల పరిష్కారానికై ఏ విధంగా స్పందిస్తున్నారో బయట ఆలోచిస్తున్నటువంటి సందర్భాలు ఉన్నాయి. ఈనాడు లైవ్ టెలికాస్టు ప్రసారమౌతోంది. అందుచేత మనం దానిని పరిగణలోకి తీసుకోవలసిన అవసరం ఉన్నది. ఈ శాసన సభ సంవత్సరంలో దాదాపు 50 రోజులు సమావేశం అవుతుంది. ఈ 50 రోజులు సమావేశమవుతున్న సందర్భంలో తాత్కాలికంగా వచ్చేటటువంటి సమస్యలు డిస్కస్ చేసుకోవాలి, చట్టాలు తయారు చేయాలి, బడ్జెట్ పాస్ చేసుకోవాలి. ఆ విధంగా చేసుకోవలసిందిపోయి బడ్జెటు మీద డిస్కషన్ సరిగా జరగదు, డిమాండ్సు గిలిటన్ అవుతాయి, బిల్సు మీద డిస్కషన్ సరిగా జరగదు. ఈ విధంగా రాజ్యాంగం ప్రకారం మనకు కల్గినటువంటి హక్కులను ఉపయోగించుకోకుండా ఒక రాజకీయ ఉద్దేశ్యంతోటే రాజకీయాలు చేయాలనే ఆలోచనతో ప్రతీది కూడా రాజకీయం చేయాలనే ఆలోచనతో శాసన సభా సమయాన్ని వృధా చేసుకొంటున్నాము. ప్రతి ఒక్కరు ఆలోచించవలసింది, మనం ప్రజల తరుపున డిస్కస్ చేయడానికి చట్టం మనకు హక్కు ఇచ్చింది. మీకు నచ్చిన విషయాన్ని లేవనెత్తవచ్చు . కాని ఒకే విషయాన్ని పట్టుకొని లాగీ, లాగీ, రోజులన్నీ ఒకే ఇష్యూ మీదే గడిపితే దాని మీదే యాజిటేషన్లు చేస్తే మిగతా సమస్యలు లేవా? నిన్న పవర్ అయినది, ఈరోజు ఫ్లడ్సు వచ్చాయి, దానికి ముందు డ్రౌటు అయినది . ఇవి అన్నీ కూడా చర్చించుకొంటేనే దానికి ఫలితం ఉంటుంది. ఆ విధంగా చర్చించుకోకుండా ఒకే ఇష్యూ మీద కాన్‌సెంట్రేట్ చేయడం శాసన సభను బహిష్కరించడం లేకపోతే ఇంకో విధంగా చేయడం. ఇది మంచి సాంప్రదాయం కాదు. రాజ్యాంగం శాసన సభలో మాట్లాడేటటువంటి హక్కు మనకు కల్పించింది. దానిని ఉపయోగించుకోవాలని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

ఈ సంవత్సరానికి మన శాసన సభ బడ్జెటు చూసినట్లయితే 22 కోట్ల 91 లక్షల రూపాయలు ఇస్తున్నాము. ఒక్క స్పీకర్, డెప్యూటీ స్పీకర్ శాలరీస్ మాత్రమే చార్జి చేయబడతాయి ,మెంబర్సు శాలరీస్, ఎంప్లాయిస్ శాలరీస్ , ఈ శాసన సభ ఖర్చులు అన్నీ కూడా ఓటు చేయాలి. అందుచేత ఓటు చేయాలనుకొంటే ముందు డిస్కషన్ జరగవలసిన అవసరం వుంది. ఆ డిస్కషన్ కూడా ప్రాపర్‌గా జరగవలసినటువంటి అవసరం వుంది. ఇంత డబ్బు మనం ఖర్చు పెడుతున్నాము అంటే రోజు యావరేజీ మీద 5 గంటలు కూర్చొంటున్నాము. ఒక్క నిముషానికి 5 వేల రూపాయలు ఖర్చు అవుతుంది. ఒక్కరోజుకు ఈ శాసన సభకి ఇంచుమించు 15 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. ఈ బడ్జెటు సమావేశాలు 28 రోజులు జరుగుతాయి . 28 X 15 లక్షలు చూసినట్లయితే మనకు 4కోట్ల 20 లక్షల రూపాయలు మనం ఖర్చు పెడుతున్నాము. అదే విధంగా మనం సంవత్సరంలో 50 రోజులు కూర్చొంటాము దానికి 7కోట్ల 50 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. మిగతావి శాలరీస్ కాని మెంబర్సు టి.ఎ., డి.ఎ.లు ఇవి అన్నీ చూస్తే 15 కోట్ల 41 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. సంవత్సరంలో 50 రోజులు సమావేశ పరిస్తే 7కోట్ల 50లక్షల రూపాయలు ఖర్చు పెడుతుంటే ఇది ఎవరి డబ్బు అని నేను అడుగుతున్నాను. ప్రజాధనాన్ని మనం ఖర్చు పెడుతున్నాము. మనం ఎన్నికలలో పోటీచేస్తే ప్రజలు మనల్ని గెలిపించి ఇక్కడకు పంపిస్తున్నారు. ప్రజలయొక్క అభిప్రాయాలు తెలపమని ఇక్కడకు పంపిస్తున్నారు. ఈ సంవత్సరం బడ్జెటు 22 కోట్ల 91 లక్షల రూపాయలు ఎలొకేట్ చేస్తే గత సంవత్సరం 18, 19 కోట్ల రూపాయలు ఖర్చు అయినది. ఇంతకు నేను చెప్పదల్చుకొన్న విషయం మనం ప్రజాధనాన్ని ఖర్చు పెడుతున్నాము. దానికి రిటన్సు ఏమిటి అనేది ఒకసారి ఆలోచించవలసిన అవసరం వుంది. This is what is known as Zero Based Budget. మనం ఎందుకు ఖర్చు పెడుతున్నాము. ఆ ఖర్చు పెట్టేదానికి ఫ్రతిఫలం ఏమిటి అనేది మనం ఆలోచించవలసిన అవసరం వుంది. మనకు తిరిగి డబ్బు రూపకంలో రాకపోవచ్చు కాని వేరే రూపంలో ప్రజలకు బెనిఫిటు చూపించవలసిన అవసరం వుంది. ఆ విధంగా ఇంత డబ్బును మనం ఖర్చు పెడితే , వివిధ రకాలైన అంశాల మీద ,బడ్జెటు మీద, సరైన జనరల్ డిస్కషన్ లేకుండా దాంట్లో పార్టిసిపేట్ చేయకుండా , డిమాండ్సులో పార్టిసిపేట్ చేయకుండా గిలటన్ చేయించుకొనేటటువంటి పరిస్థితి, అదే విధంగా బిల్సు మీద సరైనటువంటి డిస్కషన్ లేకుండా పాస్ చేయించే సాంప్రదాయానికి స్వస్తి చెప్పి భవిష్యత్తులో అందరూ ఒక పద్దతిలో ఈ కార్యక్రమాలను నిర్వహించి శాసన సభను జయప్రదం చేయవలసిన అవసరం ఉన్నది. ఈ శాసన సభలో చర్చలు పరిపూర్ణంగా జరగవలసినటువంటి అవసరం వున్నది. అప్పుడే ప్రజలు మనల్ని అభినందిస్తారు అనేది మరొకసారి గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. This is my first submission.

బడ్జెటు మీద దాదాపు 11 మంది సభ్యులు మాట్లాడారు. 11మంది మాట్లాడినటువంటి వారు చాలా విషయాలు మాట్లాడారు. ఇంచుమించు నా రిప్లయిలో అన్నీ కవర్ చేస్తాను. ప్రతియొక్క సభ్యుడు మాట్లాడిన దానికి చివరిలో సాధ్యమైనంతవరకు కూడా సమాధానం చెప్పడం జరిగింది. ముఖ్యంగా జనరల్‌గా మెంబర్సు అందరు కూడా మాట్లాడినటువంటి విషయాలు చూస్తే జిరోబేస్డ్ బడ్జెటు మీద కొంతమంది పాజిటివ్‌గా చెప్పడం జరిగింది. కొంతమంది నెగిటివ్‌గా చెప్పడం జరిగింది. పాజిటివ్‌గా చెప్పిన వాళ్లకి నేను మళ్లీ సమాధానం చెప్పవలసినటువంటి అవసరంలేదు. అప్రిషియేటు చేస్తూ మాట్లాడారు కాబట్టి వారికి నాయొక్క కృతజ్ఞతలు ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఎవరైతే నెగిటివ్‌గా మాట్లా డారో వారికి మాత్రం కొన్ని వివరాలు చెప్పవలసిన అవసరం వుంది. మన రాష్ట్రంలోనే జీరోబేస్డు బడ్జెటును తయారు చేసి ప్రవేశ పెట్టిందని ఇందాక క్లుప్తంగా చెప్పడం జరిగింది. ఈ రోజు చేస్తున్నటువంటి ఎక్స్‌పెండించర్ కాని మనకు ఉన్న రెవెన్యూ కాని ట్యాలి చేసుకొన్నట్లయితే ఈ రోజు ప్రభుత్వం దగ్గర ఉన్నటువంటి డిమాండ్స్‌కి ప్రజలయొక్క యాస్పిరేషన్సుకు మన రెవెన్యూ సరిపోవడం లేదు.

రా.7.40

ఆవిధంగా రెవెన్యూ సరిపోవటంలేదని తెలిసినప్పుడు రెవెన్యూ పెంచుకోవచ్చు కదా అని కొంతమంది అడగవచ్చు. రెవెన్యూ పెంచుకోవాలంటే ఎక్కడో ఒకచోట టాక్సేషన్‌కు వెళ్లాలి. టాక్స్ వేయటానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదని మరొక్కసారి

గుర్తుచేస్తున్నాను. ఎందుచేతనంటే ఇప్పటికే నేషనల్ లెవెల్లో యూనిఫామ్ ఫ్లోర్ లెవెల్ రూల్స్ అమలుజరుపుతున్నాము. మన రాష్ట్రమే ప్రత్యేకంగా ఇనిషియేటివ్ తీసుకుని అమలుచేస్తున్నది. దానివల్ల వచ్చే ప్రతిఫలం ఈ ఇయర్ ఎండింగ్‌లో తెలుస్తుంది. ఫర్దర్‌గా టాక్సేషన్‌కు వెళ్లే స్కోప్ ఈ యూనిఫామ్ టాక్సేషన్‌వల్ల లేకపోయింది. ఈరోజు టాక్సులు వేసి మాత్రమే రెవెన్యూ పెంచుకోవాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి లేదనే విషయం గుర్తుచేస్తున్నాను. ఎందుకంటే మనకు ప్రస్తుతం ఉన్న టాక్సులను పకడ్బందీగా కలెక్ట్ చేసుకుని, సిస్టమ్‌ను స్ట్రీమ్‌లైన్‌చేసి, లూప్‌హోల్స్ అన్నీ అరికట్టి ఎక్కువ రెవెన్యూ వసూలుచేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. అందుకనే ప్రజలపై టాక్సులు వేయదలచుకోలేదు. అన్ని డిపార్ట్‌మెంట్స్‌కు టార్గెట్స్ ఫిక్స్‌చేశాము. ఆ ప్రకారం కలెక్ట్‌చేయమని చెప్పాము, లూప్‌హోల్స్ అన్నీ అరికట్టమని చెప్పటం జరిగింది. ఎక్కడెక్కడైతే ఇంటర్ స్టేట్ చెక్‌పోస్ట్ ఉన్నాయో, ఎక్కడెక్కడైతే స్మగ్లింగ్ జరుగుతుందో అవన్నీ అరికట్టమని చెప్పటం జరిగింది. అడ్మినిస్ట్రేటివ్ వింగ్ అంతా స్ట్రీమ్‌లైన్ చేసుకుని వారికి ఉన్న టాక్సేషన్‌తోనే రెవెన్యూస్ బూస్ట్‌ప్ చేసుకోవాలని చెప్పటం జరిగింది. ఆవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది. ఆవిధంగా చేయటమేకాకుండా కోర్టులలో ప్రభుత్వం తీసుకున్న స్టేలు, ట్రిబ్యునల్స్ ఇచ్చిన స్టేలు ఏవైతే స్టేలు ఉన్నాయో వాటిని వెకేట్ చేయించటానికి ప్రయత్నిస్తున్నాము. స్టేలవల్ల రూ.1250 కోట్లు ఎరియర్స్ నిలిచిపోయాయి, అవన్నీ వెకేట్ చేయించటానికి ప్రయత్నిస్తున్నాము. రెవెన్యూ వచ్చే మార్గాలన్నింటినీ స్ట్రీమ్‌లైన్ చేయటంద్వారా కోర్టులలో ఉన్నటువంటి స్టేలు అన్నీ వెకేట్ చేయించటంద్వారా రెవెన్యూ పెంచుకోవాలనే ఆలోచనతో ఉన్నాము.

కేంద్రప్రభుత్వంనుండి వచ్చే వాటాలగురించి ఇంతకుముందు ముఖ్యమంత్రిగారు చెప్పారు. 10వ ఫైనాన్స్ కమిషన్ 29% ఇవ్వటానికి నిర్ణయం చేసింది. 11వ ఫైనాన్స్ కమిషన్‌వారు 29.5 శాతం ఇచ్చారు. 50% సెంట్రల్ బిల్‌నుండి, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్‌కాకుండా ఇవ్వమని చెప్పటం జరిగింది. రాజ్యాంగం ప్రకారం యూనియన్ లిస్ట్, స్టేట్ లిస్ట్, కాంకరెంట్ లిస్ట్‌లని మూడు లిస్ట్‌లు ఉంటాయి. స్టేట్‌లిస్ట్ సబ్జక్ట్‌లు, కాంకరెంట్ లిస్ట్ సబ్జక్ట్‌లకే కాకుండా కొన్ని సెంటర్ స్పాన్సర్డ్ స్కీమ్స్‌కు సెంట్రల్ గవర్నమెంట్ మనీ కన్వర్షన్ చేస్తే, 50% మనకు ఇస్తే we can evolve our own schemes and we can develop the State. 50% ఇవ్వమని ఫైనాన్స్ కమిషన్‌కు చెప్పటం జరిగింది. వారు దానిని కన్‌సిడర్ చేయకుండా కేవలం 29.5% మాత్రమే ఇచ్చారు. ఆవిధంగా డివల్యూషన్స్ తగ్గిపోతున్నాయి. సుమారు రూ.3,000 కోట్లుపైన 11వ ఫైనాన్స్ కమిషన్‌వల్ల కొన్ని రాష్ట్రాలకు నష్టంవచ్చింది. దానిని భర్తీచేయాలని ఆలోచిస్తున్నాము. సంవత్సరానికి సుమరు రూ.736 కోట్లు నష్టం వచ్చే ప్రమాదం ఉంది. కేంద్రప్రభుత్వంనుండి ఎక్కువ మొత్తం తీసుకోవాలని, ఎక్కువ డివల్యూషన్స్ కేంద్రంనుండి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నాము. రాష్ట్రంలోని సిస్టమ్‌ను స్ట్రీమ్‌లైన్ చేసి రెవెన్యూ పెంచుకునేవిధంగా కూడా ఏర్పాటుచేస్తున్నాము.

ఎక్స్‌పెండిచర్ వైపు చూస్తే జీరోబేస్డ్ బడ్జెట్ ప్రధానపాత్ర వహిస్తుంది. జీరోబేస్డ్ బడ్జెట్ వివిధ రాష్ట్రాల్లో, వివిధ దేశాల్లో చేపట్టారని, అక్కడ సక్సెస్ అవ్వలేదని చెబుతున్నారు. స్వీడన్, యు.ఎస్.ఎ., జర్మనీ లేక ఇంగ్లాండ్‌వంటి వెస్టర్న్ కంట్రీస్ తీసుకున్నా వారందరూ ఈ జీరోబేస్డ్ బడ్జెట్‌ను చేపట్టారు, సక్సెస్ అయ్యారు. న్యూజిలాండ్‌లో వారు సక్సెస్ అయ్యారు కాబట్టే మైనస్ గ్రోత్ రేటునుండి ప్లస్ గ్రోత్ రేటుకు వచ్చారు. ఇంప్లిమెంటేషన్‌లో సరైన శ్రద్ధ తీసుకుని, రెవెన్యూస్ పక్కాగా చూసుకుని సిస్టమ్‌ను స్ట్రీమ్‌లైన్ చేస్తే , ఎప్పటికప్పుడు సూపర్‌వైజ్ చేస్తుంటే తప్పకుండా ఇది సక్సెస్ అవుతుంది. మనం కూడా ఎక్స్‌పరిమెంటల్‌గా ఈనాడు చేస్తున్నాము. గౌరవసభ్యులు, ప్రతిపక్ష నాయకులు ఇది సిక్ అయిన విధానంగా మాట్లాడారు. ఏదైనా క్రొత్త విధానం చెబితే దానిని విమర్శించటం తప్ప ఏవిధంగా చేయబోతున్నారనేది ఎనలైజ్‌చేసి, ఏమైనా సలహాలు ఇచ్చి, ఫలానాది యాడ్ చేస్తే బాగుంటుందని భవిష్యత్తుకు పనికివచ్చే ఏమైనా ఆలోచనలు చెబుతారా అంటే అటువంటి ఆలోచనే చెప్పటంలేదు. ప్రభుత్వం ఎక్స్‌పరిమెంటల్‌గా ఒక న్యూ పాలసీని ప్రవేశపెట్టినప్పుడు ఆ న్యూ పాలసీకి తోడ్పడే సలహాలు, సూచనలు సభ్యులు చెప్పినట్లయితే అవి జోడించటం జరుగుతుంది, ఆవిధంగా మనం ముందుకువెళదాము.

ఒక నూతన విధానాన్ని ప్రవేశపెట్టాము. దీనిని ప్రవేశపెట్టటంతోనే ఊరుకోవటంలేదు. 16వ తేదీన బడ్జెట్ పాస్ అవ్వబోతోంది. అన్ని డిపార్ట్‌మెంట్స్‌కు చాలా క్లియర్ కట్‌గా డైరెక్షన్స్ ఇవ్వబోతున్నాము. తమరికి, మెంబర్స్‌కు తెలుసు, పేపర్లలో కూడా చూశారు; జీరోబేస్డ్ బడ్జెట్ ప్రవేశపెట్టాలనుకున్నప్పుడు ముందుగా ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌ను చేపట్టాము. కేబినెట్ సబ్ కమిటి, సి.ఎస్. లెవెల్లో స్టీరింగ్ కమిటిలు వేసి కసరత్తు చేద్దామని, ఒక నూతన విధానాన్ని ప్రవేశపెడదామని చెప్పి ఆనాడు ఓట్ ఆన్ ఎకౌంట్ ప్రవేశపెట్టాము. ఈరోజు జీరోబేస్డ్ బడ్జెట్ తయారుచేశాము. ఇది ఒక్క నూతన విధానమే కాదు, నూతన పద్ధతిలో బడ్జెట్‌ను తయారుచేసుకున్నాము. కేబినెట్ సబ్ కమిటి వేసిన తరువాత మూడు డిపార్ట్‌మెంటల్ కమిటీలు వేసి ప్రతి డిపార్ట్‌మెంట్‌కు సంబంధిత మంత్రి, సెక్రటరి, హెచ్.ఓ.డి. మొదలైన వారందరినీ కూర్చోబెట్టి what is their Budget, how can they evolve their Budget and how they can expend the amount allocated to them. ఆవిధంగా 14 పారామీటర్స్ వారికి ఇచ్చి వాటిమీద ఎగ్జామిన్ చేయండని, ఎగ్జామిన్ చేసిన తరువాత కేబినెట్ సబ్ కమిటి ముందుకు రమ్మని, అప్పుడు మాత్రమే కేబినెట్ సబ్ కమిటి ఇంటరాక్ట్ అవుతుందని సుస్పష్టంగా చెప్పటం జరిగింది. ఎగ్జిస్టింగ్ స్కీమ్స్‌కు రెవెన్యూ చేయమన్నాము. ఎమౌంట్ అడుగుతుంటే జస్టిఫై చేసుకోమన్నాము, అదీ పక్కాగా 14 పారామీటర్స్ వారికి ఇచ్చిన తరువాత. డిపార్ట్‌మెంటల్ కమిటీస్‌లో ఇన్‌క్లూడింగ్ మినిస్టర్ రెండు, మూడుసార్లు కూర్చుని ఫైనాన్స్ మినిస్టర్, సెక్రటరీలు అందులో మెంబర్స్‌గా ఉండి అన్ని డీటెయిల్స్ డిస్కస్ చేసిన తరువాత కేబినెట్ సబ్ కమిటి ముందుకు వచ్చి అక్కడ కూడా రెండు, మూడుసార్లు సమావేశమై అప్పుడు బడ్జెట్ ప్రపోజ్‌చేయటం జరిగింది. ఈ రాష్ట్రంలో క్రింది నుండి పై స్థాయివరకు ఉన్న అధికారులు, మంత్రులు ఈ ఎక్సర్‌సైజ్‌లో భాగం పంచుకున్నారు.

ఇది మన రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే మొట్టమొదటిసారిగా జరిగింది. This is a full-fledged Budget. This has been exercised for about four months. నాలుగు నెలలు ప్రతిఒక్కరు, క్రిందిస్థాయి నుండి పైస్థాయి వరకు తమ బడ్జెట్ ఏమిటి, దానిని ఏవిధంగా ఖర్చుపెట్టుకోవాలి అనేది డిస్కస్‌చేసి ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది. మామూలుగా ఇంక్రిమెంటరీగా తయారుచేసిన బడ్జెట్ కాదు ఇది. బడ్జెట్ తయారుచేసిన తరువాత రెవెన్యూస్ గురించి చెప్పాము, ఎక్స్‌పెండిచర్ గురించి చెప్పాము. ఎవరు ఏ పరిధిలో ఎంత ఖర్చుపెట్టుకోవాలనే వాటిపై రేపు ఇన్‌స్ట్రక్షన్స్ కూడా ఇస్తున్నాము. ఈనాడు మనకు 35 మంది మంత్రులు, 200 మంది హెచ్.ఓ.డి.లు, 40 మంది సెక్రటరీలు, దాదాపు 44,000 మంది డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ ఆఫీసర్స్ ఉన్నారు. Everybody is accountable to the Government for spending the amount within their Departments. అందుచేత క్రింది స్థాయినుండి పై స్థాయి వరకు ఉన్న హైరార్కీలో ఏ స్టేజ్‌కు ఆ స్టేజ్‌లో రెస్పాన్సిబులిటి ఫిక్స్‌చేశాము, ఎకౌంటబిలిటి ఫిక్స్‌చేశాము. వారు ఏవిధంగా ఖర్చుపెడుతున్నారు, ఎంత ఖర్చుపెడుతున్నారు, ఏవిధంగా ఖర్చుపెడుతున్నారు అనేది మానిటర్ చేయటం జరుగుతుంది. రెవెన్యూ టార్గెట్స్, ఫైనాన్షియల్ టార్గెట్స్ మొదలైన టార్గెట్స్ ఏ డిపార్ట్‌మెంట్‌ది ఆ డిపార్ట్‌మెంట్‌కు క్లియర్ కట్ డైరెక్షన్స్, ఇండికేషన్స్ ఇస్తున్నాము. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇది రెవ్యూ చేయబడుతుంది. ఎవరి డిపార్ట్‌మెంట్‌లో వారు రెవ్యూ చేసుకోవటమేకాకుండా మా డిపార్ట్‌మెంట్‌నుండి, మరియు ముఖ్యమంత్రిగారిచేత కూడా రెవ్యూ చేయబడుతుంది. ప్రతి మూడు నెలలకు ఒకసారి చెక్ జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

**సా . 7.50**

రియల్ ఎక్స్‌పెండిచరే గాకుండా మరొక వైపు ఫిజికల్ టార్గెట్స్ ఫిక్స్ చేయడం జరిగింది. ఇంతకుముందు ఏనాడు కూడా ఈ త్రీ సిస్టమ్స్‌ను స్ట్రీమ్‌లైన్ చేసే పద్ధతి అవలంబించలేదు. జీరో బేస్డ్ బడ్జెట్ మూలంగా మనకు రావలసిన రిజల్ట్ వస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేయడానికి కారణం అదే. రెవెన్యూస్‌కు సరైన పద్ధతి పెడుతున్నాం, ఎక్స్‌పెండిచర్‌కు సరైన పద్ధతి పెడుతున్నాం, ఎక్స్‌పెండిచర్ రిలేటెడ్ ఏవైతే వున్నాయో, వాటికి టార్గెట్స్ పెట్టాం . అగ్రికల్చర్‌కు సంబంధించి ఈ సంవత్సరం 165 మిలియన్ టన్నుల ఫుడ్ ప్రొడక్షన్ వుండాలని చెప్పడమే గాకుండా, రైస్ ఇంత ప్రొడక్షన్ వుండాలి, జొన్న ఇంత ప్రొడక్షన్

వుండాలని చెప్పి, ఏఏ ఐటెమ్ ఎంత ప్రొడక్షన్ రావాలో టార్గెట్స్ ఫిక్స్ చేశాం . 19 గ్రోత్ ఇంజన్స్ ఏవైతే వున్నాయో, వాటికి సంబంధించి అగ్రికల్చర్ సెక్టారులో 6 గ్రోత్ ఇంజన్స్, సర్వీసు సెక్టారులో 7 గ్రోత్ ఇంజన్స్, అదేవిధంగా ఇండస్ట్రీ సెక్టారులో 6 గ్రోత్ ఇంజన్స్ వున్నాయి. వీటికి ఫిజికల్ టార్గెట్స్ ఫిక్స్ చేస్తున్నాం, సూపర్‌విజన్ చేస్తున్నాం, క్రింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ఈ కార్యక్రమాలు ఏవిధంగా జరగాలి, ఏవిధంగా రిజల్ట్ తీసుకరావాలనే దానిపై ప్రభుత్వం కాన్‌సన్ట్రేట్ చేయడం జరిగింది. కేబినెట్ సబ్ కమిటి జీరో బేస్డ్ బడ్జెట్ ప్రిపేర్ చేయడమేగాక, భవిష్యత్తులో ఎప్పటికపుడు జరుగుతున్నటువంటి విషయాలను గమనిస్తుంటుంది. రెవెన్యూ చెక్ చేస్తుంటుంది, మరొక వైపు ఎక్స్‌పెండిచర్‌ను చెక్ చేస్తుంటుంది, ఫిజికల్ టార్గెట్స్‌ను అఛీవ్ చేయాలని డైరెక్షన్స్ ఇవ్వడం జరిగింది. భారీ ఎత్తున ఒక కార్యక్రమాన్ని పెట్టుకుని అనుకున్న టార్గెట్స్‌ను సాధించాలి, అల్టిమేట్‌గా మనకున్న ఇండికేటర్స్ ఫుడ్ ప్రొడక్షన్ గాని, పర్ కేపిటా ఇన్‌కమ్ గాని, అదేవిధంగా జిఎస్‌డిపి గాని వీటిని సాధించాలి. ఏవైతే విజన్-2000 క్రింద పెట్టుకున్నామో వాటిని సాధించాలి, వాటిని సాధించడానికి ఈనాడు బడ్జెట్ ప్రిపరేషన్, ఎక్స్‌పెండిచర్ ప్రిపరేషన్, ఫిజికల్ టార్గెట్స్ ప్రిపరేషన్ జరుగుతోంది. ఇప్పటికే చాలా జరిగిందని మనవి చేస్తున్నాను, దీన్ని గౌరవ సభ్యులు అప్రిషియేట్ చేయవలసిన అవసరం వుంది. ఇది చాలా కీన్ అబ్జర్వేషన్‌తో, కీన్ సూపర్‌విజన్‌తో, కీన్ ఎక్సర్‌సైజుతో తయారు చేసిన బడ్జెట్, అందుచేత బడ్జెట్ గురించి ఓవైసీ గారినుంచి అప్రిషియేషన్ వస్తుందని అనుకున్నాం, కాని దురదృష్టవశాత్తు ఆయన అప్రిషియేట్ చేయకుండా ఏవో దేశాల గురించి కోట్ చేశారు, అది కూడా కరెక్టు కాదు.

ఈనాడు ఆయా దేశాలు అభివృద్ధి చెందాయంటే, వాళ్లు ఎప్పటికపుడు పరిస్థితులకు అనుగుణంగా, మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా మారారు కాబట్టే ఈరోజు అభివృద్ధిపథంలో ముందుకు పోతున్నారు. మొన్నటి వరకు మనం టెక్నాలజీని ఉపయోగించుకోలేదు కాబట్టి మనం వెనకబడి వున్నాం . కాని ఈరోజు చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వం ప్రపంచంలో వున్న టెక్నాలజీని ఉపయోగించుకోవాలి, ప్రపంచంలోని విజ్ఞుల ఆలోచనలను ఉపయోగించుకోవాలి, మన రాష్ట్రంలోని, దేశంలోని విజ్ఞుల ఆలోచనలను ఉపయోగించుకోవాలని, మన ప్రజలను పైకి తీసుకరావాలనే ఆలోచన చేస్తున్నారు కాబట్టే మన రాష్ట్రం ఈనాడు అన్ని రంగాల్లో ముందంజలో వుందని మనవి చేస్తున్నాను. ఈనాడు మన రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడం వల్లే వరల్డ్ మ్యాప్‌లో ఒక ప్రత్యేక స్థానాన్ని పొందింది. నూతన పద్ధతులు అవలంబిస్తున్నాం కాబట్టే ఈరోజు ఆంధ్రప్రదేశ్‌కు ఈ ఘనత దక్కింద ని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

తెలుగుదేశం పార్టీ ఆశయాలకు అనుగుణంగా ఈ బడ్జెట్‌ను తయారుచేయడం జరిగింది. 1999 ఎలక్షన్ మేనిఫెస్టోలో చాలా సుస్పష్టంగా చెప్పాం, దానికి అనుగుణంగా ఈ బడ్జెట్‌ను తయారుచేశాం. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి, , వారికి వుండే యాస్పిరేషన్స్‌ను తీర్చడానికి, ప్రభుత్వానికి వుండే కమిట్‌మెంట్స్‌ను అమలుచేయడానికి, అన్ని రంగాలను స్ట్రీమ్‌లైన్ చేసి ఒక systematic situation and atmosphere ను క్రియేట్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈనాడు జీరో బేస్డ్ బడ్జెట్ పెట్టడం జరిగింది.

తెలుగుదేశం పార్టీ యొక్క 1999 ఎలక్షన్ మేనిఫెస్టోను చూస్తే అందులో '' పేద ప్రజలే నా దేవుళ్లు, వారి సేవకే నా జీవితం అంకితం – రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపి అభివృద్ధిని సాధించాలి, ఆ లక్ష్య సాధన వైపు మనమందరం కలసి పయనిద్దాం'' అని ముఖ్యమంత్రిగారు ఎక్కువగా చెప్పకుండా ఒకే లైనులో చాలా సుస్పష్టంగా చెప్పారు. దీన్ని బట్టి చూస్తుంటే, తెలుగుదేశం ప్రభుత్వానికి ప్రజలకు చేయవలసిన కార్యక్రమాలపట్ల వుండే కమిట్‌మెంట్ ఏమిటో అర్థం అవుతుంది. అదేవిధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న విషయాన్ని చూస్తే, పేదరికాన్ని నిర్మూలించి రాష్ట్రాభివృద్ధి సాధించవచ్చని చెప్పడం జరిగింది. నా బడ్జెట్ స్పీచ్‌లో కూడా చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. These two issues i.e. development and welfare should go together, అందుచేత ఈ రెండు విషయాలను బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకు వెళ్లాలనే ఆలోచన ప్రభుత్వం చేసింది, మా మేనిఫెస్టోలో కూడా ఆవిధంగా చెప్పాం . ఒకవైపు ప్రజల ఆశలను నెరవేరుస్తూ, మరొక వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి, ఈ

రెండింటిని సాధించడానికి ఏమి చేయాలోకూడా అందులో సుస్పష్టం చేశాం . మనమందరమూ కలసి పనిచేద్దాం, ఇందులో ఒక్క తెలుగుదేశం పార్టీయే లేదు, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయవలసిన బాధ్యత ప్రతి వ్యక్తి మీద వుంది, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే ప్రతివ్యక్తి పార్టిసిపేషన్ అవసరం . తెలివితేటల్లో, ఆలోచనల్లో పార్టిసిపేషన్‌గాని, ఇంప్లిమెంటేషన్‌లో పార్టిసిపేషన్ గాని, సలహాలు ఇవ్వడంలో పార్టిసిపేషన్ గాని, పార్టిసిపేట్ చేయడంలో పార్టిసిపేషన్ కావాలనే ఉద్దేశ్యంతో ముందుకు కలిసి పయనిద్దాం, రాష్ట్రాభివృద్ధికి సంబంధించి 7.50కోట్ల మంది ప్రజలకు బాధ్యత వుంది. అందువల్ల ఈరోజు సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు వచ్చాయి . అందుచేత నేను ప్రతిపక్షాల వారిని కోరుతున్నాను, దయచేసి ప్రభుత్వంతో కోఆపరేట్ చేయండి, మనమంతా కలిసి ఈరాష్ట్రాన్ని 2020 సంవత్సరం నాటికి స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా తయారుచేద్దాం .

తెలుగుదేశం పార్టీ సభ్యులు, నాయకులు ముఖ్యమైన అంశాల మీద ప్రతిజ్ఞ చేయడం జరిగింది. '' తెలుగుదేశం పార్టీ అన్ని ప్రాంతాల, అన్ని కుల,మత వర్గాల సత్వర, సమగ్ర, సంపూర్ణ వికాసానికి అంకితమై, దీక్షతో, చిత్తశుద్ధితో, అంకిత భావంతో, సేవా భావంతో కృషి చేస్తుందని ప్రతిజ్ఞ చేస్తున్నాం'' . ఈవిధంగా మేమంతా ప్రతిజ్ఞ చేశాం, దీన్ని పార్టీ ప్రణాళికలో పెట్టుకున్నాము. ఈ ప్రభుత్వానికి గాని, పార్టీకి గాని ఎటువంటి తారతమ్యాలు లేవు . సమాజంలో పేదరికంతో బాధపడుతూ ఎవరైతే అట్టడుగున వున్నారో, బలహీన వర్గాల వారు ఎవరైతే వున్నారో, కులమత భేదాలు లేకుండా వారికి ఆర్థిక స్తోమత కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం పనిచేస్తుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. వెనుకబడిన ప్రాంతాల విషయంలో సమతుల్యతను సాధించాలనే ఉద్దేశ్యంతో ఈ బడ్జెట్‌ను తయారుచేయడం జరిగింది. మెట్ట ప్రాంతాల అభివృద్ధి కోసం వాటికి ప్రయారిటి ఇచ్చి, రాబోవు సంవత్సరాల్లో దాదాపు 15 లక్షల ఎకరాలను సాగులోకి తీసుకరావలని, అదేవిధంగా భవిష్యత్తులో వంద లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చి, ఎవరైతే 73శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడివున్నారో, వారందరికీ భృతి కల్పించాలనే ఆలోచనలో ప్రభుత్వం వుంది.

అదేవిధంగా జిఎస్‌డిపి గ్రోత్ రేటుకు పర్ కేపిటా ఇన్‌కమ్‌కు సంబంధం వుంది. జిఎస్‌డిపి గ్రోత్ రేటు కొన్ని సందర్భాల్లో పెరుగుతుంది .98-99లో 11.5శాతం పెరిగింది, కాని ఈ సంవత్సరం 5.23కి వచ్చింది, ఈవిధంగా పెరుగుతూ, తగ్గుతూ ఫ్లక్చ్యేషన్ వుంటుంది. జిఎస్‌డిపి ఆధారంగా పర్ కేపిటా ఇన్‌కమ్ పెరగడం, తగ్గడం జరుగుతుంటుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన, ప్రయత్నం ఒక్కటే, Equitable economic growth వుండాలి. జిఎస్‌డిపి గాని, పర్ కేపిటా ఇన్‌కమ్ పెరగాలంటే ఆదాయవనరులు, ఇండస్ట్రీస్ వుండాలి, జిఎస్‌డిపికి సంబంధించి క్యాలిక్యులేషన్ చేసేటపుడు వీటి పార్టిసిపేషన్‌ను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుంది, కాని సామాన్య ప్రజలు, కూలీలు ఎవరైతే వున్నారో వారి పార్టిసిపేషన్‌ను కౌంట్ లోకి రాదు. జిఎస్‌డిపి ను మొత్తం పాప్యులేషన్‌తో భాగిస్తే పర్ కేపిటా ఇన్‌కమ్ వస్తుంది . ఈనాడు పర్ కేపిటా ఇన్‌కమ్ పెరగవలసిన అవసరం వుంది, ఇది పెరగాలంటే మైక్రో ఫైనాన్సింగ్ చేయాలి . వీరికి భృతి కల్పించాలని, చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల ద్వారా సహాయం చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అందుచేత ఈరోజు డ్వాక్రా గ్రూపులు, సిఎంఇవై గ్రూపులు వచ్చాయి . పేదప్రజలు ఎవరైతే వున్నారో, జిఎస్‌డిపి లో ఎవరి కాంట్రిబ్యూషన్ లేకుండా వుందో, వారు కూడా కాంట్రిబ్యూట్ చేసే విధంగా ఆర్థికపరమైన సహాయం చేస్తే మన రియల్ పర్ కేపిటా ఇన్‌కమ్ కూడా పెరుగుతుందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. రియల్ పర్ కేపిటా ఇన్‌కమ్ పెరగాలంటే వారికి జిఎస్‌డిపి గ్రోత్ రేటులో పార్టిసిపేషన్ వుండవలసిన అవసరం వుంది. అందుచేత మైక్రో ఫైనాన్సింగ్ పెట్టి, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు పెట్టి వారికి ఆర్థికపరమైన సహాయం చేయడమే గాకుండా, బ్యాంకుల ద్వారా కూడా అప్పులు ఇవ్వమని చెప్పడం జరిగింది. ఈరోజు మనం గ్రామాలకు వెళ్లి చూస్తే ప్రజలు విస్తరాకుల వ్యాపారం చేస్తున్నారు, వడ్డీ వ్యాపారం చేస్తున్నారు,కిళ్లీ కొట్లు పెట్టుకుంటున్నారు. ఈవిధంగా చేయడం వల్ల సర్వీసు సెక్టారులో పర్సెంటేజ్ మరింత ఎక్కువగా పెరుగుతోంది.

రా.8.00

ఆవిధంగా ఈ రాష్ట్రంలో ఉండేటువంటి ప్రతి వ్యక్తి పార్టిసిపేషన్ జి.ఎస్.డి.పి.లో ఉండాలి. ఆవిధంగా పర్ క్యాపిటా ఇన్‌కం పెరగాలనే ఒక సైంటిఫిక్ మెథడ్‌తో తయారుచేస్తున్నాము. రాష్ట్రవ్యాప్తంగా జి.ఎస్.డి.పి. తీసుకున్నాము. జిల్లాల్లో ఏవిధంగా ఉంది, ఏ జిల్లాలో ఏ వృత్తి అభివృద్ధి జరగటంలేదనేది సైంటిఫిక్‌గా స్టడీచేయాలనే ఆలోచన తో ప్రతి జిల్లా జి.ఎస్.డి.పి.ను తయారుచేస్తున్నాము. ఇప్పటికే జిల్లాలవారీగా 1993-94 జి.ఎస్.డి.పి. తయారుచేశాము. 1995 నుండి ఇప్పటివరకు కూడా జిల్లాలవారీగా తయారుచేయమని ఆదేశాలు ఇవ్వటం జరిగింది. ఆవిధంగా జిల్లాల్లో ఉండే స్థూలాదాయ ఉత్పత్తి ఎంత, ఏ జిల్లాలో వెనుకబడిన ప్రాంతం ఉందనేది ఎస్టిమేట్‌చేసి, ఆయా వెనుకబడిన ప్రాంతాలను ఐడెంటిఫైచేసి వాటిని అభివృద్ధిచేయాలి, అభివృద్ధిని ఈక్వల్‌గా బ్యాలెన్స్‌చేయాలి అనేదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. స్థూలాదాయ ఉత్పత్తి, పర్ క్యాపిటా ఇన్‌కం, అగ్రికల్చరల్ ప్రొడక్షన్ ఇవన్నీ కూడా ఎకనమిక్ ఇండికేషన్స్. వాటన్నింటినీ సైంటిఫిక్‌గా ఎనలైజ్‌చేసి వాటి ఆధారంగా, పాస్ట్ హిస్టరీ ఆధారంగా భవిష్యత్తులో ఖర్చు ఏవిధంగాచేస్తే మనం అభివృద్ధి సాధించగలం అనే ఆలోచనచేసి, సైంటిఫిక్ ఆలోచనతో బడ్జెట్ ప్రిపేర్‌చేసినట్లయితేనే భవిష్యత్తులో మనం ముందుకువెళ్ళగలము.

ఫిస్కల్ డెఫిసిట్‌గురించి మరలా చదవాల్సిన అవసరం లేదు, పుస్తకాలలో ఉంది. ఓవైసిగారు రిపీట్‌చేశారు. రెవెన్యూ డెఫిసిట్ 2.8%, ఫిస్కల్ డెఫిసిట్ సుమారు 6%, పవర్ తీసుకుంటే 3.9% ఉంది. ఈ సంవత్సరం డెఫిసిట్స్ పెరుగుతాయి, తప్పదు. ఈ సంవత్సరం మనం టాక్సేషన్‌కు పోలేదు. అదేవిధంగా కేంద్రప్రభుత్వంనుండి రావాల్సిన డివాల్యుయేషన్స్ అన్నీ కూడా తగ్గిపోయాయి. మనం టాక్సేషన్‌కు వెళితే ఇక్కడ డెఫిసిట్స్ తగ్గుతాయి. కాని టాక్సేషన్‌కు పోలేదు కాబట్టి డెఫిసిట్ పెరగటానికి అవకాశం ఉంది. రూ.8,228 కోట్లు ఈరోజు ప్లాన్‌లో పెట్టుకున్నాము. రూ.8,228.12 కోట్లు మనం పెట్టుకుంటే దాదాపు 50.15% వరకు ప్లాన్డ్ గ్రోత్ ఉంది. నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ చూస్తే , బడ్జెట్ ఎట్ ఎ గ్లాన్స్‌లో ప్రీయాక్చువల్స్ చూస్తే తెలుస్తుంది. నేను బడ్జెట్ స్పీచ్‌లో కొన్ని పబ్లిక్ డెట్స్ మొదలైనవి మైనస్ చేసుకుని చెప్పాను, అందువలననే అప్పుడు ఫిగర్స్ ఆరకంగా వచ్చాయి. ఎకౌంటెంట్ జనరల్‌నుండి మనకు ఇంకా ఫైనల్ కన్సల్టేషన్ రాలేదు, బడ్జెట్ ఎట్ ఎ గ్లాన్స్‌లో లాస్ట్ ఇయర్ 1999-2000 ప్రీయాక్చువల్స్ చూస్తే రూ.26,000 కోట్లు నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ ఉంది. ఈ సంవత్సరం నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ కేవలం రూ.24,438 కోట్లు మాత్రమే పెట్టడం జరిగింది. అంటే నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లో దాదాపు -6% గ్రోత్ ఉందనేది గౌరవసభ్యులు గ్రహించాలి. అది ఈ జీరో బేస్డ్ బడ్జెట్, అది మా కేబినెట్ సబ్‌కమిటి చేసిన ఎక్సర్‌సైజ్. నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లో 1998-99లో దాదాపు 30% శాతం గ్రోత్ రేటు ఉంది. ఈ సంవత్సరం అదే నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లో కేవలం -6% గ్రోత్ రేటు ఉందంటే ఏవిధంగా మనం ఎక్సర్‌సైజ్ చేశామో, దాని రిజల్ట్ ఏవిధంగా వచ్చిందో ఒక్కసారి ఆలోచించాలి. ఈ సంవత్సరం నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లో ప్రపోజ్‌చేసిన రూ.24,438 కోట్లలో ఇంకా రూ.600 కోట్లు గత సంవత్సరం మనం పే చేయవలసిన బిల్స్‌కు ఈ సంవత్సరం పేమెంట్ చేయటం జరిగింది. అది కూడా తీస్తే దాదాపు -8% నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లో గ్రోత్ రేటు ఉంటుంది, ఇది అర్థంచేసుకోవాలి.

లాస్ట్ ఇయర్ 30% గ్రోత్ రేటునుండి -8%కు తీసుకురాగలిగామంటే అది కేబినెట్ సబ్‌కమిటి, మిగతా డిపార్ట్‌మెంట్స్, మా డిపార్ట్‌మెంట్ అఫిషియల్స్, మేమందరం కూడా కీన్‌గా అబ్జర్వ్‌చేసి ఎక్స్‌పెండిచర్ కట్‌చేసుకోగలిగాము. ఆవిధంగా కట్‌చేస్తే తప్ప భవిష్యత్తులో మోక్షం లేదనే ఉద్దేశ్యంతో ఇంత డ్రాస్టిక్‌గా ఎక్స్‌పెండిచర్ కట్‌చేయటమేకాకుండా అందరికీ టార్గెట్స్ ఇచ్చి వాటికి లోబడి జాగ్రత్తగా ఖర్చుచేసుకోమని చెప్పాము. లేకపోతే ఈ -6% గ్రోత్ రేటు సాధించటం అసాధ్యం. నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లో కూడా శాలరీస్ కాంపొనెంట్ ఎక్కువగా ఉంది. క్రిందటి సంవత్సరం కంటే శాలరీస్, పెన్షన్స్ మొదలగువాటిలో 16% గ్రోత్ రేటు ఉంది. నాన్‌శాలరీస్ కాంపొనెంట్‌లో చాలా తక్కువ, మైనస్ గ్రోత్ రేటు ఉంది. ఈ సంవత్సరం నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ -6% అనేది compared with preactuals అని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. This is what we have done. This is

what we have achieved. అయితే అది అయిందని మేము ఊరుకోవటంలేదు. జరిగిన ఎలొకేషన్స్ పక్కాగా ఉండేవిధంగా చేసుకోవాలి, ఆవిధంగా స్క్రూటినైజ్ చేయాలి, ఆవిధంగా టార్గెట్స్ ఉండాలి. ఎక్కువ ఎక్స్‌పెండిచర్ చేయటానికి వీలులేదనే ఇన్‌స్ట్రక్షన్స్ అందరికీ ఇవ్వబోతున్నావము. ఎందుచేతనంటే డిస్కషన్స్ జరిగినప్పుడే in consultation with all departments, in consultation with concerned ministers జరిగాయి. వారు ఎంత ఎక్కువ రిక్వయిర్‌మెంట్ అడిగినా ఉన్న ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకుని ఎమౌంట్స్ ఇచ్చాము. అందులోనే, అది కూడా పక్కాగా ఖర్చుపెట్టమని చెప్పటం జరిగింది. మన ప్రభుత్వంలో ఇన్‌ఫ్లేటెడ్ ఎక్స్‌పెండిచర్ ఎక్కువ. ఉదాహరణకు ఒక కుర్చీ బయటివారు రూ.500కు కొనుగోలు చేస్తే అదే గవర్నమెంట్ ఆఫీసుల్లో రూ.5000కు కొంటారు. అది చెక్ చేసుకుంటే రూ.26,000 కోట్లతో రూ.24,438 కోట్లు సమానమౌతాయని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. అది చెక్‌చేసుకోవడం డిపార్ట్‌మెంట్‌లో సుపీరియర్ ఆఫీసర్ బాధ్యతని ఈ సందర్భంగా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నానమ. ఆవిధంగా చెక్‌చేసుకుంటూ ఇచ్చిన ఎమౌంట్‌ను పక్కాగా ఖర్చుపెడితే అనుకున్న టార్గెట్స్ భవిష్యత్తులో సాధించవచ్చు.

ఈ సంవత్సరం జి.ఎస్.డి.పి. ప్రత్యేకంగా మనం అనుకుంటున్న రీతిలో సాధించాలని భావిస్తున్నాము. ఆవిధంగా సాధించటానికే ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంది, ఈ నూతన విధానం తీసుకుంది. ఇంకా చాలా విషయాలు ఉన్నాయి. బహుశా అందరూ వెళ్లిపోయే మూడ్‌లో ఉన్నారనుకుంటాను. రెవెన్యూస్ మొదలు ఇంకా మాట్లాడవలసినవి కొన్ని ఉన్నాయి. అప్రాప్రియేషన్ బిల్ వస్తుంది, అప్పుడు మాట్లాడుతాను. చెప్పాలంటే ఈరోజే చెప్పగలను. అయితే ప్రధాన ప్రతిపక్షం లేకుండా అన్ని విషయాలు చెప్పాలని నేను అనుకోవటలేదు. జి.ఎస్.డి.పి., పర్ క్యాపిటా ఇన్‌కం మొదలైనవన్నీ కవర్ అయ్యాయి. వారందరూ వచ్చిన తరువాత వారి అభిప్రాయం కూడా తీసుకుని మిగతా రెవెన్యూస్ పర్సంటేజ్, గత 10 సంవత్సరాల టేబుల్ చెబుతాను. 1990-95 వరకు ఖర్చు ఎట్లా ఉంది, 1995 తరువాత ఖర్చు ఎలా ఉంది కంపారిజన్ స్టేట్‌మెంట్ చెబుతాను. అది వారి సమక్షంలో చెబుతాను.

గౌరవసభ్యులు అడిగిన ప్రశ్నలన్నీ కవర్ అయ్యాయని అనుకుంటున్నాను, బహుశా ఇక ప్రశ్నలు అడగరని అనుకుంటున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ శెలవుతీసుకుంటున్నాను.

MADAM SPEAKER: The House is adjourned to meet again at 8.30 A.M. tomorrow.

( Then the House adjounred at 8.07 P.M. to meet again at 8.30 A.M. on 24-08-2000 )

*****

--------